సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+4 వెల: ₹ 5.50
సంపుటి: 15
సంచిక: 203
'రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు పాడిపంటలతో పులకించాలి'
శుక్రవారం 14-10-2022
SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL





'హర్ ఘర్ తిరంగ' ప్రచార కార్యక్రమంలో భాగంగా చండీగఢ్ యూనివర్శిటీ, ఎన్ఐడీ ఫౌండేషన్‌లు 'మానవ జాతీయ జెండా'తో ప్రపంచ రికార్డ్ సృష్టించాయి. త్రివర్ణ పతాకం రూపంలో 5, 885 మంది నిల్చున్నారు. అంతకుముందు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పేరు మీద ఉన్న 'లార్జెస్ట్ హ్యూమన్ ఇమేజ్' రికార్డ్‌ను మన రికార్డ్ బ్రేక్ చేసింది.

యువర్స్

● టెక్..టాక్

గూగుల్ క్రోమ్‌లో...

- రోజూ ఉపయోగించే గూగుల్ క్రోమ్(డెస్క్‌టాప్ కంప్యూటర్)లో మనకు అంతగా తెలియని ఫీచర్స్ ఉన్నాయి. వాటిలో రెండిటి గురించి. 'జర్నీస్' అనేది క్రోమ్‌లో కొత్త ఫీచర్. గతంలో ఏదో ఒక టాపిక్‌పై మనం సెర్చ్ చేసి ఉంటాం. వాటిని సేవ్ చేసుకొని ఉండకపోవచ్చు. ఇలాంటి సందర్భంలో 'జర్నీస్'తో మనం సెర్చ్ చేసిన ప్రతి వెబ్‌పేజీని చూడవచ్చు. దీని కోసం టాపిక్ ఎంటర్ చేసిన తరువాత 'రెజ్యూమ్ యువర్ జర్నీ' బటన్ నొక్కితే సరిపోతుంది.
- ముఖ్యమైన ట్యాబ్స్ ఓపెన్ అయి ఉన్నప్పుడు, అప్పుడప్పుడూ క్రోమ్ విండో క్లోజ్ కావచ్చు. ఇలాంటి సమయంలో ఆటోమెటిక్‌గా ఆ ట్యాబ్స్‌ను రీఓపెన్ చేయవచ్చు. దీని కోసం...
  1. బ్రౌజర్ టాప్ రైట్‌లోని త్రీ డాట్స్ మెను నొక్కాలి 2. సెట్టింగ్స్- క్లిక్ 3. 'ఆన్ స్టార్టప్' ఆప్షన్ క్లిక్ చేయాలి 4. 'కంటిన్యూ వేర్ యూ లెఫ్ట్ ఆఫ్' ఆప్షన్ సెలెక్ట్ చేసుకోవాలి.

రెడ్‌మీ ప్యాడ్

- 10.6 అంగుళాల ఎల్‌సిడి డిస్‌ప్లే ● 1200×2000 పిక్సెల్ రిజల్యూషన్
- 90 హెచ్‌జెడ్ రిఫ్రెష్ రేట్ ● 3/4/6జీబీ ర్యామ్ ● 64/128జీబి స్టోరేజ్
- 8,000 ఎంఏహెచ్ బ్యాటరీ ● కలర్స్: మూన్‌లైట్ సిల్వర్, మింట్‌గ్రీన్, గ్రాఫిటీ గ్రే

యాహూలో...

కోవిడ్ టైమ్ నుంచి ఆన్‌లైన్ షాపింగ్ పెరిగింది. జెన్ జెడ్‌లో ఎక్కువ మంది ఆన్‌లైన్ షాపింగ్ కోసం ఎకౌంట్ క్రియేట్ చేస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్‌ల కోసం యాహూ తన మెయిల్ యాప్‌ను రీడిజైన్ చేసినట్లు ప్రకటించింది. 'యాహూ మెయిల్ గత పాతిక సంవత్సరాలుగా వినియోగదారుల జీవితాల్లో భాగం అయింది. తమకు కావాల్సింది త్వరగా అందుబాటులోకి రావడం అనేది ఎంత ముఖ్యమో మాకు తెలుసు' అంటున్నారు యాహూ సీనియర్ వైస్-ప్రెసిడెంట్ జాకబ్‌సన్. రీడిజైన్ వల్ల యూజర్‌లకు కొత్త ఫీచర్‌లు అందుబాటులోకి వస్తాయి. ఉదా: గ్రూప్ బై సెండర్, రిసిప్ట్ వ్యూస్, వన్-ట్యాప్ అన్‌స్క్రైబర్స్. 'రిసిప్ట్ వ్యూ' ఫీచర్‌తో యూజర్స్ అన్ని ఆర్డర్‌ల రిసిప్ట్‌లను ఒకేసారి చూడవచ్చు. వన్-ట్యాప్ అన్‌స్క్రైబ్‌తో రకరకాల బ్రాండ్ ప్రొమో మెయిల్స్, న్యూస్‌లెటర్‌లను సింగిల్ ట్యాప్‌తో అన్‌సబ్‌స్క్రైబ్ చేయవచ్చు.




షో మోర్, షో లెస్

తమ ఫీడ్‌బ్యాక్‌ను యూజర్స్ కస్టమైజ్ చేసుకునే అవకాశం కల్పిస్తోంది ఫేస్‌బుక్. పోస్ట్‌లకు సంబంధించి షో మోర్, షో లెస్ అనే రెండు ఆప్షన్‌లను చూపిస్తుంది. దీంతో పాటు 'ఫీడ్ ప్రిఫరెన్స్' అనే ఫీచర్‌పై పనిచేస్తుంది ఫేస్‌బుక్. ఫ్రెండ్స్, ఫ్యామిలీ, గ్రూప్స్, పేజీలు, సెలబ్రిటీల నుంచి ఫీడ్‌ను కస్టమైజ్ చేసుకోవడానికి ఇది ఉపకరిస్తుంది. ఇందులో పోస్ట్స్, కనెక్షన్స్ అనే రెండు సెక్షన్‌లు ఉంటాయి. 'కనెక్షన్ ఫీచర్'లో ఫేవరెటీస్, స్నూజ్, రీకనెక్ట్, అన్‌ఫాలో అనే నాలుగు ఆప్షన్‌లు ఉంటాయి.

● సక్సెస్ స్టోరీ

'మా అబ్బాయి బొమ్మలు భలే వేస్తాడు' అని ఫ్రెండ్స్‌తో చెప్పుకొని మురిసిపోయేవాడు ఆ తండ్రి.
ఆ పిల్లాడు పెరిగి పెద్దయ్యాక 'నేను ఆర్టిస్ట్ కావాలనుకుంటున్నాను' అన్నాడు.
ఇది తండ్రికి నచ్చలేదు. ఎందుకంటే ఆర్ట్ అనేది ఆయన దృష్టిలో అనేకానేక అభిరుచుల్లో ఒకటి మాత్రమే.
'నువ్వు నాలా బిజినెస్ చేయాల్సిందే' అన్నాడు నాన్న.
అలా అని శాసించలేదు. ఆ తరువాత కుమారుడి మనసును అర్థం చేసుకొని 'నీ ఇష్టం నాన్నా' అన్నాడు.
ఆ ఒక్కమాటలో వెయ్యి ఏనుగుల బలాన్ని గ్రహించి ఆర్ట్‌లో అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటున్నాడు 28 సంవత్సరాల విరాజ్ మిథాని...


తను వేసిన ఆర్ట్స్‌తో విరాజ్

గ్లోబల్ ఆర్టిస్ట్

మూడో క్లాస్‌లో ఏ4 పేపర్‌లపై బొమ్మలు గీయడం మొదలుపెట్టాడు విరాజ్ మిథాని. పదవతరగతికి వచ్చేసరికి 'భవిష్యత్‌లో ఇదే నా వృత్తి' అనే స్థాయికి వెళ్లాడు. కాలేజీ రోజుల్లో ఎక్కడ చిత్రకళ పోటీలు జరిగినా వెళ్లి పాల్గొనేవాడు.

ఒక్క ముక్కలో చెప్పాలంటే తనకు అక్షరాలు కనిపించేవి కాదు. బొమ్మలు మాత్రమే కనిపించేవి!

కట్ చేస్తే...

'నేను ఆర్టిస్ట్ కావాలనుకుంటున్నాను' అని విరాజ్ తన మనసులో మాట బయట పెట్టినప్పుడు అది తండ్రికి నచ్చలేదు. అయితే 'బొమ్మరిల్లు' సినిమాలో కొడుకులా 'మొత్తం మీరే చేశారు. నేను కోల్పోయింది చాలు. ప్లీజ్' అని విరాజ్ అనక ముందే, కొడుకు మనసును గ్రహించి 'సరే నీ ఇష్టం' అన్నాడు.

దీంతో విరాజ్ యూఎస్‌లోని 'రోడ్ ఐలాండ్ స్కూల్ ఆఫ్ డిజైన్'లో మాస్టర్స్ కోర్స్ చేశాడు. అంతకుముందు యూనివర్శిటీ ఆర్ట్స్, లండన్, స్కూల్ ఆఫ్ ది ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్, చికాగోలో చదువుకున్నాడు.

సంప్రదాయ చిత్రకళారూపాలను చూస్తూ పెరిగిన విరాజ్‌కు విదేశాల్లో చదువు వల్ల కొత్త ప్రపంచం పరిచయం అయింది. మిక్స్ ఆఫ్ పెయింటింగ్, ప్రింట్ మేకింగ్, శిల్పకళ, త్రీడీ ప్రింటింగ్‌లో పట్టు సాధించాడు. ఆధునిక సాంకేతికత, సంప్రదాయ కళారూపాలను మేళవించే ఆర్ట్‌లో తనదైన శైలిని సృష్టించుకున్నాడు. ఆర్టిస్ట్‌గా తన ఆర్ట్‌తో సరిహద్దురేఖలను చెరిపేశాడు.



'ఫోర్బ్స్30 అండర్ 30' (2022) జాబితాలో చోటు సంపాదించాడు.

విరాజ్ వ్యాపార కుటుంబంలో కళ గురించి అవగాహన ఉన్నవారులేరు. అయితే విరాజ్ తాత మాత్రం చక్కగా ఫొటోలు తీసేవాడు. బొమ్మలు కూడా వేసేవాడు. అయితే అతడికి అవి కాలక్షేపం అభిరుచులు మాత్రమే!

ఆర్ట్ లవర్‌గా విరాజ్ ఎన్నో గ్యాలరీలలో ఎందరో ఆర్టిస్ట్‌ల బొమ్మలను చూశాడు. వాటితో మౌనంగా మాట్లాడాడు. విరాజ్ దృష్టిలో ఒక చిత్రాన్ని అర్థం చేసుకోవడం అంటే ఆ చిత్రకారుడి వ్యక్తిత్వం, భావజాలాన్ని కూడా అర్థం చేసుకోవడం.

'ఒకప్పుడు ఎవరి ప్రపంచం వారిది అన్నట్లుగా ఉండేది. అంతర్జాలంతో ప్రపంచమంతా ఒకే వేదిక పైకి వచ్చింది. మాటలు, చర్చలు, భావాలతో భిన్న సంస్కృతుల మధ్య ఐక్యత వర్థిల్లుతోంది. అది చిత్రకళలో ప్రతిఫలిస్తుంది' అంటున్నాడు విరాజ్.

తన ప్రొఫెషన్‌లో భాగంగా విరాజ్ కొన్ని రోజులు యూఎస్, కొన్ని రోజులు యూకేలో ఉంటాడు. 'గ్లోబల్ ఆర్టిస్ట్'గా పేరు తెచ్చుకున్న విరాజ్ ఏ దేశంలో ఉన్నా సరే మన దేశంతోనే ఉంటాడు. అదే తన బలం!


విరాజ్

బిట్వీన్ ది డెవిల్ అండ్ ది డీప్ బ్లూ సీ

ENGLISH ఇడియమ్స్

ఎవరైనా మనకు రెండు ఛాయిస్‌లు ఇచ్చి 'ఏదో ఒకటి ఎంపిక చేసుకో' అన్నారు అనుకుందాం. మనకు ఏది అనుకూలంగా ఉంటే దాన్ని ఎంపిక చేసుకుంటాం. అలా కాకుండా రెండు కూడా మనకు అనుకూలంగా లేనప్పుడు ఉపయోగించే ఇడియమ్ బిట్వీన్ ది డెవిల్ అండ్ ది బ్లూసీ. మన తెలుగు సామెత 'ముందు నుయ్యి వెనుక గొయ్యి'లాంటిది.



'బిట్వీన్ ది డెవిల్ అండ్ ది డీప్ బ్లూ సీ' పుట్టుపూర్వోత్తరాల గురించి రకరకాల వెర్షన్‌లు ఉన్నాయి. స్థూలంగా చెప్పుకోవాలంటే సముద్రంలో ఓడకు అగ్నిప్రమాదంలాంటిది ఎదురైతే, ప్రమాదకరమైన రాక్షసుల బారిన పడితే అందులో ఉన్నా కష్టమే, సముద్రంలోకి దూకినా కష్టమే. రెండు క్షేమం కాదు.
ఉదా: ఐయామ్ రియల్లీ స్టక్ బిట్వీన్ ది డెవిల్ అండ్ ది డీప్ బ్లూసీ

● ఆర్ట్ అండ్ కల్చర్

30 ఇయర్స్ ఇండస్ట్రీ ఇక్కడ!



ఇండోనేషియన్ కార్టూనిస్ట్ డిడ్డి గీసిన కార్టూన్ ఇది. ఇతడు గీసిన కొన్ని సామాజిక, ఆర్థిక కార్టూన్‌లు చూడగానే అర్థం కాకపోవచ్చు. కొంత సమయం పట్టవచ్చు. 'నవ్వండి' అని కాకుండా 'కాస్త ఆలోచించు' అని చెబుతాయి ఈ కార్టూన్‌లు. కొన్ని కార్టూన్‌లకు మాత్రం అలాంటి శ్రమ బొత్తిగా అక్కర్లేదు. ఉదాహరణకు: ఒక సెల్ఫీప్రియుడు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోతాడు. అతడి తక్షణ కర్తవ్యం ఆ ప్రమాదం నుంచి బయటపడడం. కానీ సదరు ఆ వ్యక్తి అలాంటి సమయంలోనూ సెల్ఫీ దిగుతుంటాడు. ఇక్కడ ఉన్న కార్టూన్ విషయానికి వస్తే 'అడుక్కోవడం అనేది అంత ఈజీ కాదు బోలెడు కాంపిటీషన్' అనే విషయాన్ని చెప్పకనే చెబుతుంది.

సినిమా



"ప్రేక్షకుల అభిరుచి మారుతూ వస్తోంది. బలమైన కథనం ఉంటే పాటలు, ఫైట్లు లేకపోయినా బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ మార్పుకి తగ్గట్టుగానే 'గాడ్ ఫాదర్' సినిమా తీశాం. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తుండటం మంచి సంకేతంగా భావిస్తున్నాను. ఈ సినిమా హిట్ మరిన్ని వైవిధ్యమైన కథలు, పాత్రలు చేయాలనే ఉత్సాహాన్ని ఇచ్చింది" అని హీరో చిరంజీవి అన్నారు. మోహన్‌రాజా దర్శకత్వంలో చిరంజీవి హీరోగా రూపొందిన చిత్రం 'గాడ్ ఫాదర్'. కొణిదెల సురేఖ సమర్పణలో ఆర్బీ చౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 5న విడుదలైంది. ఈ సందర్భంగా చిరంజీవి విలేకరులతో చెప్పిన విశేషాలు.

ఆ దశను నేనెప్పుడో దాటేశాను

- చిరంజీవి

ఇన్నేళ్ల మీ కెరీర్‌లో ఎన్నో హిట్స్, బ్లాక్ బస్టర్స్‌ని చూశారు. 'గాడ్ ఫాదర్' విజయం ఎంత ప్రత్యేకమైనది?

నా కెరీర్‌లో హిట్స్, ఫ్లాప్స్ చూశాను. హిట్‌కి పొంగిపోయి, ఫ్లాప్‌కి కుంగిపోయే దశను నేను ఎప్పుడో దాటేశాను. సినిమా అనేది సమిష్టి కృషి.. అందుకే ఒక విజయం నాది అనుకోను. నా గత చిత్రం ('ఆచార్య') ప్రేక్షకులను నిరాశ పరిచింది.. అయితే ఆ మూవీకి నేను చేయాల్సిన ధర్మం చేశాను.. దాన్ని చెప్పుకుంటే చిన్నదైపోతుంది. చాలా పెద్ద మొత్తాన్ని (పారితోషికం) నాది కాదని వదిలేశాను.. అలాగే రామ్ చరణ్ కూడా ఇచ్చేశాడు. నేను వదులుకున్నది బయ్యర్లని కాపాడుతుందనే సంతృప్తి దక్కింది. ఇప్పుడు 'గాడ్ ఫాదర్' హిట్ కూడా నాది అనుకోను.. యూనిట్ అందరిదీ.

మలయాళ హిట్ మూవీ 'లూసిఫర్'కి రీమేక్‌గా 'గాడ్ ఫాదర్' చేయాలనే ఆలోచన ఎవరిది?

'లూసిఫర్'లో చిన్న చిన్న మార్పులు చేస్తే ఈ కథ నాకు కరెక్ట్‌గా సెట్ అవుతుందని రామ్‌చరణ్‌కి దర్శకుడు సుకుమార్ చెప్పాడు. చరణ్ నాతో ఆ మాట అనగానే ఆ సినిమా రెండోసారి చూశాను. సుకుమార్ ఐడియా ఇచ్చాడు కానీ తర్వాత అందుబాటులో లేడు (నవ్వుతూ). ఆ తర్వాత ఒకరిద్దరు దర్శకులతో చర్చలు జరిపాం. మోహన్‌రాజా పేరును చరణ్ చెప్పగానే నమ్మకం కలిగింది. రచయిత సత్యానంద్‌తో కలిసి టీమ్ అంతా చక్కని మార్పులు చేసి, 'గాడ్ ఫాదర్'ని అద్భుతంగా మలిచారు. ఈ సినిమా చూసి నాగార్జున, వెంకటేష్, కొందరు దర్శకులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

'గాడ్ ఫాదర్'లో పాటలు, డ్యాన్స్‌లు లేవు.. మీ ఫ్యాన్స్ నుంచి ఎలాంటి స్పందన వచ్చింది?

ఇది చాలా పవర్‌ఫుల్ సబ్జెక్ట్. పాటలు, డ్యాన్స్‌లు లేవని ఎక్కడా నెగిటివ్ ఫీడ్ బ్యాక్ రాలేదు. సినిమా చూసినప్పుడు పాటలు లేవనే ఫీలింగ్ కలగకుండా నేపథ్య సంగీతంతో తమన్ ప్రాణం పోశాడు. ఈ సినిమాకి 'గాడ్ ఫాదర్' టైటిల్ సూచించింది కూడా తమనే.

ఈ మూవీలో సత్యదేవ్, పూరి జగన్నాథ్, సర్వదమన్ బెనర్జీ పాత్రలు మీ ఎంపికేనా?

ఇందులో సీఎం పాత్రకి సర్వదమన్ బెనర్జీ అయితే బావుంటుందనుకున్నాం. చాలా కాలంగా నటనకు దూరంగా ఉన్న ఆయన మా కోరిక మేరకు నటించారు.. ఆ పాత్రకి మంచి స్పందన వచ్చింది. ఈ చిత్రంలో నాకు, పూరి జగన్నాథ్‌కి మధ్య కాంబినేషన్ సీన్ ముందు అనుకోలేదు.. అయితే తను కావాలని అడగడంతో జైల్లో మా ఇద్దరి మధ్య వచ్చే సీన్ పెట్టాం. సత్యదేవ్ కూడా అందరూ వావ్ అనేలా తన పాత్ర చేశాడు. నయనతార చాలా అద్భుతంగా చేసింది. సల్మాన్ ఖాన్ ఆలోచన మోహన్ రాజాదే. అయితే సల్మాన్‌తో రామ్ చరణ్ మాట్లాడటంతో నాపై ప్రేమతో ఒప్పుకున్నారు.

ఓ వైపు సినిమాలు, మరోవైపు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అలాగే ఇండస్ట్రీ పెద్దగా ఉన్నారు. ఇన్ని బాధ్యతలు ఎలా నిర్వర్తిస్తున్నారు?

ప్రేక్షకులు, ఇండస్ట్రీ నన్నెంతగానో ఆదరించింది. వారు ఇచ్చిన ప్రేమ, అభిమానంతోనే ఈ స్థాయిలో ఉన్నాను కాబట్టి వారి పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతోనే ఉంటాను. ఆ కృతజ్ఞతని మాటల రూపంలో కాకుండా చేతల రూపంలో తీర్చుకోవాలని ఇన్ని బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

చాలా సందర్భాల్లో మీరే ఒక అడుగు వెనక్కి తగ్గినట్లు కనిపిస్తారు.. ఎందుకిలా?

నిజాలు నిలకడగా తేలుతాయనే మాటని నమ్ముతాను. ఇది నమ్మాను కాబట్టే.. నన్ను ఎద్దేవా చేసిన వారే మళ్లీ వారి తప్పుని తెలుసుకొని నా దగ్గరికి వచ్చినప్పుడు ప్రేమగా దగ్గరకి తీసుకుంటాను. నాకు తెలిసిన ఫిలాసఫీ ఇది. ఇక్కడ ఉన్నన్ని రోజులు బ్యాంకు బ్యాలెన్స్ ఎంత పెంచుకున్నామన్నది ముఖ్యం కాదు.. ఎంతమంది మనసులకు దగ్గరయ్యానన్నదే నాకు ముఖ్యం. 'ప్రజారాజ్యం' పార్టీ ఉండి ఉంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏదో ఒకదానికే పరిమితం అయ్యేవాణ్ణి. ఒక నటుడిగా రెండు రాష్ట్రాల ప్రజలు నన్ను బాగా ఆదరిస్తున్నారు.. అందుకు సంతోషంగా ఉంది.

ఎందరో సీనియర్ దర్శకులతో పని చేశారు. ఇప్పుడు యంగ్ డైరెక్టర్స్‌తో పని చేయడం ఎలా ఉంది?

గతంలో కంటే ఇప్పుడు సమాచారం అన్నది అపరిమితంగా దొరుకుతోంది. యువ దర్శకులు కొత్త విషయాలని చాలా చక్కగా నేర్చుకుంటున్నారు.. దాన్ని చూపించడానికి వారికి పుష్కలమైన అవకాశాలున్నాయి. నా ఇమేజ్, వారు కొత్తగా చూపించే విధానం బాగుంటుందని నమ్ముతాను.. అందుకే యువ దర్శకులతో ప్రయాణించడానికి ఎక్కువ ఇష్టపడతాను.

'సైరా' మీ కలల ప్రాజెక్ట్ అన్నారు.. అలాంటి పాత్రలు ఇంకా ఏవైనా చేయాలని ఉందా?

అలా ఏమీ లేదు. 'సైరా' సంతృప్తినిచ్చింది. బాబీ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్‌లో చేస్తున్న సినిమాలో నా నుండి అభిమానులు, ప్రేక్షకులు కోరుకునే కమర్షియల్ అంశాలు ఉంటాయి. అలాగే 'భోళా శంకర్'లోనూ మంచి వినోదం ఉంటుంది.

మీరు, పవన్ కల్యాణ్ కలసి నటించే అవకాశం ఉందా?

తమ్ముడితో సినిమా చేయాలనే ఉత్సాహం నాకూ, అన్నయ్యతో చేయాలని తనకీ ఉంది. ఇద్దరు స్టార్ హీరోలతో మల్టీస్టారర్ సినిమా నిర్మించే ట్రెండ్ ఇప్పుడు తెలుగులో ఉంది. మంచి కథ కుదిరినప్పుడు తప్పకుండా చేస్తాం.

సల్మాన్ మీ చిత్రంలో స్పెషల్ రోల్ చేశారు. వేరే భాషల్లో మీరు స్పెషల్ రోల్ చేస్తారా?

కథ, పాత్ర నచ్చితే తప్పకుండా చేస్తాను. అందరూ చేయాలని కోరుకుంటాను. భాష, ప్రాంతీయ బేధాలు లేకుండా ఇండియన్ సినిమా అనే పేరు రావాలనేది నా కోరిక. 'బాహుబలి, కేజీఎఫ్, ఆర్ఆర్ఆర్' చిత్రాలతో సౌత్, నార్త్ అనే హద్దులు చెరిగిపోయాయని భావిస్తాను.. ఇది మంచి పరిణామం.

కొందరు దర్శకులు సెట్స్‌లో డైలాగులు రాస్తున్నారని ఆ మధ్య అన్నారు?

తప్పనిసరి పరిస్థితుల్లో సెట్స్‌లో డైలాగ్‌లు మార్చడంలో తప్పు లేదు. కానీ, ప్రీ ప్రొడక్షన్‌కి ఎక్కువ టైమ్ తీసుకుని, బౌండెడ్ స్క్రిప్ట్‌తో సెట్స్‌కి వెళితే సమయం, డబ్బు వృథా కావు. ఆ ఆలోచనతో ఆ మాట అంటే, కొందరు వేరేలా ఆపాదించుకున్నారు. 'గాడ్ ఫాదర్' ప్రీ ప్రొడక్షన్ వర్క్‌ని మోహన్ రాజా అద్భుతంగా చేశారు. దానివల్ల సెట్స్‌లో ఆలస్యం కాకుండా టైమ్, డబ్బు కలిసొస్తాయి.

ఐదేళ్లు సభ్యత్వం ఉంటేనే పోటీకి అర్హులు

- 'మా' అధ్యక్షుడు విష్ణు మంచు


'మా' కార్యవర్గంతో విష్ణు మంచు

''మా (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) సభ్యత్వం కఠినంగా ఉండేలా నిర్ణయం తీసుకున్నాం. కనీసం రెండు సినిమాల్లో నటించిన వారికే శాశ్వత సభ్యత్వం ఇస్తాం. ఐదేళ్ల పాటు శాశ్వత సభ్యత్వం ఉంటేనే 'మా' ఎన్నికల్లో పోటీకి అర్హులు'' అని 'మా' అధ్యక్షుడు విష్ణు మంచు అన్నారు. 'మా' అధ్యక్షుడిగా విష్ణు బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విష్ణు మంచు మాట్లాడుతూ– ''మా' ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలలో 90శాతం పూర్తి చేశాం. నటీనటుల అవకాశాల కోసం ప్రత్యేక బుక్‌లెట్ తయారు చేశాం. 'మా' సొంత భవనం కోసం రెండు ప్రతిపాదనలు వచ్చాయి.. వాటిని పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం. 'మా' ప్రతిష్టను దెబ్బ తీసేలా మీడియా ముందు మాట్లాడినా, పోస్టులు పెట్టినా చర్యలు తీసుకుంటాం. నేను ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు 'మా'లో ఎంతో అలజడి ఉండేది.. ప్రస్తుతం సద్దుమణిగింది. నాపై పోటీ చేసి ఓడి, 'మా' సభ్యత్వానికి రాజీనామా చేసిన ప్రకాశ్‌రాజ్‌తో ఇప్పటికీ మంచి సంబంధాలు ఉన్నాయి'' అన్నారు. నటుడు, నిర్మాత మంచు మోహన్ బాబు మాట్లాడుతూ– ''మా' అంటే ఒకే కుటుంబం. సభ్యులందరూ కలిసి మెలిసి ఉండాలన్నదే మా అభిమతం'' అన్నారు.

క్రేజీ ఫెలో కోసం బరువు తగ్గాను

- ఆది సాయికుమార్



"క్రేజీ ఫెలో'ని ఎంజాయ్ చేస్తూ, చేశాను. ప్రేక్షకులకు మంచి ఎంటర్‌టైనర్ మూవీ చూశామనే అనుభూతి కలిగిస్తుంది" అన్నారు ఆది సాయికుమార్. ఫణికృష్ణ సిరికి దర్శకత్వంలో ఆది సాయికుమార్ హీరోగా కేకే రాధామోహన్ నిర్మించిన 'క్రేజీ ఫెలో' ఈ నెల 14న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆది సాయికుమార్ చెప్పిన విశేషాలు...

● చెప్పింది పూర్తిగా వినకుండా కష్టాలు కొని తెచ్చుకునే యువకుడి పాత్రను 'క్రేజీ ఫెలో'లో చేశాను. ఫణి కృష్ణ చాలా మంచి కథ రాసుకున్నాడు. ఈ చిత్రంలో ఆర్గానిక్ కామెడీ ఉంటుంది. కామెడీ టైమింగ్‌లోనూ ఫణి స్పెషల్ కేర్ తీసుకున్నాడు. సినిమా పట్ల అందరం చాలా ఎగ్జయిటింగ్‌గా ఉన్నాం. కథలో సెకండాఫ్ మంచి ఎమోషన్ సీన్స్ ఉన్నాయి. ఈ సినిమా కోసం ఫ్రెష్ లుక్ ట్రై చేశాను.. బరువు తగ్గాను. ● నేను హీరోగా చేసే కొన్ని సినిమాల కథలను నాన్న (నటుడు సాయికుమార్)గారు వింటారు. 'క్రేజీ ఫెలో' కథ విని, హ్యాపీ ఫీలయ్యారు. నాన్నగారి అభిప్రాయం తీసుకోకుండా నేను చేసిన కొన్ని సినిమాలు అంతగా వర్కౌట్ కాలేదు. 'గాలిపటం' సినిమా కథ బాగుంది కానీ క్లయిమాక్స్ కాస్త మార్చితే బాగుంటుందని నాన్నగారు సలహా ఇచ్చారు. కానీ మేం ఒప్పుకోలేదు. ఆడియన్స్ ఆ క్లయిమాక్స్ ఒప్పుకోలేదు. ఇలా నాన్నగారి జడ్జిమెంట్ బాగుంటుంది. ● ప్రస్తుతం 'టాప్ గేర్', 'సీఎస్ఐ: సనాతన్' సినిమాలు చేస్తున్నాను. అలాగే 'పులి-మేక' అనే వెబ్ సిరీస్ చేశాను. నవంబరులో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కావొచ్చు. 'అమరన్ ఇన్ సిటీ' సినిమా షూటింగ్ ఇరవై శాతం పూర్తయింది. కొన్ని కారణాల వల్ల ఈ సినిమా తాత్కాలికంగా ఆగింది.

అన్ని కథలు విన్నా ఏడు సినిమాలే చేశా!



● విశ్వంత్

''నేను ఒక్కడినే ఫైట్స్, డ్యాన్స్ చేసే తరహా సినిమాలకు ప్రస్తుతం దూరంగా ఉంటున్నాను. కానీ హిందీలో రణ్‌బీర్ కపూర్ చేసిన 'రాక్‌స్టార్'లాంటి సినిమా వస్తే చేస్తాను. నేనిప్పటి వరకు దాదాపు 185 కథలు విన్నాను. కానీ ఏడు సినిమాలే చేశాను. కేవలం డబ్బే కాదు.. గౌరవప్రదమైన సినిమాలూ చేయాలని అనుకుంటాను'' అన్నారు విశ్వంత్ దుద్దుంపూడి. సంతోష్ దర్శకత్వంలో విశ్వంత్ దుద్దుంపూడి, మాళవికా సతీషన్ జంటగా సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్'. వేణుమాధవ్ పెద్ది, కె. నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా విశ్వంత్ మాట్లాడుతూ – ''బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్' మంచి లవ్ అండ్ ఎమోషనల్ స్టోరీ. అమ్మాయిలకు దూరంగా ఉండాలనుకునే ఓ వ్యక్తి ప్రేమలో ఎలా పడ్డాడు? అతను ఎందుకు అమ్మాయిలకు దూరంగా ఉండాలని అనుకున్నాడు? అన్నదే ఈ సినిమా కథాంశం. ప్రస్తుతం హీరో రామ్‌చరణ్, దర్శకుడు శంకర్‌గార్ల కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమాలో కీ రోల్ చేస్తున్నాను. చైతన్య దర్శకత్వంలో నేను హీరోగా చేసిన 'కథ వెనుక కథ' డిసెంబరులో రిలీజ్ కావొచ్చు. ఇంకా 'నమో', 'కాదల్', 'తారాతీరం' అనే సినిమాలు చేస్తున్నాను'' అన్నారు.

ప్రేమకథ


● అభిరామ్, సాత్విక

అభిరామ్ వర్మ , సాత్వికా రాజ్ జంటగా బాలు శర్మ దర్శకత్వంలో ఏవీఆర్ స్వామి, కీర్తన, స్నేహల్ జంజాల నిర్మించిన చిత్రం 'నీతో'. ఈ చిత్రం నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా జరిగిన ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకకు నిర్మాత రాజ్ కందుకూరి, హీరో శివ కందుకూరి, నటుడు శివ, ఐ.ఎ.ఎస్ సురేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభిరామ్ వర్మ మాట్లాడుతూ – ''నా యాక్టింగ్ లవ్‌స్టోరీలకు పనికి రాదన్నట్లుగా కొందరు మాట్లాడారు. దాంతో మంచి లవ్‌స్టోరీ చేయాలనే కసి పెరిగింది. బాలు శర్మగారు చెప్పిన కథ నచ్చడంతో ఈ డిఫరెంట్ లవ్‌స్టోరీ చేశాను'' అన్నారు. ''యూత్ ఆడియన్స్ మెచ్చే డిఫరెంట్ కంటెంట్‌తో రూపొందిన ఫ్రెష్ లవ్‌స్టోరీ 'నీతో''' అన్నారు దర్శక-నిర్మాతలు. ''ఫ్యామిలీతో చూసే విధంగా ఈ సినిమా ఉంటుంది. అందుకే నేను రిలీజ్ చేస్తున్నాను'' అన్నారు పీవీఆర్ ఉదయ్.


'ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే అన్నం పెట్టే అన్నపూర్ణగా తీర్చిదిద్దాలనేది నా స్వప్నం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4 వెల: ₹ 5.50

సంపుటి: 15 సంచిక: 203

శుక్రవారం 14-10-2022

SIMULTANEOUSLY PRINTED AT SRIKAKULAM | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL




ఫైనల్లో భారత్ మహిళలు

ఆసియా కప్ సెమీస్‌లో థాయిలాండ్‌పై ఘన విజయం -IVలో



మార్కెట్లు పతనం

ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్ల భయాలు.. సెన్సెక్స్ 391 పాయింట్ల పతనం -IVలో



'రెఫరెండం'పై ఐరాస తీర్మానం

ఉక్రెయిన్‌లో రష్యా దమనకాండను నిరసిస్తూ ఐక్యరాజ్యసమితి ముసాయిదా తీర్మానం తెచ్చి ఆమోదించింది.


వివరాలు 6లో



ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

21వ శతాబ్దపు ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. హిమాచల్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించారు.

వివరాలు 6లో



అభిషేక్ రావు కస్టడీ పొడిగింపు

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అభిషేక్‌రావు కస్టడీని సీబీఐ కోర్టు మరో 2 రోజులు పొడిగించింది.

వివరాలు 14లో



నెహ్రూయే కారణం

కశ్మీర్ సమస్యకు దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూయే కారణమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఆరోపించారు.

వివరాలు 6లో

ఇవెక్కడి దుర్మార్గపు రాతలు రామోజీ!

- ఎంవీవీ బిల్డర్.. భూ యజమానులతో 2018లోనే అగ్రిమెంట్
- ఇవన్నీ మీరు రాసినవే.. కానీ అప్పటికాయన ఎంపీ కాదు కదా?
- అప్పటికింకా కనీసం వైఎస్సార్‌సీపీలో చేరలేదు కూడా
- ఒక వ్యాపారిగా ప్రైవేటు వ్యక్తులతో చేసుకున్న ఒప్పందమది
- దానిక్కూడా రాజకీయాలు అంటగడుతూ దిగజారిపోతారా?
- ఇవన్నీ చంద్రబాబు హయాంలోనే జరిగాయని చెప్పాలిగా?
- ఆ నిర్మాణానికి అనుమతులిచ్చింది కూడా బాబు హయాంలోనే
- 2019 మార్చి 11న జీవీఎంసీ అనుమతించేనాటికి అధికారంలో ఉన్నది చంద్రబాబే
- ఇవి దాచిపెట్టి రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లటమెందుకు?

7లో

బడుల పైనా రాజకీయాలా?

స్కూలు పిల్లలు, పాఠశాలలపై స్థాయికి మించి వక్రీకరణలు

- విద్యాశాఖపై సమీక్షలో సీఎం జగన్
- ఇంగ్లిష్ మీడియం చదవలేక మానేస్తున్నారట!..
- ఇలాంటి వక్రీకరణల వెనుక వారి ఉద్దేశమేంటి?.. పిల్లలను ఇంగ్లిష్ మీడియానికి దూరం చేయాలనే కదా!
- పిల్లల భవిష్యత్‌కు నైతిక స్థైర్యాన్ని ఇవ్వాల్సిన వాళ్లే ఇలా చేయడం దారుణం
- విద్యా, వ్యవసాయం, ఆరోగ్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత
- ఇంత చేస్తున్నా ఓ వర్గం మీడియా నిరంతరం దుష్ప్రచారం
- 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు కలిపి 5,18,740 ట్యాబ్‌లు
- ట్యాబ్‌లు రాగానే బైజూస్ కంటెంట్ అప్‌లోడ్ చేయాలి
- మిగిలిన విద్యార్థులందరికీ అందుబాటులో ఈ–కంటెంట్
- పాఠ్య పుస్తకాల్లో కూడా పొందుపరచాలి.. విద్యా కానుక మరింత మెరుగ్గా ఇచ్చేందుకు చర్యలు
- యూనిఫాం క్లాత్, బ్యాగ్‌ల సైజు, కుట్టు కూలి పెంపు



గవర్నర్‌తో సీఎం జగన్ భేటీ 2లో

గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సతీమణి వైఎస్ భారతి

సాక్షి, అమరావతి: 'రాష్ట్రంలో రాజకీయాలు చాలా అన్యాయంగా నడుస్తున్నాయి. ఓ వర్గం మీడియా ప్రభుత్వంపై నిరంతరం దుష్ప్రచారం చేస్తోంది. చివరకు వారి స్వార్థం కోసం స్కూలు పిల్లలనూ రాజకీయాల్లోకి లాగుతున్నారు. విద్యార్థులని కూడా చూడకుండా వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు' అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా

మిగతా 2వ పేజీలో ▶

వరద బాధితులకు అండగా నిలవండి

- అనంతపురంలో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.2 వేలు
- బియ్యం, పామాయిల్, కందిపప్పు తదితర 5 రకాల నిత్యావసరాలు
- అధికారులకు సీఎం జగన్ ఆదేశం

2లో

హిజాబ్‌పై 'సుప్రీం' భిన్నతీర్పులు

- నిషేధాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ గుప్తా
- విభేదించిన న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు ధూలియా
- తుది తీర్పు కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిశీలనకు కేసు
- రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసి కేసును విచారించాలని సిఫారసు

■ హిజాబ్‌పై నిషేధం ఎత్తివేయడానికి నిరాకరిస్తూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలవ్వగా.. దీనిపై సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ భిన్నమైన తీర్పులిచ్చింది. కర్ణాటక హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ గుప్తా.. దానిని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేశారు. బెంచ్‌లోని మరో న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు ధులియా హిజాబ్ ధరించడం వారి ఎంపికని, ఆడపిల్లల చదువుకే తాను ప్రాధాన్యం ఇస్తానని స్పష్టం చేశారు.



6లో

పాఠశాల గేటు దగ్గర హిజాబ్‌ని వదిలి తరగతి గదిలోకి వెళ్లమంటే విద్యార్థిని గౌరవం, గోప్యతపై దాడి చేయడమే. ఇది కచ్చితంగా ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమే. హిజాబ్ ధరించడం ఇస్లాం ప్రకారం తప్పనిసరా, కాదా అన్నది ముఖ్యం కాదు. దానిని ధరించడమనేది ఒక ఎంపిక. చదువుకోవడానికి బాలికలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో మనకందరికీ తెలుసు. ఆంక్షల ద్వారా ముస్లిం బాలికల జీవితాల్ని మనం మెరుగుపరుస్తున్నామా? లేదా? ఆలోచించాలి. హిజాబ్‌ను నిషేధించాల్సిన అవసరం లేదు.

\- జస్టిస్ సుధాంశు

కళాశాల యాజమాన్యం హిజాబ్‌పై నిషేధం విధించడం ఆర్టికల్ 25కి భంగకరమా? విద్యా సంస్థల్లో యూనిఫామ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కర్ణాటక ప్రభుత్వం జారీ చేసిన జీవో.. ఆర్టికల్ 14, 15లను ఉల్లంఘించడమా? రాజ్యాంగం ఇచ్చిన గౌరవం, సోదర భావాన్ని ఆ జీవో అడ్డుకుంటుందా? ఇస్లాం ప్రకారం హిజాబ్ తప్పనిసరైతే స్కూల్‌లో కూడా ధరిస్తానని అడిగే హక్కు విద్యార్థులకు ఉంటుందా? నా అభిప్రాయం ప్రకారం కర్ణాటక హైకోర్టు వీటిని అతిక్రమించలేదు.

\- జస్టిస్ హేమంత్ గుప్తా

న్యూస్‌రీల్

'విశాఖ రాజధాని'ని.. ఈసారి చేజార్చుకోం



'అభివృద్ధిలో ఉత్తరాంధ్ర బాగా వెనుకబడిపోయింది. గతంలో రాజధాని అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. ఇప్పుడు మళ్లీ ఆ పరిస్థితి తలెత్తకూడదనే అందరం ఏకతాటిపైకి వచ్చాం' అని ఉత్తరాంధ్ర నాన్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొ.హనుమంతు లజపతిరాయ్ వివరించారు.

వివరాలు 13లో ▸

ఉత్తరాంధ్ర కోసం యువకుడి ఆత్మహత్యాయత్నం



విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలని కోరుతూ అనకాపల్లి జిల్లా చోడవరంలో ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. ఈ ఘటనలో యువకుడితో పాటు మరో ముగ్గురికి గాయాలయ్యాయి.

వివరాలు 7లో ▸

దివ్యాంగులకు రిజర్వేషన్ పెంపు

- ఉద్యోగాలు, పదోన్నతుల్లో 3 నుంచి 4 శాతానికి
- నిర్ధారిత వైకల్యాలున్న వారికి వర్తింపు
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ డాక్టర్ సమీర్‌శర్మ



సాక్షి, అమరావతి: దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకనుంచి ప్రభుత్వ ఉద్యోగాలు, పదోన్నతుల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం మూడుశాతం ఉన్న రిజర్వేషన్‌ను నాలుగు శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. నిర్ధారిత వైకల్యాలున్న వారికి నాలుగు శాతం రిజర్వేషన్ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఏశాఖలోనైనా రిజర్వేషన్ల నుంచి మినహాయింపు అవసరమైతే అందుకు తగిన కారణాల సమర్థనతోపాటు ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కమిటీ అనుమతి తీసుకోవాలని తెలిపారు. ఈ రిజర్వేషన్ పెంపునకు అనుగుణంగా ఏపీ స్టేట్ సబార్డినేట్ సర్వీస్ రూల్స్–1996లో సవరణలు చేయనున్నట్లు పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల చట్టం–2016లోని సెక్షన్–34 ప్రకారం ప్రభుత్వ నియామకాలు, పదోన్నతుల్లో నిర్ధారిత వైకల్యాల వ్యక్తులకు నాలుగుశాతం రిజర్వేషన్ కల్పిస్తూ 2020 ఫిబ్రవరి 19వ తేదీన మహిళా శిశు సంక్షేమ, వికలాంగుల సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీచేసింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు, పదోన్నతుల్లో దివ్యాంగులకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించింది.

రొయ్య రైతుకు బాసట

రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో ఆక్వా ఫీడ్ ధర తగ్గింపు.. రొయ్య ధర పెంపు

- ఆక్వా సాధికార కమిటీ భేటీలో నిర్ణయం.. ఫీడ్ టన్నుకి పెంచిన రూ.2,600 ఉపసంహరణ
- కౌంట్ ధరలు రూ.40 నుంచి రూ.55 వరకు పెంపు
- అంగీకరించిన ఫీడ్ కంపెనీలు, రొయ్యల ప్రాసెసర్లు
- 17వ తేదీ నుంచి అమలు
- ఇకపై ప్రభుత్వంతో చర్చించిన తర్వాతే ధరలపై నిర్ణయం



సాక్షి, అమరావతి: ఆక్వా ఫీడ్ ధరలను ఇష్టారీతిన పెంచడం, రొయ్యల కౌంట్ ధరలను తగ్గించడంపై సీఎం వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆక్వా ఫీడ్ తయారీ కంపెనీలు, ప్రాసెసర్లు దిగి వచ్చారు. పెంచిన ఆక్వా ఫీడ్ ధరలను పూర్తిగా ఉపసంహరించుకోవడంతో పాటు రొయ్యల కౌంట్ ధరలను పెంచేందుకు అంగీకరించారు. గురువారం మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనంలో జరిగిన ఆక్వా సాధికార కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 17 నుంచి దీనిని అమలు చేస్తామని ప్రకటించారు. రొయ్యల ఫీడ్ ధరలు ఇష్టానుసారం పెంచుతున్నారని, కౌంట్ ధరలు తగ్గిస్తున్నారంటూ ఆక్వా రైతులు ఫిర్యాదు చేయడంతో, ఈ వ్యవహారంపై సీఎం వైఎస్ జగన్ సీరియస్ అయ్యారు. మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నేతృత్వంలో సాధికార కమిటీని ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన కమిటీ తొలిభేటీలో మంత్రుల ఆదేశాల మేరకు ఆక్వా రైతులు, ఫీడ్ తయారీదారులు, ప్రాసెసర్లతో గురువారం సాయంత్రం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మంత్రి అప్పలరాజు నేతృత్వంలో జరిగిన

మిగతా 13వ పేజీలో ▶

17వ తేదీ నుంచి పెరగనున్న కౌంట్ ధరలు (రూ.లలో)

కౌంట్	ప్రస్తుత ధర	పెరగనున్న ధర
100	220	240
90	230	250
80	255	275
70	275	295
60	295	315
50	315	335
40	375	395
30	415	435



నేడు వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కారాల ప్రకటన 2లో

కృష్ణానదిపై కేబుల్ బ్రిడ్జికి ఓకే

- రూ.1,082.56 కోట్లతో 30 నెలల్లో నిర్మిస్తామన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- పుట్టపర్తి–కోడూరు మధ్య నాలుగు లేన్ల రహదారికి ఆమోదం

2లో

ఇదండీ సంగతి



విద్య, వైద్యంలో ఏపీ విధానం అద్భుతం

బ్రిటన్ డిప్యూటీ హైకమిషనర్ విన్ ఓవెన్ వెల్లడి

- సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో ఈ రంగాల్లో అభివృద్ధి.. 104, 108 కాల్ సెంటర్ వ్యవస్థ బాగుంది
- బ్రిటన్‌లోనూ వీటిని అమలు చేస్తాం.. బ్రిటిష్ జర్నల్‌లో ప్రచురిస్తాం
- ఫ్యామిలీ డాక్టర్ విధానానికి సహకారం అందిస్తాం.. అత్యాధునిక క్యాన్సర్ వైద్యానికి మేమూ సహకరిస్తాం
- 17 వైద్య కళాశాలల నిర్మాణం ప్రశంసనీయం.. వైద్య శాఖ మంత్రి రజినితో డిప్యూటీ హైకమిషనర్ బృందం



బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌ను సన్మానిస్తున్న మంత్రి విడదల రజిని

సాక్షి, అమరావతి: సీఎం జగన్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషి, అనుసరిస్తున్న విధానాలు అద్భుతమని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ హెచ్ ఈ గారెత్ విన్ ఓవెన్ చెప్పారు. ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలోని 104, 108 కాల్ సెంటర్లను

మిగతా 13వ పేజీలో ▶

'రుషికొండ'లో ఏ నిబంధనలనూ ఉల్లంఘించలేదు

- పర్యావరణ, అటవీ శాఖ అనుమతులు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ప్రభుత్వ భవనాల నిర్మాణాలు
- 5.18 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టే అవకాశమున్నా 2.70 ఎకరాల్లోనే చేస్తున్నాం
- మిగిలిన స్థలంలో చెట్ల పెంపకం చేపట్టాం.. అక్కడ నిర్మిస్తున్న వన్నీ ప్రభుత్వ భవనాలే
- కొండను పూర్వ స్థితికి తీసుకొచ్చే పనులూ చేస్తున్నాం.. వివరాలను కోర్టు ముందుంచుతాం
- హైకోర్టుకు నివేదించిన సర్కార్
- అంగీకరించిన ధర్మాసనం

13లో

నెటాప్స్ ముసుగులో టెర్రర్ సాఫ్ట్!

షెల్ కంపెనీతో రూ.284 కోట్లు స్వాహా

- టీడీపీ హయాంలో ఫైబర్‌నెట్ కుంభకోణం
- కీలక సూత్రధారి కనుమూరి కోటేశ్వరరావు అరెస్టు
- కేసు దర్యాప్తులో సీఐడీ కీలక ముందడుగు



సాక్షి, అమరావతి: టీడీపీ హయాంలో చోటు చేసుకున్న ఫైబర్‌నెట్ ప్రాజెక్టు కుంభకోణంలో కీలక పాత్రధారి కనుమూరి కోటేశ్వరరావును సీఐడీ తాజాగా అరెస్టు చేసింది. షెల్ కంపెనీల ముసుగులో రూ.284 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లు దర్యాప్తులో గుర్తించారు. ఆ నిధులను నాటి ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ సన్నిహితుడు, ఫైబర్ నెట్ కుంభకోణంలో ప్రధాన నిందితుడైన వేమూరి హరిప్రసాద్ కంపెనీలకు మళ్లించినట్లు వెల్లడైంది. ఈ కేసులో కనుమూరిని ఏ–23గా సీఐడీ పేర్కొంది. ఈ కుంభకోణంపై సీఐడీ దర్యాప్తు మొదలు కాగానే విదేశాలకు ఉడాయించడంతో కనుమూరిపై సీఐడీ లుక్ అవుట్ నోటీస్ జారీ చేసింది. ఈ నెల 12న అమెరికా నుంచి తిరిగి వచ్చిన నిందితుడిని శంషాబాద్ విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకుని సీఐడీ అధికారులకు సమాచారమిచ్చారు. సీఐడీ అధికారుల బృందం హైదరాబాద్ చేరుకుని కనుమూరి కోటేశ్వరరావును అరెస్టు చేసింది. నిందితుడికి న్యాయస్థానం ఈ నెల 21వరకు రిమాండ్ విధించడంతో విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

కీలక పురోగతి

టీడీపీ హయాంలో ఇన్‌క్యాప్ వీసీగా ఉన్న కె.సాంబశివరావు, ఫాస్ట్‌లేన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ డైరెక్టర్

మిగతా 13వ పేజీలో ▶

సీఎం జగన్‌ను కలిసిన క్రిబ్‌కో చైర్మన్ చంద్రపాల్‌సింగ్ యాదవ్

సర్వేపల్లిలో ఏర్పాటు కానున్న క్రిబ్‌కో బయో ఇథనాల్ ప్లాంట్ శంకుస్థాపనకు సీఎం జగన్‌కు ఆహ్వానం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న క్రిబ్‌కో చైర్మన్

సాక్షి,అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని క్రిబ్‌కో చైర్మన్ డాక్టర్ చంద్రపాల్ సింగ్‌యాదవ్ కలిశారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో గురువారం వారి భేటీ జరిగింది. ఈ ఏడాది డిసెంబర్‌లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో క్రిబ్‌కో బయో ఇథనాల్ ప్లాంట్ శంకు స్థాపనకు సీఎం జగన్‌ను ఆయన ఆహ్వానించారు. రూ.300 కోట్లతో మొదటి దశ నిర్మాణ పనులను క్రిబ్‌కో ప్రారంభించనుంది. దీంతో పాటు డీఏపీ కాంప్లెక్స్ ఎరువుల తయారీకి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటుపై కూడా సీఎం జగన్‌తో క్రిబ్‌కో చైర్మన్ చర్చించారు. దానికి సీఎం సానుకూలంగా స్పందించారు. ఏపీలో పెట్టుబడులు, అవకాశాలపైనా వారు చర్చించారు. ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికైనా సిద్ధంగా ఉన్నామని సీఎం జగన్ ఆయనకు తెలియజేశారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను ఆయనకు సీఎం వివరించారు. సుశిక్షితులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు ఏపీలో అందుబాటులో ఉన్నాయని సీఎం చెప్పారు. సమావేశంలో క్రిబ్‌కో వైస్ చైర్మన్ వల్లభనేని సుధాకర్‌చౌదరి, క్రిబ్‌కో ఎండీ రాజన్‌చౌదరి, మార్కెటింగ్ డైరెక్టర్ వీఎస్ఆర్ ప్రసాద్ తదితరులున్నారు.

విశాఖ ఉక్కుకు తగినంత బొగ్గు సరఫరా చేయండి

కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి బీజేపీ ఎంపీ జీవీఎల్ వినతి

సాక్షి, న్యూఢిల్లీ/ఎంవీపీ కాలనీ(విశాఖ తూర్పు) : విశాఖ ఉక్కు కర్మాగారానికి తగినంత బొగ్గు సరఫరా చేయడంతో పాటు అవసరమైన క్రెడిట్ సౌకర్యాన్ని అందించాలని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వ రంగ ఉక్కు కర్మాగారంలో క్యాప్టివ్ బొగ్గు, ఇనుప ఖనిజం గనులు లేనందున దశాబ్దాలుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని, ఫలితంగా ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉక్కు సంస్థల కంటే దాని ఉత్పత్తి వ్యయం చాలా ఎక్కువగా ఉందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల స్టీల్ ఉత్పత్తికి దేశీయ బొగ్గు అందుబాటులో లేకపోవడం, దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధర కారణంగా స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి దెబ్బతిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైమ్ కోకింగ్ బొగ్గు, మీడియం కోకింగ్ బొగ్గును కేంద్ర బొగ్గు శాఖ ఆధ్వర్యంలోని కోల్ ఇండియా లిమిటెడ్‌కు అనుబంధ సంస్థలైన భారత్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్).. బాయిలర్ బొగ్గును మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్(ఎంసీఎల్) సరఫరా చేసస్తున్నాయన్నారు. అయితే తగినంత బొగ్గు సరఫరా లేకపోవడం వల్ల విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తన పూర్తి సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయిన పరిస్థితి ఏర్పడిందని జీవీఎస్ ఆందోళన వ్యక్తం చేశారు.

కర్ణాటక ఎమ్మెల్యేకు రెండు నెలల జైలు శిక్ష

బనశంకరి: కర్ణాటకలోని బెంగళూరు చిక్కపేటే నియోజకవర్గ ఎమ్మెల్యే ఉదయ్‌గరుడాచార్ (బీజేపీ) కు రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ నగర 42వ ఏసీఎంఎం కోర్టు తీర్పు చెప్పింది. గత ఎన్నికల సమయంలో నామినేషన్ల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం అందించారనే కేసులో గురువారం తుది విచారణ జరిగింది. ఆరోపణలు నిజమేనని నిర్ధారణ కావడంతో జడ్జి జి.ప్రీత్ ఈ మేరకు తీర్పు చెప్పారు. రూ.10,000 జరిమానా కూడా విధించారు. మూడేళ్ల కంటే తక్కువ వ్యవధి శిక్ష కావడంతో ఎమ్మెల్యే బెయిల్ పిటిషన్ వేయగా, జడ్జి మంజూరు చేశారు.

కలిసికట్టుగా పనిచేస్తే మళ్లీ ఘన విజయం

ఆలూరు నియోజకవర్గ కార్యకర్తలకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం





వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- మరో 18–19 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు.. ఈ రోజు నుంచే సన్నద్ధం
- మూడేళ్లలో మీ నియోజకవర్గం లబ్ధిదారుల ఖాతాల్లో రూ.1,050 కోట్లు
- చేసిన మంచిని వివరించడానికే 'గడప గడపకు మన ప్రభుత్వం'

సాక్షి, అమరావతి: 'రాష్ట్రంలో అధికారంలో ఉన్న మనమంతా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు వివిధ బాధ్యతలను నిర్వహిస్తున్నాం. మనమంతా కలిసికట్టుగా పని చేస్తే మళ్లీ ఘన విజయం సాధిస్తాం' అని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కార్యకర్తలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన వారితో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని ముఖ్య కార్యకర్తలతో మాట్లాడటానికే ఈ కార్యక్రమం చేపట్టామని, ఇలా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మరో 18–19 నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయని.. వాటికి ఈ రోజు నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మూడేళ్లలోనే సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) రూపంలో ఒక్క ఆలూరు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ.1,050 కోట్లు జమ చేశామని వివరించారు. చేసిన మంచి కార్యక్రమాలను వివరించి.. ప్రజల ఆశీర్వాదం తీసుకోవడం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వారంలో రెండు రోజులు.. ప్రతి రోజూ కనీసం రెండు గంటల పాటు ఎమ్మెల్యే ప్రజల మధ్య గడుపుతున్నారని చెప్పారు.

ప్రాధాన్యత పనుల కోసం రూ.20 లక్షలు

ప్రతి ఇంటికీ వెళ్లి.. ఆ కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా జరిగిన మేలును వివరించి.. మేలు జరిగిందా? లేదా? అని విచారిస్తూ వారి ఆశీస్సులు తీసుకుంటున్నామని సీఎం కార్యకర్తలకు వివరించారు. ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే.. వాటిని తక్షణమే సరిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజల సాధక బాధకాలు తెలుసుకుని.. వాటిని పరిష్కరించే ప్రయత్నం ఈ కార్యక్రమం ద్వారా కొనసాగుతోందన్నారు. దేవుడి దయవల్ల ఈ కార్యక్రమం బాగా సాగుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వచ్చిన వినతుల్లో ప్రాధాన్యత పనుల కోసం రూ.20 లక్షలు కేటాయించి.. వాటిని పూర్తి చేస్తున్నామని వివరించారు. ప్రతి ఎమ్మెల్యే ప్రతి కార్యకర్తకూ అందుబాటులో ఉండాలని మార్గ నిర్దేశం చేశారు. వీలైనప్పుడల్లా తాను ఒక్కో నియోజకవర్గం నుంచి కనీసంగా 100 మంది కార్యకర్తలను కలుస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి గుమ్మనూరు జయరాం తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా నిలవండి

సాక్షి, అమరావతి: అనంతపురంలో భారీ వర్షాలు, వరద బాధితులందరికీ అండగా నిలవాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు రూ.రెండువేల చొప్పున తక్షణ సహాయం అందించాలని చెప్పారు. ఉచితంగా 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ అలుగడ్డలు చేరవేయాలన్నారు. వర్షాలు, వరదలు తగ్గుముఖం పట్టగానే ఆస్తి, పంటనష్టంపై అంచనాలు తయారుచేసి, నిర్ణీత సమయంలోగా వారికి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతపురంలో భారీవర్షాలు, అనంతర పరిస్థితులపై గురువారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. అనంతపురంలో వర్షం.. ప్రస్తుత పరిస్థితులు, సహాయక చర్యలు, బాధితులను ఆదుకునే కార్యక్రమాల గురించి అధికారులు సీఎంకు వివరించారు.

తక్షణ సాయం కోసం రూ.93 లక్షలు

అనంతపురంలో వరద బాధితులను తక్షణం ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.93 లక్షలు విడుదల చేసింది. ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టర్‌కు విడుదల చేస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నిత్యావసరాల పంపిణీ, సహాయక శిబిరాల నుంచి కుటుంబాలు తిరిగి ఇళ్లకు వెళ్లేటప్పుడు రూ.2 వేల చొప్పున సాయం చేసేందుకు సంబంధించి మరో రెండు జీవోలు విడుదల చేశారు. వరద బాధితుల ఖాతాలకు నేరుగా నగదు బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆ ఉత్తర్వుల్లో కలెక్టర్‌కు సూచించారు. కలెక్టర్‌తో సమన్వయం చేసుకుంటూ వరద బాధితులకు నిత్యావసరాలను సరఫరా చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

కృష్ణానదిపై కేబుల్ బ్రిడ్జికి ఓకే

- రూ.1,082.56 కోట్లతో 30 నెలల్లో నిర్మిస్తామన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- పుట్టపర్తి–కోడూరు మధ్య నాలుగు లేన్ల రహదారికి ఆమోదం

సాక్షి, న్యూఢిల్లీ: కృష్ణానదిపై ఏపీ, తెలంగాణ మధ్య ఐకానిక్ 'కేబుల్ కమ్ సస్పెన్షన్ బ్రిడ్జి' నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని.. రూ.1,082.56 కోట్లతో 30 నెలల్లో దీన్ని పూరిచేస్తామని కేంద్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ మేరకు గురువారం ట్విట్టర్‌లో వివరాలు వెల్లడించారు. ఈ తరహా బ్రిడ్జి ప్రపంచంలోనే రెండోదని, మనదేశంలో మొదటిది కానుందని తెలిపారు. హైబ్రిడ్ నిర్మాణ విధానం వల్ల ఆర్థిక భారం తగ్గడంతోపాటు చూడటానికి అందంగా ఉంటుందని పేర్కొన్నారు. బ్రిడ్జి దిగువన పాదచారుల కోసం ప్రత్యేకంగా నిర్మించే గాజుమార్గం, పైలాన్ గోపురాలు, ప్రత్యేకమైన లైటింగ్, నల్లమల అడవులు, కొండలు, శ్రీశైలం రిజర్వాయర్ వంటివి ఆకర్షణీయంగా నిలవనున్నట్టు తెలిపారు. వంతెనకు తెలంగాణవైపు లలితా సోమేశ్వరస్వామి ఆలయం, ఏపీ వైపు సంగమేశ్వర ఆలయం ఉంటాయన్నారు.

పుట్టపర్తి–కోడూరు మధ్య 4 లేన్ల రోడ్డు

పుట్టపర్తి– కోడూరు మధ్య రెండు లేన్ల రోడ్డును నాలుగు లేన్లుగా మార్చేందుకు కేంద్రం ఆమోదం తెలిపినట్టు గడ్కరీ వెల్లడించారు. రెండేళ్లలో రూ.1,318.57 కోట్ల ఖర్చుతో 47.65 కిలోమీటర్ల రోడ్డు ఆధునీకరణను పూర్తి చేస్తామని.. దీనితో పుట్టపర్తి– బుక్కపట్నం మధ్య రవాణా సదుపాయం మెరుగవుతుందని తెలిపారు. పుట్టపర్తిలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రానికి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి కూడా కనెక్టివిటీని పెంచుతుందన్నారు.

నేడు వైఎస్సార్ జీవిత సాఫల్య పురస్కారాల ప్రకటన

- వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన దాదాపు 25 మంది వ్యక్తులు, సంస్థలతో జాబితా సిద్ధం
- సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా నవంబర్ 1న అవార్డుల ప్రదానం
- సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ విజయ్‌కుమార్ రెడ్డి

సాక్షి, అమరావతి: వరుసగా రెండో ఏడాది 'వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్, వైఎస్సార్ అచీవ్ మెంట్ – 2022' అత్యున్నత పురస్కారాలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను హైపవర్ స్క్రీనింగ్ కమిటీ సభ్యులు శుక్రవారం ప్రకటించనున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యవసాయం, కళలు, సాహిత్యం, విద్య, జర్నలిజం, వైద్యం, సామాజిక సేవ వంటి వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన దాదాపు 25 మంది వ్యక్తులు, సంస్థలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా నవంబర్ 1న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అవార్డులు ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అత్యున్నత పురస్కారాల తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పురస్కారాలను అందజేస్తోందని తెలిపారు. వివిధ రంగాల్లో అసాధారణ నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు కలిగి సమాజాన్ని విశేషంగా ప్రభావితం చేసిన అర్హులైన వ్యక్తులు, సంస్థలను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే రాష్ట్రస్థాయి హైపవర్ స్క్రీనింగ్ కమిటీ అవార్డుల ఎంపికకు జాబితాను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. వైఎస్సార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ కింద ఎంపికైన వారికి రూ.10 లక్షలు, వైఎస్సార్ కాంస్య విగ్రహం, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేస్తారని తెలిపారు. అదే విధంగా వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు కింద ఎంపికైన వారికి రూ.5 లక్షలు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేస్తారని విజయ్‌కుమార్ రెడ్డి వివరించారు.

బడులపైనా రాజకీయాలా?

▶ మొదటి పేజీ తరువాయి

విద్యా రంగానికి సంబంధించిన అంశాలపై కొన్ని పత్రికలు తప్పుడు వార్తలతో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న విషయాలు ప్రస్తావనకు వచ్చాయి. వీటిపై సీఎం స్పందిస్తూ 'విద్యా సంబంధిత కార్యక్రమాలపై రాజకీయాలు దురదృష్టకరం. ముఖ్యంగా లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు ఆసరాగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసేందుకు ఇలాంటి దుష్ప్రచారం సాగిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలపై వక్రీకరణలు ఒక స్థాయికి మించి చేస్తున్నారు' అని అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం చదవలేక మానేస్తున్నారన్నట్టుగా వక్రీకరణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వక్రీకరణల వెనుక వారి ఉద్దేశం ఏమిటో ప్రజలందరికీ తెలుసని.. మంచి మాటలు చెప్పి, పిల్లల భవిష్యత్తుకు నైతిక స్థైర్యాన్ని అందివ్వాల్సిన వాళ్లే ఇలాంటి వక్రీకరణలు చేస్తుండటం దారుణం అన్నారు.

స్కూళ్ల నిర్వహణపై నివేదికలు

స్కూళ్ల నిర్వహణ అంశాలపై క్రమం తప్పకుండా అధికారులతో పాటు సచివాలయ ఉద్యోగుల నుంచి కూడా నివేదికలు తెప్పించుకోవాలని, ఈ నివేదికలను అనుసరించి ఎలాంటి అలసత్వం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. 8వ తరగతి పిల్లలకు ఇవ్వాల్సిన ట్యాబ్‌లు ప్రస్తుతం లక్షన్నరకు పైగా అందుబాటులో ఉన్నాయని అధికారులు చెప్పారు. అవసరమైనన్ని రాగానే, వాటిలో బైజూస్ కంటెంట్‌ను లోడ్ చేయాలని సీఎం చెప్పారు. 8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు కలిపి మొత్తం 5,18,740 ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్నామని, ముందుగా టీచర్లకు పంపిణీ చేసి.. అందులోని కంటెంట్‌పై వారికి అవగాహన కల్పించడం మంచిదని సూచించారు. బైజూస్ కంటెంట్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు అందిస్తామని.. అందువల్ల ట్యాబ్‌లు పొందిన 8వ తరగతి విద్యార్థులే కాకుండా మిగతా తరగతుల్లోని విద్యార్థులందరికీ ఈ కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని అధికారులు వివరించారు. ఆ విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న సొంత ఫోన్లలో ఈ కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకొనేలా అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. 'బైజూస్ కంటెంట్‌లోని అంశాలను పాఠ్య పుస్తకాల్లో కూడా పొందు పరచాలి. డిజిటల్ పద్ధతుల్లోనే కాకుండా హార్డ్ కాపీల రూపంలో కూడా ఈ కంటెంట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. మార్కెట్లో వేల రూపాయలు ఖర్చయ్యే కంటెంట్‌ను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నాం. దీన్ని డౌన్‌లోడ్ చేసుకొని అధ్యయనం చేయడం ద్వారా పిల్లలకు ఎంతో మేలు జరుగుతుంది' అని సీఎం అన్నారు.



విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

'విద్యాకానుక'లో ఏ లోటూ ఉండకూడదు

'నాడు – నేడుకు సంబంధించి ఆడిట్‌లో గుర్తించిన అంశాలన్నింటిపై కూడా దృష్టి పెట్టాలి. ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే చర్యలు తీసుకునే విధానాన్ని అమలు చేయాలి. నాడు–నేడు కింద తొలి దశలో పనులు పూర్తి అయిన చోట్ల తరగతి గదులను డిజిటలైజేషన్ చేస్తున్నందున ప్రతి స్కూల్లో కూడా జనవరి, ఫిబ్రవరి నాటికి ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలి. జగనన్న విద్యా కానుకకు సంబంధించి మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలి. పిల్లలకు ఇచ్చే యూనిఫారం క్లాత్ సైజును అవసరమైన మేరకు పెంచండి. ప్రస్తుతం జతకు ఇస్తున్న కుట్టు కూలి రూ.40ని ఇకపై రూ.50కి పెంచుతున్నాం. స్కూలు బ్యాగు విషయంలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలి. వచ్చే ఏడాది నుంచి 1–6 తరగతుల వరకు మీడియం సైజు, 6–10 తరగతుల వారికి పెద్ద బ్యాగు ఇవ్వాలి. షూ సైజులు ఇప్పుడే తీసుకుని, ఆ మేరకు వాటిని నిర్ణీత సమయంలోగా తెప్పించాలి. ఎట్టిపరిస్థితిలో స్కూళ్లు తెరిచే నాటికే విద్యాకానుకను అందించాలి. పీపీ–1, 2 పూర్తి చేసుకున్న అంగన్‌వాడీ పిల్లలను తప్పకుండా స్కూళ్లలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలి' అని సీఎం అధికారులకు సూచించారు.

నాణ్యత పరిశీలనకు థర్డ్ పార్టీగా కేంద్ర ప్రభుత్వ సంస్థ

స్కూళ్ల నిర్వహణ మరింత మెరుగవ్వడం కోసం మండల విద్యా శాఖ అధికారితో పాటు మరో అధికారిని పెడుతున్నామని, దీని వల్ల పర్యవేక్షణ మెరుగై మంచి ఫలితాలు వస్తాయని సీఎం తెలిపారు. సెర్ప్‌లో పని చేస్తున్న (ఏపీఎం) అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్లను నాన్ అకడమిక్ వ్యవహారాలను పర్యవేక్షించడానికి నియమిస్తున్నామని అధికారులు వివరించారు. అక్టోబర్ 17 నుంచి ఈ విధానం అమల్లోకి వస్తుందని చెప్పారు. 'జగనన్న గోరుముద్దకు సంబంధించి నేరుగా స్కూళ్లకే సార్టెక్స్ బియ్యం పంపిణీ చేయాలి. కోడిగుడ్లు పాడవకుండా ఉండేందుకు అనుసరించదగ్గ విధానాలపై దృష్టి పెట్టాలి. మధ్యాహ్న భోజనం నాణ్యతను కచ్చితంగా పాటించాలి. వీటితోపాటు నిర్వహణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయాల్సిన నంబర్ 14417ను అన్ని స్కూళ్లలో ప్రదర్శించాలి' అని సీఎం ఆదేశించారు. నాడు–నేడు పనుల కోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకూ రూ.1,120 కోట్లు విడుదల అయ్యాయని, పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యాకానుక టెండర్ల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వివరించారు. ఏప్రిల్ నాటికే కిట్లను సిద్ధం చేయనున్నామని, నాణ్యతను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడుతున్నట్టు సీఎంకు నివేదించారు. ఈ సమీక్షలో సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ ఎం.వి.శేషగిరిబాబు, స్టేట్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎస్ఎస్ఏ) బి.శ్రీనివాసులు, విద్యా శాఖ సలహాదారు మురళి, నాడు–నేడు కార్యక్రమం డైరెక్టర్ డాక్టర్ మనోహరరెడ్డి, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ (ఎస్‌సీఈఆర్‌టి) బి.ప్రతాప్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

> విద్య, వ్యవసాయం, ఆరోగ్య రంగాలకు గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ మూడేళ్లలో ఈ మూడు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చాం. ఇంత చేస్తున్నా.. ఓ వర్గం మీడియా ప్రభుత్వంపై నిరంతరం పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోంది. ఇదంతా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం లేకుండా చేసి, ఇదివరకట్లా పేదలకు మంచి విద్య అందకుండా దూరం చేయాలనే కదా! ఇంతటి దుర్మార్గపు రాజకీయాలు చేస్తుండటం దురదృష్టకరం. ఇలాంటి వాటిని ఎదుర్కొంటూనే మనం లక్ష్యాల వైపు అడుగులు వేయాలి.
>
> – సీఎం వైఎస్ జగన్

సీఏఎస్ పోస్టుల భర్తీకి రెండో జాబితా విడుదల

సాక్షి, అమరావతి: వైద్య, ఆరోగ్య శాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్(సీఏఎస్) పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా రెండో విడత ఎంపికైన అభ్యర్థుల జాబితాను గురువారం విడుదల చేశారు. డీహెచ్, ఏపీవీవీపీ, డీఎంఈలో 846 సీఏఎస్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుంచి ఎంపికైన వారితో తొలి జాబితాను అధికారులు గత వారంలో విడుదల చేసి పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అయితే, 586 మంది మాత్రమే కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. వీరిలో కొందరు పోస్టింగ్ ఇచ్చినప్పటికీ విధుల్లో చేరలేదు. ఈ క్రమంలో మిగిలిన పోస్టుల భర్తీ కోసం 210 మంది అభ్యర్థులతో రెండో జాబితాను విడుదల చేశారు. వీరికి శనివారం కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు ఇస్తామని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ డాక్టర్ రామిరెడ్డి తెలిపారు.

శాఖాధిపతుల కార్యాలయాల్లోనూ ఫేస్ రికగ్నిషన్ హాజరు

- ఈ నెల 25 నుంచి 31 వరకు ప్రయోగాత్మకంగా అమలు
- నవంబర్ 1 నుంచి రెగ్యులర్‌గా..

సాక్షి, అమరావతి: సచివాలయంలోని అన్ని శాఖల్లో ఉన్న ఫేస్ రికగ్నిషన్ హాజరును.. ఇకపై శాఖాధిపతుల కార్యాలయాల్లో కూడా అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్‌శర్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫేస్ రికగ్నిషన్ హాజరుకు అవసరమైన మొబైల్ అప్లికేషన్‌ను ఈ నెల 25లోగా రూపొందించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఈనెల 25 నుంచి 31 వరకు శాఖాధిపతుల కార్యాలయాల్లో ప్రయోగాత్మకంగా, నవంబర్ 1 నుంచి రెగ్యులర్‌గా అమలు చేయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

'ఇన్ఫ్లుయెన్షియల్ స్టూడెంట్ అవార్డుకు ఎంపికలు

సాక్షి, అమరావతి: 'ఇన్ఫ్లుయెన్షియల్ స్టూడెంట్' అవార్డు కోసం విద్యార్థుల ఎంపికకు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కసరత్తు చేస్తోంది. 68 మంది దరఖాస్తుదారుల నుంచి 16 మంది విద్యార్థులను జ్యూరీ తుదిరౌండ్‌కు ఎంపిక చేసింది. వీరిలో గురువారం వచ్చిన 13 మంది ప్రతిభను జ్యూరీ సభ్యులు ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ సత్యనారాయణ, ఐఐఎం విశాఖపట్నం డైరెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఇలాంటి కార్యక్రమాలు తమకెంతో ఉపయోగమని ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డితో విద్యార్థులు పేర్కొన్నారు.

గవర్నర్‌తో సీఎం వైఎస్ జగన్ భేటీ

సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. గురువారం సాయంత్రం 5.30 గంటలకు విజయవాడలోని రాజ్‌భవన్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్, ఆయన సతీమణి వైఎస్ భారతిలకు గవర్నర్ సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాశ్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. సీఎం జగన్ గవర్నర్‌తో దాదాపు గంటసేపు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో సమకాలీన రాజకీయ, సామాజిక అంశాల పురోగతి గురించి సీఎం, గవర్నర్‌కు వివరించినట్లు తెలిసింది.



JioMart.com
BESTIVAL SALE
14 - 24 అక్టోబర్
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేసి యాప్‌ని ఇప్పుడే డౌన్‌లోడ్ చేసుకోండి
నమ్మశక్యం కాని ఆఫర్లతో ఈ పండుగను ఉత్సవంగా చేసుకోండి
అదనంగా ₹7500+ కొనుగోలుపై ₹500 తగ్గింపు మరియు ₹15000+ కొనుగోలుపై ₹1000 తగ్గింపు#
మీకు దగ్గరలో ఉన్న JioMart digital పార్టనర్ స్టోర్స్ వద్ద కూడా ఈ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి**
మొబైల్స్ & స్మార్ట్ వాచెస్
ఐఫోన్ 12 128 GB మొదలు ₹59900 @ ₹ 49,900*
ఐఫోన్ 13 మొదలు ₹69900 @ ₹ 56,900*
వివో Y15C 3GB | 32GB 5000mAh బ్యాటరీ ₹14490 @ ₹ 8,699
శామ్సంగ్ గాలక్సీ M13 5G 6GB | 128GB ₹19499 @ ₹ 12,599*
యాపిల్ వాచ్ SE 44 ₹32900 @ ₹ 29,290*
నోయిస్ కలర్‌ఫిట్ గ్రాండ్ ₹4999 @ ₹ 999
ల్యాప్‌టాప్స్ & యాక్సరీస్
లెనోవో ఐడియాప్యాడ్ స్లిమ్ 3 కోర్ i5 | 8 GB 512 GB | Win 11 ₹71990 @ ₹ 53,990
ఐపాడ్ 9వ జెన్ 64GB వైఫై ₹30900 @ ₹ 22,990*
మాక్‌బుక్ ఎయిర్ 33.78 cm M1 చిప్ 8 GB | 256 GB ₹99900 @ ₹ 80,990*
(*Price after HDFC cashback)
సాన్‌డిస్క్ CZ48 పెన్ డ్రైవ్ 64GB| USB3.0 ₹1100 @ ₹ 399
యాపిల్ ఎయిర్‌పాడ్స్ Pro ₹26300 @ ₹ 15,999
2nd gen ₹14900 @ ₹ 8,999
బోట్ టిడబ్ల్యూఎస్ ఎయిర్‌డోప్స్ 138 ₹2990 @ ₹ 799
టెలివిజన్ & హోమ్ అప్లయెన్సెస్
ఐఫాల్కన్ 109.22 cm (43) అల్ట్రా హెచ్‌డి (4K) స్మార్ట్ ఎల్ఇడి టివి ₹47990 @ ₹ 17,990
ఎల్‌జి స్మార్ట్ టివిలు ఈఎంఐ మొదలు @ ₹2,166 ప్రతి నెలకు
ఎల్‌జి 190L సింగిల్ డోర్ రిఫ్రిజిరేటర్ ₹19499 @ ₹ 12,591*
సెమి ఆటోమాటిక్ వాషింగ్ మెషీన్
సాన్‌సుయ్ 7KG ₹12490 @ ₹ 6,990
వోల్టాస్ బెకో 7.2KG ₹13690 @ ₹ 7,990
హోమ్ & ఫర్నిషింగ్
బొంబే డైయింగ్, రేమాండ్స్, ట్రైడెంట్ బెడ్‌షీట్స్ 70% వరకు తగ్గింపు
సిగ్రి-వాలా గ్లాస్ టాప్ 2 బర్నర్ గ్యాస్ స్టవ్ ₹8000 @ ₹ 999
సఫారి ట్రోలీ బాగ్స్ 70% వరకు తగ్గింపు
సెల్లో ఒపాల్ వేర్ డిన్నర్ సెట్ మొదలు ₹765 @ ₹ 399
10% SAVINGS* SBI Debit Card | SBI card
*Min. Trxn.: ₹1,500; Max. Savings Up to: ₹4,000 per card. Validity: 14 Oct - 24 Oct 2022. T&C Apply.
Terms & Conditions Apply. Offer valid till stocks last and all offers are subject to change without prior intimation/notice. The pictures/photographs of the products shown are for representation purposes only. MRP of all products are inclusive of all taxes. Unless specified, the retail prices shown are for 1 unit of the product. All offers are valid till 24th October'2022. All disputes are subject to the exclusive jurisdiction of the courts in Mumbai only.
*Price after bank offer
**Applicable on Select Products only.
#The offer is applicable only for First Electronics purchase on JioMart on select products. Use code Welcome 500 or Welcome1000 to avail the offer as per the offer terms mentioned. The offer is valid till 16th October, 2022.

కృపాసాగరుడయిన దేవుడు తప్ప మరో దేవుడు లేడు. భూమ్యాకాశాల సృజనలో, రేయింబవళ్ల చక్రభ్రమణంలో, వర్షపు నీటిలో, తద్వారా మృతభూమికి జీవం పోసే పనిలో దేవుడి అస్తిత్వాన్ని తెలిపే నిదర్శనాలు ఉన్నాయి.

– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, అక్టోబర్, 14

భయపెడుతున్న జోస్యం

అవును.. ఇది ప్రపంచాన్ని భయపెడుతున్న జోస్యం. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు సహా అనేక కారణాల వల్ల వచ్చే 2023లో ప్రపంచ ఆర్థికవ్యవస్థ వృద్ధి మునుపు ఆశించినంత ఉండదట. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) జూలైలో వేసిన అంచనా కన్నా 0.2 శాతం తగ్గి, 2.7 శాతమే వృద్ధి సాధిస్తుందట. 2001 నుంచి ఎన్నడూ లేనంతటి అత్యంత బలహీనమైన వృద్ధి ఇది. అదీ కాక, వచ్చే ఏడాది ఆర్థికమాంద్యం లాంటి గడ్డు పరిస్థితి ప్రపంచంలో అత్యధిక జనాభాకు తప్పదని ఐఎంఎఫ్ హెచ్చరించింది. జూలై నాటి అంచనాలను సవరించి, తాజాగా 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్'ను ప్రకటించింది. మంగళవారం ప్రకటించిన ఈ అంచనాలు, ముందున్నది ముసళ్ళ పండగ అనే హెచ్చరికలు సహజంగానే నిరాశాజనకం. అదే సమయంలో ఆర్థిక రథసారథులకు మేలుకొలుపు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడోవంతు ఈ ఏడాది, లేదంటే వచ్చే ఏడాది కుంచించుకుపోతుందట. ప్రపంచంలోని మూడు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, యూరోపియన్ యూనియన్, చైనాలు స్తంభిస్తాయట. ఉక్రెయిన్ యుద్ధంతో జర్మనీ, ఇటలీ లాంటి ఆధునిక ఆర్థిక వ్యవస్థలు సైతం మాంద్యంలో కూరుకుపోనున్నాయట. ఐరోపాలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ జర్మనీ పూర్తిగా రష్యా నుంచి వచ్చే ఇంధనం మీదే ఆధారపడడం ఇబ్బంది తెచ్చింది. పాశ్చాత్య దేశాల ఆంక్షలకు ప్రతిగా ఐరోపాకు చమురు సరఫరాలో రష్యా కోత జర్మనీకి తలనొప్పి అయింది. ఫలితంగా, ఐఎంఎఫ్ తాజా అంచనాల ప్రకారం వచ్చే 2023లో జర్మనీ ఆర్థిక వ్యవస్థ 0.3 శాతం మేర కుంచించుకుపోనుంది. చమురు దిగుమతులపై ఆధారపడ్డ ఇటలీ స్థూల జాతీయోత్పత్తి 0.2 శాతం మేర తగ్గనుంది. మొత్తానికి, ఈ ఏడాది ప్రపంచ ద్రవ్యోల్బణం 8.8 శాతం గరిష్ఠానికి చేరుతుందని ఐఎంఎఫ్ అంచనా. వచ్చే 2024కు అది 4.1 శాతానికి తగ్గవచ్చట. మిగిలిన ప్రధాన ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే, భారత్ పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా చిక్కులూ చాలా ఉన్నాయి.

భారత ఆర్థిక వృద్ధి 2022 –23లో తగ్గుతుందంటూ గత వారం రోజుల్లో అటు ప్రపంచ బ్యాంక్, ఇటు ఐఎంఎఫ్ – రెండూ అంచనా వేశాయి. ఉక్రెయిన్ యుద్ధం, తత్ఫలితంగా ఇంధన సరఫరా ఇక్కట్లు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ దోవలో వివిధ కేంద్ర బ్యాంకులు ద్రవ్య వినియోగాన్ని కట్టుదిట్టం చేయడం లాంటివన్నీ ఇందుకు కారణాలే. గత ఆర్థిక సంవత్సరం 8.7 శాతం ఉన్న భారత వృద్ధి ఈసారి 6.8 శాతమే ఉండవచ్చని ఐఎంఎఫ్ తాజా మాట. ఏప్రిల్ నాటి అంచనా కన్నా ఇది 1.4 శాతం తక్కువ. ఇక, ప్రపంచ బ్యాంకు అయితే తన తాజా 'దక్షిణాసియా ఆర్థిక అప్‌డేట్' (ఎస్‌ఏఈయూ)లో మన దేశ వృద్ధిరేటు 1 శాతం మేర తగ్గి, 6.5 శాతం దాకా ఉండవచ్చంటోంది. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) ఒక్కటీ మాత్రం మిగిలినవాటికి భిన్నంగా, కాస్తంత మెరుగ్గా ఏడాది మొత్తం మీద 7 శాతం వృద్ధి ఉంటుందని అంచనా కట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సైతం తాజాగా వాషింగ్టన్‌లో మాట్లాడుతూ ఈ ఏడాది మన వృద్ధి 7 శాతం ఉంటుందని బింకంగా చెప్పారు. కానీ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రభావానికి మనం అతీతులం కామని ఒప్పుకున్నారు.

ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరు తెచ్చుకున్న భారత్ ఈ ఏడాది ఆ కిరీటాన్ని సౌదీ అరేబియాకు కోల్పోయే సూచనలున్నాయి. వచ్చే ఏడాది మళ్ళీ ఆ ఘనత సాధిస్తామని భావిస్తున్నా, ఆశ పెట్టుకోలేం. ప్రపంచ పరిణామాలు, పర్యవసానాలు భారత్ పైనా ప్రభావం చూపుతాయి. అలా వృద్ధి 5.2 శాతానికి జారిపోతుందనే అనుమానం ఉంది. మిగిలిన వారితో పోలిస్తే పైకి బాగున్నట్టు కనిపిస్తున్నా, 2020లో తగిలిన దెబ్బతో దేశంలో అత్యధికంగా 5.6 కోట్ల మంది నిరుద్యోగులయ్యారు. దారిద్ర్యరేఖ దిగువకు పడిపోయారు. ప్రమాదాలూ పొంచి వున్నాయి. ఇప్పుడు పెరిగే ముడిచమురు, ఎరువుల ధరలతో దేశీయ ద్రవ్యోల్బణం హెచ్చు తుంది. ప్రపంచ మందగమనం ఎగుమతుల్ని దెబ్బతీసి, వృద్ధిని నీరసింపజేసి, వాణిజ్యలోటును పెంచుతుంది. డాలర్ దెబ్బతో రూపాయి మారకం రేటుపై ఒత్తిడి పెరిగి, విదేశీమారక నిల్వలు తగ్గుతాయి.

ఇప్పుడున్న నిరాశావహ ప్రపంచ వాతావరణంలోనూ పరిస్థితులు మెరుగవ్వాలంటే ఎప్పటిలానే విధాన నిర్ణేతలు చేయాల్సినవి చాలా ఉన్నాయి. ముందుగా ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తేవాలి. అందుకు తగ్గ ఆర్థిక విధానాన్ని అనుసరిస్తూ, ద్రవ్య వినియోగంపై పట్టు బిగించి జీవన వ్యయాన్ని అదుపు చేయాలి. పెరుగుతున్న ద్రవ్యోల్బణానికి పగ్గాలు వేశామనీ, అదేమంత ఆందోళన చెందాల్సిన విషయం కాదనీ పాలకులు అంటున్నారు. కానీ, వాస్తవంలో జూలైలో కాస్తంత తెరిపినిచ్చినా, ఆగస్ట్, సెప్టెంబర్‌లలో ధరలు పెరుగుతూనే పోయాయి. ద్రవ్యోల్బణం 7 శాతానికి పైనే ఉంటూ వచ్చింది. దేశంలో తలసరి ఆదాయం తక్కువ గనక, ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ఇంటి ఖర్చులు చుక్కలు చూపిస్తాయి. అలాగే, ఆహార ధరలు రెక్కలు విప్పుకొన్న కొద్దీ ఆర్బీఐకి సవాలు పెరుగుతుంది. అందుకే, ఆహార ద్రవ్యోల్బణానికి కళ్ళెం వేయాలి. కేంద్రం, రాష్ట్రాలు తెలివైన ఆర్థిక చర్యలు చేపట్టాలి. ప్రస్తుత అనిశ్చిత పరిస్థితుల్లో ప్రైవేట్ రంగం పెట్టుబడులు పెట్టేందుకు సందేహిస్తుంది గనక, ప్రభుత్వాలు మూలధన వ్యయంలో కోతలు విధించకుండా ముందుకు సాగాలి. అది ఆర్థిక వృద్ధికి కారణమవుతుంది. ఏప్రిల్ – ఆగస్టు మధ్య భారత సర్కార్ 47 శాతం మేర మూలధన వ్యయాన్ని పెంచి, దోవ చూపడం ఆనందించాల్సిన విషయమే. కానీ, దేశ వృద్ధిగమనం నిదానిస్తున్న వేళ కళ్ళు తెరిచి, సత్వర కార్యాచరణకు దిగాలి. అదే మన తక్షణ కర్తవ్యం!

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజ మాసం, **తిథి:** బ.పంచమి తె.4.02 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** రోహిణి రా.9.14 వరకు, తదుపరి మృగశిర, **వర్జ్యం:** ప.12.28 నుండి 2.23 వరకు తిరిగి తె.3.20 నుండి 5.04 వరకు (తెల్లవారితే శనివారం) **దుర్ముహూర్తం:** ఉ.8.15 నుండి 9.04 వరకు, తదుపరి ప.12.11 నుండి 12.56 వరకు, **అమృతఘడియలు:** సా.5.47 నుండి 7.30 వరకు.

సూర్యోదయం : 5.55
సూర్యాస్తమయం: 5.38
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

ములాయం ప్రాభవం కొనసాగేనా?



విశ్లేషణ

రతన్ మణి లాల్

యాదవుల పార్టీగా మొదలైన సమాజ్ వాదీని మొత్తం ఓబీసీల బలానికి సంకేతంగా ములాయం సింగ్ యాదవ్ మార్చివేశారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీని సవాలు చేయగలిగిన ఏకైక పార్టీగా సమాజ్ వాదీ రంగం మీద ఉందంటే దానికి దశాబ్దాలపాటు ములాయం సిద్ధపర్చిన పునాదే కారణం. మూలాలను అంటిపెట్టుకోవడం, గ్రామస్థాయి కార్యకర్తలు ప్రతి ఒక్కరితోనూ సంబంధాలు నెరపడం, తనకు మద్దతు పలికిన వారికి సహాయం చేయడంలో ములాయం చూపించిన శ్రద్ధ దీనికి కారణం. ములాయం అనంతర సమాజ్ వాదీలో ఈ గుణాలు కొరవడుతున్నందున యాదవులు వేరే రాజకీయ వేదికలను వెతుక్కునే వీలు ఏర్పడుతోంది. అదే జరిగితే సమాజ్‌వాదీ పార్టీపై ములాయం ప్రభావం, ప్రాభవం ముగిసిపోతాయి.

భారతదేశంలో 1970ల అనంతరం సోషలిస్టు ఉద్యమానికి సంబంధించి అత్యంత సుపరిచితుడైన నేత ములాయం సింగ్ యాదవ్. ఆయన అస్తమయంతో భారత రాజకీయాల్లో ఒక గొప్ప శకం ముగిసిపోయింది. ములాయం 1950లలో స్కూల్ టీచర్‌గా పని చేశారు. 1967లో తొలుత ఉత్తరప్రదేశ్ శాసనసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. అది కాంగ్రెస్ పార్టీ తన అగ్రకుల (ప్రధానంగా బ్రాహ్మణుల) పునాదితో ఉత్తరప్రదేశ్ రాజకీయాలను శాసిస్తున్న కాలం. 1974లో జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమ ప్రధాన ప్రతిరూపంగా ములాయం ఆవిర్భవించారు. కాలం గడిచేకొద్దీ యాదవ కుల నేతగా, దాని పొడిగింపుగా వెనుకబడిన కులాల నేతగా ములాయం తన స్థానాన్ని బలోపేతం చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్‌లో, తక్కిన దేశంలో కూడా చాలా విషయాలకు ఆయన గుర్తుండిపోతారు. కానీ ఆయన ప్రధాన విజయం, యూపీ రాజకీయాల్లో యాదవ ఆధిపత్యాన్ని సంఘటిత పర్చడమే.

కాంగ్రెస్ పార్టీకి ఇది తెలిసి ఉండదని చెప్పలేము. ఎందుకంటే అత్యంత ఆధిపత్యం, దూకుడుతనం, రాజకీయ జాగరూకతతో కూడిన యాదవ కుల ప్రాధాన్యతను ఆ పార్టీ గుర్తించింది. అనేకమంది నాయకుల పూర్వ వైభవం దీనికి సాక్షీభూతంగా నిలుస్తుంది. వీరిలో మొదటివారు చంద్రజిత్ యాదవ్. ఈయన 1967లో, 1971లో లోక్‌సభలో అజాంగఢ్ ఎంపీగా వ్యవహరించారు. ఇందిరా గాంధీ మంత్రివర్గంలో ఉక్కు, గనుల శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ తన ప్రాధాన్యతను నిరూపించుకోవడానికి గట్టిగా ప్రయత్నించిన మరొక యాదవ నేత బలరాం సింగ్ యాదవ్. ఎమ్మెల్యేగా, యూపీ మంత్రిగా, ఎంపీగా, ఏఐసీసీ సభ్యుడిగా, కేంద్ర ఉక్కు, గనుల శాఖా మంత్రిగా చాలాకాలం ఈయన కాంగ్రెస్‌లోనే కొనసాగారు. కాంగ్రెస్‌తో 38 సంవత్సరాల అనుబంధం తెగదెంపులు చేసుకుని 1997లో పార్టీని వదిలిపెట్టేశారు. ములాయంకు అపరిమితానందం కలిగిస్తూ సమాజ్‌వాదీ పార్టీలో చేరిపోయారు.

1977 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం చెందాక యూపీలో యాదవ సామాజిక వర్గం బలం మరింత పెరిగింది. దీనితో కొత్తగా ఏర్పడిన జనతా పార్టీ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా రామ్ నరేశ్ యాదవ్‌ను ఎంపిక చేసుకోవలసి వచ్చింది. అయితే ఈయన రాజకీయంగా దుర్బలుడు కావడంతో ములాయం ప్రభ ముందు వీగిపోయారు. ప్రధానంగా పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో యాదవ కుటుంబాలను ఏకం చేయడంలో ములాయం అవిశ్రాంతంగా కృషి చేశారు. రాష్ట్రంలోని తూర్పు, పశ్చిమ ప్రాంతాల్లోని యాదవుల మధ్య పెద్దగా సామాజిక, సాంస్కృతిక సంబంధాలు ఉండేవి కావు. ఈ రెండు ప్రాంతాల్లో గ్రూపులుగా విడిపోయి ఉండటం కంటే రాష్ట్ర వ్యాప్తంగా యాదవులు బలం పెంచుకోవలసిన అవసరం ఉందని నచ్చజెప్పడంలో కూడా ములాయం విజయం సాధించారు.



ములాయంపై ప్రజా విశ్వాసం ఎంతగా పెరిగిందంటే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పదిసార్లు గెలుపొందుతూ వచ్చారు. అలాగే ఏడుసార్లు లోక్‌సభ ఎన్నికల్లో గెలిచారు. ఈ కాలం పొడవునా, ఆయన తన సమీప, దూరపు కుటుంబ సభ్యులను తాలూకా, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాజకీయాల్లోకి చేరేలా సిద్ధం చేస్తూ వచ్చారు. ఒక సమయంలో ఇలా రాజకీయాల్లో చేరిన ఆయన బంధువుల సంఖ్య మూడు డజన్లకు మించి ఉండేదని చెప్పుకొనేవారు. క్షేత్రస్థాయి రాజకీయాల్లోనూ, తన ఓటు పునాదిని బలోపేతం చేసుకోవడంలోనూ ములాయం అంకిత భావానికి ఇది కొలమానంగా చెప్పవచ్చు. అదే సమయంలో బిహార్‌లో జేపీ ఉద్యమం నుంచి లాలూ ప్రసాద్ యాదవ్, రామ్ విలాస్ పాశ్వాన్, కర్పూరీ ఠాకూర్, నితీశ్ కుమార్ వంటి పలువురు నేతలు పుట్టుకురాగా, ఉత్తరప్రదేశ్‌లో మాత్రం ములాయం ఏకైక నేతగా ఆవిర్భవించారు. జనతా, జనతాదళ్, లోక్‌దళ్ ఎక్కడున్నా సరే... యాదవ నేతలు ఆయన వెన్నంటే నిలిచేవారు.

పొత్తులు పెట్టుకోవడంలో, వాటిని విచ్ఛిన్నపర్చడంలో ములాయం సత్తాను ఇతర నేతలందరూ ఆమోదించాల్సి వచ్చింది. కాంగ్రెస్, జనతాదళ్, భారతీయ జనతాపార్టీ, వామపక్షాలు, బహుజన్ సమాజ్ పార్టీ వంటి అన్నిపార్టీలలో తనకు ప్రయోజనం కోరుకున్న ప్రతి సందర్భంలోనూ ములాయం ఈ శక్తిని ఉపయోగించుకున్నారు. ఈ క్రమంలోనే ములాయం మూడుసార్లు యూపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 1989లో బీజేపీతో పొత్తు కలిపి యూపీలో ప్రభుత్వాన్ని ఏర్పర్చడం ములాయం రాజకీయ దురంధరత్వానికి మచ్చుతునక. తర్వాత 1991 నుంచి రామాలయ ఉద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. బీఎస్పీతో పొత్తుతో 1993లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పర్చారు. ఆ తర్వాత బీఎస్పీ అధినేత్రి మాయావతితో దశాబ్దాలపాటు వ్యక్తిగత స్థాయిలో బద్ధ శత్రుత్వం కొనసాగింది. తర్వాత కాంగ్రెస్ మద్దతుతో 2003లో ప్రభుత్వం ఏర్పర్చారు. ఆ వెనువెంటనే విదేశీ మూలాలున్న వ్యక్తి ప్రధాని కాకూడదనే దృక్పథంతో సోనియాగాంధీ అభ్యర్థిత్వాన్నే అడ్డుకున్నారు. రాజకీయంగా ములాయం వేసిన కుప్పిగంతులను మల్లయుద్ధ విన్యాసాలుగా పేర్కొనేవారు. ఈ కుప్పిగంతులు యూపీ రాజకీయాల్లో కీలకమైన రాజకీయశక్తిగా నిలబెట్టడంలో ములాయంకు ఎల్లవేళలా తోడ్పడ్డాయి.

ముస్లిం–యాదవ సమ్మేళనంతో ఎన్నికల్లో గెలుపొందడంపై ఆరోపణలను ఎదుర్కొన్నారు. కానీ మైనారిటీలను బుజ్జగిస్తున్నారని వచ్చిన ఆరోపణలు ములాయంకు ఎన్నడూ హాని చేకూర్చలేదు. 1990లలో యూపీలో పోలీసు, పురపాలన యంత్రాంగంలో యాదవుల ఆధిపత్యాన్ని పెంచి పోషించారని వచ్చిన ఆరోపణలు కూడా రాజకీయంగా దెబ్బతీయలేక పోయాయి. ఈ అన్ని ఆరోపణలూ వాస్తవానికి ములాయం స్థాయిని అజేయశక్తిగా పెంచాయి. దీనివల్ల ఆయన ప్రాభవం ఉత్తరప్రదేశ్‌ను దాటి ఆయన పార్టీని జాతీయ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర నిర్వహించే వరకు తీసుకుపోయింది.

అయితే, 2012లో యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రి పదవిని తనయుడు అఖిలేశ్ యాదవ్‌కు కట్టబెట్టాలని ములాయం తీసుకున్న నిర్ణయం ఆయన రాజకీయ నిర్ణయాలపై ప్రజా విశ్వాసాన్ని దెబ్బతీసింది. పార్టీలోని శక్తి కేంద్రాల మధ్య కీలుబొమ్మలా ఉంటున్నారని వ్యాపించిన పుకార్ల మధ్యనే 2012 నుంచి 2017 వరకు అఖిలేశ్ యూపీని పాలించారు. దీనివల్ల అటు పార్టీలోనూ, ఇటు కుటుంబంలోనూ పతనం మొదలైంది. ఈ నేపథ్యంలో ములాయం యూపీ వ్యవహారాల నుంచి మరింతగా దూరం జరిగారు. అదే సమయంలో అఖిలేశ్ ప్రాభవం పెరిగింది. అప్పటి నుంచి ములాయం తన మునుపటి వ్యక్తిత్వానికి కేవలం ఒక ఛాయలా కొనసాగుతూ వచ్చారు. అలాంటి పరిస్థితిలోనూ లాలూ ప్రసాద్ యాదవ్‌తో, ప్రధాని మోదీతో సన్నిహితంగా మెలగడం ద్వారా ములాయం తన రాజకీయ నేర్పరితనాన్ని ప్రదర్శిస్తూ వచ్చారు.

ఉత్తరప్రదేశ్‌లో బీజేపీని సవాలు చేయగలిగిన ఏకైక పార్టీగా సమాజ్ వాదీ మాత్రమే రంగం మీద నిలబడగలిగిందంటే దానికి దశాబ్దాలపాటు ములాయం సిద్ధపర్చిన పునాదే కారణం. మూలాలను అంటిపెట్టుకోవడం, గ్రామస్థాయి కార్యకర్తలు ప్రతి ఒక్కరితో సంబంధాలు నెరపడం, తనకు మద్దతు పలికిన వారికి సహాయం చేయడంలో ములాయం చూపించిన శ్రద్ధ దీనికి కారణం. కేవలం యాదవుల పార్టీగా మొదలైన సమాజ్‌వాదీ పార్టీని మొత్తం ఓబీసీల బలానికి సంకేతంగా ములాయం మార్చి వేశారు. ములాయం అనంతర సమాజ్ వాదీ పార్టీలో ఈ గుణాలు కొరవడుతున్నందున, యాదవులు తమ రాజకీయ పలుకుబడిని మరెక్కడైనా చూపించుకునే వీలుంది. అదే జరిగిన పక్షంలో సమాజ్ వాదీ పార్టీపై ములాయం ప్రభావం, ప్రాభవం కచ్చితంగానే ముగిసి పోతాయి.

వ్యాసకర్త కాలమిస్టు, టీవీ కామెంటేటర్
('ద డైలీ గార్డియన్' సౌజన్యంతో)

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

కీలక రహస్యం



తొంభై శాతానికి పైగా వైద్యులు, శాస్త్రవేత్తలు తమకు ఎవరు నిధులు సమకూరుస్తున్నారో వాళ్లతో అంగీకరిస్తారు. వైద్యం, సైన్సు గురించి 2022లో తెలుసుకోవాల్సిన మొత్తం సమాచారం ఇదే.

– డాక్టర్ సునీల్ ధండ్, హెల్త్ యాక్టివిస్ట్

బలవంతమైనదే



దాదాపు అన్ని రూపాల్లోని హిజాబ్ కూడా బలవంతమైనదే. ఇరాన్, సౌదీ అరేబియా లాంటి పాలకులు కాకపోతే కుటుంబం, సంఘం, గౌరవ భావన లాంటివి ఆ పాత్ర పోషిస్తాయి. ఇది స్త్రీలను శిక్షిస్తుంది, పురుషులను నేరస్థులను చేస్తుంది.

– అలీ మాలిక్, యాక్టివిస్ట్

యుద్ధ ఉద్దేశం లేదు



మేము ప్రపంచ యుద్ధాన్ని కోరుకోవడం లేదు. ఉక్రెయిన్ తన భూభాగంపై రష్యాను నిరోధించడానికి సాయం చేస్తున్నాం, రష్యా మీద దాడి చేయడానికి కానేకాదు. వ్లాదిమిర్ పుతిన్ ఈ యుద్ధాన్ని ఆపి, ఉక్రెయిన్ ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలి.

– ఇమాన్యుయేల్ మెక్రాన్, ఫ్రాన్స్ అధ్యక్షుడు

ముందు మూసేస్తేనే...



పిల్లలకు తమ మాతృభాషల్లో చదువు చెప్పడం మీద నాకు ఏ అభ్యంతరమూ లేదు. కాకపోతే దానితో పాటుగా అన్ని ఆంగ్ల మాధ్యమ పాఠశాలలనూ మూసెయ్యాలి. పేదలకూ... ధనవంతులు, రాజకీయ నాయకుల పిల్లలకూ భిన్న నియమావళి ఉండకూడదు.

– సౌమిత్ర పఠారే, సైకియాట్రిస్ట్

దర్జాబాబులు



ఇండియాలోని అతి పెద్ద రుణ ఎగవేతదారులు విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ అని చాలామంది అనుకుంటారు. నన్ను నమ్మండి, ఇందులో ఏ ఒక్కరూ కనీసం టాప్ -5 ఎగవేతదారుల్లో కూడా లేరు. ఆ నలుగురు ఇండియాలోనే దర్జా జీవితాన్ని గడుపుతున్నారు, ఇంకొకరు బహుశా ఆఫ్రికాలో ఆశ్రయం పొందుతున్నారు.

– హర్ష్ గోయెంకా, పారిశ్రామికవేత్త

పాత రోజులు కాదు



యూకే విదేశాంగ మంత్రి సుయెల్లా (బ్రేవెర్‌మాన్) మొత్తం ఒక దేశాన్నీ, దాని ప్రజలనూ అవమానిస్తారు ; అదే సమయంలో వాళ్లు ఎందుకు తమతో చర్చలు జరపడం లేదని దిగ్భ్రాంతి చెందుతారు. ఇది ఎంతమాత్రమూ 1858 కాదు! నువ్వు భారత దేశాన్ని ఉత్తిపుణ్యానికి అవమానించి, వాళ్లు ఏం చేయాలో చెప్పలేవు. ఆ రోజులు పోయాయి.

– జెన్నిఫర్ కాసిడీ, బ్రిటిష్ డిప్లొమాటిక్ లెక్చరర్

వాళ్లకెలా సాధ్యమైంది?



జర్మన్ వైద్య విద్యార్థులు జర్మన్‌లో అభ్యసిస్తారు. ఫ్రెంచ్ వైద్య విద్యార్థులు ఫ్రెంచ్‌లో నేర్చుకుంటారు. అలాగే కొరియన్ విద్యార్థులు కొరియన్‌లో. కానీ మధ్యప్రదేశ్ విద్యార్థులు హిందీలో, తమిళనాడు విద్యార్థులు తమిళంలో వైద్యశాస్త్రాన్ని చదివితే మాత్రం కొంపలు మునిగిపోతాయి. మన వలసవాద మెదళ్లకు చికిత్స అవసరం.

– శ్రీధర్ వెంబు, వ్యాపారవేత్త

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

ప్రకృతి వ్యవసాయానికి ఏపీ చేదోడు

సమస్త జీవకోటి భారాన్ని మోసేది నేల. గతం నుండి మన తరానికి సంక్రమించిన వారసత్వ సంపద నేల. నేలను సారవంతంగా ఉంచే కారకాలు అపరిమితమైనవి కాదు, పరిమితమైనవి. విచ్చలవిడిగా భూమిని వాడిపడేస్తే... అది త్వరలోనే వట్టిపోతుంది. మనం ఈ భూమి మీద నివసిస్తున్నట్లే భవిష్యత్తు తరాలూ మనుగడ సాగించాలంటే... వారికి పనికి రాని నేలను కాక... సజీవమైన భూమిని అప్పగించాల్సిన బాధ్యత మనదే.

మనుషుల నిర్లక్ష్యం, పేరాశ కారణంగా సాగు భూమి నిస్సారమైపోతోంది. నేల సేంద్రియ కర్బన పదార్థాలను కోల్పోయి పంటల సాగుకు పనికి రాకుండా పోతున్నది. వ్యవసాయంలో విచక్షణా రహితంగా రసాయనాలను వాడటం వల్ల నేల నిస్సారమవుతున్నది. అధిక మొత్తంలో రసాయనాలు వాడిన ఫలితంగా వచ్చిన వ్యవసాయ ఉత్పత్తులు తిన్న జీవజాలం అనారోగ్యం పాలవుతుంది. కన్న తల్లి పాలు కూడా పంటలపై చల్లే రసాయనాల కారణంగా విషతుల్యమవుతున్నాయని రాజస్థాన్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు డాక్టర్ ఇంద్రసోని పాల్ తెలిపారు. విషతుల్యమైన వ్యవసాయ ఉత్పత్తుల వల్ల పిల్లల రోగ నిరోధక శక్తి నశిస్తుందనీ, తెలివితేటలు, జ్ఞాపకశక్తి దెబ్బతింటాయనీ ఇప్పటికే పరిశోధకులు తేల్చారు. అందుకే వ్యవసాయ విధానం ప్రకృతికి దగ్గరగా ఉండాలనే నినాదం ఇప్పుడు ఊపందుకుంది. అందులో భాగంగా నేలలోని సారం దీర్ఘకాలం మనగలిగే నిర్వహణ పద్ధతులు ప్రచారం చేస్తున్నారు.



మట్టి ఆరోగ్యమే మనిషి ఆరోగ్యం అని తాత్వికతతో వ్యవసాయాన్ని సాగించాలి. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికీ, పర్యావరణాన్ని సుస్థిరమైనదిగా తయారు చేయడానికీ, రైతుల జీవన ప్రమాణాలు పెంచడానికీ, సహజ వనరులను ఉపయోగించి మంచి ఫలసాయం సాధించడానికీ, ప్రకృతి వ్యవసాయం దోహదపడుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోంది. ప్రత్యేకంగా 'రైతు సాధికార సంస్థ' ద్వారా జీరో–బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్, కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ కార్యక్రమాలను అమలు చేస్తోంది. రైతుల సంక్షేమం, వినియోగదారుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి బహుళ లక్ష్యాలతో ఈ కార్యక్రమం ప్రారంభించబడింది. రైతుల సాగు ఖర్చులను తగ్గించడం, రైతుల దిగుబడిని మెరుగుపరచడం, వారి నష్టాలను తగ్గించడం, లాభదాయకమైన ధరలను పొందడం ద్వారా వారి నికర ఆదాయాన్ని పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. అధిక ధర కలిగిన కృత్రిమ ఎరువులు, పురుగు మందులు, కలుపు మందులు ఉపయోగించ కుండా ప్రకృతికి అనుగుణంగా గోమూత్రం, గో పేడ, వేప ఆకులు, స్థానిక వనరులతో... ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం, నీమాస్త్రం, అగ్ని అస్త్రం, బ్రహ్మాస్త్రం వంటివాటిని తయారుచేసుకుని వ్యవసాయంలో ఉపయోగించడానికి ప్రోత్సహిస్తోంది. ఇందువల్ల నేలలో జీవ పదార్థం అధికమవ్వడమే కాక మొత్తంగా భూసారం పెరుగుతుంది. ప్రకృతి వ్యవసాయం ద్వారా మానవ ఆరోగ్యమే కాక, నేల ఆరోగ్యాన్నీ కాపాడవచ్చని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

– ఎ. మల్లికార్జున, ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు
మొబైల్ : 90004 00962

బీఆర్ఎస్ అంటే ఏంది?

అట్లుంటది



తెలిదేవర భానుమూర్తి

ఇయ్యాల ఆనగొట్టింది. రేపు ఎండ గొట్టొచ్చు. ఎల్లుండి సలిబెట్టొచ్చు. దినాలెప్పుడు ఒక్క తీర్గనే ఉండయి. మా తాత జమాన్ల విక్రమార్కుడు నడ్సుకుంట బొందలగడ్డ కాడ్కి బోయెటోడు. బేతాలుడు చెట్టు మీద ఉండెటోడు. గాన్ని బుజం మీదేస్కోని విక్రమార్కుడు నడ్సెటోడు. గాడు జెప్పేటి కత ఇని ఆఖర్కి అడిగిన సవాల్కు జవాబ్ జెప్పెటోడు. మా నాయిన జమాన్ల విక్రమార్కుడు సైకిల్ మీద బొందలగడ్డ దిక్కుబోతే, సైకిలెన్క గూసోని బేతాలుడు కత జెప్పెటోడు.

జమానా బదల్ గయా. గిప్పుడు విక్రమార్కుడు మోటర్ల బొందలగడ్డ కాడ్కి బోయి హారన్ గొడ్తున్నడు. గాడ రొండంత్రాల బంగ్లలున్న బేతాలుడు ఇవుతల కొస్తున్నడు. మోటరెన్క సీట్ల గూసుంటున్నడు. గాడు గూసోంగనే విక్రమార్కుడు మోటర్ నడ్పబట్టిండు. ఎప్పటి తీర్గనే ఎన్క గూసున్న బేతాలుడు కత జెప్పబట్టిండు. మున్పటి లెక్క గాకుంట గాల్లిద్దరు ముచ్చట బెట్టుకుంట మోటర్ల బోబట్టింగ్రు.

'అయ్యగారు బెట్టిన మూర్తంల దసరనాడు కేసీఆర్ కొత్త పార్టీ బెట్టిండు' అని బేతాలుడన్నడు.

'మల్ల టీఆర్ఎస్ ఏమైంది?' విక్రమార్కుడు అడిగిండు.

'టీఆర్ఎస్, బీఆర్ఎస్ అయింది. ముల్లు బోయి కత్తి వొచ్చె ఢాంఢాం. తెలంగాన బోయి భారతొచ్చె రాంరాం'.

'గది వీఆర్ఎస్ అయితదా?'

'కేటీఆర్ ముఖ్యమంత్రి గావాలంటె కేసీఆర్కు వీఆర్ఎస్ తప్పది. ఎప్పటి సందో ప్రతాని కుర్సి మీద గూసున్నట్లు గాయినకు కలలొస్తున్నయి. తెల్లారి నాలుగ్గొట్టంగ బడేటి కలలు నిజమైతయని ఒక సన్నాసి గాయినకు జెప్పిండు'.

'కేసీఆర్ ఏం జేసిండు?'

'కర్నాటక రాస్ట్రం బోయిండు. కుమారస్వామిని గల్సిండు. వొచ్చె అసెంబ్లీ ఎలచ్చన్ల కోట్లు ఇస్త అన్నడు. గట్ల మాట ఇచ్చినంకనే కేసీఆర్‌తోని కుమారస్వామి ఫోట్వ దిగిండు. గని గాయిన తోని పని గాదు. అడుగు మాడదు,



అట్లు పేరదు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌నే గాకుంట లాలూప్రసాద్ యాదవ్‌ను గుడ్క కేసీఆర్ గల్సిండు. చౌతాలను గల్సిండు. అందరం ఒక్కటై బీజేపీతోని కొట్లాడ్దామని అన్నడు. గని అస్సల్ అంటె అదే సహీ, దూలా అంటె ఇదే సహీ అనె తండ్కు గాల్లు టీఆర్ఎస్ మంత్రులసొంటోల్లు గారు. కేసీఆర్ కర్మ రాస్ట్రాల రైతు లీడర్లకు గాడి కిరాయి లిచ్చిండు. గాల్లు పట్నమొస్తె దావత్ ఇచ్చిండు. రైతుబందు పద్కంను తారీఫ్ జెయ్యమన్నడు. దేసమంత గా పద్కం బెడ్తె మంచిగుంటదని గాల్లతోని జెప్పిచ్చిండు'.

'బేతాలా! ఏ బట్ట కాబట్ట మాస్క అయితెనే మంచి గుంటది. ఒక రాస్ట్రం పద్కం ఇంకొక రాస్ట్రంకు మంచి గుండదు.'

'నివొద్దే. మన్మన్ని, పెండ్లాంను దీస్కోని కేసీఆర్ యాద్గిరిగుట్టకు బోయిండు. నర్సిమ్మసామికి కిల పదారు తులాల బంగారమిచ్చిండు. దేవుడా! నన్ను ప్రతానిని జేస్తె నీ గుడినంత బంగారం జేస్త అని మొక్కిండు'

'ఇంకేం జేసిండు?'

'పట్నంల బిహార్ కూలోల్లు సస్తె గాల్ల కుటుంబాలకు తలా పది లచ్చలు ఇచ్చి వొచ్చిండు. మహారాస్ట్ర బోయి తీస్ మార్ఖాన్ నన్నడు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టి బెడ్తె టీఆర్ఎస్ లీడర్లు ఏం జేసింగ్రు! కొందరు దేస్ కీ నేతా కేసీఆర్ అని వొర్లింగ్రు. కొందరు గాయిన ఫోట్వలకు పాలతోని అబిసేకం జేసింగ్రు. ఇంకొందరు కోవ పేడలు బంచింగ్రు. పటాకులు గాల్చింగ్రు. వరంగల్ టీఆర్ఎస్ లీడర్ రాజనాల శ్రీహరైతె డిస్కో దాన్సు జేసిండు. హమాలోల్లకు తలా ఒక కోడి, కోటర్ విస్కి సీస ఇచ్చిండు. కేసీఆర్ ప్రతానమంత్రి అయితున్నడని సాటిచ్చిండు. ఇగ కేసీఆర్ ప్రతాని గావాలనుకుంట చౌటుప్పల్ల బువ్వ దినే ముంగట మంత్రి మల్లారెడ్డి టీఆర్ఎస్‌ోల్లకు మందు బోసిండు. గాయిన విస్కి సీసలెందుకు బంచిండు? గీయిన మందు ఎందుకు బోసిండు? గీ సవాల్కు జవాబ్ జెప్పకుంటివా అంటె నీ మోటర్ బిరక్ ఫేలైతది' అని బేతాలుడన్నడు.

'బీఆర్ఎస్ అంటె బిరండి, రమ్ము, స్కాచ్ అనుకోని ఒకలు విస్కి సీసలు బంచితె, ఇంకొకలు గిలాసలల్ల మందు బోసింగ్రు' అని విక్రమార్కుడు జెప్పిండు.

సరింగ గప్పుడే బొందల గడ్డొచ్చింది. మోటరాగింది. మోటర్ల కెల్లి దిగి బేతాలుడు ఇంటికి బోయిండు.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్ । 99591 50491

4 నుంచి భవానీ మండల దీక్షలు ప్రారంభం

- డిసెంబర్ 7న కలశజ్యోతి మహోత్సవం
- 14 నుంచి దీక్షల విరమణ

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ వారి మండల దీక్షలు నవంబర్ నాలుగో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. భవానీ దీక్షలపై చర్చించేందుకు ఆలయ ఈవో భ్రమరాంబతో వైదిక కమిటీ సభ్యులు, స్థానాచార్య గురువారం సమావేశమయ్యారు. మండల, అర్ధమండల దీక్షల స్వీకరణ, కలశజ్యోతి మహోత్సవం, దీక్షల విరమణ తేదీలను వివరించడంతోపాటు ఏర్పాట్లపై చర్చించారు. నవంబర్ 24వ తేదీ నుంచి అర్ధమండల దీక్షలు ప్రారంభమవుతాయి. ఐదు రోజులు అమ్మవారి భక్తులు అర్ధమండల దీక్షలను స్వీకరించవచ్చు. డిసెంబర్ 7న కలశజ్యోతి మహోత్సవం నిర్వహిస్తారు. డిసెంబర్ 14 నుంచి 18 వరకు ఐదు రోజులపాటు భవానీ దీక్షల విరమణ కార్యక్రమం ఉంటుంది.

ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ అధికారి

రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

గిద్దలూరు: ప్రకాశం జిల్లా గిద్దలూరు నగర పంచాయతీలో టౌన్‌ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న ఏ సతీష్‌కుమార్ లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారులకు దొరికాడు. ఏసీబీ డీఎస్పీ టీవీవీ ప్రతాప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన హీరో మోటార్స్ డీలర్ నన్నెబోయిన రాజశేఖర్ తన వ్యాపార విస్తరణలో భాగంగా ఓ స్థలాన్ని లీజుకు తీసుకున్నారు. భవన నిర్మాణ అనుమతుల కోసం నగర పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. అనుమతులిచ్చేందుకు టౌన్ ప్లానింగ్ అధికారి సతీష్‌కుమార్ రూ.50వేల లంచం డిమాండ్ చేశాడు. దీంతో రాజశేఖర్ రూ.50 వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. ముందుగా రూ.10వేలు ఇచ్చారు. మిగతా నగదు కోసం ఒత్తిడి చేస్తుండడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. గురువారం సాయంత్రం రాజశేఖర్ నుంచి టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న అజీజ్ ద్వారా రూ.40 వేలు లంచం తీసుకుంటుండగా సతీష్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.40 వేలు స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌కుమార్ టీపీబీవోగా విధుల్లో చేరినప్పటి నుంచి ఇప్పటి వరకు పట్టణంలో ఇళ్ల నిర్మాణాలకు ఇచ్చిన అనుమతుల వివరాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు.

'రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక కారిడార్ రామాయపట్నం'

కందుకూరు: రామాయపట్నం పోర్టు, ఎయిర్‌పోర్టు, పారిశ్రామిక హబ్‌ల ఏర్పాటుతో రామాయపట్నం ప్రాంతం రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక కారిడార్‌గా మారనుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్ చెప్పారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. రామాయపట్నం పోర్టు నిర్మాణ పనులు, పారిశ్రామిక హబ్, ఎయిర్‌పోర్టు భూసేకరణ పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన నెల్లూరు జిల్లా కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పోర్టు నిర్మాణ పనులను వచ్చే 24 నెలల కాలంలో పూర్తి చేస్తామన్నారు. పోర్టు నిర్మాణం వల్ల నిర్వాసితులవుతున్న గ్రామాల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఆధునిక సౌకర్యాలతో కూడిన మోడల్ కాలనీలు ఏర్పాటు చేసి నిర్వాసితులను అక్కడికి తరలిస్తామన్నారు. దీనికి నిర్వాసిత గ్రామాల ప్రజలు సంపూర్ణంగా అంగీకరించి భూములిచ్చేందుకు ముందుకు వచ్చారని వివరించారు.

రూ.43 వేల కోట్ల పెట్టుబడితో భారీ పరిశ్రమ

పోర్టుకు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్‌లో రూ.43 వేల కోట్ల పెట్టుబడితో భారీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఓ సంస్థ ముందుకు వచ్చిందని తెలిపారు. ఆ పరిశ్రమ యాజమాన్యంతో చర్చలు జరుగుతున్నాయన్నారు. సిలికా ఆధారంగా ఈ పరిశ్రమ ఏర్పాటవుతుందని, సెల్‌ఫోన్స్ నుంచి సోలార్ ప్యానల్స్ వంటివి ఈ పరిశ్రమ తయారు చేస్తుందన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా దాదాపు 23వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని వివరించారు. సమావేశంలో కలెక్టర్ చక్రధరబాబు, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, సబ్ కలెక్టర్ శోభిక పాల్గొన్నారు.

కళల కల'నేత'

- పట్టువస్త్రాలపై అద్భుత డిజైన్ల ఆవిష్కరణ
- ప్రముఖుల చిత్రాలు, పౌరాణిక గాథలతో నేత
- ఆకట్టుకుంటున్న నాగరాజు నేత కళ

"పట్టు వస్త్రంపై ప్రధాని మోదీ ధ్యానముద్ర.. వాల్ హ్యాంగింగ్ వస్త్రంపై సీఎం వైఎస్ జగన్ పాదయాత్ర చేస్తున్న నిలువెత్తు చిత్రం.. పట్టు చీరపై శ్రీరామ కోటి, రామాయణ పాత్రలు.. ఇదంతా ఓ చేనేత కార్మికుడి కళల కలబోత".

శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన జూటూరి నాగరాజు.. చేనేతలో నైపుణ్యానికి సాంకేతికతను జోడించి అద్భుతాలు సాధిస్తున్నాడు.

– సాక్షి, అమరావతి







నాగరాజు రూపొందించిన చేనేత కళాఖండాలు

చేనేతలో ఆకట్టుకునేలా నాగరాజు ఆవిష్కరించిన వాటిల్లో కొన్ని..

- 'వైఎస్సార్ నేతన్న నేస్తం' అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రాన్ని పట్టు వస్త్రంపై ఎంతో ఆకర్షణీయంగా రూపొందించి.. ఆ వస్త్రాన్ని 'నేతన్న నేస్తం' పథకం ప్రారంభ సభలో సీఎం వైఎస్ జగన్‌కు, చేనేత, జౌళి శాఖ కమిషనర్‌కు అందజేశాడు.
- బాపట్ల వైఎస్సార్‌సీపీ నేతల కోరిక మేరకు నవరత్న పథకాల పేర్లు, చిత్రాలతో కూడిన రెండు మీటర్ల పొడవైన పట్టు శాలువాను నాలుగు రోజుల స్వల్ప వ్యవధిలోనే నేసి ఇచ్చాడు. పాదయాత్రలో వైఎస్ జగన్ నడిచి వస్తున్న చిత్రాన్ని సైతం అద్భుతంగా నేశాడు.
- జాతిపిత మహాత్మాగాంధీ 150వ జయంతిని పురస్కరించుకుని నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన పోటీల్లో అవార్డును సాధించాడు.
- ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ (తెలంగాణ) ఫొటోతో పాటు ఆయన కుటుంబ సభ్యుల చిత్రాలను కూడా పట్టు వస్త్రంపై నేసి ఇచ్చాడు.
- లేపాక్షి మందిరములో చెక్కిన వందలాది శిల్పాలను అచ్చుగుద్దినట్టు చేనేత మగ్గం ద్వారా పట్టు చీరలో నేసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. థాయ్‌లాండ్ సంస్కృతికి చెందిన చిహ్నాలు, చార్మినార్, తాజ్‌మహాల్‌ను సైతం పట్టు చీరలపై నేసి ప్రతిభకు పట్టం కట్టాడు.
- 2017 ఫిబ్రవరిలో ఇస్రో 104 రాకెట్‌లను అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించడాన్ని ఆదర్శంగా తీసుకొని ఇస్రో శాటిలైట్ శారీని చేనేత మగ్గంపై తయారు చేశాడు. విజయవాడలో జరిగిన ఎగ్జిబిషన్‌లో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఆ శాటిలైట్ శారీని చూసి నాగరాజును అభినందించారు.
- గుంటూరు జిల్లా మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి చిత్రం, గాలిగోపురం, తెలుగు అక్షరాలు వచ్చే విధంగా చేనేత మగ్గంపై తయారు చేసి ఔరా అన్పించాడు.

ఆధునికత జోడించాను



మా తాత, తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన చేనేతకు ఆదరణ తగ్గిన తరుణంలో దానికి ఆధునికత జోడించి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకున్నాను. డిగ్రీ చదివాను. 25 ఏళ్లుగా చేనేతపైనే ఆధారపడ్డాను. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని చేనేతలో కొత్త డిజైన్లు ఆవిష్కరిస్తున్నాను. నా ఉత్పత్తులు పలు దేశాలకు, దేశంలోని ప్రముఖ నగరాలకు ఎగుమతి చేస్తున్నాను. కంప్యూటర్ ద్వారా ఆధునిక డిజైన్లను ముద్రించి మగ్గంలోని జకార్డ్, తదితర ఆధునిక పరికరాల సాయంతో వస్త్రాలను నేస్తున్నాను. అనేక పోటీల్లో బహుమతులు సాధించాను.

– జూటూరి నాగరాజు, ధర్మవరం చేనేత కార్మికుడు

క్షయవ్యాధి రహిత సమాజమే లక్ష్యం

- గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్



ఏపీ క్షయ వ్యాధి నివారణ సంఘం నాయకులతో గవర్నర్ హరిచందన్

సాక్షి, అమరావతి: రాష్ట్రాన్ని క్షయవ్యాధి రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణలో స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ విజ్ఞప్తి చేశారు. క్షయ వ్యాధి రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. 73వ టీబీ సీల్ సేల్ ప్రచార కార్యక్రమాన్ని ఆయన విజయవాడలోని రాజ్‌భవన్‌లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. టీబీ సీల్ విక్రయాలకు అందరూ సహకరించాలని కోరారు. ఏపీ క్షయ వ్యాధి నివారణ సంఘం నాయకుడు డా.రమేష్ మాట్లాడుతూ.. టీబీ సీల్స్ అమ్మకాల ద్వారా సమకూరే నిధులను క్షయ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగిస్తామని చెప్పారు. టీబీ నివారణకు కృషి చేసిన డా.పి.జయకర్‌బాబు, డా.పీఎస్ శర్మ, డా.అరుణ్‌కుమార్‌లను గవర్నర్ సత్కరించారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు



తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కంపార్ట్‌మెంట్లు 32 నిండి క్యూలైన్లు శిలాతోరణం వద్దకు చేరుకున్నాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 79,370 మంది స్వామి వారిని దర్శించుకోగా, 39,199 మంది తలనీలాలు సమర్పించారు. కానుకల రూపంలో శ్రీవారి హుండీల్లో భక్తులు రూ.4.25 కోట్లు సమర్పించుకున్నారు. శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 4 గంటల సమయం పడుతోంది.

సంక్రాంతి సందడి.. బుకింగ్స్ వడివడి

మూడు నెలల ముందే హోటల్‌రూమ్‌లకు అడ్వాన్స్ రిజర్వేషన్లు

- రాజకీయ, సినీ ప్రముఖుల రాకతో డిమాండ్
- విదేశాలు, తెలంగాణ నుంచి బంధుమిత్రుల రాక
- జనవరి 10 నుంచి 20 వరకు బుకింగ్స్



భీమవరంలో ఓ హోటల్

భీమవరం (ప్రకాశం చౌక్): సంక్రాంతి.. అచ్చ తెలుగు పెద్ద పండుగ. ఏడాదంతా ఎక్కడ ఉన్నా పండుగ మూడు రోజుల మాత్రం సొంతూళ్లకు రావడం పరిపాటి. రాష్ట్రం నలుమూలలతోపాటు దేశ, విదేశాలు, తెలంగాణ ప్రాంతం నుంచి లక్షలాది మంది పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు వస్తుంటారు. సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటూ ఆనందాన్ని పంచుకుంటారు. కోడిపందేలు, క్రీడాపోటీలు, సంక్రాంతి సందళ్లలో పాల్గొంటూ ఉల్లాసంగా గడుపుతుంటారు. సంక్రాంతి సంబరాలకు వచ్చేవారి కోసం మూడు నెలల ముందు నుంచే జిల్లాలోని హోటళ్లకు రిజర్వేషన్లు మొదలయ్యాయి. పెద్ద పండుగ సందర్భంగా మూడు రోజులపాటు హోటల్ రూమ్స్, ఇతర సదుపాయాల కోసం ముందే బుకింగ్స్ చేసేస్తున్నారు.

గెస్ట్‌హౌస్‌లు.. క్లబ్‌లు సైతం

జిల్లాలో సాధారణ హోటల్స్ నుంచి పెద్ద హోటల్స్ వరకు అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. జనవరి 10నుంచి 20వ తేదీ వరకు రూమ్‌ల బుకింగ్ జరుగుతోంది. ప్రధానంగా భీమవరం పట్టణంలోని హోటళ్లు, లాడ్జిలతోపాటు కల్యాణ మండపాలు, గెస్ట్‌హౌస్‌లు ఫంక్షన్ హాళ్లు, క్లబ్‌లకు సైతం తాకిడి ఎక్కువగా ఉంటుంది. జిల్లాలో అత్యధికంగా భీమవరంలో హోటల్స్ ఎక్కువగా ఉన్నాయి. దీంతో సాధారణంగా ఇక్కడే అత్యధిక వ్యాపారం కూడా జరుగుతుంది. మరోవైపు జిల్లాలోని తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం పట్టణాలతో పాటు ఆచంట, పెనుగొండ, అత్తిలి ప్రాంతాల్లో హోటల్స్, లాడ్జిలు సుమారు 70 వరకు ఉన్నాయి. ఏటా సంక్రాంతి సీజన్‌లో సుమారు రూ.కోటికి పైగా వ్యాపారం జరుగుతోంది.

రూమ్ అద్దె రూ.10 వేల వరకు

కుటుంబంతో వచ్చేవారు, స్నేహితులతో వచ్చేవారు, రాజకీయ నాయకులు రూమ్స్‌ను బుక్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చే వారు అధిక సంఖ్యలో హోటల్స్‌ను బుక్ చేసుకుంటున్నారు. సంక్రాంతి సమయంలో సరదాగా గడపడానికి ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి పెద్ద సంఖ్యలో వస్తారని, దానికి తగ్గట్టే హోటల్ రూములకు గిరాకీ ఎక్కువగా ఉంటుందని హోటల్ ప్రతినిధులు చెబుతున్నారు. రూమ్ అద్దెలు రూ.1,000 నుంచి రూ.10 వేల వరకు ఉన్నాయి. కొందరు ధరతో ప్రమేయం లేకుండా రూమ్‌లను బుక్ చేసుకుంటున్నారని హోటల్ ప్రతినిధులు చెబుతున్నారు. రాజకీయ, సినీప్రముఖులు, వ్యాపారవేత్తలు దిగే డీలక్స్, సూట్ రూమ్‌లకు మంచి డిమాండ్ ఉంది.

బుకింగ్స్ మొదలయ్యాయి



సంక్రాంతి పండుగకు జిల్లాలోని హోటల్స్‌కు చాలా డిమాండ్ ఉంటుంది. రెండు, మూడు నెలల ముందుగానే రూమ్‌లు బుక్ చేసుకుంటారు. సంక్రాంతికి మా ద్వారా జిల్లాలోని అన్ని ప్రముఖ హోటల్స్‌లో రూమ్‌లను బుక్ చేస్తున్నాం.

– పేరిచర్ల కృష్ణంరాజు, ఎస్‌కే ట్రావెల్స్, భీమవరం

మూడు రాజధానులకే జనం జేజేలు

746వ రోజు రిలే నిరాహార దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: యావత్ రాష్ట్ర ప్రజలు మూడు రాజధానులనే కోరుకుంటున్నారని బహుజన పరిరక్షణ సమితి నాయకులు స్పష్టం చేశారు. పరిపాలనా వికేంద్రీకరణ వద్దనే హక్కు అమరావతి పేరుతో యాత్రలు చేస్తున్న పెయిడ్ ఆర్టిస్టులకు ఎక్కడుందని ప్రశ్నించారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 746వ రోజుకు చేరుకున్నాయి. పలువురు మాట్లాడుతూ.. మూడు ప్రాంతాల ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఓ ప్రాంతంలోని కులవాదులు ఉగ్రవాదుల్లా యాత్రల పేరుతో మూడు రాజధానులు వద్దని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. నాడు నిపుణుల కమిటీల నివేదికలను పెడచెవిన పెట్టిన చంద్రబాబు.. రాష్ట్రాన్ని నిలువుదోపిడీ చేశాడని మండిపడ్డారు. బాబు చేయలేని అభివృద్ధిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తుంటే ఓర్వలేక కోర్టుల్లో తప్పుడు కేసులు వేసి అడ్డుకోవడం దుర్మార్గం కాదా అని ప్రశ్నించారు. ప్యాకేజీలు తీసుకుని ఉత్తరాంధ్ర పర్యటనకు బయలుదేరిన పవన్ కల్యాణ్‌కు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నాయకులు మాదిగాని గురునాథం, ఈపూరి ఆదాం, పులి దాసు, బేతపూడి సాంబయ్య, బొలిమేర శ్యామ్యూల్ పలువురు దళిత నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

కనులపండువగా వైభవోత్సవాలు

తిరుప్పావడసేవతో పులకించిన హైదరాబాద్ వాసులు



శ్రీవారి తిరుప్పావడ సేవ

తిరుపతి అలిపిరి: హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో టీటీడీ నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర వైభవోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. మూడో రోజు గురువారం ఉదయం తిరుప్పావడసేవ, స్వామివారి నేత్రదర్శనంతో భక్తులు పరవశించారు. స్వామివారిని గోవా గవర్నర్ పీఎస్ శ్రీధరన్ పిళ్లై దర్శించుకున్నారు. ఉదయం 6 గంటలకు సుప్రభాతం, 6.30 నుంచి 7.30 గంటల వరకు తోమాలసేవ, కొలువు, 7.30 నుంచి 8.15 గంటల వరకు అర్చన, 8.15 నుంచి 8.30 గంటల వరకు నివేదన, శాత్తుమొర నిర్వహించారు. అనంతరం ప్రత్యేక సేవగా తిరుప్పావడ సేవను శాస్త్రోక్తంగా చేపట్టారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సరస్వతి ప్రసాద్ ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు భక్తిభావాన్ని పంచాయి. భక్తుల గోవిందనామ స్మరణతో శ్రీవారి నమూనా ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, న్యూఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, దాతలు హర్షవర్ధన్, ఎస్ఎస్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో రమేష్‌బాబు, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి విజయలక్ష్మి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ ఆకెళ్ల విభీషణశర్మ, ఏఈవోలు జగన్మోహనాచార్యులు, పార్థసారథి, శ్రీరాములు పాల్గొన్నారు.

'సీఎంకు జీవితాంతం రుణపడి ఉంటాం'



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న 1998 డీఎస్సీ అభ్యర్థులు

కడప ఎడ్యుకేషన్: ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తోన్న తమకు ఉద్యోగాన్ని కల్పించి ఆదుకున్న సీఎం వైఎస్ జగన్‌కి జీవితాంతం రుణపడి ఉంటామని 1998 డీఎస్సీ అభ్యర్థులు అన్నారు. గురువారం కడప గాంధీనగర్ హైస్కూల్లో చేపట్టిన సర్టిఫికెట్ల పరిశీలనకు వచ్చిన అభ్యర్థులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో 1998 డీఎస్సీ అభ్యర్థులు మేరువ బాలాజీరావ్, రమేష్, మైదుకూరు రమణ, విజయభారతి, భవాని చంద్రశేఖర్, బాలరాజు, చందుర, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో ఉద్రిక్తత

- పొదుపు సంఘాల డబ్బు మింగేసిన టీడీపీ మహిళా నేత
- నిందితురాలికి వత్తాసు పలికిన టీడీపీ ఇన్‌చార్జి
- ప్రతిగా ఆయన ఇంటిని చుట్టుముట్టిన పొదుపు మహిళలు
- రాళ్లు రువ్విన టీడీపీ వర్గీయులు
- ఇరువర్గాలను చెల్లా చెదురు చేసిన పోలీసులు



ఆందోళన కారులను చెల్లాచెదురు చేస్తున్న పోలీసులు

ప్రొద్దుటూరు క్రైం: పొదుపు సంఘాలకు చెందిన రూ.40లక్షల సొమ్మును స్వాహా చేసిన టీడీపీ మహిళానేతకు వత్తాసు పలికిన వైఎస్సార్‌జిల్లా ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఇంటిని బాధితులు చుట్టుముట్టిన ఘటన గురువారం ఉద్రిక్తతలకు దారితీసింది. ప్రొద్దుటూరు పట్టణంలోని బంగారులక్ష్మీ మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా టీడీపీ పట్టణాధ్యక్షురాలు లక్ష్మీనారాయణమ్మ వ్యవహరిస్తుండేది. ఈ సమాఖ్య పరిధిలో 29 డ్వాక్రా గ్రూపులున్నాయి. తాజాగా ఆమెను అధ్యక్ష పదవినుంచి తొలగించగా.. ప్రస్తుతం ఈసీ మెంబర్‌గా కొనసాగుతున్నది. పొదుపు సంఘాలకు చెందిన ఆర్థిక వ్యవహారాలన్నీ ఈమె పర్యవేక్షణలోనే కొనగుతున్నాయి. దీనికితోడు లక్ష్మీనారాయణమ్మ కుమార్తె లలిత ఈ పొదుపు సంఘాల రిసోర్స్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇటీవల ఆమెను సైతం రిసోర్స్‌పర్సన్ పదవినుంచి తొలగించారు. దీంతో ఇప్పటి వరకు లక్ష్మీనారాయణమ్మ వద్దనున్న తమ ఖాతాల పుస్తకాలను తమకివ్వాలని పొదుపు మహిళలు డిమాండ్ చేసినప్పటికీ పట్టించుకోలేదు. అనుమానం వచ్చిన వారు బ్యాంకులకు వెళ్లి ఖాతాలను పరిశీలించుకోగా కొంతమేరకు డబ్బు స్వాహాకు గురైనట్లు గర్తించారు. దీంతో పొదుపు ఖాతాల్లోని రూ.40 లక్షలు స్వాహా చేశారని ఆరోపిస్తూ బుధవారం లక్ష్మీనారాయణమ్మ ఇంటిని పొదుపు సంఘాల మహిళలు ముట్టడించారు. ఈ విషయమై గురువారం ఉదయం టీడీపీ ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీనారాయణమ్మ విలేకరుల సమావేశం నిర్వహించారు. పొదుపు ఖాతాల్లో అవినీతి జరగలేదని, ఆడిట్ జరిగి ఒకవేళ అవినీతి జరిగిందని తేలితే ఆ డబ్బు తాను చెల్లిస్తానని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో తమ డబ్బు తమకివ్వాలని డిమాండ్ చేస్తూ.. మహిళలంతా ఒక్కసారిగా వైఎంఆర్‌కాలనీలోని ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఇంటి ముందు గురువారం ధర్నాకు దిగారు. కొంత సేపు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులకు, మహిళల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది .అవినీతి జరిగిందనే ఇక్కడికి వచ్చామని, తమ డబ్బు చెల్లించాలని కోరారు. అన్యాయానికి గురైన తమకు అండగా నిలవాల్సిన టీడీపీ ఇన్‌చార్జి మోసం చేసిన లక్ష్మీనారాయణమ్మకు వత్తాసు పలకడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఏఎస్పీ ప్రేరణకుమార్ అక్కడికి చేరుకుని మహిళలతో మాట్లాడి ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. పోలీసులు డ్వాక్రా మహిళలను పంపిస్తున్న సమయంలోనే టీడీపీ వర్గీయులు కేకలు వేస్తూ రాళ్లు రువ్వారు. దీంతో మహిళలు భయంతో పరుగులు తీశారు. విషయం తెలిసిన వైఎస్సార్‌సీపీ వర్గీయులు అక్కడికి చేరుకున్నారు. ఇరువర్గాలు మొహరించడంతో వైఎంఆర్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసుల చర్యలతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఏఎస్పీ ప్రేరణకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఇరు వర్గాలను చెల్లా చెదురు చేశారు. ఆయా ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాట్లు చేసి రాకపోకలను నిలిపేశారు.

ఐఎంఏ ఏపీ అధ్యక్షుడిగా డాక్టర్ జేసీ నాయుడు

రాష్ట్ర కార్యదర్శిగా డాక్టర్ ఫణిధర్ ఎన్నిక




జేసీ నాయుడు, ఫణిధర్

సాక్షి ప్రతినిధి, విజయనగరం: భారత వైద్యుల సంఘం(ఐఎంఏ) ఏపీ అధ్యక్షుడిగా విజయనగరానికి చెందిన రేడియాలజిస్టు డాక్టర్ జేసీ నాయుడు, కార్యదర్శిగా విజయవాడకు చెందిన కంటి వైద్యుడు డాక్టర్ ఫణిధర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జేసీ నాయుడు మాట్లాడుతూ.. గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ స్టూడెంట్స్ నెట్‌వర్క్, జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్, ఏపీ నర్సింగ్ అసోసియేషన్‌లతో పాటు వివిధ స్పెషలిస్టుల అసోసియేషన్లు, పారామెడికల్ అసోసియేషన్లను ఐఎంఏ కిందకు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

సైనిక జాగిలం 'జూమ్' మృతి

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో సోమవారం భద్రతా సిబ్బంది, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పుల్లో తీవ్రంగా గాయపడిన సైనిక జాగిలం 'జూమ్' గురువారం చనిపోయింది. మధ్యాహ్నం దాకా చికిత్సకు స్పందించినా ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బందులు ఎదురై మరణించిందని అధికారులు చెప్పారు. రెండేళ్ల వయసున్న జూమ్ బెల్జియం షెఫర్డ్ జాతికి చెందినది. 8 నెలలుగా సేవలందిస్తోంది. ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంలో దీనికి కఠిన శిక్షణ ఇచ్చారు. రెండు తూటాలు తగిలినా జూమ్ ఇచ్చిన సహకారం వల్లే ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చారు.

క్లుప్తంగా...

తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపుపై... విడిగా విచారణ: సుప్రీంకోర్టు

సాక్షి, న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు అంశాన్ని జమ్మూకశ్మీర్ కేసుతో కాకుండా విడిగా విచారిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. జమ్మూ కశ్మీర్, తెలుగు రాష్ట్రాలు, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లో నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి దాఖలైన వేర్వేరు పిటిషన్లను గురువారం జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకాల ధర్మాసనం విచారించింది. జమ్ము కశ్మీర్ అంశంతో తెలుగు రాష్ట్రాల్లో సీట్ల పెంపు ఎలా జత చేస్తామని ధర్మాసనం ప్రశ్నించింది. జమ్ము కశ్మీర్ చట్టం 2019లో చేశారని, ఏపీ పునర్విభజన చట్టం 2014లోనే చేశారని పిటిషనర్ పురుషోత్తం రెడ్డి తరపు న్యాయవాదులు జంధ్యాల రవిశంకర్, రావు రంజిత్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఏకీభవించిన ధర్మాసనం జమ్మూకశ్మీర్ అంశంతో తెలుగు రాష్ట్రాలు, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లో సీట్లపెంపు పిటిషన్లను వేరు చేస్తున్నట్లు స్పష్టం చేసింది.

రసాయనాలు, ఎరువుల శాఖ పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా థరూర్

న్యూఢిల్లీ: రసాయనాలు, ఎరువుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా కాంగ్రెస్ నేత శశి థరూర్ నియమితులయ్యారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. థరూర్ పేరును కాంగ్రెస్ పార్టీ సూచించిందని సమాచారం. పార్టీ అధ్యక్ష పదవికి జరగనున్న ఎన్నికలో మల్లికార్జున ఖర్గేపై శశిథరూర్ పోటీకి దిగిన సమయంలో కాంగ్రెస్ అగ్ర నాయకత్వం థరూర్ పేరును ప్రతిపాదించడం గమనార్హం. థరూర్ ఇప్పటివరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంటరీ కమిటీకి సారథ్యం వహించారు. ఈ కమిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఎంకే విష్ణు ప్రసాద్‌కు చోటు కల్పిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజా పునర్వ్యవస్థీకరణతో రసాయనాలు, ఎరువులతోపాటు వాణిజ్యం, పర్యావరణ స్టాండింగ్ కమిటీలకు మాత్రమే కాంగ్రెస్ నేతృత్వం వహించనుంది.

హౌజింగ్, పట్టణ వ్యవహారాల కమిటీలో బండి సంజయ్, లక్ష్మణ్

సాక్షి, న్యూఢిల్లీ: గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీలో పలువురు తెలుగు ఎంపీలకు చోటు దక్కింది. రాజీవ్ రంజన్ సింగ్ చైర్మన్‌గా 30 మంది సభ్యులతో ఏర్పాటైన ఈ కమిటీలో బీజేపీకి చెందిన బండి సంజయ్, కె.లక్ష్మణ్‌తో పాటు వైఎస్సార్‌సీపీ ఎంపీలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీవీ సత్యనారాయణ, ఎస్.నిరంజన్ రెడ్డి ఉన్నారు. ఎంపీలు గౌతమ్ గంభీర్, హేమ మాలినిలకు సైతం ఈ కమిటీలో స్థానం కల్పించారు.

వరద బాధితుల బస్సులో ప్రమాదం.. 18 మంది సజీవ దహనం

ఇస్లామాబాద్: వరద బాధితులతో వెళ్తున్న బస్సులో అగ్ని ప్రమాదం సంభవించి 8 మంది చిన్నారులు, 9 మంది మహిళలు సహా మొత్తం 18 మంది సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటన సింధ్ ప్రావిన్స్‌లోని నూరిబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. దాదు జిల్లాలోని ఖైర్పూర్ నుంచి కరాచీ వెళ్తున్న ఈ బస్సులో మొత్తం 80 మంది వరద బాధితులున్నట్లు అధికారులు తెలిపారు.

నగదు బదిలీ అద్భుతం: ఐఎంఎఫ్

వాషింగ్టన్: కేంద్రం చేపట్టిన ప్రత్యక్ష నగదు బదిలీతో పాటు పలు సంక్షేమ కార్యక్రమాలు నిజంగా అద్భుతమంటూ అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) కొనియాడింది. అంతటి సువిశాల దేశంలో ఇంత భారీ పథకాలను అత్యంత కచ్చితత్వంతో అమలు చేయడం అద్భుతమేనని ఐఎంఎఫ్ డిప్యూటీ డైరెక్టర్ పావులో మారో అన్నారు. ''ఈ విషయంలో భారత్ నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది. సంక్లిష్ట సమస్యల పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అద్భుతంగా వాడుకుంటూ ప్రపంచానికి భారత్ స్ఫూర్తిదాయకంగా నిలిచింది'' అని బుధవారం ఆయన అభిప్రాయపడ్డారు. ''ఈ పథకాల్లో చాలావరకు మహిళలకు సంబంధించినవే. మరికొన్ని వృద్ధులకు, రైతులకు ఉద్దేశించిన పథకాలూ ఉన్నాయి. వీటి సమర్థ అమలుకు ఆధార్‌ను చక్కగా వినియోగించుకోవడం అభినందనీయం'' అన్నారు. కేంద్రం 2013 నుంచి ఇప్పటిదాకా రూ.24.8 లక్షల కోట్లను లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా బదిలీ చేసింది.


హిందీని ప్రోత్సహించడంలో తప్పులేదు: బీజేపీ

న్యూఢిల్లీ: ఇంగ్లిష్‌కు బదులుగా హిందీని, ఇతర ప్రాంతీయ భాషలను ప్రోత్సహించడంలో తప్పేమీ లేదని బీజేపీ పేర్కొంది. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల మాతృభాషలను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపింది. హిందీయేతర రాష్ట్రాలపై కేంద్రం బలవంతంగా హిందీని రుద్దుతోందంటూ తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, కేరళ సీఎం విజయన్ చేసిన ఆరోపణలపై ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీటీ రవి గురువారం స్పందించారు. ఇంగ్లిష్ వాడాలన్న వలసవాద ధోరణుల నుంచి బయటకు రావాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఇంగ్లిష్‌కు బదులుగా హిందీని ప్రోత్సహిస్తుందే తప్ప ప్రాంతీయ భాషలను వ్యతిరేకించడం లేదన్నారు.



రోదసిలో లార్డ్ ఆఫ్ ద రింగ్స్!

17 వలయాలతో వయ్యారాలు పోతున్న జంట తారలివి. జేమ్స్ వెబ్ టెలిస్కోప్ వీటిని తాజాగా గుర్తించింది. ఎనిమిదేళ్లకోసారి అవి పరస్పరం సమీపంగా వచ్చినప్పుడల్లా రెండింటి వాయు ప్రవాహాలతో రేగే అంతరిక్ష ధూళి ఇలా వలయాల రూపు సంతరించుకుంటోందట. దీన్ని రోదసిలో లార్డ్ ఆఫ్ ద రింగ్స్‌గా శాస్త్రవేత్తలు అభివర్ణిస్తున్నారు. భూమి నుంచి 50 వేల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఈ జంట తారలను వూల్ఫ్-రాయెట్ 140గా వ్యవహరిస్తున్నారు. వీటిలో ఒకటి సూర్యుని కంటే కనీసం 25 రెట్లు పెద్దదట. దాని జీవితకాలం ముగింపుకు వస్తోందని నాసా తెలిపింది. అది నెమ్మదిగా కృశించి బ్లాక్‌హోల్‌గా మారడానికి ఎంతోకాలం పట్టదని చెబుతోంది.



తారల మరుభూమి

కాలం తీరి మృత ప్రాయంగా మారి రాలిపడ్డ పురాతన నక్షత్రాలతో కూడిన మరుభూమి వంటి ప్రదేశాన్ని పాలపుంతలో ఓ మూలన వ్యోమగాములు తొలిసారిగా గుర్తించారు! మన పాలపుంత వైశాల్యాన్ని మథిస్తున్న క్రమంలో ఈ శ్మశానసదృశ ప్రాంతం యాదృచ్ఛికంగా వారి కంటపడటం విశేషం! పదులు వందలూ కాదు, లెక్కకు మిక్కిలి సంఖ్యలో మృత నక్షత్రాలు అక్కడున్నాయట. ఇవన్నీ ఒక్కొక్కటిగా బ్లాక్‌హోల్స్‌లోకి అంతర్ధానమవుతున్నాయట. అంతరిక్షంలో దీన్ని ఒకరకంగా అధోజగత్తుగా చెప్పవచ్చని సైంటిస్టులు అంటున్నారు. దీని ఎత్తు పాలపుంతతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువగా ఉందట! పాలపుంతలోని ద్రవ్యరాశిలో ఇవే కనీసం మూడో వంతు ఉంటాయట. ఈ మృత నక్షత్రాలన్నీ చాలా పురాతనమైనవని, ఎప్పుడో మన పాలపుంత పాలబుగ్గల ప్రాయంలో ఉన్నప్పుడు ఏర్పడ్డ బాపతని నాసా పేర్కొంది. మారుమూల చీకట్లలో దాగుండటం వల్ల ఇంతకాలం కంటపడలేదని చెప్పుకొచ్చింది. అన్నట్టూ, ఈ అధోజగత్తు తాలూకు ఒక కొన మనకు 65 కాంతి సంవత్సరాల కంటే దూరం ఉండదట!

నయనతార సరోగసీ వివాదంపై...

నలుగురితో కమిటీ

ఉల్లంఘించినట్లు తేలితే పదేళ్ల జైలు



తమిళ సినిమా: సరోగసీ విధానం ద్వారా తల్లిదండ్రులైన సినీ జంట నయనతార, విఘ్నేశ్ శివన్‌కు కొత్త తలనొప్పులు మొదలయ్యాయి. మన దేశంలో సరోగసీపై నిషేధం ఉన్న నేపథ్యంలో దీనిపై తమిళనాడు ప్రభుత్వం నలుగురు అధికారుల కమిటీ వేసింది. భేటీ అనంతరం కమిటీలోని ఓ అధికారి మాట్లాడుతూ ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టనున్నట్లు చెప్పారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించినట్టు తేలితే నయనతార, విఘ్నేశ్‌తో పాటు ఆసుపత్రి సిబ్బందికి కూడా పదేళ్ల జైలు శిక్ష, రూ.10 లక్షల జరిమానా పడవచ్చని చెప్పారు.

హిజాబ్‌పై సుప్రీం భిన్నతీర్పులు

- నిషేధాన్ని సమర్థించిన జస్టిస్ గుప్తా
- విభేదించిన జస్టిస్ ధూలియా
- రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించాలంటూ సీజేఐకి సిఫార్సు



న్యూఢిల్లీ: కర్ణాటకలో విద్యాసంస్థల్లో హిజాబ్ ధారణ వివాదంపై సుప్రీంకోర్టు ద్విసభ్య బెంచ్ గురువారం భిన్నమైన తీర్పులిచ్చింది. విద్యా సంస్థల్లో హిజాబ్ నిషేధాన్ని సబబేనంటూ కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును న్యాయమూర్తి జస్టిస్ హేమంత్ గుప్తా సమర్థించారు. దాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేశారు. మరో న్యాయమూర్తి జస్టిస్ సుధాంశు ధూలియా మాత్రం హైకోర్టు తీర్పును తప్పుబడుతూ దాన్ని కొట్టేశారు. హిజాబ్ ధారణ విద్యార్థినుల ఎంపిక అని అభిప్రాయపడ్డారు. ఆడపిల్లల చదువుకే ప్రాధాన్యమిస్తానని స్పష్టం చేశారు. పిటిషన్లను విచారణకు స్వీకరించాలని పేర్కొన్నారు. భిన్న తీర్పుల నేపథ్యంలో కేసు విచారణకు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని సీజేఐకి సిఫార్సు చేయాలని బెంచ్‌కు నేతృత్వం వహించిన జస్టిస్ గుప్తా నిర్ణయం తీసుకున్నారు.

11 ప్రశ్నల్ని రూపొందించా: జస్టిస్ గుప్తా

హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్న వారికి 11 ప్రశ్నల్ని తయారు చేసినట్టు జస్టిస్ హేమంత్ గుప్తా ఈ సందర్భంగా చెప్పారు. ''ఆర్టికల్ 19(1)(ఏ) కింద భావ ప్రకటన స్వేచ్ఛ, ఆర్టికల్ 21 కింద గోప్యత హక్కు వేటికవే ప్రత్యేకమా, లేక పరస్పరం పరిపూరకాలా? కాలేజీ యాజమాన్యం హిజాబ్‌ను నిషేధించడం ఆర్టికల్ 25కి భంగకరమా? ఆర్టికల్ 25 కింద అత్యవసరంగా పాటించే మత సంప్రదాయాల పరిధి ఎంత? విద్యాసంస్థల్లో ఉమ్మడి నిబంధనలను విధిగా పాటించాలన్న కర్ణాటక ప్రభుత్వ జీవో ఆర్టికల్ 14, 15లను భంగకరమా? రాజ్యాంగం ఇచ్చిన గౌరవం, సోదరభావ హక్కులను అది అడ్డుకుంటోందా? ఇస్లాం ప్రకారం హిజాబ్ తప్పనిసరైతే పాఠశాలలో కూడా ధరిస్తానని అడిగే హక్కు విద్యార్థులకుంటుందా?'' అంటూ పిటిషన్‌దారులపై ప్రశ్నలు సంధించారు. హైకోర్టు తీర్పులో వీటిని అతిక్రమించలేదని అభిప్రాయపడుతూ పిటిషన్లను కొట్టేశారు.

వారి జీవితాలను మెరుగు పరుస్తున్నామా?

హిజాబ్ ధారణపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ జస్టిస్ ధూలియా విడిగా 73 పేజీల తీర్పు వెలువరించారు. ''హిజాబ్‌ను పాఠశాల గేటు దగ్గర వదిలి తరగతి గదిలోకి వెళ్లడమంటే విద్యార్థిని గౌరవం, గోప్యతపై దాడి చేయడమే. ఇది కచ్చితంగా ఆమె ప్రాథమిక హక్కులకు భంగకరమే. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో చదువుకోవడానికి బాలికలు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో మనకందరికీ తెలుసు. కనుక హిజాబ్‌ను నిషేధించాల్సిన అవసరం లేదు. ఈ విషయంలో కర్ణాటక హైకోర్టు తప్పు దారిలో నడిచినట్టుగా అనిపిస్తోంది. హిజాబ్ ధారణ ఇస్లాం ప్రకారం తప్పనిసరా, కాదా అన్నది ముఖ్యం కాదు. దాన్ని ధరించడం ఒక ఎంపిక. ఎదుటవారికి హాని తలపెట్టకుండా చిత్తశుద్ధిగా ఆచారాన్ని పాటించినప్పుడు దానిపై నిషేధం సమర్థనీయం కాదు. ముస్లిం బాలికలపై ఇలాంటి ఆంక్షల ద్వారా వారి జీవితాల్ని మనం మెరుగుపరుస్తున్నామా?'' అని ప్రశ్నించారు.

నిషేధం కొనసాగుతుంది: మంత్రి నగేశ్

స్కూళ్లు, కాలేజీల్లో హిజాబ్ ధారణపై రాష్ట్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమల్లోనే ఉంటాయని కర్ణాటక విద్యా మంత్రి బీసీ నగేశ్ చెప్పారు. దీనిపై సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తీర్పు కోసం ఎదురుచూస్తామన్నారు.

నిషేధం ఎత్తేయాలి: ముస్లిం లా బోర్డు

సుప్రీం భిన్న తీర్పుల నేపథ్యంలో కర్ణాటకలోని విద్యా సంస్థల్లో హిజాబ్‌పై విధించిన షేధాన్ని ఎత్తేయాలని ఆలిండియా ముస్లి పర్సనల్ లా బోర్డ్ కోరింది. హిజాబ్‌పై నిషేధాన్ని కర్ణాటక ప్రభుత్వం తొలగిస్తే ఈ వ్యవహారంపై ఉన్న మొత్తం వివాదం సమసిపోతుందని తెలిపింది.

ఉమ్మడి యూనిఫామే మేలు: బీజేపీ

పాఠశాలల్లో హిజాబ్, బుర్ఖా, మరే ఇతర మత దుస్తులకు తాము వ్యతిరేకమని బీజేపీ పునరుద్ఘాటించింది. ''విద్యార్థులకు ఉమ్మడి యూనిఫాం ఉండాలి. లేదంటే మతస్వేచ్ఛ పేరిట 'విడిపోయే' సంస్కృతి విద్యాలయాల్లో పెరిగిపోతుంది. ఇలాంటి పెడపోకడల వల్లే స్వాతంత్ర్యం సిద్ధించిన వేళ భారత్ ముక్కలైంది'' అని బీజేపీ ప్రధాన కార్యదర్శి సీటీ రవి అన్నారు.

వివాదం ఎలా మొదలైందంటే...

ఈ ఏడాది జనవరిలో ఉడిపిలో మొదలైన హిజాబ్ వివాదంతో కర్ణాటక అట్టుడికింది. హిజాబ్ ధరించినందుకు ముస్లిం అమ్మాయిలను ఉడిపి కాలేజీలోకి అనుమతించకపోవడంతో రగడ మొదలైంది. దీనిపై విద్యార్థినులు హైకోర్టును ఆశ్రయించారు. ఆందోళనల దెబ్బకు కొద్ది రోజులు విద్యాసంస్థలు మూతపడ్డాయి. తర్వాత హిజాబ్‌ను ప్రభుత్వం నిషేధించింది.

హైకోర్టు తీర్పు ఏమిచ్చిందంటే..?

ఇస్లాం ప్రకారం ముస్లిం బాలికలు హిజాబ్ ధరించడం తప్పనిసరి కాదంటూ కర్ణాటక హైకోర్టు మార్చి 15న సంచలన తీర్పు వెలువరించింది. విద్యాసంస్థల్లో ఉమ్మడి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్న ప్రభుత్వ జీవోను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రుతురాజ్ అవస్థీ, జస్టిస్ కృష్ణ, జస్టిస్ జేబున్నీసా ఎం.వాజీలతో కూడిన బెంచ్ సమర్థించింది.

ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

హిమాచల్‌లో మోదీ

- పలు ప్రాజెక్టులు ప్రారంభం
- 'వందేభారత్'కు పచ్చజెండా



ఉనా/చంబా: దేశంలో గత ప్రభుత్వాలు ఉద్ధరించిందేమీ లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ఇతర దేశాల్లో గత శతాబ్దంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సైతం మన ప్రభుత్వాలు ప్రజలకు కల్పించలేకపోయాయని ఆక్షేపించారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న హిమాచల్ ప్రదేశ్‌లో మోదీ గురువారం పర్యటించారు. ఉనా, చంబాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. హరోలీలో బల్క్ డ్రగ్ ఫార్మా పార్క్ నిర్మాణానికి పునాదిరాయి వేశారు. ఉనాలో 'ఐఐఐటీ-ఉనా'ను ప్రారంభించారు. చంబాలో రెండు హైడ్రోపవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఉనాలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు పచ్చజెండా ఊపారు. దేశంలో ఇది నాలుగో వందేభారత్ రైలు కావడం విశేషం. రాష్ట్రంలో పలుచోట్ల బహిరంగ సభల్లో ప్రధానమంత్రి ప్రసంగించారు. హిమాచల్‌లో ప్రతి ఎన్నికలో అధికార పార్టీని ఓడించే సంప్రదాయం ఈసారి ఆగిపోతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. 'డబుల్-ఇంజన్' ప్రభుత్వాల వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఉద్ఘాటించారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉందని, అందుకే ఇక్కడ అభివృద్ధి యజ్ఞం జరుగుతోందని అన్నారు. 20వ శతాబ్దంతోపాటు 21వ శతాబ్దపు సౌకర్యాలను కూడా ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. 21వ శతాబ్దపు భారతదేశ ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తోందని, మన దేశం సవాళ్లను అధిగమిస్తూ శరవేగంగా పురోగమిస్తోందని వ్యాఖ్యానించారు.

బీజేపీ స్టైలే వేరు

బీజేపీ వర్కింగ్ స్టైల్ భిన్నంగా ఉంటుందని మోదీ చెప్పారు. అడ్డంకులు సృష్టించడం, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం, తప్పుదోవ పట్టించడం వంటి వాటికి తమ పాలనలో స్థానం లేదన్నారు. నిర్ణయాలు తీసుకుంటామని, తీర్మానాలు చేస్తామని, వాటిని అమలు పరుస్తామని, చివరకు ఫలితాలు చూపిస్తామని పేర్కొన్నారు. హిమాచల్ ప్రదేశ్ అభివృద్ధిని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి ఊపందుకుందన్నారు. 3,125 కిలోమీటర్ల మేర గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధి కోసం ఉద్దేశించిన 'ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన-3'ని చంబాలో మోదీ ప్రారంభించారు. డబుల్-ఇంజన్ ప్రభుత్వం గత ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో 12,000 కిలోమీటర్ల రోడ్లు నిర్మించిందని తెలిపారు. ప్రధాని ప్రారంభించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉనా నుంచి ఢిల్లీకి బుధవారం మినహా వారంలో ఆరు రోజులు ప్రయాణిస్తుంది.

కన్నడ భాషపై దాడి చేస్తే ప్రతిఘటిస్తాం



బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌కు రాహుల్ హెచ్చరిక

సాక్షి, బళ్లారి/చిత్రదుర్గ: కర్ణాటక ప్రజలపై, కన్నడ భాషపై దాడి చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌ను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. భారత్ జోడో యాత్రలో భాగంగా ఆయన గురువారం కర్ణాటకలోని మొళకాల్మూరులో పాదయాత్ర నిర్వహించారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రల్లో భాగంగానే కన్నడ భాషపై దాడి జరుగుతోందని మండిపడ్డారు. కన్నడ ప్రజల, భాష జోలికి రావొద్దన్నారు. అవి ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు సూచించారు. రాహుల్ యాత్ర శుక్రవారం ఉదయం బళ్లారి జిల్లాలోకి ప్రవేశించనుంది.



575 కోట్ల వజ్రాలు!

ఈ నీలిరంగు వజ్రాలను న్యూయార్క్‌లో త్వరలో వేలం వేయనున్నారు. వీటన్నింటికీ కలిపి రూ. 575 కోట్లకు పైగా ధర పలకవచ్చని అంచనా.

నెహ్రూ వల్లే కశ్మీర్ సమస్య

- ఆర్టికల్ 370 రద్దుతో మోదీ పరిష్కరించారు
- సీమాంతర ఉగ్రవాదానికి దీటైన సమాధానమిచ్చారు
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా



జంజార్కా/ఉనాయ్(గుజరాత్): కశ్మీర్ సమస్యకు దేశ ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూయే కారణమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ రాజ్యాంగంలో చేర్చిన ఆర్టికల్ 370ను రద్దు చేయడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించిన ఘనత ప్రధాని మోదీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎద్దేవా చేసినప్పటికీ అయోధ్యలో రామమందిర నిర్మాణం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. త్వరలో ఎన్నికలు జరగనున్న గుజరాత్‌లో ఆయన గురువారం అహ్మదాబాద్ జిల్లా జంజర్కా, ఉనాయ్‌లలో బీజేపీ 'గౌరవ్ యాత్ర'ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమిత్ షా పైవ్యాఖ్యలు చేశారు. 'కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించేందుకు ఉద్దేశించిన ఆర్టికల్ 370ను రాజ్యాంగంలో చేర్చుతూ నెహ్రూ చేసిన తప్పిదం వల్లే కశ్మీర్ పెద్ద సమస్య అయి కూర్చుంది. ఆ ప్రాంతం దేశంతో సరిగ్గా విలీనం కాలేదు. దీంతో ప్రతి ఒక్కరూ ఆర్టికల్ 370ను తొలగించాలని కోరుకున్నారు. ప్రధాని మోదీ 2019లో ఒక్క వేటుతో 370ను రద్దు చేసి, కశ్మీర్‌ను దేశంతో విలీనం చేశారు'అని అమిత్ షా చెప్పారు. 'అయోధ్యలో రామ మందిరం నిర్మిస్తామంటూ బీజేపీ చేసిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. కానీ, మందిరం ఇప్పుడు వాస్తవ రూపం దాల్చుతోంది'అని అన్నారు. 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 ఎయిర్ స్ట్రైక్స్‌ను ఆయన ప్రస్తావిస్తూ.. సీమాంతర ఉగ్రవాదంపై మోదీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందన్నారు. గతంలో యూపీఏ హయాంలో పాక్ ఆర్మీ మన సైనికుల తలలను నరికి, వెంట తీసుకెళ్లింది. 2014లో మన ప్రభుత్వం వచ్చాక కూడా అలాగే చేయాలని చూసింది. కానీ, ఇది మౌని బాబా (మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఉద్దేశిస్తూ) ప్రభుత్వం కాదన్న విషయం వాళ్లు మరిచారు. ఉగ్రదాడులకు సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా మోదీ ప్రభుత్వం గుణపాఠం చెప్పింది'అని అమిత్ షా అన్నారు. 'గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఏడాదిలో 365 రోజులకు గాను 200 రోజులు కర్ఫ్యూయే అమలయ్యేది. కానీ, నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక గత 20 ఏళ్లలో అలాంటి పరిస్థితులు లేవు'అని చెప్పారు. దేశానికి భద్రత కల్పించడం, దేశాన్ని అభివృద్ధి చేసే సామర్థ్యం కాంగ్రెస్‌కు లేవని విమర్శించారు.

మూన్‌లైటింగ్... తప్పా, ఒప్పా?

దొడ్డ శ్రీనివాసరెడ్డి

ఐటీ దిగ్గజాల్లో భిన్నాభిప్రాయాలు

- అనైతికమే గాక పచ్చి మోసమంటున్న విప్రో
- మూన్‌లైటింగ్‌కు టెక్‌మహీంద్రా సమర్థన
- ఇప్పటికే అందుకు అనుమతించిన స్విగ్గీ



మూన్‌లైటింగ్. ఇటీవలి కాలంలో అందరి నోళ్లలోనూ బాగా నానుతున్న పేరు. విప్రో సంస్థ ఇటీవల ఏకంగా 300 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలకడంతో మరోసారి ఈ పేరు బాగా తెరపైకి వచ్చింది. మూన్‌లైటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలుంటాయంటూ మరో బడా ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ కూడా ఉద్యోగులకు హెచ్చరిక మెయిల్స్ పంపింది. మూన్‌లైటింగ్ అనైతికమని, దీన్ని సుతరామూ ఆమోదించబోమని అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఐబీఎం కూడా స్పష్టం చేసింది. స్వల్ప లాభాల కోసం ఇలాంటి చర్యలకు పాల్పడే ఉద్యోగులు కెరీర్‌నే రిస్కులో పెట్టుకుంటున్నారంటూ టీసీఎస్ కూడా పేర్కొంది. బడా ఐటీ సంస్థలను ఇంతగా ప్రభావితం చేస్తున్న మూన్‌లైటింగ్ తప్పా, ఒప్పా అంటూ ఇప్పుడు బాగా చర్చ జరుగుతోంది...

అనైతికమా?

ఒక సంస్థలో పర్మనెంట్ ఉద్యోగిగా ఉంటూ ఖాళీ సమయాల్లో, వారాంతాల్లో ఇతర సంస్థలకు పని చేయడాన్ని మూన్‌లైటింగ్‌గా పిలుస్తున్నారు. నిజానికి అదనపు ఆదాయం కోసం పని వేళల తర్వాత చాలామంది ఇతర పనులు చేయడం కొత్తేమీ కాదు. బడుగు జీవులు వేతనం చాలక ఇలా చేస్తే ఏమోగానీ భారీ జీతాలు తీసుకునే ఐటీ ఉద్యోగులు మాత్రం ఇతర సంస్థలకు, అదీ తమ ప్రత్యర్థులకు పని చేయడం అనైతికమన్నది ఐటీ సంస్థల వాదన. బెంగళూరులో ఓ ఐటీ సంస్థ ఉద్యోగికి ఏకంగా ఏడు పీఎఫ్ ఖాతాలున్నట్టు తేలడం సంచలనం సృష్టించింది. చిన్నాదా, పెద్దదా అన్నదానితో నిమిత్తం లేకుండా ఇప్పుడు ఏ ఉద్యోగానికైనా పీఎఫ్ ఖాతా తప్పనిసరి కావడం తెలిసిందే. విప్రో కూడా మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్న తమ ఉద్యోగులను పీఎఫ్ ఖాతాల ద్వారానే గుర్తించిందని స్టాక్‌మార్కెట్ ఇన్వెస్టర్ రాజీవ్ మెహతా చెప్పడం సంచలనంగా మారింది. ఈ ఒరవడి మనకు కాస్త కొత్తగా అనిపించినా అమెరికాలో మాత్రం 2018లోనే బహుళ ఉద్యోగాలు చేసేవారి సంఖ్య 7.2 శాతం పెరిగిందట. అక్కడ మహిళలు అధికంగా మూన్‌లైటింగ్ చేస్తున్నట్టు తేలింది.

సమర్థకులే ఎక్కువ...

మూన్‌లైటింగ్‌పై ఐటీ పరిశ్రమలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది అనైతికమే గాక సంస్థ పట్ల పచ్చి మోసమేనంటారు విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ. టీసీఎస్ అధిపతి గణపతి సుబ్రమణ్యం దీన్ని నైతిక సమస్యగా అభివర్ణించారు. ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్ మోహన్‌దాస్‌పాయ్ మాత్రం ఇందులో మోసమేముందని ప్రశ్నిస్తున్నారు. ''నిర్ణీత సమయం పాటు సంస్థలో పని చేస్తానంటూ ఉద్యోగి ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ తర్వాత అతను ఏ పని చేస్తే సంస్థకేంటి?'' అన్నది ఆ్న ప్రశ్న. టెక్‌మహీంద్రా ఎండీ సీపీ గుర్నానీ అయితే ఓ అడుగు ముందుకేసి తమ ఉద్యోగులు పనివేళల తర్వాత ఇతర ఉద్యోగాలు చేసుకునేందుకు వీలుగా ఓ విధానమే రూపొందిస్తామని ప్రకటించారు. మూన్‌లైటింగ్‌కు అనుమతించిన తొలి సంస్థగా ఆన్‌లైన్ డెలివరీ దిగ్గజం స్విగ్గీ నిలిచింది. ఫిన్‌టెక్, యూనికార్న్, క్రెడ్ సంస్థలు కూడా ఇదే బాటలో ఉన్నాయి. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా మూన్‌లైటింగ్‌ను సమర్థించారు. మింట్ సర్వేలో 64.5 శాతం మూన్‌లైటింగ్‌ను సమర్థించారు. అనైతికమన్న వారి సంఖ్య కేవలం 23.4 శాతమే.

రష్యా 'విలీన' రెఫరండంను ఖండిస్తూ ఐరాస తీర్మానం

ఓటింగ్‌కు దూరంగా ఉన్న భారత్

ఐక్యరాజ్య సమితి: ఉక్రెయిన్‌లో మాస్కో మూకల దమనకాండను తీవ్రంగా నిరసిస్తూ ఐక్యరాజ్యసమితి ముసాయిదా తీర్మానం తెచ్చి ఆమోదించింది. ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్, ఖేర్సన్, లూహాన్స్క్, జపోరిజియాలపై దురాక్రమణకు పాల్పడి వాటిని బూటకపు రెఫరెండం ద్వారా తమ ప్రధాన భూభాగంలో కలిపేందుకు రష్యా తీసుకున్న నిర్ణయాలను ఆ ముసాయిదా తీర్మానం తీవ్రంగా తప్పుబట్టింది. ' ఉక్రెయిన్ ప్రాంత సమగ్రత: ఐరాస చార్టర్ నిబంధనల పరిరక్షణ' పేరిట రూపొందించిన ఈ ముసాయిదా తీర్మానం ఆమోదం కోసం సర్వ ప్రతినిధి సభలో బుధవారం ఓటింగ్ నిర్వహించారు. తీర్మానానికి అనుకూలంగా 143 దేశాలు ఓట్లు వేశాయి. రష్యా, బెలారస్, ఉత్తరకొరియా, సిరియా, నికరాగ్వాసహా 35 దేశాలు తీర్మానానికి వ్యతిరేకంగా ఓట్లు వేశాయి. 'రెఫరండంకు చట్టబద్ధత లేదు. ఉక్రెయిన్ నాలుగు ప్రాంతాల యథాతథస్థితిని మార్చే హక్కు రష్యాకు లేదు' అని తీర్మానం పేర్కొంది.

మాది తటస్థ వైఖరి: భారత్

ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. 'దీనిపై తటస్థ వైఖరి కొనసాగిస్తున్నా.ం ఉక్రెయిన్, రష్యా చర్చల బాటలో నడవాలి' అని ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కంభోజ్ అన్నారు.



వైఎస్సార్ జిల్లా గుర్రంపాడు పంచాయతీలో స్థానికులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా ఉప్పలపాడులో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

ఊరూరా పండుగలా..

సాక్షి, నెట్‌వర్క్‌: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతోంది. గ్రామాల్లో పర్యటిస్తోన్న ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రజలు ఘన స్వాగతం చెబుతున్నారు. అన్ని జిల్లాల్లోనూ గురువారం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తోన్న సంక్షేమ పథకాలను వివరించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. తమ సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్ వెంటే తామంతా నడుస్తామని ప్రజాప్రతినిధులతో ప్రజలు చెప్పారు.



విజయనగరం జిల్లా అమరాంలో మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు



నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే తొగూరు ఆర్థర్

చట్ట ప్రకారమే టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరెస్ట్

- విద్వేషాలు రెచ్చగొట్టేందుకు దుష్ప్రచారానికి పాల్పడ్డారు
- ఆయన్ని అరెస్టు చేసేందుకు వెళ్లగా మెసేజ్‌లు డిలీట్ చేయబోయారు
- అదనంగా 201 సెక్షన్ నమోదు చేసి, అరెస్టు చేశాం
- ప్రతిసారీ నిందితులను కొట్టారంటూ దుష్ప్రచారం : సీఐడీ

సాక్షి, అమరావతి: కేసుల దర్యాప్తులో చట్టప్రకారమే వ్యవహరిస్తున్నామని సీఐడీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. దర్యాప్తులో భాగంగా నిందితులను అరెస్టు చేసిన ప్రతిసారీ వారిని అధికారులు కొట్టారంటూ దుష్ప్రచారానికి పాల్పడటాన్ని ఖండించింది. ముఖ్యమంత్రి కార్యాలయం ప్రతిష్టకు భంగం కలిగించడంతోపాటు సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన కేసులో టీడీపీ రాష్ట్ర కార్యాలయం మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబును అరెస్టు చేసినట్టు వెల్లడించింది. 'గన్నవరం విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత.. దుబాయి నుంచి అక్రమంగా బంగారం తీసుకువచ్చిన ముఖ్యమంత్రి కార్యాలయంలోని కీలక అధికారి భార్య.. అందుకు సహకరించిన ఇద్దరు కింది స్థాయి ఉద్యోగులు.. ఆ మహిళతో పాటు ఎయిర్ ఇండియా సిబ్బందిని విచారిస్తున్న కస్టమ్స్ అధికారులు' అంటూ సోషల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేసిన కేసులో ఆయన్ని అరెస్టు చేసినట్టు తెలిపింది. నరేంద్రబాబు తన ఫోన్ నుంచి వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ఆ మెసేజ్‌లు పోస్టు చేయడం ద్వారా సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినట్టు తమ దర్యాప్తులో వెల్లడైందని చెప్పింది. ఆయన్ని విచారించేందుకు ఇంటికి వెళ్లగా ఆయన తన ఫోన్‌లోని మెసేజ్‌లను డిలీట్ చేసేందుకు యత్నించారని తెలిపింది. దాంతో ఐపీసీ సెక్షన్ 201ను అదనంగా నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఆ ప్రకటనలో సీఐడీ వెల్లడించింది.

పాదయాత్రకు రక్షణ కల్పించడంలో విఫలం

కేంద్ర సహాయ మంత్రికి టీడీపీ ఎంపీల ఫిర్యాదు

సాక్షి, న్యూఢిల్లీ: అమరావతి టూ అరసవిల్లి పాదయాత్రకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డంకులు కల్పిస్తోందని ఆరోపిస్తూ టీడీపీ ఎంపీలు గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్‌కి ఫిర్యాదు చేశారు. అనంతరం టీడీపీ ఎంపీలు గల్లా జయదేవ్, కనకమేడల రవీంద్ర మీడియాతో మాట్లాడారు. బుధవారం తణుకులో పాదయాత్రను అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారిని నిలువరించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి నివేదిక తెప్పించుకుంటామని కేంద్ర మంత్రి చెప్పినట్లు పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర మంత్రులు రాజ్యాంగ వ్యతిరేక శక్తులుగా, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

ఇవెక్కడి దుర్మార్గపు రాతలు రామోజీ!

ఎంవీవీ బిల్డర్.. భూ యజమానులతో 2018లోనే అగ్రిమెంట్



రామోజీరావు దందా ఎలా ఉందంటే.... ఎంవీవీ వ్యవహారం 2012లో మొదలై 2018లో ముగిసింది. దీన్ని కూడా వైఎస్సార్‌సీపీకి అంటగట్టేశారు. ఎంవీవీ, భూ యజమానుల మధ్య అగ్రిమెంట్ 2018 జనవరి 8న జరిగిందని ఆయనే రాశారు. అప్పటికి ఎంవీవీ సత్యనారాయణ పార్లమెంటు సభ్యుడేమీ కాదు. కనీసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కూడా కాదు. ఎందుకంటే ఆయన పార్టీలో చేరిందే 2018 మేలో. పైపెచ్చు ఇది పూర్తిగా కొందరు ప్రయివేటు వ్యక్తుల మధ్య జరిగిన ఒప్పందం. ఒక వ్యాపారిగా ఆ ప్రయివేటు వ్యక్తులందరితోనూ ఒప్పందాలు చేసుకుని, వివాదాన్ని పరిష్కరించుకుని ఆయన నిర్మాణం మొదలెట్టారు. విచిత్రమేంటంటే వాళ్లతో అగ్రిమెంట్లు జరిగేటపుడు అధికారంలో ఉన్నది తెలుగుదేశం పార్టీయే. ఈ భవనానికి జీవీఎంసీ అనుమతులిచ్చింది 2019 మార్చిలో. నాడు కూడా అధికారంలో ఉన్నది చంద్రబాబే. కానీ 'ఈనాడు' ఈ విషయాలేమీ రాయదు. అప్పటికాయన ఎంపీ కాదని గానీ... ఇవన్నీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడే జరిగాయని గానీ నిజాలు చెప్పదు. ఇంత దారుణంగా దిగజారిపోయి రామోజీరావు రాసిన రాతలపై ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వాస్తవాలను వివరించారు. అవి...

వాస్తవాలు ఇవీ....!

- కూర్మన్నపాలెంలో10.57 ఎకరాలకు సంబంధించి 1982 నుంచి దీర్ఘకాలంగా వివాదం నడుస్తోంది. గొట్టిపల్లి శోభారాణి కుటుంబీకులు, 160 మంది డాక్ లేబర్ బోర్డు (డీఎల్‌బీ) ఉద్యోగులతో పాటు కొప్పిశెట్టి శ్రీనివాస్‌ల మధ్య 1982 నుంచీ వివాదం ఉంది. వివాదాన్ని పరిష్కరించేలా చూడాలని బిల్డర్‌గా ఉన్న ఎంవీవీ సత్యనారాయణను 2012లో డీఎల్‌బీ ఉద్యోగులు ఆశ్రయించారు.
- ఆ 160 మంది ఉద్యోగులకూ ఒక్కొక్కరికీ ఒక్కో ఫ్లాట్ చొప్పున మొత్తం 160 ఫ్లాట్లను ఇస్తానని ఎంవీవీ చెప్పటంతో... వారు తమ వాటాను ఆయనకు 2012లోనే అగ్రిమెంట్ చేశారు.
- ఆ తరవాత కొప్పిశెట్టి శ్రీనివాస్‌తో ఎంవీవీ సంప్రతింపులు మొదలెట్టారు. 2012లో మొదలైన ఈ ప్రక్రియ... చివరకు 2017లో ముగిసింది. వారికి 30వేల చదరపు అడుగులను ఇచ్చేలా 2017లో ఎంవోయు కుదిరింది.
- ఇక మిగిలిన గొట్టిపల్లి శోభారాణి, ఆమె కుటుంబీకులకు 14,400 చదరపు అడుగులిచ్చేలా వారితో 2018 జనవరిలో ఒప్పందం చేసుకున్నారు. ఇవన్నీ ప్రయివేటు వ్యక్తుల మధ్య జరిగిన ఒప్పందాలు. వీటికి ప్రభుత్వంతో ఒక్క శాతం కూడా సంబంధం లేదు. ఈ ఒప్పందాలతో పాటు వివిధ పక్షాలకు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్లు చెల్లింపులు కూడా చేశారు.
- ఇవన్నీ పూర్తయ్యాక 15 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భవంతులను నిర్మించుకునేందుకు 2019 మార్చి 11న జీవీఎంసీ ప్లాన్‌ను ఆమోదించింది. అప్పుడూ అధికారంలో ఉంది టీడీపీయే.
- అక్కడ ధర చదరపు అడుగు రూ.4 వేల మేర ఉన్నా... ఇందులో కొన్న సుమారు 1800 మందికి చ.అ. రూ.2,500కే ఇచ్చామని, గేటెడ్ కమ్యూనిటీ సదుపాయాలున్న ఈ ప్రాజెక్టులో ఒక్కో ఫ్లాటు రూ. 30 లక్షలలోపు ధరకే అందించామని, ఇదంతా పూర్తిగా ప్రైవేటు వ్యవహారమని చెప్పారు ఎంవీవీ.

రియల్ ఎస్టేట్ రాజధాని వద్దే వద్దు..



ప్లకార్డులు, నల్ల బెలూన్లతో స్థానికుల నిరసన

- అమరావతి యాత్రకు నిరసన సెగ
- మూడు రాజధానులే ముద్దు.. అంటూ స్థానికుల నినాదాలు
- తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో ఉద్రిక్తత

ఉండ్రాజవరం: అమరావతి రైతు పాదయాత్రకు తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో నిరసన సెగ తగిలింది. గురువారం ఉండ్రాజవరం నుంచి ప్రారంభమైన పాదయాత్రకు స్థానిక జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులు, స్థానికులు ప్లకార్డులతో, నల్ల బెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు. వారు బయటకు రాకుండా గేట్లు వేశారు. రియల్ ఎస్టేట్ రాజధాని వద్దు.. మూడు రాజధానులే ముద్దు.. వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం.. అంటూ నినాదాలు చేస్తూ నల్ల బెలూన్లను గాల్లోకి వదిలారు. పాదయాత్రలో ఒక మహిళ జై అమరావతి.. అంటూ రెచ్చగొట్టేలా నినాదాలు చేయడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, స్థానికులు ఒక్కసారిగా రోడ్డుపైకొచ్చారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలను, స్థానికులను సుబ్బారావు నివాసంలోకి పంపేశారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు మీడియాతో మాట్లాడుతూ పాదయాత్రలో రైతుల ముసుగులో టీడీపీ నాయకులు, కార్యకర్తలే ఉన్నారని విమర్శించారు.

ఉత్తరాంధ్ర కోసం యువకుడి ఆత్మహత్యాయత్నం

- బైక్‌పై, తనపై పెట్రోలు.. బైక్‌కు నిప్పంటించి మంటల్లోకి దూకేయత్నం
- అడ్డుకున్న స్థానికులు.. యువకుడితో పాటు మరో ముగ్గురికి గాయాలు
- విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలంటూ యువకుడి డిమాండ్
- చోడవరంలో నిర్వహించిన మానవహారంలో ఘటన





మానవహారం మధ్యలో తగలబడుతున్న మోటారు బైక్, (ఇన్‌సెట్‌లో) ఆస్పత్రిలో శ్రీనివాసరావు

చోడవరం (అనకాపల్లి జిల్లా): విశాఖలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేయాలని కోరుతూ ఓ యువకుడు ఆత్మహత్యకు యత్నించిన సంఘటన అనకాపల్లి జిల్లా చోడవరం పట్టణంలో జరిగింది. ప్రమాదంలో యువకుడితో పాటు ఆ సమయంలో అక్కడే ఉన్న ఒక ఎంపీటీసీ సభ్యుడు, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. మూడు రాజధానులను ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం చోడవరం మండలంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కూడా పాల్గొన్నారు. బైక్ ర్యాలీ అనంతరం స్థానిక కొత్తూరు జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. మానవహారంలో పాల్గొన్న పీఎస్‌పేటకు చెందిన సీహెచ్ శ్రీనివాసరావు అనే యువకుడు అకస్మాత్తుగా పక్కనే ఉన్న తన మోటారు సైకిల్‌ను తీసుకొచ్చి మానవహారం మధ్యలో పడేశాడు. అప్పటికే బాటిల్‌తో తెచ్చుకుని ఉన్న పెట్రోల్‌ను మోటారు సైకిల్‌పై, తన ఒంటిపై పోసుకున్నాడు. మానవహారంలో ఉన్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీతో పాటు మిగతా ఉద్యమకారులు పరుగెత్తుకుని వచ్చి అతని వద్ద ఉన్న పెట్రోల్ బాటిల్‌ను తీసుకున్నారు. ఇంతలో తన వద్ద ఉన్న అగ్గిపెట్టె వెలిగించి బైక్‌పై వేయడంలో మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ఆ యువకుడు ప్రయత్నించగా అక్కడ ఉన్న ఉన్నవారంతా వారించి అతనిని దూరం లాక్కెళ్లి.. అతనికి అంటుకున్న మంటలను ఆర్పారు. ఘటనలో ఒక్కసారిగా బైక్ నుంచి మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న చోడవరం-8వ సెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యుడు పుల్లేటి శ్యామ్‌ప్రసాద్‌కు అంటుకుని తీవ్రంగా గాయపడ్డాడు. మరో ఇద్దరు పుల్లేటి అప్పారావు, పతివాడ అప్పారావులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆత్మహత్యకు యత్నించిన శ్రీనివాసరావుతో సహా వీరందరినీ చికిత్స కోసం చోడవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ప్రాణత్యాగానికి సిద్ధం

ఆత్మహత్యాయత్నం అనంతరం శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందని, తనలాంటి నిరుద్యోగులెందరో ఉపాధి కోసం వేరే ప్రాంతాలకు తరలిపోవాల్సిన దుస్థితి ఉందన్నారు. విశాఖలో పరిపాలన రాజధానిని ఏర్పాటు చేయాలన్నదే తన కోరికని.. ఇందుకోసమే ప్రాణత్యాగానికి సిద్ధమైనట్టు చెప్పారు. ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ తమ సహనాన్ని పరీక్షించొద్దని, ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొట్టొద్దని కోరారు. ప్రజా ఉద్యమం ఉధృతం అవ్వకముందే అమరావతి పాదయాత్రను ఆపాలని డిమాండ్ చేశారు.

ఉత్తరాంధ్రలో మిన్నంటిన వికేంద్రీకరణ నినాదం

మేధావులు, వ్యాపారులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల మద్దతు

మానవ హారాలు, రిలే నిరాహార దీక్షలు, భారీ ర్యాలీలతో సంఘీభావం

సాక్షి, విశాఖపట్నం: ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజల్లో ప్రతి ఒక్కరి నోట వికేంద్రీకరణ నినాదం మార్మోగుతోంది. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రతిపాదించిన వికేంద్రీకరణ విధానానికి ఉత్తరాంధ్రలోని ప్రతి గ్రామం నుంచి మద్దతు లభిస్తోంది. మూడు రాజధానుల ఏర్పాటు ద్వారా వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని శ్రీకాకుళం నుంచి అనకాపల్లి జిల్లా వరకు అన్ని వర్గాల వారు ఏకమై నినదిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో మానవ హారాలు, రిలే నిరాహార దీక్షలు, భారీ ర్యాలీలు, పూజలు నిర్వహించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోమని మేధావులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు, వర్తకులు, ఉద్యోగులు ఏకతాటిపై నిలిచి గర్జించారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలని తపన పడుతూ చారిత్రక నిర్ణయం తీసుకున్న సీఎం వైఎస్ జగన్‌కు పూర్తి మద్దతుగా నిలుస్తామని ముక్త కంఠంతో స్పష్టం చేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

విశాఖ పరిపాలన రాజధాని కావాలి

- విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో వికేంద్రీకరణకు మద్దతుగా బీచ్ రోడ్డులో సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సందర్శించారు. విశాఖ పరిపాలన రాజధాని కావాలని ఆకాంక్షించారు.
- విశాఖ ఉత్తర నియోజకవర్గం తాటిచెట్లపాలెం జంక్షన్‌లో నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు.
- గాజువాక నియోజకవర్గంలోని బీసీ రోడ్డు కాకతీయ జంక్షన్‌లో ఎమ్మెల్యే నాగిరెడ్డి ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. అంతకు ముందు టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో డ్వాక్రా మహిళా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకట్రామయ్య, పంచకర్ల రమేష్ బాబు పాల్గొన్నారు. 66వ వార్డులో కాలనీ వాసులతో సమావేశం నిర్వహించారు.
- భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం, పద్మనాభం మండలాల్లో పలు సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి వికేంద్రీకరణకు మద్దతు తెలియజేశారు.
- విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో గోపాలపట్నం కుమారి కల్యాణమండపంలో వైఎస్సార్ సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్ ఆధ్వర్యంలో బెహరా భాస్కరరావు విశాఖ గర్జన పోస్టర్ ఆవిష్కరించారు. గవర కమ్యూనిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 52వ వార్డు శాంతినగర్‌లో డిప్యూటీ మేయర్ శ్రీధర్ ఆధ్వర్యంలో పలు సంఘాలతో సమావేశం నిర్వహించారు. శ్రీహరిపురం వైష్ణవి ఫంక్షన్‌హాల్లో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతవాసులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వికేంద్రీకరణకు మద్దతు తెలిపారు. 59వ వార్డులో ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో అంబేడ్కర్ సేవా సంఘం సభ్యులు విశాఖ గర్జనకు సంఘీభావం తెలియజేశారు.
- పెందుర్తి నియోజకవర్గంలోని వేపగుంట జంక్షన్‌లో నాన్ పొలిటికల్ పెందుర్తి జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి పాల్గొన్నారు.



తాటిచెట్లపాలెం జంక్షన్‌లో నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పడిన మానవహారం



ఆర్కే బీచ్‌లో ఏర్పాటు చేసిన సైకత శిల్పం వద్ద మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్

అనకాపల్లి జిల్లాలోనూ అదే జోరు

- పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఆధ్వర్యంలో పాయకరావుపేట నుంచి అడ్డురోడ్డు వరకు జాతీయ రహదారిపై 25 కిలోమీటర్ల మేర బైక్ ర్యాలీ నిర్వహించారు. నక్కపల్లి, ఎస్ రాయవరం, కోటవురట్ల, పాయకరావుపేట మండలాల నుంచి వందలాది మంది అన్ని వర్గాల వారు ఈ ర్యాలీకి తరలివచ్చారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు పాల్గొన్నారు.
- వికేంద్రీకరణకు మద్దతుగా ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో గంధవరం నుంచి చోడవరం వరకు 10 కి.మీ.. రావికమతం మండలంలో కొత్తకోట నుంచి రావికమతం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. చోడవరం కొత్తూర్ జంక్షన్ వద్ద మానవహారం చేపట్టారు.
- అనకాపల్లిలోని బెల్లం మార్కెట్‌లో వర్తకులు వికేంద్రీకరణకు మద్దతుగా సమావేశం నిర్వహించారు.

బెజవాడలో సీపీఐ జాతీయ మహా సభలు

పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ

సాక్షి, అమరావతి: సీపీఐ 24వ జాతీయ మహాసభలను విజయవాడలో ఈ నెల 14 నుంచి 18 వరకు నిర్వహిస్తున్నట్టు పార్టీ జాతీయ కార్యదర్శి, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షుడు కె.నారాయణ వెల్లడించారు. విజయవాడలో ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణతో కలిసి గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహాసభలకు విదేశాల నుంచి కూడా వామపక్ష, లౌకికవాదులు, ప్రముఖులు హాజరవుతారన్నారు. 14వ తేదీ సాయంత్రం మూడు గంటలకు కేదారేశ్వరపేట నుంచి ప్రజా ప్రదర్శన ప్రారంభమవుతుందని.. సింగ్‌నగర్‌లోని సీఆర్ మైదానంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. 15న ఉ.10.30కు మహాసభల ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఏటుకూరి కృష్ణమూర్తి, పార్టీ పతాకాన్ని సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి, అమరవీరుల స్థూపాన్ని సీపీఐ మాజీ జాతీయ కంట్రోల్ మిషన్ చైర్మన్ ఈడ్పుగంటి నాగేశ్వరరావు ఆవిష్కరించిన అనంతరం 11 గంటలకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా మహాసభలను లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. 16న విదేశీ ప్రతినిధుల సందేశం, 18న నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని ఆయన తెలిపారు. రామకృష్ణ మాట్లాడుతూ.. సభా ప్రాంగణాన్ని కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు (సీఆర్)మైదానంగా నామకరణం చేశామన్నారు. విజయవాడలో 47 ఏళ్ల తర్వాత ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి, సీపీఐ (ఎంఎల్) నాయకులు దీపాంకర్ భట్టాచార్య పాల్గొంటారన్నారు.

పాదయాత్రను ఉత్తరాంధ్ర పొలిమేరల్లోనే అడ్డుకుంటాం

'ఉత్తరాంధ్ర ద్రోహి అచ్చెన్న' అంటూ ఊరూరా ప్రచారం చేస్తాం

- విశాఖ గర్జనతో సత్తా చూపుతాం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



టెక్కలిలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఉన్నతాశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజధాని వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని, అమరావతి యాత్ర పేరుతో పెయిడ్ ఆర్టిస్టులు వస్తే.. ఉత్తరాంధ్ర పొలిమేరల్లోనే అడ్డుకుని వారిని తరిమికొడతామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ హెచ్చరించారు. ఆయన శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో గురువారం మీడియాతో మాట్లాడారు. 75 ఏళ్లుగా ఉత్తరాంధ్ర వెనుకబాటు తనంతో ఉందని, ఇప్పటికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన వల్ల పరిపాలన రాజధాని రాబోతోందన్నారు. అయితే ప్రతిపక్ష నేత చంద్రబాబు కుట్రలు పన్ని అడ్డుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరగాలి.. అందులో అమరావతి ఉండాలి అనేది తమ నినాదమని.. కానీ, చంద్రబాబు మాత్రం కేవలం తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం.. తన వాళ్ల ప్రయోజనం కోసం కేవలం అమరావతిలో మాత్రమే రాజధాని ఉండాలనే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రజల భిక్షతో దశాబ్దాలుగా రాజకీయంగా లబ్ధిపొందిన అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు ఈరోజు అమరావతి ప్రాంతంలో వారి రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం.. పుట్టిన గడ్డకు తీరని ద్రోహం చేస్తున్నారని ఎమ్మెల్సీ మండిపడ్డారు. అమరావతిలో రాజధాని నినాదంతో ఉప ఎన్నికలకు సిద్ధం కావాలంటూ ఇప్పటికే అచ్చెన్నాయుడుకు 24 గంటలు సమయం ఇచ్చానని దువ్వాడ గుర్తుచేశారు. అధికార వికేంద్రీకరణకు మద్దతుగా ఉత్తరాంధ్ర అభివృద్ధి నినాదంతో టెక్కలి నియోజకవర్గంలో అచ్చెన్నాయుడుపై పోటీకి తానింకా సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. అమరావతే రాజధాని కావాలంటే ఆ ఒక్క ప్రాంతానికే మద్దతిస్తే.. ఉత్తరాంధ్ర ద్రోహి అచ్చెన్నాయుడు అంటూ ప్రతి గ్రామంలో బ్యానర్లు కట్టి ప్రచారం చేస్తామని హెచ్చరించారు. అధికార వికేంద్రీకరణకు మద్దతుగా ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం ఈ నెల 15వ తేదీన విశాఖలో జరగనున్న ర్యాలీకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరవుతున్నారని, ఉత్తరాంధ్ర సత్తాను దేశం మొత్తం చాటుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

'రియల్ ఎస్టేట్'ను కాపాడుకునేందుకే యాత్ర

హోంమంత్రి తానేటి వనిత



కొవ్వూరు: రియల్ ఎస్టేట్ వ్యాపారులు, టీడీపీ నేతలు కొనుగోలు చేసిన భూముల ధరలు ఎక్కడ తగ్గిపోతాయో, తమ వ్యాపారాలు ఎక్కడ దెబ్బతింటాయోనన్న స్వార్థంతోనే అమరావతి పేరుతో వారు పాదయాత్ర చేస్తున్నారని హోంమంత్రి తానేటి వనిత విమర్శించారు. అమరావతి రైతుల యాత్ర ముసుగులో పచ్చ మీడియా సహకారంతో ఒక బూటకపు యాత్ర చేస్తున్నారని.. కానీ, రాష్ట్రంలో ఎక్కడా ఈ యాత్రను ప్రజలు స్వాగతించడంలేదన్నారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. పచ్చ మీడియాను అడ్డుపెట్టుకుని ప్రజల నుంచి సానుభూతి పొందాలని టీడీపీ ఆరాటపడుతోందన్నారు. ప్రజల్లో ఏదో రకంగా అలజడి సృష్టించి గొడవలు పెట్టుకునేందుకు రెచ్చగొట్టడం.. తద్వారా లబ్ధిపొందాలనే టీడీపీ నేతలు పనిచేస్తున్నారని ఆరోపించారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతోనే మూడు రాజధానుల బిల్లును అసెంబ్లీలో ఆమోదించినట్టు గుర్తుచేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తెలంగాణకు వెళ్లడంతో అన్ని విధాలుగా నష్టపోయామని.. భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడు రాజధానులు ఏర్పాటుచేస్తోందని వివరించారు.

అమరావతి యాత్రను అడ్డుకుంటాం

- అచ్చెన్న తినేది అన్నమే అయితే చంద్రబాబును ఒప్పించాలి
- మరో విభజన జరగకూడదనే మూడు రాజధానులు
- విశాఖ గర్జనను విజయవంతం చెయ్యండి
- మంత్రి సీదిరి అప్పలరాజు



సాక్షి, అమరావతి: మూడు రాజధానుల కోసం నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 15న జరిగే విశాఖ గర్జనను విజయవంతం చెయ్యాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ అమరావతి యాత్ర పేరిట ఉత్తరాంధ్రలో అడుగుపెడితే అడ్డుకుంటామని చెప్పారు. మాకు అన్నం లేకుండా చేసే వారు మాపై కాలు దువ్వితే ఊరుకుంటామా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్రపై యుద్ధం చేసేలా వారిని చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. అచ్చెన్నాయుడు తినేది అన్నమే అయితే విశాఖ రాజధానికి చంద్రబాబును ఒప్పించాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రపై ప్రేమ ఉంటే ఉత్తరాంధ్ర టీడీపీ నాయకులంతా విశాఖ రాజధాని కోసం ఉద్యమించాలన్నారు. రాజధాని వికేంద్రీకరణ వల్లే ఏపీ అభివృద్ధి సాధ్యమని చెప్పారు. మరో విభజన జరగకూడదనే ముఖ్యమంత్రి మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా ముఖ్యమంత్రి నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు. అమరావతి ప్రాంత ప్రజలకు అభివృద్ధి చేసిన 11 వేల ఎకరాలు ఇచ్చామని, ప్రభుత్వం చేతిలో పది వేల ఎకరాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కర్నూలులో హైకోర్టు కడతామని చెప్పిన బీజేపీ ఇప్పుడు జగన్ నిర్ణయాన్ని ఎందుకు వ్యతిరేకిస్తోందో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు చెప్పాలన్నారు. అనంతపురం, కర్నూలు, విశాఖ ప్రాంతాలు రాజధానులు కావాలని కోరిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏ ప్యాకేజీ కోసం అమరావతిని సమర్థిస్తున్నారని ప్రశ్నించారు.

ఆ భూములతో నాకు సంబంధం లేదు

తాను ఎలాంటి భూములు ఆక్రమించుకోలేదని, నక్సలైట్ల పేరిట విడుదలైన లేఖల్లో పేర్కొన్న భూములతో ఎలాంటి సంబంధం లేదని మంత్రి స్పష్టంచేశారు. ఇలాంటి లేఖల పై స్పందించాల్సి రావడం దురదృష్టకరమన్నారు. నాపై కక్ష కట్టి లేఖలు రాయాల్సిన అవసరం ఎవరికీ లేదని చెప్పారు.

త్వరలో 10 ఎకరాల లోపు ఆక్వా చెరువులకు విద్యుత్ సబ్సిడీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పదెకరాల లోపు ఆక్వా చెరువులకు త్వరలో విద్యుత్ సబ్సిడీ అమలు చేస్తామని మంత్రి చెప్పారు. తొలుత 5 ఎకరాల్లోపు చెరువులకు యూనిట్ రూ.1.50 కే విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించగా, సీఎం ఆదేశాలతో పదెకరాలకు పెంచామన్నారు.

Computer No: 6023

File No: REV02-CORD0LA/9/2022-SACORD2Dt:01/10/2022

ఫారమ్ నెం.VI (ఎ)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందేహక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాధమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ చూపబడిన అనకాపల్లి జిల్లా, కశింకోట మండలం, జేల్లపురెడ్డి తుని గ్రామ౦ నందలి భూమి ప్రజాహిత కార్యాలకు అనగా **"రైల్ ఓవర్ బ్రిడ్జి – (నరసింగాబిల్లి – కొండకర్ల ఆర్ & బి రోడ్)"** నిర్మాణము చేయు నిమిత్తం భూమి అవసరమైనట్లు జిల్లా కలెక్టరు, అనకాపల్లి వారు భావించిన ౦ దున భూసేకరణ, నష్టపరిహారం, పునరావాస, పునరుపాధి కల్పన చట్టం 2013 నందలి 11 వ విభాగపు 1 వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియజేయడం కొరకు ఇందుమూలముగా నోటీసు జారీ చేయబడినది జిల్లా కలెక్టరు, అనకాపల్లి వారు చట్టం లోని విభాగం 12 క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి వారికి, వారి సిబ్బందికి ఇందుమూలముగా అధికారములను ఇవ్వబడినది.

భూసేకరణవలన నిర్వాసితులగు కుటుంబాలు లేవు.

పై చట్టంలో సెక్షన్ 11 (4) ననుసరించి, ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేది నుండి కలెక్టరు/రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు భూసేకరణ అధికారి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ, విక్రయాలు) లేదా ఏ విధమైన లావాదేవిలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుంచి 60 (అరువది) దినములలోగా కలెక్టరు/ రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు భూసేకరణ అధికారి వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా: అనకాపల్లి | మండలం: కశింకోట | గ్రామం: జేల్లపురెడ్డి తుని

క్రమ సంఖ్య	సర్వేనెం./ సబ్. డి.నెం.	మొత్తంవిస్తీర్ణంఎ. సెంట్లు	భూసేకరణ కిందపడినవిస్తీర్ణం (ఎ.సెంట్లు)	వర్గీకరణ	సంబంధిత అనుభవదారు పేరు	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	వెల్లుమతి యు కట్టడములవి వరములు
1	2	3	4		6	7	8	9	10	11
1	124p			పల్లం	నూతిగట్టువెంకటరమేష్ s/o సత్యనారాయణ	116	125	123	85	
2	124p	2.53	0.1550	పల్లం	నూతిగట్టు S.N ప్రభాకర్ రావు S/O సత్యనారాయణ	116	125	123	85	
3	124p			పల్లం	నూతిగట్టుశశికళ S/O రమణ మూర్తి	116	125	123	85	
4	124p			పల్లం	నూతిగట్టుఎర్రిశెట్టి S/O సత్యనారాయణ	116	125	123	85	
5	116p			పల్లం	నూతిగట్టువెంకటరమేష్ s/o సత్యనారాయణ	115-7I	124	122	85	
6	116p	1.56	0.0500	పల్లం	నూతిగట్టు S.N ప్రభాకర్ రావు S/O సత్యనారాయణ	115-7I	124	122	85	
7	116p			పల్లం	నూతిగట్టుశశికళ S/O రమణ మూర్తి	115-7I	124	122	85	
8	116p			పల్లం	నూతిగట్టుఎర్రిశెట్టి S/O సత్యనారాయణ	115-7I	124	122	85	
9	115/7Jp	3.27	0.0200	పల్లం	కాసిరెడ్డిశ్రీనివాసరావు S/O అదియ్యనాయుడు	115-7Q	115-7I	115-7K, 115-7H	85	A.C.C షెడ్డు
10	115/7Jp			పల్లం	కాసిరెడ్డిమాణిక్యంరావు S/O అదియ్యనాయుడు	115-7Q	115-7I	115-7K, 115-7H	85	
11	115/7Qp		0.0400	పల్లం	కాసిరెడ్డిచిన్నములు W/O రాజులు	115-7P	115-7J	115-7P	85	
12	98/1p	0.14	0.1250	పల్లం	నూతిగట్టునాగేశ్వరరావు S/O శ్రీరామ్ మూర్తి	98-2P	97	97	95, 96-2	
13	98/2p	0.30	0.0900	పల్లం	కోనబాబురావు S/O చెల్లినాయుడు	98-3P	98-1P	97	96-2	
14	98/3p	1.70	0.3050	పల్లం	నూతిగట్టునాగేశ్వరరావు S/O శ్రీరామ్ మూర్తి	99-1D,99-2	98-2P	97	96-2, 96-1	
15	99/1D	0.55	0.0750	ఇనాంపల్లం	అకులవరలక్ష్మీదేవి W/O పార్వతీశ్వరరావు	99-3	98-3	99-1B	96-1	
16	99/3P	0.13	0.0700	ఇనాంపల్లం	రాజనశేషమ్మ W/O పైడయ్య	101	99-1D	99-1C	96-1	
17	101/1p	0.37	0.1100	ఇనాంపల్లం	రాజనశేషమ్మ W/O పైడయ్య	101-2	99-3	101-2	96-1	
18	101/2p	1.04	0.0700	ఇనాంపల్లం	గంధంనందగోపాల్ S/O నరసింగరావు	104	101-1	97	96-1	
19	18/1A		0.1300	పల్లం	బొడ్డపుతాతరావు S/O అప్పలనాయుడు	19	18-1A	17	24	G+1 బిల్డింగ్, షెడ్
20	18/1Bp			పల్లం	సూరిశెట్టిప్రసాద్ S/O రమణ	19	18-1A	17	24	
21	18/1Bp			పల్లం	సూరిశెట్టిఅప్పారావు S/O పెరంటాలు	19	18-1A	17	24	
22	18/1Bp			పల్లం	పన్నాడువరలక్ష్మి W/O శ్రీను	19	18-1A	17	24	
23	18/1Bp			పల్లం	టిశెట్టివనజ	19	18-1A	17	24	
24	18/1Bp	1.65	0.0900	పల్లం	మజ్జిసూర్యనారాయణ	19	18-1A	17	24	
25	18/1Bp			పల్లం		19	18-1A	17	24	
26	18/1Bp			పల్లం	కరిగేట్లమూలస్వామి S/O చెల్లారావు	19	18-1A	17	24	
27	18/1Bp			పల్లం	వైపురిరాజేశ్వరరావు S/O గోవిందరావు	19	18-1A	17	24	
28	18/1Bp			పల్లం	అడపాపార్వతి W/O గనిరాజా	19	18-1A	17	24	
29	18/1Bp			పల్లం	సూరిశెట్టికమల W/O ప్రసాద్	19	18-1A	17	24	
30	23-1P	0.12	0.1000	పల్లం						
31	20/1p	0.32	0.1450	పల్లం	అడారివెంకటరమణ S/O అప్పలనాయుడు	20-2P	23-	19	22	
32	20/2p	0.35	0.0850	పల్లం	కొవ్వీశేషుబాబు S/O శ్రీరాములు	20-3P	20-1P	16	22	
33	20/3p	0.46	0.0900	పల్లం	పిసంవెంకటలలిత W/O వెంకటరమణ	7-3,7-2	20-2P	16	22	
34	7/3p	0.56	0.2050	పల్లం	అడారివెంకటరమణ S/O అప్పలనాయుడు	7-1P	20-3P	7-2P	7-4P	
35	7/1p	2.84	0.2050	పల్లం	నగిరెడ్డిసత్యవతి W/O కృష్ణ	7-6P	7-3 ,7-2	14	7-4P	
36	7/6p	0.22	0.0100	పల్లం	కోనవద్మిరిశంకరిదేవి W/O పైడినాయుడు	7-7P	7-1P	9	7-4P	
37	7/7p	0.50	0.1850	పల్లం	అడారివెంకటరమణ S/O అప్పలనాయుడు	7-14P	7-6P	7-8P	7-4P, 7-18P	
38	7/14p	1.08	0.0200	పల్లం	గొంతినమూకరాజా S/O శ్రీరాములు	7-15P	7-7, 7-8	7-13, 7-12	7-18P	
39	4/12p	1.98	0.0250	పల్లం	పెనుమత్సునిదేవి W/O నరసింగరావు	4-13P	4-11P	21	4-23, 4-21	
40	4/45p	0.40	0.0150	పల్లం	బడ్డినూకరాజా S/O మరిడయ్య	21	24	22	4-11p	
41	4/45p	0.40	0.0650	పల్లం	మజ్జిసూర్యప్రకాశ్రావు S/O సన్యాసిరావు మజ్జి రాంబాబు S/O సూర్యనారాయణ	21	24	22	4-11p, 4-10p	
42	4/45p	0.40	0.1050	పల్లం	ఈతబాబురావు S/O వీర్రాజుఈతనాగేశ్వరరావు వీర్రాజు	21	24	22	4-1p	
43	4/10p	0.98	0.0200	పల్లం	మజ్జిసూర్యప్రకాశ్రావు S/O సన్యాసిరావు	4-11P	4-1P	22	4-9P	A.C.C షెడ్డు
44	4/10p	0.98		పల్లం	మజ్జిరాంబాబు S/O సూర్యనారాయణ	4-11P	4-1P	22	4-9P	
45	4/1p	2.03	0.1700	పల్లం	ఈతబాబురావు S/O వీర్రాజు	4-10P	25-6P	22	4-4, 4-1	
46	4/1p			పల్లం	ఈతనాగేశ్వరరావు వీర్రాజు	4-10P	25-6P	22	4-4, 4-1	
47	25/6p	2.90	0.0850	పల్లం	నూతిగట్టునాగేశ్వరరావు S/O శ్రీరామ్ మూర్తి	4	25-5P, 25-4P	25-1P	25-7, 26	2 పశువులపాక, A.C.C షెడ్
48	25/5p	0.26	0.0250	పల్లం	కసిరెడ్డిమాణిక్యలరావు S/O నరసింహులు	25-6P	25-4P	25-1P	25-6P	
49	25/4p	2.73	0.1050	పల్లం	భీయలనూకరాజు S/O అప్పన	25-6P	25-2P	25-1P	28	
50	25/2p	0.53	0.0100	పల్లం	రాయిఆదినారాయణ S/O పోతురాజు	25-4P	104, 25-3	25-1P	25-4P	
51	96/1p	0.07	0.0600	ఇనాం పల్లం	మజ్జిబాలప్రకాష్ S/O వెంకినాయుడు	104	101	99, 101	96-2,	
52	96/2p			ఇనాం పల్లం	మజ్జివెంకటరమణమూర్తి S/O సూర్యనారాయణ	104	99-3P	98	95	
53	96/2p	0.72	0.4150	ఇనాం పల్లం	పద్మిగోలనాగేశ్వరరావు	104	99-2,99-1D,98-1,98-2,98-3	98	95	
54	86/1p	1.57	0.0250	ఇనాం పల్లం	పెనుమత్సవెంకటసుబ్బరాజు S/O వెంకటకృష్ణంరాజు	95	97	95, 97	86-2P	
	Total		3.500							

Ravi Pattanshetti
జిల్లా కలెక్టరు,
అనకాపల్లి

ధాన్యం సేకరణకు చురుగ్గా ఏర్పాట్లు

నవంబర్ మొదటి వారం నుంచి ప్రారంభానికి కసరత్తు

- క్వింటాకు రూ.100 పెరిగిన మద్దతు ధర
- క్వింటా ఏ–గ్రేడ్‌కు రూ.2,060.. సాధారణ రకానికి రూ.2,040
- ఏ, బీ, సీ క్లస్టర్లుగా ఆర్బీకేల విభజన
- 3,423 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం
- ప్రభుత్వమే గోనె సంచులు, హమాలీలు, రవాణా సౌకర్యం ఏర్పాటు

ఖరీఫ్ వరిసాగు ఇలా..

సాగు విస్తీర్ణం : 35.25 లక్షల ఎకరాలు
దిగుబడి అంచనా :67.89 లక్షల టన్నులు
సేకరణ అంచనా : 37 లక్షల టన్నులు
కస్టమ్ మిల్లింగ్ : 24.79 లక్షల టన్నులు



సాక్షి, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ ధాన్యం సేకరణకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చురుగ్గా ఏర్పాట్లుచేస్తోంది. ఇందుకు నవంబర్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా కసరత్తు చేస్తోంది. ఇటీవల ప్రభుత్వం వరికి మద్దతు ధరను క్వింటాకు రూ.100 పెంచింది. దీంతో క్వింటా ఏ-గ్రేడ్ రకం రూ.2,060, సాధారణ రకం రూ.2,040కు చేరింది. వరి సాగైన విస్తీర్ణం, దిగుబడి అంచనా ప్రకారం 37 లక్షల టన్నుల ధాన్యం సేకరించాలని భావిస్తున్నారు. ఈసారి కొనుగోళ్ల పారదర్శకంగా చేపట్టేందుకు ప్రభుత్వం 10,300 మంది వలంటీర్ల సేవలను వినియోగించుకోనుంది. వీరికి కొనుగోళ్ల సమయంలో నెలకు రూ.1,500 ప్రోత్సాహకం అందించనున్నారు.

3,423 ఆర్బీకే క్లస్టర్లలో ధాన్యం సేకరణ

ఈ ఖరీఫ్‌లో 3,423 ఆర్బీకే క్లస్టర్ల ద్వారా ధాన్యం సేకరణకు పౌర సరఫరాల సంస్థ సమాయత్తమవుతోంది. ధాన్యం సేకరణ సామర్థ్యాన్ని బట్టి రెండు, మూడు ఆర్బీకేలను కలిపి ఒక క్లస్టర్‌గా గుర్తిస్తోంది. ఇందులో రెండువేల టన్నులకు పైగా సేకరణ ఉండే క్లస్టర్లను ఏ, 1,000–2,000లోపు ఉంటే బీ.. 1,000లోపు ఉంటే సీ కేటగిరీలుగా విభజించింది. అవకతవకలకు ఆస్కారం లేకుండా వెబ్‌ల్యాండ్, కౌలు రైతులకు ఇచ్చే పంటసాగు హక్కు పత్రాల (సీసీఆర్సీ కార్డులు) ఆధారంగా పక్కాగా 100 శాతం ఈ–క్రాప్ నమోదును పూర్తిచేశారు. వచ్చే 16 నుంచి ఈ–క్రాప్ జాబితాలను ఆర్బీకేల్లో ప్రదర్శిస్తారు. వాటిల్లో ఏమైనా పొరపాట్లు ఉంటే సవరిస్తారు. ఇక పంట ఉత్పత్తులను తరలించేందుకు అవసరమైన గోనె సంచులు, హమాలీలు, రవాణా సౌకర్యాలను ప్రభుత్వమే అందిస్తోంది. రైతులే స్వయంగా గోనె సంచులు ఏర్పాటుచేసుకుంటే క్వింటాకు రూ.12.66 ఇవ్వనున్నారు. సొంతంగా ధాన్యాన్ని తరలించే వెసులుబాటునూ కల్పించారు. ఇందుకైన రవాణా, హమాలీ ఖర్చులు మొత్తాన్ని ధాన్యం విక్రయించిన సొమ్ముతో కలిపి 21 రోజుల్లో రైతు ఖాతాలో జమచేస్తారు. ఆర్బీకే నుంచి మిల్లుకు చేరే ధాన్యం తూకంలో వ్యత్యాసం, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా మిల్లు వద్ద ఒక కస్టోడియన్ అధికారిని కూడా నియమించారు.

పారదర్శకంగా కొనుగోళ్లు

ధాన్యం సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెస్తోంది. రైతులకు వంద శాతం మద్దతు ధరను అందించేలా పారదర్శక విధానాన్ని పక్కాగా అమలు చేయనున్నాం. గోనె సంచులు, హమాలీలు, రవాణా వాహనాలను ముందుగా ఏర్పాటుచేయాలని జేసీలకు సూచించాం. ఒకవేళ రైతులే వాటిని ఏర్పాటుచేసుకుంటే ఖర్చులను వారి ఖాతాల్లో జమచేస్తాం.

– హెచ్. అరుణ్‌కుమార్, కమిషనర్, ఏపీ పౌరసరఫరాల శాఖ

మిల్లుల వద్ద కస్టోడియన్ అధికారులు

ఆర్బీకేల్లో సజావుగా ధాన్యం విక్రయించినప్పటికీ మిల్లర్ల కొర్రీలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తేమ శాతం ఎక్కువగా ఉందని, తూకంలో వ్యత్యాసం పేరుతో రైతుల మద్దతు ధరకు కోత పెడుతున్నారు. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం మిల్లుల వద్ద ఒక కస్టోడియన్ అధికారిని సైతం నియమించింది. అవకతవకలకు తావులేకుండా ధాన్యం సేకరణలో ప్రతి ప్రక్రియను ఫొటోతీసి అప్‌లోడ్ చేస్తారు.

– వీరపాండియన్, ఎండీ, పౌరసరఫరాల సంస్థ

దళారులు, మిల్లర్ల అక్రమాలకు చెక్

అలాగే, ధాన్యం సేకరణలో దళారులు, మిల్లర్ల పాత్రను పూర్తిగా తొలగించేలా సాంకేతిక వ్యవస్థను అభివృద్ధి చేశారు. ఇప్పటివరకు ఆయా ఆర్బీకేలకు మిల్లులను మ్యాపింగ్ చేసేవారు. దీంతో కొనుగోలు చేసిన ధాన్యం ఏ మిల్లుకు వెళ్తుందో ముందుగానే తెలిసేది. ఈ క్రమంలో కొందరు దళారులు, మిల్లర్లు అక్రమాలకు పాల్పడేవారు. దీనిని అధిగమించేందుకు మిల్లులను జోన్లుగా విభజించారు. చివరి నిమిషంలో ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలో చెప్పేలా ఆటోమేటిక్ సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టారు.

ముగిసిన ట్రిపుల్ ఐటీ కౌన్సెలింగ్

1,035 మందికి ప్రవేశాలు

నూజివీడు/వేంపల్లె: ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలో రెండు రోజులుగా నిర్వహిస్తోన్న ప్రవేశాల కౌన్సెలింగ్ గురువారంతో ముగిసింది. ఏపీ లోని పలు జిల్లాల నుంచి వచ్చిన అభ్యర్థులకు రెండో రోజైన గురువారం ఉదయం 8 గంటల నుంచే కౌన్సెలింగ్ నిర్వహించారు. రెండో రోజున మొత్తం 566 మంది రావాల్సి ఉండగా 540 మంది హాజరయ్యారు. వారందరికీ ప్రవేశాలు కల్పించారు. రెండోరోజు కౌన్సెలింగ్ ప్రక్రియను డైరెక్టర్ ఆచార్య జీవీఆర్ శ్రీనివాసరావు, అడ్మిషన్ల కన్వీనర్ ఆచార్య గోపాలరాజు పర్యవేక్షించారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ అధికారులు స్పెషల్ కేటగిరీకి పోను మిగిలిన 1,090 సీట్లను భర్తీ చేయడానికి అదే సంఖ్యలో అభ్యర్థులను ఆహ్వానించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన కౌన్సెలింగ్‌లో తొలిరోజు 495 మందికి, రెండో రోజు 540 మందికి కలిపి 1,035 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. మిగిలిన సీట్ల భర్తీని వెయిటింగ్ లిస్టులో ఉంచిన అభ్యర్థులతో త్వరలోనే కౌన్సెలింగ్ నిర్వహించి భర్తీ చేయనున్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న చాన్స్‌లర్ చెంచురెడ్డి

రెండో రోజు 513 మందికి అడ్మిషన్లు

ఇడుపులపాయ ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలకు నిర్వహిస్తోన్న కౌన్సెలింగ్‌లో భాగంగా రెండో రోజు 570 మందికిగాను 513 మందికి ప్రవేశాలు కల్పించినట్లు ఆర్జీయూకేటీ చాన్స్‌లర్ కె.చెంచురెడ్డి తెలిపారు. గురువారం ఇడుపులపాయ క్యాంపస్‌లోని సెంట్రల్ లైబ్రరీలో కౌన్సిలింగ్ ప్రక్రియను ఆయన డైరెక్టర్ సంధ్యారాణితో కలిసి పర్యవేక్షించారు. కొత్తగా అడ్మిషన్లు పొందిన విద్యార్థులతో మాట్లాడారు. ఆర్జీయూకేటీ పరిధిలోని 4 ట్రిపుల్ ఐటీల్లో ఈ నెల 16 వరకు అడ్మిషన్లు కొనసాగుతాయని చెప్పారు.

శ్రీశైలానికి మళ్లీ పెరిగిన వరద

- కృష్ణా బేసిన్‌లో విస్తారంగా వర్షాలు
- ఆల్మట్టి నుంచి ప్రకాశం బ్యారేజ్ వరకు మళ్లీ అన్ని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత



శ్రీశైలం డ్యాం ఆరు గేట్ల ద్వారా నీటి విడుదల

సాక్షి, అమరావతి/శ్రీశైలంప్రాజెక్ట్/మాచర్ల/సత్రశాల (రెంటచింతల): పరివాహక ప్రాంతంలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానదిలోను, ఉపనదుల్లోను మళ్లీ వరద పెరిగింది. గురువారం సాయంత్రం ఆరుగంటలకు శ్రీశైలం ప్రాజెక్టులోకి 2,64,587 క్యూసెక్కుల నీరు చేరుతోంది. ప్రాజెక్టు తొమ్మిదిగేట్లను పదడుగులు ఎత్తి 2,52,261 క్యూసెక్కులను, కుడి, ఎడమగట్టు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 66,151 క్యూసెక్కులు దిగువకు వదిలేస్తున్నారు. కృష్ణా ప్రధాన పాయపై జూరాల నుంచి 2,05,589, తుంగభద్రపై ఉన్న సుంకేసుల బ్యారేజీ నుంచి 1,21,185, హంద్రీ నుంచి 20,820 క్యూసెక్కులు వస్తుండటంతో శ్రీశైలంలోకి చేరుతున్న వరద గంటగంటకు పెరుగుతోంది. జలాశయం నీటిమట్టం గరిష్టస్థాయి 885 అడుగులకు చేరుకుంది. గరిష్టస్థాయిలో 215.8070 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

నాగార్జునసాగర్ 18 గేట్ల ఎత్తివేత

నాగార్జునసాగర్ జలాశయంలోకి 2,31,232 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు 18 గేట్లు ఎత్తి, విద్యుదుత్పాదన ద్వారా 2,47,832 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయంలో 589.60 అడుగుల మట్టంలో 310.8498 టీఎంసీల నీరు నిల్వ ఉంది. నాగర్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు 16 గేట్ల ద్వారా పులిచింతల ప్రాజెక్టుకు 2,50,960 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పులిచింతలలోకి చేరుతున్న నీటిని కూడా అదే రీతిలో దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజ్‌లోకి 1,48,506 క్యూసెక్కుల నీరు చేరుతోంది. కృష్ణా డెల్టాకు 6,636 క్యూసెక్కులను విడుదల చేస్తూ మిగిలిన 1,41,870 క్యూసెక్కులను సముద్రంలోకి వదిలేస్తున్నారు. పశ్చిమ కనుమల్లో కురిసిన వర్షాలకు కృష్ణాలో వరద ఉధృతి పెరగడంతో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్ గేట్లను ఎత్తేశారు. ఉపనదులు తుంగభద్ర, బీమాపై ఉన్న తుంగభద్ర, ఉజ్జయిని డ్యామ్‌ల గేట్లు కూడా ఎత్తేశారు. రాయలసీమలో కురుస్తున్న వర్షాలకు పెన్నాలో వరద పెరిగింది. శ్రీసత్యసాయి జిల్లాలోని అప్పర్ పెన్నార్ నుంచి నెల్లూరు బ్యారేజ్ వరకు పెన్నా బేసిన్‌లో ఉన్న అన్ని ప్రాజెక్టుల గేట్లను ఎత్తేయడంతో పెన్నా జలాలు కడలి వైపు పరుగులు తీస్తున్నాయి.

కృష్ణా బేసిన్‌లో గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రధాన ప్రాజెక్టుల్లోకి వరద ప్రవాహాలు ఇలా..

ప్రాజెక్టు పేరు	గరిష్ట మట్టం (అడుగుల్లో)	గరిష్ట నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)
ఆల్మట్టి	1,705	129.72	1,704.59	127.46	1,20,000	1,20,000
నారాయణపూర్	1,615	37.64	1,613.06	34.99	1,85,000	1,86,850
జూరాల	1,045	9.66	1,043.90	8.96	1,60,000	1,72,213
తుంగభద్ర	1,633	105.79	1,632.88	105.30	64,742	56,574
శ్రీశైలం	885	215.81	885	215.81	2,64,587	3,18,412
నాగార్జునసాగర్	590	312.05	589.60	310.85	2,31,232	2,47,832
పులిచింతల	175	45.77	172.57	42.07	2,38,434	2,24,730
ప్రకాశం బ్యారేజ్	57.05	3.07	57.05	3.07	1,48,506	1,48,506

విజయవాడ మీదుగా ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా విజయవాడ మీదుగా వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు రైల్వే అధికారులు గురువారం ప్రకటించారు. ఈ నెల 18, 25 తేదీల్లో హైదరాబాద్–యశ్వంత్‌పూర్ (07265), 19, 26 తేదీల్లో యశ్వంత్‌పూర్–హైదరాబాద్ (07266), 17, 24, 31 తేదీల్లో నాందేడ్–కాకినాడ టౌన్ (07487), 18, 25, నవంబర్ 1న కాకినాడ టౌన్–నాందేడ్ (07488), ఈ నెల 15, 22, 29 తేదీల్లో నాందేడ్–బెరంపూర్ (07431), 16, 23, 30 తేదీల్లో బెరంపూర్–నాందేడ్ (07432), ఈ నెల 16న నర్సాపూర్–యశ్వంత్‌పూర్ (07153), 17న యశ్వంత్‌పూర్–నర్సాపూర్ (07154) ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు అధికారులు వివరించారు.

● తెలంగాణ

మునుగోడు ఓటర్ల జాబితాలో అక్రమాలు

- ఏకంగా 25 వేలమంది కొత్త ఓటర్లు ఎలా వచ్చారు?
- కేంద్ర ఎన్నికల సంఘానికి బీజేపీ బృందం ఫిర్యాదు

సాక్షి, న్యూఢిల్లీ: మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో టీఆర్‌ఎస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని, తగిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్ నేతృత్వంలోని బీజేపీ బృందం గురువారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఓటర్ల జాబితాలో టీఆర్‌ఎస్ అవకతవకలకు పాల్పడిందని ఆరోపించింది. ఇటీవల ఓటర్ల జాబితాలో చేరినవారి వివరాలను పరిశీలించాలని, అక్రమాలను అడ్డుకొనేందుకు వెంటనే పరిశీలకుడిని పంపించాలని కోరింది. అనంతరం కేంద్ర మంత్రి మురళీధరన్, ఎంపీ సారంగి, తెలంగాణ బీజేపీ నాయకుడు రామచందర్‌రావులతో కలిసి తరుణ్ చుగ్ మీడియాతో మాట్లాడారు. ''మునుగోడులో 25వేల కొత్త ఓటర్ల నమోదు జరిగింది. సాధారణంగా కొత్త ఓటర్ల నమోదు సమయంలో ఎన్నడూ ఈ నియోజకవర్గంలో 2,000 మంది దాటలేదు. ఇప్పుడు ఇంత పెద్ద మొత్తంలో కొత్త ఓటర్లు ఎక్కడి నుంచి వచ్చారు? 25వేల కొత్త ఓటర్లు అంటే.. 40 వేల మందికిపైగా జనాభా ఈ నియోజకవర్గానికి వచ్చినట్టు భావించాలి. అంత భారీగా వలస ఎలా సాధ్యం? ఉప ఎన్నికలో ఓటమి ఖాయమని టీఆర్‌ఎస్‌కు అర్థమై ఇలాంటి అక్రమాలకు పాల్పడుతోంది. దీనిపై చర్యలు చేపట్టాలని ఈసీని కోరాం..''అని తరుణ్ చుగ్ వెల్లడించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా అధికారులు మునుగోడు ప్రాంతంలోకి వెళ్లి బెదిరింపులకు పాల్పడుతున్నారని.. ఈసీ అనుమతి లేకుండా అక్కడికి వెళ్తున్న అధికారులను బదిలీ చేయాలని కోరామని తరుణ్ చుగ్ వెల్లడించారు. రాజగోపాల్‌రెడ్డిపై కేటీఆర్, టీఆర్‌ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు.

మునుగోడులో నామినేషన్లకు నేడు ఆఖరు

ఇప్పటివరకు 56 మంది 87 సెట్ల నామినేషన్లు దాఖలు

సాక్షి ప్రతినిధి, నల్లగొండ: మునుగోడు ఉప ఎన్నిక నామినేషన్‌కు శుక్రవారమే ఆఖరు రోజు. అధికారులు ఈ నెల 7న ఉప ఎన్నిక నోటిఫికేషన్ జారీ చేయడంతోపాటు నామినేషన్ల స్వీకరణను ప్రారంభించారు. 14వ తేదీతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగియనుంది. నామినేషన్లు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 56 మందికి పైగా అభ్యర్థులు 87 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మొదటి రోజు ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక్కరే నామినేషన్ వేయగా, 8వ తేదీ రెండో శనివారం, 9వ తేదీ ఆదివారం కావడంతో రెండు రోజులు సెలవులు వచ్చాయి. 10వ తేదీన 11 మంది అభ్యర్థులు 16 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. 11వ తేదీన ఆరుగురు అభ్యర్థులు, 12వ తేదీన 20 మంది అభ్యర్థులు నామినేషన్లను వేశారు. ఇక గురువారం మొత్తం 27 మంది 35 సెట్ల నామినేషన్లను దాఖాలు చేశారు. నామినేషన్లు వేసిన వారిలో అధికంగా స్వతంత్ర అభ్యర్థులే ఉన్నారు.

టీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల నామినేషన్

టీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మొదటి సెట్ నామినేషన్‌ను ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్యతో కలసి దాఖలు చేశారు. రెండో సెట్‌ను ఎమ్మెల్యే గాదరి కిషోర్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎంపీ బూర నర్సయ్యతో కలసి వేశారు. మూడో సెట్‌ను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌రెడ్డితో కలసి వేశారు. నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, రోడ్‌లో మాత్రమే మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి శుక్రవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇప్పటివరకు ఆమె తరఫున రెండు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. ఆమె మాత్రం ఆఖరు రోజైన శుక్రవారం స్వయంగా నామినేషన్ దాఖలు చేయనున్నారు.

చచ్చే వరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతా..

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

గుండాల: '30 ఏళ్లుగా పార్టీ కోసం నీతి, నిజాయితీతో పనిచేస్తున్నా. చచ్చేవరకు పార్టీలోనే కొనసాగుతా' అని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం పదవిపై తాను ఏనాడూ ఆశ పెట్టుకోలేదన్నారు. నల్లగొండ ఎమ్మెల్యేగా ఉంటూ అప్పటి ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలుపునకు కృషిచేశానని గుర్తుచేశారు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి చంద్రబాబుతో కొట్లాడి నిధులు తెచ్చానన్నారు. ఇటీవల ప్రియాంకగాంధీతో సమావేశం సందర్భంగా.. తెలంగాణలో ప్రజాప్రతినిధులను గెలిపించి బహుమానంగా ఇస్తామని చెప్పానని, తెలంగాణ కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన సమయంలో సోనియాగాంధీని కలిసి కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని చెప్పానని వివరించారు. ఎంపీ వెంకట్‌రెడ్డి గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం టీఆర్‌ఎస్ మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోలుకొండ యాదగిరికి కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ధనికరాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను రూ.4 లక్షల కోట్ల మేర అప్పులపాలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎద్దేవాచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కేసీఆర్ కుటుంబం బాగుపడిందే తప్ప రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో వైఎస్సార్ నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లే తప్ప కేసీఆర్ ప్రభుత్వంలో పేదల కల నెరవేరలేదన్నారు.

ఫ్యాషన్ సాక్షి ఫ్యామిలీ
శ్రీకాకుళం
శుక్రవారం ॥ 14-10-2022



రాబోయే దీపకాంతుల కోసం ముస్తాబులో మరిన్ని వెలుగులు చోటుచేసుకోవాలనుకునేవారికి సరైన ఎంపికగా నిలుస్తుంది గోటా వర్క్ డిజైన్స్. డ్రెస్, శారీ, లెహంగా.. ఏ డ్రెస్సైనా అందంగా మార్చే ఈ కళారూపం అతివలను అమితంగా ఆకట్టుకుంటుంది. ఆభరణాలలోనూ అందంగా ఇమిడిపోతుంది.

గోటా వర్క్

వెలుగులతో పోటీ







రాజస్థాన్‌లో పుట్టి, దేశమంతా మెచ్చిన గోటా పట్టి లేదా గోటా వర్క్ మనదైన ఎంబ్రాయిడరీ శైలి. ఇది అప్లిక్ వర్క్ నైపుణ్యాలతో ఉంటుందని చెప్పవచ్చు. వెండి, జరీ రిబ్బన్ చిన్న చిన్న ముక్కలను వివిధ నమూనాలుగా రూపొందించి, ఫ్యాబ్రిక్‌పైన డిజైన్ చేస్తారు. గ్రాండ్ లుక్ కోసం ధరించే ఈ ఎంబ్రాయిడరీ దుస్తులు వేడుకలలో ప్రత్యేకంగా నిలుస్తుంటాయి. గోటా అనేది లక్నో నుంచి వచ్చిన జరీ రిబ్బన్ లేదా లేస్ అని చెప్పవచ్చు. దీనిని ట్విల్ నేతలతో వివిధ రంగు రిబ్బన్లను ఉపయోగించి డిజైన్ చేస్తారు. వెండి, బంగారు, రాగి లోహాలతో డిజైన్ చేసిన గోటా కాలానుగుణంగా మార్పులు చెంది ప్లాస్టిక్‌తోనూ అందరికీ అందుబాటులోకి వచ్చింది. ఫ్యాబ్రిక్‌పై ఈ డిజైన్‌ను గుర్తించడం కూడా చాలా సులువు. అలాగే, డిజైన్ చేయడం కూడా సులువుగానే ఉంటుంది. డిజైన్ బట్టి, గోటాను వివిధ ఆకారాలలో కత్తిరించి, మడత పెట్టి, చేత్తో కుడతారు.

ప్రకృతి ప్రేరణ

పువ్వులు, లతలు, నెమళ్లు, చిలుకలతో పాటు ఏనుగుల వంటి జంతు బొమ్మలను ఈ వర్క్‌లో ఎక్కువ చూస్తుంటాం. గ్రాండ్‌గా ఉండే ఈ వర్క్ డ్రెస్సులను శుభకార్యాలలో ధరించడం కూడా మన దేశంలో సంప్రదాయంగా వస్తుంది.













ఆభరణాల జిలుగులు

గోటా వర్క్ లేదా లేస్‌లలో ఉండే డిజైన్స్ ఆభరణాల నిపుణులనూ ఆకర్షించింది. అందుకే వీటిని ఫ్యాషన్ జ్యువెలరీలో భాగంగా వివిధ రూపాలలో తీర్చిదిద్దుతున్నారు. క్యాజువల్ వేర్‌గానూ, మెహిందీ ఫంక్షన్ల వంటి వేడుకలలోనూ వీటిని ధరించిన అమ్మాయిలు కలర్‌ఫుల్‌గా వెలిగిపోతుంటారు.

రియల్ ఝుండ్

వీధి బాలికల టీమ్ ఆడుతోంది చూడండి

కతార్‌లోని దోహాలో వీధి బాలికల ఫుట్‌బాల్ ఉత్సవం జరుగుతోంది. ప్రపంచ దేశాల నుంచి వచ్చిన వీధి బాలికలు తమ పేదరికాన్ని, దురదృష్టాన్ని, కష్టాలను, ఆకలిని దాటి తామేంటో నిరూపించుకోవడానికి కసిదీరా బంతిని కాలితో తంతున్నారు. మన దేశం నుంచి టీమ్ వెళ్లింది. వారిలో 9 మంది చెన్నై వీధి బాలికలు. కెప్టెన్ కూడా. 'గెలవడం ఓడటం కాదు... మేము కూడా దేశంలో భాగమే అని చెప్పగలుగుతున్నాం' అంటున్నారు వారు. ఇటీవల ఇదే అంశం పై 'ఝుండ్' సినిమా వచ్చింది. ఇది నిజం ఝుండ్.



దోహాలో మన టీమ్



కతార్‌లోని దోహాలో ఫుట్‌బాల్ వరల్డ్ కప్. అక్టోబర్ 6 నుంచి 15 వరకు.

దాని పేరు 'స్ట్రీట్ చైల్డ్ వరల్డ్ కప్ 2022'. 25 దేశాల వీధి బాలికలు ఈ కప్ కోసం హోరాహోరీ ఆడుతున్నారు.

మన దేశం నుంచి టీమ్ వెళ్లింది. ఎవరెవరితో తలపడుతున్నదో తెలుసా? అమెరికా, మెక్సికో, జింబాబ్వే, పెరు, బంగ్లాదేశ్. వీటన్నింటిని దాటితే అక్టోబర్ 15న ఫైనల్స్. గెలుస్తారో లేదో తర్వాతి సంగతి. కాని చెన్నైలోని మురికివాడలకు చెందిన అమ్మాయిలు ఫుట్‌బాల్ నేర్చుకుని, ప్రతిభ చూపి, విమానం ఎక్కి, విదేశీ గడ్డ మీద, విదేశీ టీమ్‌లతో- వాళ్లూ వీధి బాలికలే- తలపడటం ఉందే... అదే అసలైన గెలుపు. మిగిలింది లాంఛనం.

***

2010లో లండన్‌లో వీధి బాలల ఫుట్‌బాల్ మొదలయ్యింది. పేదరికం వల్ల, అయినవారు లేకపోవడం వల్ల, ఇళ్ల నుంచి పారిపోవడం వల్ల దిక్కులేని వారిగా ఉన్న వీధి బాలలు నేరస్తులుగా, డ్రగ్ ఎడిక్ట్‌లుగా మారకుండా వారికి ఆరోగ్యకరమైన ఒక వ్యాపకం ఉండేందుకు 'స్ట్రీట్ చైల్డ్ యునైటెడ్' అనే సంస్థ ఈ ఫుట్‌బాల్ తర్ఫీదును మొదలెట్టింది. అది క్రమంగా ఇవాళ 25 దేశాలకు పాకింది. వీధి బాలలతో మొదలైన ఫుట్‌బాల్ వీధి బాలికలకు చేరింది. మన దేశంలో అనేక నగరాలలో వీధి బాలికల ఫుట్‌బాల్ టీమ్స్ ఉన్నాయి. వీటన్నింటి నుంచి 12 మంది సభ్యుల నేషనల్ జట్టును తయారు చేసి దోహాకు పంపారు. ఈ జట్టులో చెన్నైకు చెందిన 'కరుణాలయ' అనే వీధి బాలికల సంస్థకు చెందిన 9 మంది బాలికలు ఉన్నారు. కెప్టెన్ కూడా చెన్నై నుంచే. వీరంతా దోహాలో ఇప్పుడు మ్యాచ్‌లు ఆడుతున్నారు.

***

మన దేశం నుంచి వెళ్లిన వీధిబాలికల జట్టులో ఒక్కొక్కరిది ఒక్కో కథ. సంధ్య అనే అమ్మాయి చెన్నైలోని కూరగాయల మార్కెట్‌లో దిక్కులేక తిరుగుతుంటే కరుణాలయలో చేర్చారు. అక్కడే ఉండి చదువుకుంటోంది. ఇప్పుడు ఫుట్‌బాల్ మేటి ఆటగత్తె అయ్యింది. 'నేను జీవితంలో విమానం ఎక్కుతానని అనుకోలేదు. కరుణాలయ వాళ్లు నా పాస్‌పోర్ట్‌ను సిద్ధం చేస్తున్నారని విన్నానుగాని జట్టులో చోటు దొరుకుతుందని అనుకోలేదు. తీరా విమానం ఎక్కాక తెలిసింది నేనే ఈ జట్టుకు కెప్టెన్ అని' అని సంబరపడుతోంది ఆమె దోహా నుంచి ఇంటర్వ్యూ ఇస్తూ.

జట్టులో ఉన్న మరో ప్లేయర్- 17 ఏళ్ల ప్రియకు తల్లిదండ్రులెవరో తెలియదు. ఎలాగో కరుణాలయకు చేరి అక్కడే ఉంటోంది. ఇప్పుడు జాతీయ జట్టులో స్థానం పొందిన ప్లేయర్‌గా ఆమె ఆత్మవిశ్వాసం ఎంతో గొప్పగా ఉంది. వీరిద్దరే కాదు జాతీయ జట్టుకు ఎంపికైన ఈ చెన్నై 'కరుణాలయ' బాలికల్లో పవిత్ర, దివ్య, దర్శిని, గోల్‌కీపర్ సదా... వీరందరివీ ఇలాంటి కథలే.

***

అయితే ఈ వరల్డ్ కప్‌కు ఆషామాషీగా వెళ్లారా మనవాళ్లు? కాదు. ఆరు నెలలుగా సాధన చేస్తున్నారు. కరుణాలయ ఉన్న తొండియర్‌పేట్ నుంచి పెరంబూర్‌లో ఉన్న గ్రౌండ్ వరకూ రోజూ వెళ్లి ప్రాక్టీసు చేశారు. అల్‌ఫ్రోయ్ అనే వ్యక్తి వీరికి కోచ్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఈ టీమ్‌తో ఒక మేనేజర్, ఒక సహాయకురాలు, కోచ్ వెళ్లారు.

'దోహాలో అంతా క్రమశిక్షణ. ఉదయం ఐదింటికల్లా మేమంతా లేచి బ్రేక్‌ఫాస్ట్‌లు చేసి ఏడున్నర ఎనిమిది నుంచి మ్యాచ్‌లకు సిద్ధమైపోతున్నాం' అని చెప్పారు ఈ బాలికలు ఫోన్ ఇంటర్వ్యూలో.

అయితే వీరు ఈ సంతోషం పొందడం వెనుక నిర్వాహకుల శ్రమ చాలా ఉంది. ఏమంటే వీరికి సరైన చిరునామాలు లేవు, తల్లిదండ్రుల వద్ద సరైన పత్రాలు లేవు. అందువల్ల వీరి పాస్‌పోర్టులు చాలా కష్టమయ్యాయి. కాని సాధించారు. 'ఝుండ్' సినిమాలో అమితాబ్ బచ్చన్ ఇలాగే వీధి బాలలకు సాకర్ నేర్పిస్తే వరల్డ్ కప్‌కు పాస్‌పోర్ట్‌ల కోసం చాలా కష్టపడాల్సి వస్తుంది. వీరి కథ వింటే ఆ సినిమా గుర్తుకొస్తుంది.

ఈ బాలికలు గెలిచి వచ్చినా ఓడి వచ్చినా వీరు వచ్చి చెప్పే అనుభవాలు ఎందరో వీధి బాలికల మనసులో స్ఫూర్తిని నింపుతాయనడంలో సందేహం లేదు.

వంటిల్లు

ఒత్తిడిని ఉడికించేయండి!

అసలే ఉరుకుల పరుగుల జీవితం, దీనికితోడు ఒత్తిడి. ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఒత్తిడిని అధిగమించకపోతే ఏ పనీ సరిగా చేయలేం. అందుకే ఒత్తిడిని తగ్గించుకోవడానికి రకరకాలుగా ప్రయత్నిస్తుంటాం. అయినా తగ్గదు. అయితే కొన్ని రకాల ఆహారాలు తీసుకుంటే స్ట్రెస్ ఇట్టే తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ఆ వంటకాలు ఎలా వండుకోవాలో చూద్దాం....



పింటో బీన్ చిల్లీ

కావలసినవి : నూనె - రెండు టేబుల్ స్పూన్లు, ఉల్లిపాయ - ఒకటి, వెల్లుల్లి రెబ్బలు - రెండు, ఎర్రక్యాప్సికం - ఒకటి, టొమాటో - ఒకటి, ఉడికించిన అలసందలు - ఒకటిన్నర కప్పులు, పెప్పర్ సాస్ - మూడు టేబుల్ స్పూన్లు, తాజా మొక్కజొన్న గింజలు - కప్పు, ఉప్పు - రుచికి సరిపడా, నిమ్మరసం - టేబుల్ స్పూను, పుదీనా తరుగు - టేబుల్ స్పూను.

తయారీ: ● ముందుగా ఉల్లిపాయ, టొమాటో, క్యాప్సికం, వెల్లుల్లి రెబ్బలను సన్నగా తరిగి పెట్టుకోవాలి ● స్టవ్ మీద మందపాటి బాణలి పెట్టి నూనె వేయాలి. వేడెక్కిన నూనెలో ఉల్లిపాయ ముక్కలు, కొద్దిగా ఉప్పు, క్యాప్సికం వేసి వేయించాలి ● ఉల్లిపాయలు మగ్గాక వెల్లుల్లి తురుము వేయాలి ● వెల్లుల్లి మగ్గాక టొమాటో ముక్కలు, ఉడికించిన అలసందలు, పెప్పర్ సాస్, మొక్కజొన్న గింజలు, రుచికి సరిపడా ఉప్పు, కప్పు నీళ్లుపోసి అరగంటపాటు సన్నని మంట మీద మగ్గనిచ్చి దించేయాలి ● నిమ్మరసం, పుదీనా చల్లుకుని వేడివేడిగా సర్వ్‌చేసుకోవాలి.



ఆవకాడో టోస్ట్

కావలసినవి: ఆవకాడో గుజ్జు - పావు కప్పు, రోస్ట్ చేసిన బ్రెడ్ స్లైస్ - ఒకటి, ఉడికించిన గుడ్డు - ఒకటి, ఆలివ్ ఆయిల్ - టీస్పూను, నిమ్మరసం - టీస్పూను, సబ్జా గింజలు - టీస్పూను, ఉప్పు, మిరియాల పొడి - రుచికి సరిపడా.

తయారీ: ● బ్రెడ్ స్లైస్‌ను రెండు ముక్కలుగా కట్ చేయాలి ● బ్రెడ్ ముక్కలపై ఆవకాడో గుజ్జుని పొరలా రాసి, దీనిపైన గుడ్డుని స్లైసులుగా కట్ చేసి పెట్టాలి ● చివరిగా నిమ్మరసం, సబ్జా గింజలు, రుచికి సరిపడా ఉప్పు, మిరియాలపొడి చల్లుకుని సర్వ్‌చేసుకోవాలి.



చిలగడ దుంప సూప్

కావలసినవి: నూనె - టేబుల్ స్పూను, జీలకర్ర - అర టీస్పూను, ఆవాలు - అర టీస్పూను, పసుపు - పావు టీస్పూను, అల్లం తురుము - టేబుల్ స్పూను, వెల్లుల్లి తురుము - టేబుల్ స్పూను, పచ్చిమిర్చి - రెండు, నిమ్మచెక్క - ఒకటి, టొమాటో - ఒకటి (సన్నగా తరగాలి), చికెన్ లేదా వెజిటేబుల్ స్టాక్ - నాలుగు కప్పులు, తొక్కతీసిన చిలగడ దుంపల తురుము - రెండు కప్పులు, కరివేపాకు - రెండు రెమ్మలు, కొత్తిమీర తరుగు - రెండు టేబుల్ స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా.

తయారీ: ● చికెన్ లేదా వెజిటేబుల్ స్టాక్‌ను తీసుకుని పసుపు, ఉప్పు వేసి మీడియం మంట మీద మరిగించాలి ● పదినిమిషాల తరువాత చిలగడ దుంపల తురుము, అల్లం, వెల్లుల్లి తురుము, పచ్చిమిర్చిని సన్నగా తరిగి వేసి ఉడికించాలి ● ఈ దుంపల మిశ్రమాన్ని పది నిమిషాలు ఉడికించాక టొమాటో ముక్కలు వేసి ఐదు నిమిషాలు మగ్గనివ్వాలి ● స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేయాలి ● కాగిన నూనెలో జీలకర్ర, ఆవాలు వేసి చిటపటలాడనివ్వాలి ● ఆవాలు వేగాక కరివేపాకు వేసి వేయించాలి. ● దీనిలో మరిగించిన సూప్‌ను పోయాలి చివరిగా కొత్తిమీర తరుగు, నిమ్మరసం పిండి వేడివేడిగా సర్వ్‌చేసుకోవాలి.



పిస్తా ఓట్స్ చిక్కి

కావలసినవి: పిస్తా పలుకులు - కప్పు, ఓట్స్ - కప్పు, ఉప్పు - అర టీస్పూను, మేపుల్ సిరప్ - పావు కప్పు, ఆలివ్ నూనె - రెండు టేబుల్ స్పూన్లు, ఎండుకొబ్బరి ముక్కలు - ముప్పావు కప్పు.

తయారీ: ● ముందుగా పిస్తా, ఓట్స్‌ను దోరగా వేయించాలి. వీటిలో ఉప్పు వేసి కచ్చాపచ్చాగా గ్రైండ్ చేయాలి ● ఈ మిశ్రమంలో ఆలీవ్ ఆయిల్, మేపుల్ సిరప్‌ను వేసి మరోసారి గ్రైండ్ చేయాలి ● కాస్త ముద్దగా ఉన్న మిశ్రమాన్ని బేకింగ్ ట్రేలో పోసి పైన కొబ్బరి ముక్కలు చల్లి ట్రేను పదిహేను నిమిషాలపాటు అవెన్‌లో పెట్టాలి ● ఎండుకొబ్బరి గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారాక తీసేసి చల్లారనిచ్చి ముక్కలుగా కట్ చేసుకుని సర్వ్‌చేసుకోవాలి ● ఈ ముక్కల్ని (చిక్కీలను) ఎయిర్‌టైట్ కంటైనర్‌లో నిల్వ చేస్తే వారంపాటు చక్కగా నిల్వ ఉంటాయి.



చాక్లెట్ చియా ఎనర్జీ బైట్స్

కావలసినవి: పీనట్ బటర్ - అరకప్పు, తేనె - పావు కప్పు, దాల్చిన చెక్కపొడి - అరటీస్పూను, ఉప్పు - పావు టీస్పూను, ఓట్స్ - ఒకటిన్నర కప్పులు, సబ్జా గింజలు - పావు కప్పు, కొబ్బరి తురుము - పావు కప్పు, అవిశ గింజల పొడి - పావు కప్పు, చాక్లెట్ చిప్స్ - పావు కప్పు.

తయారీ: ● ఒకగిన్నెలో పీనట్ బటర్, తేనె, దాల్చిన చెక్కపొడి, ఉప్పు వేసి చక్కగా కలుపుకోవాలి ● అన్నీ క్రీమ్‌లా చక్కగా కలిశాక ఓట్స్, సబ్జాగింజలు, కొబ్బరి తురుము, అవిసె గింజల పొడి వేసి మరోసారి కలపాలి ● చివరిగా చాక్లెట్ చిప్స్ వేసి కలిపి చిన్నచిన్న ఉండలుగా చేసుకుని సర్వ్‌చేసుకోవాలి. లేదంటే రిఫ్రిజిరేటర్‌లో ఉంచి చల్లగా సర్వ్ చేసుకోవచ్చు.

రూ.3,897.42 కోట్లతో విద్యుత్ వ్యవస్థ పటిష్టం

31,301 సర్క్యూట్ కిలోమీటర్ల లైన్లు బలోపేతం

- అవసరమైనచోట ట్రాన్స్‌ఫార్మర్లకు కొత్త పరికరాలు
- తగ్గనున్న కరెంటు సాంకేతిక, సరఫరా నష్టాలు
- వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్



సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ఏపీ ట్రాన్స్‌కో) ఆధ్వర్యంలో విద్యుత్ వ్యవస్థను పటిష్టపరిచే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టింది. ఇందు కోసం మొత్తం రూ.3,897.42 కోట్లు ఖర్చు చేస్తోంది. కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం, లైన్ల ఆధునికీకరణ, కొత్త విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు అమర్చడం వంటి పనులతో పాటు ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు చేపట్టారు. ఈ పనులన్నీ పూర్తయితే సాంకేతిక, సరఫరా నష్టాలు తగ్గి విద్యుత్ సంస్థలు ఆర్థికంగా బలపడటంతోపాటు వినియోగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్ అందుతుందని అధికారులు చెబుతున్నారు. ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో 31,301 సర్క్యూట్ కిలోమీటర్ల (సీకేఎంల) మేర విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఉన్నాయి. వీటిలో 5,532.161 సర్క్యూట్ కిలోమీటర్ల (సీకేఎంల) 400 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు, 12,200.9 సీకేఎంల 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు, 13,568.18 సీకేఎంల పొడవున 132 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఉన్నాయి. ఇవి 354 మార్గాల ద్వారా రాష్ట్ర, అంతర్‌రాష్ట్ర పవర్ గ్రిడ్‌కు అనుసంధానమయ్యాయి. ఏపీ ట్రాన్స్‌కో పరిధిలో 351 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. వీటిలో 400 కేవీ సామర్థ్యంగలవి 16, 220 కేవీ సామర్థ్యం ఉన్నవి 103, 132 కేవీ సామర్థ్యంగలవి 232 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ 351 సబ్‌స్టేషన్ల ద్వారా రాష్ట్రంలోని తూర్పు, మధ్య, దక్షిణప్రాంత విద్యుత్ సంస్థలకు (డిస్కంలకు) ఏడాదికి సగటున 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ పంపిణీ జరుగుతోంది. ఆ విద్యుత్‌ను డిస్కంలు వినియోగదారులకు సరఫరా చేస్తున్నాయి. వీటన్నిటినీ అధికారులు తనిఖీ చేయించనున్నారు. ఎక్కడైనా ఆయిల్ లీకేజీలు ఉన్నా, కాయిల్స్ మార్చాల్సి వచ్చినా, వైండింగ్ చేయాల్సినా, స్విచ్‌లు, ఇతర సామగ్రి పాడైనా గుర్తించి వాటిస్థానంలో కొత్తవి అమర్చాలని భావిస్తున్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్



'విద్యుత్ పంపిణీ వ్యవస్థను అభివృద్ధి చేయడం వల్ల అనేక నష్టాలను తగ్గించవచ్చు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను పరిశీలిస్తే.. 2018-19లో 3.10 శాతం ఉండగా, 2022-23లో మే నెల నాటికి 2.83 శాతానికి తగ్గాయి. 2014-15లో ఇవి 3.37 శాతం ఉండేవి. అలాగే విద్యుత్ సరఫరా నష్టాలు 2020-21లో 7.5 శాతం ఉండగా, 2021-22లో 5 శాతానికి తగ్గాయి. సాంకేతిక, వాణిజ్య (ఏటీ అండ్ సీ) నష్టాలు 2020-21లో 16.36 శాతం ఉండగా 2021-22లో 11 శాతమే ఉన్నాయి. ఇలా సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు, మరింత నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు అందించేందుకు ప్రభుత్వ సహకారంతో పనులు జరుగుతున్నాయి.'

– బి.శ్రీధర్, సీఎండీ, ఏపీ ట్రాన్స్‌కో

● తెలంగాణ

మా డేటా మాదే!

సాక్షి, హైదరాబాద్: విద్యాశాఖకు సంబంధించిన సమగ్ర సమాచారం తమకు ప్రత్యేకంగా ఇవ్వాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సూచించింది. రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్న విద్యాలయాలకు సంబంధించిన సమగ్ర సమాచార నిధి(డేటా బేస్) యు-డైస్(డిస్ట్రిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్)తో తమకు సంబంధం లేదని పేర్కొంది. యూడైస్ ప్లస్ పేరుతో కేంద్రం సరికొత్త పోర్టల్‌ను సృష్టించింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, ఖాళీల వివరాలు ఇందులో నమోదు చేయాల్సి ఉంటుంది. స్కూళ్లలో మౌలిక వసతులు, ఆధార్ అనుసంధానం, మధ్యాహ్న భోజన వివరాలను యూడైస్ ప్లస్‌లో అందించాలి. అందులో అడిగిన మేరకు సమాచారం అందించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాఠశాలల్లో నడిచే కార్యక్రమాలకు ఇదే కీలకమని భావిస్తోంది. ఈ నేపథ్యంలో యూడైస్ ప్లస్ ద్వారా సమాచారం ఇవ్వకపోతే నిధుల విడుదల కష్టమని హెచ్చరించినట్టు తెలిసింది.

నేడు, రేపు సదస్సు

యూడైస్ ప్లస్‌పై సమగ్ర అవగాహన కల్పించేందుకు శుక్ర, శనివారాల్లో విజయవాడలో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ ప్రాంతాలకు చెందిన రాష్ట్రస్థాయి సమన్వయకర్తలు ఈ సదస్సులో పాల్గొనాలని సూచించింది. వీరి ద్వారా జిల్లాస్థాయిలో శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లాస్థాయిలో సమాచారాన్ని నిక్షిప్తం చేసే ఏఎస్‌వోలకు కొత్త విధానంపై సంపూర్ణ అవగాహన కలిగించి ఏమైనా సందేహాలుంటే శిక్షణ పొందినవారు నివృత్తిచేస్తారు. 'డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, లిటరసీ, న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో సదస్సు జరుగుతోంది. 'యు-డైస్ ప్లస్' కార్యాచరణపై కేంద్రం అన్ని జిల్లాల్లోని డీఈవో కార్యాలయాలకు ఇప్పటికే ఆదేశాలు కూడా జారీ చేసింది.

రేఖా నెం 1494 /2022/G1,Dt.01.10.2022 — కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీకాకుళం

(2013 వ సంవత్సరం ౩౦ వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible]

327/2022/ఔ1/ తేది:26.02.2022 ద్వారా అధికారము ఇవ్వబడినది.

[illegible]

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: టెక్కలి | గ్రామం: మెరుగువలస

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	భూ విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెట్ల / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	270	నంజ	6.26	0.47	[illegible]	263	271	268	266	--
2	275	నంజ	4.29	2.47	[illegible]	271	276	289 290	271	--
3	289	నంజ	4.46	0.82	[illegible]	275 276	287	290	288	--
4	290	నంజ	6.33	2.72	[illegible]	274 275	292	291	289	--
5	287	నంజ	6.45	0.27	[illegible]	289 290	286	292	285 288	--
6	292	నంజ	5.34	1.31	[illegible]	290	283 294	291	289 286	--
7	286	నంజ	2.51	0.35	[illegible]	292 294	,284 285	295	287	--
8	294	నంజ	2.08	3.08	[illegible]	292	[illegible]	293	286 295	--
9	295	నంజ	4.88	3.10	[illegible]	286	297 319	294 and [illegible]	286	--
10	296	మాగాణి	3.33	4.52	[illegible]	295	297	300	297	
11	318	మాగాణి	5.44	0.38	[illegible]	319	317	298	321	
12	317	మాగాణి	4.78	0.05	[illegible]	318	316	298	324	
13	300	మాగాణి	4.32	2.16	[illegible]	296	302	301	298	
14	301	నంజ	3.93	2.39	[illegible]	302	304	306	298	
15	302	నంజ	2.26	2.26	[illegible]	301	304	303	299	
16	303	నంజ	3.46	2.05	[illegible]	301	304	[illegible]	302	
17	304	నంజ	3.77	0.81	[illegible]	302	305	[illegible]	299	
18	307	నంజ	3.71	0.06	[illegible]	306	308	[illegible]	308	
Total			77.60	28.46						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

రేఖా నెం. 1491/2022/G1/Dt.01.10.2022. — కలెక్టర్ వారి కార్యాలయం శ్రీకాకుళం.

(2013 వ సంవత్సరం ౩౦ వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible]

తేది:26.02.2022 ద్వారా అధికారము ఇవ్వబడినది.

[illegible]

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: సంతబొమ్మాళి | గ్రామం: రాజపురం

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	భూ విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెట్ల / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	220	మాగాణి	3.07	0.02	[illegible]	Salt Land	218	221	219	
2	221	మాగాణి	3.51	1.51	[illegible]	Salt Land	208	222	220	
3	208	మాగాణి	3.53	0.36	[illegible]	222	209	207	216	
4	207	మాగాణి	5.71	0.94	[illegible]	222	167	206	208	
5	206	మాగాణి	2.89	1.11	[illegible]	222	167	204	207	
6	205	మాగాణి	4.11	0.41	[illegible]	222	204	203	222	
7	204	మాగాణి	6.72	4.44	[illegible]	205	170	203	206	
8	203	మాగాణి	4.91	0.27	[illegible]	222	171	202	205	
9	170	మాగాణి	2.20	0.46	[illegible]	175	169	171	167	
10	171	మాగాణి	3.25	2.54	[illegible]	170	172	184	170	
Total			39.92	12.06						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

రేఖా నెం.1495/2022/G1.Dt.01.10.2022 — కలెక్టర్ వారి కార్యాలయం శ్రీకాకుళం

(2013 వ సంవత్సరం ౩౦ వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible]

నెం: 327/2022/ఔ1/ తేది:26.02.2022 ద్వారా అధికారము ఇవ్వబడినది.

[illegible]

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: టెక్కలి | గ్రామం: రఘునాధపురం

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	భూ విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెట్ల / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	204	పల్లం	11.90	7.11	[illegible]	258 259	208	203	242	--
2	200	పల్లం	4.95	2.59	[illegible]	203	199	269	201	--
3	199	పల్లం	4.65	2.80	[illegible]	200	198	270	256	--
4	198	పల్లం	4.54	1.80	[illegible]	199	197	270	256	--
5	224	పల్లం	2.74	1.14	[illegible]	227	225	222	223	--
6	226	పల్లం	5.16	1.40	[illegible]	228	225	237	227 214	--
7	204	పల్లం	11.9	7.12	[illegible]	258 259	208	203	242	--
8	203	పల్లం	6.19	4.47	[illegible]	204	200	260	259	--
9	237	పల్లం	5.43	0.60	[illegible]	247	225	238	226	--
10	238	పల్లం	7.10	1.07	[illegible]	246	241 240	239	237	--
11	241	పల్లం	5.08	0.56	[illegible]	238	204	240	237	--
12	240	పల్లం	4.26	1.41	[illegible]	239	242	243	241	--
13	242	పల్లం	5.36	1.05	[illegible]	258	240	204	243	--
14	251	పల్లం	18.46	5.00	[illegible]	252	233	253	135	--
15	250	పల్లం	5.11	2.27	[illegible]	251	248	249	234	--
16	249	పల్లం	4.84	2.47	[illegible]	251	246	253	250	--
17	248	పల్లం	3.88	0.42	[illegible]	234 250	247	249	235	--
18	246	పల్లం	8.37	3.00	[illegible]	248 249	238 239	255	247	--
19	244	పల్లం	6.96	0.70	[illegible]	253	243	256	245	--
20	245	పల్లం	5.5	4.11	[illegible]	246	240	244	249	--
21	240	పల్లం	4.26	0.11	[illegible]	239	242	243	241	--
22	243	పల్లం	6.06	2.57	[illegible]	244	242	258	240	--
23	242	పల్లం	5.36	1.32	[illegible]	258	240	204	243	--
24	258	పల్లం	10.10	0.84	[illegible]	256	257	266	260	--
25	164	పల్లం	3.82	0.63	[illegible]	157	166	156	158	--
26	223	పల్లం	5.16	2.78	[illegible]	227	222	224	165	--
27	227	పల్లం	5.96	0.72	[illegible]	228	223	226	156	--
Total			173.10	59.26						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

రేఖా నెం.1492/2022/G1/Dt.01.10.2022 — కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీకాకుళం

(2013 వ సంవత్సరం ౩౦ వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible]

327/2022/ఔ1/ తేది:26.02.2022 ద్వారా అధికారము ఇవ్వబడినది.

[illegible]

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: టెక్కలి | గ్రామం: తలగాం

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	భూ విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	వెట్ల / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	10	నంజ	16.61	1.54	[illegible]	9	Vemulavada Village Boundary	11	Vemulavada Village Boundary	
2	12	నంజ	3.83	2.72	[illegible]	10	13	15	Vemulavada Village Boundary	
3	11	నంజ	4.36	0.13	[illegible]	9	12	16	10	
4	14	నంజ	3.57	1.25	[illegible]	12	162	15	13	
5	15	నంజ	2	1.23	[illegible]	16	161	17	14	
6	174	నంజ	5.03	1.18	[illegible]	162	176	160	173	
7	160	నంజ	5.28	3.69	[illegible]	161	175	157	174	
8	175	నంజ	5.15	0.01	[illegible]	160	178	159	173	
9	157	నంజ	7.12	2.09	[illegible]	161	159	156	160	
10	159	నంజ	3.45	2.11	[illegible]	222	160	213	158	
11	158	నంజ	1.41	0.71	[illegible]	156	159	153	157	
12	212	నంజ	5.58	0.01	[illegible]	159	211	213	176	
13	213	నంజ	3.08	0.12	[illegible]	159	210	214	212	
14	214	నంజ	4.59	0.66	[illegible]	159	210	215	213	
15	152	నంజ	2.71	0.07	[illegible]	153	222	150	159	
16	222	నంజ	3.76	1.23	[illegible]	150	214	221	151	
17	215	నంజ	4.03	0.67	[illegible]	222	210	216	214	
18	216	నంజ	2.64	0.44	[illegible]	222	210	217	215	
19	217	నంజ	4.23	0.42	[illegible] .19.08.2022 [illegible]	222	210	218	216	
20	218	నంజ	4.03	1.66	[illegible]	222	219	220	217	
21	220	నంజ	4.15	2.05	[illegible]	222	219	221	218	
22	224	నంజ	5.45	2.98	[illegible]	223	226	225	221	
23	225	నంజ	4.36	1.35	[illegible]	223	226	233	224	
24	226	నంజ	7.50	0.49	[illegible]	230	224	232	227	
25	232	నంజ	4.64	2.16	[illegible]	234	230	231	226	
26	233	నంజ	4.91	0.73	[illegible]	234	225	232	149	
27	231	నంజ	5.30	2.01	[illegible]	234	230	235	232	
28	235	నంజ	4.36	0.66	[illegible]	133	230	236	231	
29	236	నంజ	5.00	1.80	[illegible]	238	133	237	235	
30	237	నంజ	5.24	1.30	[illegible]	133	238	239	236	
31	239	నంజ	4.47	0.65	[illegible]	133	238	240	237	
32	240	నంజ	4.08	0.19	[illegible]	133	238	241	239	
33	241	నంజ	5.31	0.02	[illegible]	132	249	242	240	
Total			157.23	38.33						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

వరద గుప్పిట్లో అనంతపురం


అనంతపురంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ముంపు ప్రజలు


అనంతపురం రజక నగర్ కాలనీ వాసులను బోటులో సురక్షిత ప్రాంతానికి తీసుకొస్తున్న దృశ్యం

సాక్షి ప్రతినిధి, అనంతపురం/కర్నూలు (అగ్రికల్చర్): భారీ వర్షాలతో అనంతపురం జిల్లా కకావికలమైంది. బుధవారం రాత్రి నుంచి గురువారం వరకు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. కనీవినీ ఎరుగని రీతిలో అనంతపురంలో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాయదుర్గంలో 14.6, బుక్కరాయసముద్రంలో 12, పెద్దపప్పూరులో 11.6, గుత్తిలో 9.8, పుట్లూరులో 8.5, యాడికిలో 8.3 సెంటీమీటర్ల చొప్పున వర్షం కురిసింది. ప్రధానంగా అనంతపురం మండలం కక్కలపల్లి, కాటిగాని కాలువ, కట్టకిందపల్లి, ఆలమూరు, కామారుపల్లి, సజ్జల కాలువ, కురుగుంట, కొడిమి, రాచానపల్లి, ఎ.నారాయణపురం తదితర ప్రాంతాలతో పాటు రుద్రంపేట, చంద్రబాబు కొట్టాల, విమలా ఫారుఖ్‌నగర్, సుందరయ్య కాలనీ, వికలాంగుల కాలనీ, జాకీర్ కొట్టాల, నగరంలోని ఆజాద్‌నగర్, విశ్వశాంతి నగర్, హనుమాన్ కాలనీ, శాంతినగర్, ప్రశాంతి నగర్, రంగస్వామి నగర్, రజక నగర్, ఆదర్శ నగర్, యువజన కాలనీ, నాలుగు, ఐదు, ఆరో రోడ్డు, సోమనాథ నగర్, సుఖదేవ నగర్, శ్రీశ్రీనగర్, గౌరవ్ గార్డెన్, తడకలేరు తదితర ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వంక పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలను ఇళ్ల నుంచి ఖాళీ చేయించి పునరావాస ప్రాంతాలకు తరలించారు. వరద ఉధృతి కారణంగా చాలా ప్రాంతాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. బుక్కరాయసముద్రం వద్ద వాగులో సిమెంట్ కంటైనర్ బోల్తాపడింది.

ఉమ్మడి కర్నూలులో భారీ వర్షాలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం ఉదయం వరకు సగటున 85.1 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఉమ్మడి జిల్లాలో దశాబ్దా కాలంలో ఇంత భారీ వర్షాలు కురవడం ఇదే మొదటిసారి. దేవనకొండలో రికార్డు స్థాయిలో 160.2 మి.మీ. వర్షం కురిసింది. నందవరంలో 112.6, బనగానపల్లెలో 107.4, పగిడ్యాలలో 98.2, పెద్దకడబూరులో 97.2, గోనెగండ్లలో 96.2, వెల్దుర్తిలో 96.2 మి.మీ. చొప్పున వర్షపాతం నమోదైంది. హంద్రీ నది, వేదావతి నదితోపాటు వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భారీ వర్షాలతో వెల్దుర్తి మండలంలో నాలుగు మట్టి మిద్దెలు కూలిపోయాయి. హాలహర్వి మండలం గూళ్యం సమీపంలో వేదావతి నది పొంగిపొర్లడంతో ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య రాకపోకలు స్తంభించిపోయాయి. గాజులదిన్నె ప్రాజెక్టుకు వరదనీరు పోటెత్తింది. దీంతో నాలుగు గేట్లు ఎత్తి 32 వేల క్యూసెక్కుల నీటిని హంద్రీ నదిలో విడుదల చేస్తున్నారు. కర్నూలు నగరంలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో దాదాపు 15 వేల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి.

సీఎం చొరవతో సహాయక చర్యలు వేగవంతం

అనంతపురంలో జిల్లాలోని వరద పరిస్థితిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్షించడంతో సహాయక చర్యలు మరింత వేగం పుంజుకున్నాయి. అన్ని శాఖల సమన్వయంతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధిత ప్రజలకు అన్న పానీయాలు, నిత్యావసర వస్తువులు, మందులు అందజేస్తున్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మేయర్ వసీం, కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ ఫక్కీరప్ప తదితరులు లోతట్టు ప్రాంతాల్లో బాధితులను పరామర్శించి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షించారు. వరద బాధితులకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని మంత్రి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీ నియామక ప్రక్రియపై స్టే

హైకోర్టు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు

సాక్షి, అమరావతి: మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్‌హెచ్‌పీ) నియామక ప్రక్రియకు హైకోర్టు బ్రేక్ వేసింది. నియామక ప్రక్రియలో ఆయుర్వేద వైద్యులకు స్థానం కల్పించకపోవడంపై అభ్యంతరం తెలిపిన హైకోర్టు స్టే విధించింది. ఈ మొత్తం వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజుల ధర్మాసనం గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ వైఎస్సార్ గ్రామీణ ఆరోగ్య క్లినిక్స్–ఆరోగ్య వెల్‌నెస్ కేంద్రాల్లో 1,681 మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్ నియామకం కోసం ఆగస్టులో ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ కొందరు వైద్యులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన సింగిల్ జడ్జి ఎంఎల్‌హెచ్‌పీ నియామక ప్రక్రియను కొనసాగించుకునేందుకు ప్రభుత్వానికి అనుమతినిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. వీటిని సవాల్ చేస్తూ వైద్యులు ధర్మాసనం ముందు అప్పీల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఎంఎల్‌హెచ్‌పీ నియామక ప్రక్రియపై స్టే విధించింది.

ఆ జీవోలను ఉపసంహరించుకున్నాం

ప్రజాప్రతినిధులపై కేసుల ఉపసంహరణకు సంబంధించి హైకోర్టుకు నివేదించిన హోంశాఖ

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీకి చెందిన కొందరు ప్రజాప్రతినిధులపై కేసులను ఉపసంహరిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలపై సుమోటోగా తాను తీసుకున్న రిట్ పిటిషన్‌ను, అలాగే ఇదే అంశంపై మరొకరు దాఖలు చేసిన వ్యాజ్యాన్ని హైకోర్టు గురువారం పరిష్కరించింది. వైఎస్సార్‌సీపీకి చెందిన ప్రజాప్రతినిధులపై కేసులను ఉపసంహరిస్తూ గతంలో జారీ చేసిన 9 జీవోలను ప్రభుత్వం ఉపసంహరించుకున్న నేపథ్యంలో ఆ వ్యాజ్యాలపై తదుపరి విచారణ అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అందువల్ల రెండు వ్యాజ్యాలను పరిష్కరిస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజుల ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. మంత్రి విడదల రజని, ఎమ్మెల్యేలు.. మల్లాది విష్ణు, సామినేని ఉదయభాను, గంగుల బ్రిజేంద్రారెడ్డి, జక్కంపూడి రాజా, మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, ఎంపీ మిథున్‌రెడ్డి, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, నేతలు విరూపాక్షి జయచంద్రారెడ్డి, చెరుకూరి ద్వారకానాథ్‌రెడ్డిలపై కేసులను ఉపసంహరిస్తూ ప్రభుత్వం 2020, 2021ల్లో వేర్వేరుగా జీవోలు జారీ చేసింది. ఈ వ్యాజ్యాలపై ఇప్పటికే పలుమార్లు విచారణ జరిపిన సీజే ధర్మాసనం గురువారం వాటిని మరోసారి విచారించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది (హోం) వేలూరి మహేశ్వరరెడ్డి స్పందిస్తూ.. నేతలపై కేసులను ఎత్తేస్తూ జారీ చేసిన జీవోలను ఉపసంహరిస్తూ తాజాగా జీవో జారీ చేశామన్నారు. పరిశీలన నిమిత్తం ఆ జీవోను ధర్మాసనం ముందుంచారు. దాన్ని పరిశీలించిన ధర్మాసనం ఈ వ్యాజ్యాల్లో తదుపరి విచారణ అవసరం లేదంది.

తెలుగును అన్ని రకాలుగా ప్రోత్సహించాలి

- ఇందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో చెప్పండి
- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: తెలుగు భాషను అన్ని రకాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని హైకోర్టు స్పష్టం చేసింది. ఇందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 3కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజుల ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. అధికార భాషా చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేసేందుకు చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఆశ్రమ్ మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ గతేడాది హైకోర్టులో పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై సీజే ధర్మాసనం తాజాగా మరోసారి విచారణ జరిపింది.

పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్‌గా విజయసాయిరెడ్డి బాధ్యతల స్వీకారం



సాక్షి, న్యూఢిల్లీ : వైఎస్సార్ సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి గురువారం ఢిల్లీలో రహదారులు, నౌకాయానం, పౌర విమానయానం, పర్యాటక, సాంస్కృతిక శాఖల పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయా రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి తగిన పరిష్కార మార్గాలు కేంద్రానికి సూచించి అమలయ్యేలా కృషి చేస్తానని విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారు. తనపై నమ్మకం ఉంచి ప్రోత్సహిస్తూ ఈ పదవి రావడానికి కారణమైన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో వాణిజ్య శాఖ స్థాయీ సంఘం చైర్మన్‌గా విజయసాయిరెడ్డి కేంద్రానికి పలు విలువైన సూచనలు చేసిన విషయం తెలిసిందే.

చంద్రబాబు, రాముకి ఉత్తరాంధ్ర ఫీవర్

- ఉత్తరాంధ్రలో టీడీపీకి పుట్టగతులుండవనే భయం
- విశాఖలో భూముల క్రయవిక్రయాలను వైఎస్సార్‌సీపీ నేతలకు అంటగట్టే యత్నాలు
- వైఎస్సార్‌సీపీ నేత విజయసాయిరెడ్డి

సాక్షి, అమరావతి : ప్రతిపక్ష నేత చంద్రబాబు, తెలుగుదేశం పార్టీకి కుల రాజగురువు రాము(రామోజీ)కు ఈ వర్షా కాలంలో ఎన్నికల జ్వరం, ఉత్తరాంధ్ర ఫీవర్‌లు పట్టుకుని పీడిస్తున్నాయని, అందుకే వారు ఏం చేస్తున్నారో వారికే అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని వైఎస్సార్‌సీపీ నేత, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాక విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ మేరకు తాడేపల్లిలో గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. విశాఖని ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహక రాజధానిని చేస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పాలకపక్ష నేతలు పదే పదే చేస్తున్న ప్రకటనలు టీడీపీని, చంద్రబాబును బెంబేలెత్తిస్తున్నాయని, అదే జరిగితే తమ పార్టీకి ఉత్తరాంధ్రలో పుట్టగతులుండవనే భయం చంద్రబాబుకు పట్టుకుందని పేర్కొన్నారు. అందుకే విశాఖనగరంలో సాధారణ భూ క్రయవిక్రయాలను కుంభకోణాలంటూ టీడీపీ అనుకూల మీడియా అయిన రాము కుల పత్రికలో అబద్ధాలతో కట్టుకథలను ప్రచారంలో పెడుతున్నారని తెలిపారు. తమ నగరం కార్యనిర్వాహక రాజధాని అవుతుందనే ఆనందంలో ఉన్న ఉత్తరాంధ్ర ప్రజానీకాన్ని భయభ్రాంతులను చేసేందుకు వారిద్దరూ సిద్ధమయ్యారని పేర్కొన్నారు. అందుకే ఈ మధ్య విశాఖలో భూముల కొనుగోళ్లు భారీగా జరిగాయంటూ.. ఈ క్రయ విక్రయాలను నేరుగా వైఎస్సార్ సీపీ నేతలకు అంటగట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎప్పటికప్పుడు వైఎస్సార్‌సీపీ నేతలు వివరణలు ఇస్తుండటంతో ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయని, అయినా టీడీపీ, ఎల్లో మీడియాలు మాత్రం అబద్ధాల ప్రచారాన్ని ఆపడం లేదని విమర్శించారు. విశాఖనగరంలో మూడు రోజులు మకాం వేస్తానని అంటున్న చంద్రబాబు.. ఎన్ని లావాదేవీలకు తెర లేపుతారో చూడాల్సి ఉందని వివరించారు.

విడిపోయేందుకు అడ్డుగా ఉన్నాడని బిడ్డ బేరం

బిడ్డను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ద్వారకాతిరుమల: వాళ్లిద్దరూ ఇష్టపడి పెళ్లి చేసుకున్నారు. పదిహేను నెలల్లోనే వారి మధ్య మనస్పర్థలు తలెత్తడంతో విడిపోవాలనుకున్నారు.ఇందుకు అడ్డుగా ఉన్న తమ నాలుగు నెలల వయసు గల మగబిడ్డను అమ్మేసి, వచ్చిన సొమ్మును పంచుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో బిడ్డ తల్లిదండ్రులు, తాత పోలీసులకు చిక్కారు. ఈ ఘటన ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలోని శ్రీవేంకటేశ్వరస్వామివారి కొండపై గురువారం జరిగింది. కాకినాడకు చెందిన కేశినేని వసంత (20)కు తల్లిదండ్రులు లేరు. ఆమె రాజమండ్రిలో బైక్ షోరూంలో పనిచేస్తోంది. ఆమెకు రాజమండ్రిలోనే ఒక ల్యాబ్‌లో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న పి.రారాజు(25)తో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారడంతో వివాహం చేసుకున్నారు. ఇటీవల భార్యాభర్తలిద్దరూ తరచూ గొడవలు పడుతున్నారు. దీంతో వీరిద్దరూ విడిపోవాలని నిర్ణయించుకున్నారు. తమకు అడ్డుగా ఉన్న బిడ్డను అమ్మేసి, వచ్చిన డబ్బును పంచుకోవాలని భావించారు.ఈ మేరకు కుమారుడిని తీసుకుని రారాజు, వసంత, రారాజు తండ్రి ప్రసాద్ 25 రోజుల కిందట ద్వారకా తిరుమలకు చేరుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోనే ఉంటూ ఒక వ్యక్తి ద్వారా భీమవరానికి చెందిన వృద్ధుడికి బాబును అమ్మకానికి పెట్టారు. ఈ క్రమంలో పిల్లాడి కోసం కొండపైకి చేరుకున్న వృద్ధుడిని రూ.10 లక్షలు ఇవ్వాలని ప్రసాద్ డిమాండ్ చేశాడు. తాను డబ్బులు ఇవ్వబోనని, బాబును జాగ్రత్తగా పెంచుతానని ఆ వృద్ధుడు చెప్పుకొచ్చాడు. దీంతో రారాజు, అతని తండ్రికి మధ్య గొడవ జరిగింది. దీంతో బాలుడి కోసం వచ్చిన వృద్ధుడు నెమ్మదిగా అక్కడి నుంచి జారుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని బిడ్డతోపాటు రారాజు, వసంత, ప్రసాద్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

రేఖా నెం.1512/2022/G1/,Dt.01.10.2022 — కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీకాకుళం

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible] ... 327/2022/ఉ1/ తేది:26.02.2022 ద్వారా అధికారము ఇవ్వబడినది. ... సెక్షన్ 11(4) ... సెక్షన్ 15 ... 60 (అరువది) దినములలోగా ... [illegible]

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: సంతబొమ్మాళి | గ్రామం: కాశీపురం

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	పూర్తి విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	83	[illegible]	4.23	0.34	[illegible]	81	86	82	85	-
2	91	[illegible]	4.44	0.98	[illegible]	90	[illegible]	92	89	-
3	92	[illegible]	4.97	0.36	[illegible]	94	[illegible]	93	91	-
4	94	[illegible]	6.65	1.53	[illegible]	90	93	95	91	-
5	95	[illegible]	34.18	0.85	[illegible]	96	[illegible]	99	94	-
6	96	[illegible]	4.75	0.74	[illegible]	97	95	99	90	-
7	97	[illegible]	49.74	1.24	[illegible]	98	90	96	87	-
8	98	[illegible]	7.26	0.06	[illegible]	82	99	102	87	-
9	99	[illegible]	78.87	1.13	[illegible]	98	[illegible]	100	95	-
10	100	[illegible]	54.99	0.76	[illegible]	101	[illegible]	110	99	-
11	110	[illegible]	7.05	0.01	[illegible]	101	156	109	69	-
12	62	[illegible]	2.56	0.01	[illegible]	58	89	63	61	-
13	63	[illegible]	3.33	0.11	[illegible]	57	88	64	62	-
14	64	[illegible]	4.25	0.01	[illegible]	65	88	67	63	-
15	68	[illegible]	5.17	0.02	[illegible]	69	84	75	67	-
16	75	[illegible]	3.7	0.05	[illegible]	71	76	88	68	-
17	86	[illegible]	4.35	0.98	[illegible]	85	98	83	87	-
Total			280.49	9.18						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

రేఖా నెం.1489/2022/G1,Dt. 01.10.2022 — కలెక్టర్ వారి కార్యాలయం, [illegible]

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible] ... 327/2022/ఉ1/ తేది:26.02.2022 ద్వారా అధికారము ఇవ్వబడినది. ... సెక్షన్ 11(4) ... సెక్షన్ 15 ... 60 (అరువది) దినములలోగా ... [illegible]

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: సంతబొమ్మాళి | గ్రామం: [illegible]

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	పూర్తి విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	సరిహద్దులు (Sy.Nos): ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	341	[illegible]	4.9	0.48	[illegible]	[illegible]	342	340	కూర్మనాథపురం	-
2	340	[illegible]	4.54	2.36	[illegible]	[illegible]	343	339	341	-
3	339	[illegible]	5.06	2.49	[illegible]	[illegible]	343	338	340	-
4	338	[illegible]	3.38	2.34	[illegible]	[illegible]	344	337	339	-
5	337	[illegible]	9.81	4.00	[illegible]	[illegible]	347	325	338	-
6	344	[illegible]	3.35	0.26	[illegible]	337	347	345	343	-
7	345	[illegible]	2.21	0.23	[illegible]	337	347	346	344	-
8	346	[illegible]	5.58	2.27	[illegible]	337	347	337	345	-
9	347	[illegible]	9.9	0.01	[illegible]	3,44,345	332	336	Kurma nadha puram, 348	-
10	336	[illegible]	5.61	3.50	[illegible]	337	333	335	347	-
11	335	[illegible]	4.49	3.01	[illegible]	327	333	334	336	-
12	334	[illegible]	4.79	1.04	[illegible]	328	330	329	335	-
13	330	[illegible]	4.85	2.17	[illegible]	334	331	367	333	-
14	333	[illegible]	5.8	1.56	[illegible]	335	331	330	332	-
15	331	[illegible]	3.8	1.32	[illegible]	333	364	367	349	-
16	364	పల్లము	3.22	1.53	[illegible]	331	365	366	363	-
17	366	పల్లము	4.24	0.73	[illegible]	368	380	369	364	-
18	365	పల్లము	3.09	1.23	[illegible]	364	380	366	363	-
19	358	[illegible]	7.19	3.10	[illegible]	353	salt pan	359	357	-
Total			95.81	33.63						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

రేఖా నెం. 1515/2022/G1/Dt.01.10.2022. — కలెక్టర్ వారి కార్యాలయం,శ్రీకాకుళం.

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible] ... జిల్లా కలెక్టర్ వారిచే రేఖా నెం: 327/2022/ఉ1/ తేది:26.02.2022 ద్వారా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి సబ్ కలెక్టర్/భూసేకరణ అధికారి, టెక్కలి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయవిక్రయములు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏదైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధిత వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా రెవెన్యూ డివిజనల్ అధికారి /భూసేకరణ అధికారి,టెక్కలి వారి ఎదుట అభ్యర్థనలు దాఖలా చేసుకొనవచ్చును. (ఇందు తో భూసేకరణ కు ప్రతిపాదించబడిన భూముల వివరములు జతపరచడమైనది).

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: సంతబొమ్మాళి | గ్రామం: పోతునాయుడుపేట

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	పూర్తి విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	346	మెట్టు	158.25	11.08	[illegible] W/o [illegible]...., etc	[illegible]	343	532	345	-
2	134	మెట్టు	7.14	4.03	[illegible] S/o [illegible] ...etc	135	133	130	137	-
3	143	మెట్టు	7.61	3.31	[illegible] W/o [illegible]....etc	141	144	142	156	-
4	144	మెట్టు	5.62	0.03	[illegible] S/o [illegible]....etc	143	153	145	156	-
5	141	మెట్టు	35.28	0.08	[illegible] W/o [illegible]	[illegible]	142	140	156	-
6	142	మెట్టు	5.15	3.78	[illegible] W/o [illegible]....etc	141	145	139	143	-
7	138	మెట్టు	5.08	3.12	[illegible] S/o [illegible].... etc	136	147	137	139	-
8	139	మెట్టు	4.20	2.63	[illegible] S/o [illegible]....etc	140	146	138	142	-
9	130	మెట్టు	5.66	1.77	[illegible] S/o [illegible]....etc	129	131	345	134	-
10	345	మెట్టు	8.58	2.31	[illegible] S/o [illegible] ....etc	129	344	346	130	-
11	137	మెట్టు	4.47	2.64	[illegible] W/o [illegible]....etc	136	148	134	138	-
12	131	మెట్టు	8.33	0.25	[illegible] ....etc	134	132	133	135	-
13	344	మెట్టు	7.89	0.30	[illegible]	345	340	343	131	-
Total			259.06	35.33						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

రేఖా నెం.1517/2022/G1/Dt. 01.10.2022 — కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీకాకుళం

(2013 వ సంవత్సరం 30 వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునః స్థాపనలో న్యాయ పరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్ర ప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

[illegible] ... 327/2022/ఉ1/ తేది:26.02.2022 ... సెక్షన్ 11(4) ... సెక్షన్ 15 ... 60 (అరువది) దినములలోగా ... [illegible]

షెడ్యూలు

జిల్లా : శ్రీకాకుళం | మండలం: సంతబొమ్మాళి | గ్రామం: [illegible]

వరుస సంఖ్య	సర్వే నెం. సబ్-డివిజన్	వర్గీకరణ	పూర్తి విస్తీర్ణం ఎకరాలలో	భూసేకరణ విస్తీర్ణం ఎకరాలలో	అనుభవదారు పేరు / తండ్రి పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు / కట్టడములు
1	2	3	4	5	6	7	8	9	10	11
1	533	పల్లము	4.81	1.21	[illegible] ...., etc.	పోతు నాయుడు పేట	534	532	పోతు నాయుడు పేట	-
2	532	పల్లము	4.95	2.35	[illegible] ..., etc.	కూర్మ నాథపురం	535	531	533	-
3	531	పల్లము	7.16	0.89	[illegible] .... etc.	కూర్మ నాథపురం	537	530	532	-
4	530	పల్లము	7.56	0.83	[illegible] ...., etc	కూర్మ నాథపురం	529	526	531	-
5	526	పల్లము	3.22	0.30	[illegible] ...., etc.	కూర్మ నాథపురం	527	525	530	-
6	525	పల్లము	4.66	0.35	[illegible] ...., etc.	కూర్మ నాథపురం	524	కూర్మ నాథపురం	526	-
Total			32.36	5.95						

సం/- శ్రీకేశ్ లాఠకర్
జిల్లా కలెక్టర్,
శ్రీకాకుళం

చేపల పులుసు.. చేపల వేపుడు తినీతినీ బోర్ కొట్టేసిందా. ఇకపై చేపల అప్పడాలు.. వడియాల వేయించుకోండి. కావాలంటే.. జంతికల రూపంలోనూ తినేయండి అంటున్నారు రంపచోడవరం కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు. వీటి తయారీలో గిరిజన మహిళలకు శిక్షణ కూడా ఇస్తున్నారు. తద్వారా గిరిజనుల ఉపాధి కోసం కొత్త బాటలు వేస్తున్నారు.

రంపచోడవరం

మత్స్యమాయె అప్పడం..

మీనంతో వడియం

▲ జంతికలు.. కట్‌లెట్లు సైతం చేపలతోనే.. ▲ రంపచోడవరం కేవీకే కృషి

▲ గిరిజన మహిళలకు ప్రత్యేక శిక్షణ ▲ త్వరలో స్టాల్స్ ఏర్పాటు దిశగా చర్యలు



చేపలు, రొయ్యలతో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు.

పప్పుచారు, సాంబారు అన్నంతో అప్పడాలు.. వడియాలు నంచుకుతింటే ఆ రుచే వేరు. వాటిలోనే చేప మాంసాన్ని కూడా కలిపి తయారు చేసుకుంటే ఆ టేస్ట్ మరింత అదరగొట్టేస్తుంది. ఇవి రుచికరంగా ఉండటమే కాకుండా మంచి పోషక విలువలు కూడా కలిగి ఉంటాయి. ఏజెన్సీలో చేపల పెంపకంతో పాటు వాటితో కొత్త ఉత్పత్తుల్ని తయారు చేయడం ద్వారా గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) కృషి చేస్తోంది. చేపలతో అప్పడాలు, వడియాలు, జంతికలు, కట్‌లెట్స్ తయారీలో మహిళలకు శిక్షణ ఇస్తోంది.

మొదటి విడత శిక్షణ పూర్తి

చేపలతో విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీపై దృష్టి పెట్టిన కేవీకే మత్స్య శాస్త్రవేత్త వీరాంజనేయులు మొదటి విడతగా మూడు రోజుల పాటు మహిళలకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పొందిన మహిళలు స్టాల్స్ ఏర్పాటు చేసుకునేందుకు ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆర్థిక సహాయానికి హామీ ఇచ్చారు. ఏజెన్సీ ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు చేప ఉత్పత్తులను మార్కెట్ చేయడం ద్వారా గిరిజనులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది గిరిజన రైతులకు చేపల పెంపకంపై అవగాహన కల్పించారు. స్థానిక చెరువుల్లో పెంచేలా వారికి 80 వేల చేప పిల్లలను సైతం పంపిణీ చేశారు. డివిజన్‌లోని దేవారం, రాజుపాలెం, బందపల్లి, అముదాలబంద, మద్దిరాతిగూడెం, చిన్న గెద్దాడ గ్రామాల్లో బొచ్చు, శీలావతి, మోసు, గడ్డి చేప, కొర్రమీను పిల్లలను గిరిజన రైతులకు అందజేశారు. పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రంలోనూ చేప పిల్లల పెంపకం చేపట్టారు. ఒకవైపు చేప పిల్లల పెంపకాన్ని ప్రోత్సహిస్తూనే.. గిరిజన మహిళలకు చేపల ఆధారిత ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నారు.

జంతికలు చేసేదిలా..

ఉడికించిన చేప మాంసానికి బియ్యపు పిండి, శనగపిండి మిశ్రమాన్ని కలిపి తక్కువ మంటపై వేడి చేయాలి. దీనికి మిగతా పదార్థాలు కలిపి బాగా పిసికి జంతికలు తయారీకి అనువుగా ఉండేలా చేసుకోవాలి. నూనె పోసి జంతికల చట్రంతో కలిపిన మిశ్రమాన్ని ఒత్తుకుని జంతికలు తయారు చేసుకోవాలి. ఇలా తయారు చేసిన వాటిని డబ్బాలలో నిల్వ చేసుకుంటే రెండు వారాల వరకూ కరకరలాడుతూ ఉంటాయి. వీటి తయారీకి బియ్యం పిండి, శనగపిండి మిశ్రమం 250 గ్రాములు, ఉడికించిన చేప మాంసం 250 గ్రాములు, మినపప్పుపొడి 10 గ్రాములు, ఉప్పు 5 గ్రాములు, జీలకర్ర పొడి 10 గ్రాములు, సోడా ఉప్పు 1 గ్రాము తీసుకోవాలి.

స్టాల్స్ ఏర్పాటుకు చర్యలు

ఏజెన్సీలో చేపలు పెంపకానికి అవకాశాలున్నా పెద్దగా ఆసక్తి చూపడం లేదు. కేవీకే ద్వారా చేపల పెంపకాన్ని ప్రోత్సాహిస్తున్నాం. అలాగే చేపలను విలువ ఆధారిత పదార్థాలుగా తయారు చేయడంపై మహిళలకు శిక్షణ ఇస్తున్నాం. ఇప్పటివరకు 30 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చాం. త్వరలో మరో బ్యాచ్‌కు శిక్షణ ఇస్తాం. అనంతరం స్టాల్స్ ఏర్పాటుకు చర్యలు చేపడతాం.

–వీరాంజనేయులు, మత్స్య శాస్త్రవేత్త, కేవీకే

మంచిగా నేర్పారు

మూడు రోజుల శిక్షణలో చేపలు, రొయ్యలతో విలువ ఆధారిత పదార్థాలు తయారీపై శిక్షణ ఇచ్చారు. మంచిగా నేర్పించారు. శిక్షణ ఎంతో ఉపయోగపడింది. స్టాల్స్ ఏర్పాటుకు సాయం చేసేందుకు బ్యాంకులు ఉన్నతాధికారులు హామీ ఇచ్చారు.

–కారుకోడి పూజ, రంపచోడవరం

అప్పడాల తయారీ ఇలా..



వేయించిన మినపప్పుతో చేసిన పొడి 100 గ్రాములు, చేప మాంసం 80 గ్రాములు (ముల్లు తీసినది), ఉప్పు 6 గ్రాములు, అల్లం 0.5 గ్రాములు, వెల్లుల్లి 0.5 గ్రాములు, జీలకర్ర 0.5 గ్రాములు తీసుకోవాలి. చేపలను శుభ్రంగా కడగాలి. పొలుసులు, వాజాలు, మొప్పలు, తల, పేగులు తొలగించి మరోసారి శుభ్రంగా కడిగాలి. అనంతరం 10 నుంచి 15 నిమిషాలపాటు ఉడకబెట్టి చల్లార్చిన తరువాత దానిని నుంచి మాంసాన్ని వేరు చేసి మెత్తని పేస్టుగా చేసుకోవాలి. ఇప్పుడు పేస్టుకి మినప పొడిని, మిగిలిన పదార్థాలను బాగా కలిపి చపాతీ ముద్దలాగా చేసుకోవాలి. ముద్దను చిన్న నిమ్మకాయ సైజు ఉండలుగా చేసుకుని పలుచటి చపాతీల మాదిరి వత్తుకోవాలి. తరువాత వీటిని ఎండబెట్టాలి. వాటిలో తేమ పది శాతానికి తగ్గిన తరువాత చొరబడని డబ్బాలు లేదా పాలిథిన్ సంచులలో నిల్వ చేసుకోవాలి. ఇలా తయారు చేసిన అప్పడాలు ఆరు నెలల పాటు నాణ్యంగా ఉంటాయి. వడియాలు కూడా ఇదే రీతిలో తయారు చేసుకోవాలి. అవసరమైన సమయంలో నూనెలో వేయించుకుని రుచికరమైన చేప అప్పడాలను తినొచ్చు.

క్యాన్సర్‌కు రాష్ట్రంలోనే అత్యాధునిక వైద్యం

ప్రభుత్వ బోధనాస్పత్రులలో అత్యాధునిక పరికరాల ఏర్పాటుకు చర్యలు

- త్వరలో అందుబాటులోకి లినాక్, బ్రాకీథెరపీ సహా ఇతర పరికరాలు
- ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- వైజాగ్, కర్నూల్ బోధనాసుపత్రుల్లో రూ. 71 కోట్లతో ఏర్పాటు
- అనంతపురం, కాకినాడ, చినకాకాని ఆస్పత్రులకు రూ.61 కోట్లు
- శ్రీకాకుళం, నెల్లూరు, ఒంగోలు జీజీహెచ్‌లలోనూ వీటి ఏర్పాటుకు నిర్ణయం
- లినాక్‌తో క్యాన్సర్ చికిత్సలో కచ్చితత్వం, ఎక్కువ డోసు
- శరీరంలోని ఇతర భాగాలపై ప్రభావం పడదు



పరికరాల కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది.

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో క్యాన్సర్ రోగులకు ప్రభుత్వ రంగంలోనే అధునాతన వైద్యాన్ని అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే పలు చర్యలు చేపట్టారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి చెందిన క్యాన్సర్ రోగులు వ్యయ ప్రయాసలకోర్చి ప్రైవేటు ఆస్పత్రులకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా, ఇక్కడి ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే అత్యాధునిక చికిత్స పొందేలా వైద్య సౌకర్యాల కల్పనకు శ్రీకారం చుట్టారు. బాధితులకు అత్యాధునిక వైద్యాన్ని అందించడంతో పాటు వ్యాధి నియంత్రణ, నివారణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రభుత్వ బోధనాస్పత్రుల్లోని క్యాన్సర్ విభాగాలకు అత్యాధునిక పరికరాలను సమకూర్చడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆమోదం తెలిపారు. విశాఖపట్నం, కర్నూలు బోధనాస్పత్రుల్లో అత్యాధునిక హైఎండ్ లీనియర్ యాక్సిలరేటర్ (లైనాక్), బ్రాకీథెరపీ, సీటీ సిమ్యులేటర్, ఇతర పరికరాలను సమకూరుస్తున్నారు. విశాఖ కేజీహెచ్, కర్నూలు జీజీహెచ్‌లో రూ. 71 కోట్లతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాల ఆధ్వర్యంలోని చినకాకాని క్యాన్సర్ ఆస్పత్రి, అనంతపురం, కాకినాడ జీజీహెచ్‌లకు లినాక్, సీటీ సిమ్యులేటర్, బ్రాకీథెరపీ, మామోగ్రామ్ పరికరాలు, గుంటూరు జీజీహెచ్‌కు మామోగ్రామ్, ఇతర పరికరాలను ప్రభుత్వం సమకూరుస్తోంది. ఇందుకు రూ.61.93 కోట్లు ఖర్చు చేస్తోంది. శ్రీకాకుళం, నెల్లూరు, ఒంగోలు జీజీహెచ్‌లలోనూ లినాక్, ఇతర పరికరాల ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ ఆస్పత్రుల్లో వీటి ఏర్పాటుకు అవసరమైన బంకర్‌లు, ఇతర సదుపాయాల కల్పనకు రూ..12.15 కోట్లు ఖర్చు చేస్తోంది. ఏపీ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) ఆధ్వర్యంలో ఈ పరికరాల కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోంది.

చికిత్సలో కచ్చితత్వం

క్యాన్సర్ బాధితులకు రేడియేషన్ థెరపీ అందించడానికి ఆధునిక టెక్నాలజీతో కూడిన లినాక్ కీలకమైనది. క్యాన్సర్ చికిత్సలో ప్రఖ్యాతి చెందిన టాటా మెమోరియల్, ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో దీనిని వినియోగిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వం బోధనాసుపత్రుల్లో గుంటూరు జీజీహెచ్‌లో మాత్రమే లినాక్ ఉంది. మిగిలిన చోట్ల క్యాన్సర్‌కు కోబాల్ట్ థెరపీ యూనిట్లు మాత్రమే ఉన్నాయి. కోబాల్ట్ థెరపీలో క్యాన్సర్ కణితి ఉన్న ప్రాంతంతో పాటు శరీరంలోని ఇతర భాగాలు కూడా రేడియేషన్‌కు ప్రభావితమవుతాయి. లినాక్ ద్వారా రేడియేషన్ చికిత్సలో కచ్చితత్వం ఉంటుంది. కణితి ఉన్న ప్రదేశంలో మాత్రమే రేడియేషన్ ప్రభావం ఉంటుంది. దీంతో పాటు కణితిపై ఎక్కువ డోసు ఇవ్వడానికి ఆస్కారం ఉంటుంది. శరీరంలోని ఇతర భాగాలపై దీని ప్రభావం ఉండదు.

ఆరోగ్యశ్రీ నిధులూ ప్రభుత్వ ఆస్పత్రులకే వచ్చేలా

గత టీడీపీ సర్కారు ప్రభుత్వ ఆస్పత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీంతో క్యాన్సర్ రోగులు ప్రైవేటు ఆస్పత్రులపైనే ఆధారపడుతున్నారు. 2021–22 లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద క్యాన్సర్ చికిత్సకు ప్రభుత్వం రూ.398 కోట్లు ఖర్చు చేయగా, ఇందులో 87 శాతం నిధులు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లడమే ఇందుకు నిదర్శనం. ఈ పరిస్థితులకు చెక్‌పెడుతూ క్యాన్సర్ చికిత్స సదుపాయాలను మెరుగు పరిచి ఆరోగ్యశ్రీ నిధులు మెజారిటీ శాతం ప్రభుత్వ ఆస్పత్రులకే వచ్చేలా చర్యలు చేపడుతున్నారు.

కొనుగోలుకు నిపుణుల కమిటీ ఏర్పాటు

కర్నూలు, విశాఖ ఆస్పత్రుల్లో ఏర్పాటు చేసే అత్యాధునిక క్యాన్సర్ చికిత్స పరికరాల కొనుగోలుకు నిపుణుల కమిటీని ఏర్పాటు చేశాం. టాటా మెమోరియల్ సెంటర్ సహకారం తీసుకుంటున్నాం. నిపుణుల కమిటీ ఇటీవల విశాఖలోని టాటా మెమోరియల్ ఆస్పత్రిని సందర్శించి పరికరాల స్పెసిఫికేషన్‌లు పరిశీలించి వచ్చింది.

–ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళీధర్ రెడ్డి

రవాణా మౌలికవసతుల కల్పనలో ఏపీ భేష్

- లీడ్స్–2022 ర్యాంకుల్లో తీరప్రాంత రాష్ట్రాల్లో ఏపీకి మొదటిస్థానం
- తరువాత స్థానాల్లో గోవా, గుజరాత్, కర్ణాటక, కేరళ
- ఏపీలో ఇండస్ట్రీస్ స్పందన వ్యవస్థను ప్రశంసించిన కేంద్రం
- ఈ వ్యవస్థ వల్లే ఏపీకి మొదటిస్థానం

సాక్షి, అమరావతి: సులభతర సరుకు రవాణా వ్యవస్థలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటిస్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వరంగ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) తాజాగా విడుదల చేసిన లాజిస్టిక్ ఈజ్ ఎక్రాస్ డిఫరెంట్ స్టేట్స్ (లీడ్స్)–2022 ర్యాంకుల్లో రాష్ట్రం మరోసారి సత్తాను చాటింది. లీడ్స్–2022 ర్యాంకుల్లో తీరప్రాంత రాష్ట్రాల విభాగాల్లో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు అచీవర్స్‌గా నిలిచాయి. ఫాస్ట్ మూవర్స్ విభాగంలో కేరళ ఉండగా, ఏస్పైరర్స్ విభాగంలో గోవా, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. తీరప్రాంతం లేని రాష్ట్రాలు, తీరప్రాంతం ఉన్న రాష్ట్రాలు, ఈశాన్య రాష్ట్రాలు, కేంద్రపాలిత రాష్ట్రాల కింద నాలుగు విభాగాలుగా విభజించి అచీవర్స్, ఫాస్ట్‌మూవర్స్, ఎస్పైరర్స్ ర్యాంకులను ప్రకటించారు. సర్వేలో 90%పైగా పాయింట్లు సాధించిన రాష్ట్రాలను అచీవర్స్‌గా, 80 నుంచి 90% మధ్య ఉన్న వాటిని ఫాస్ట్‌మూవర్స్‌గా, 80%కంటే తక్కువ పాయింట్లు పొందిన రాష్ట్రాలను ఏస్పైరర్స్‌గా ప్రకటించారు. తీరప్రాంతం లేని రాష్ట్రాల విభాగాల్లో హరియాణ, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలున్నాయి. దేశవ్యాప్తంగా సరుకు రవాణా సేవలను వినియోగిస్తున్న వారి అభిప్రాయాలను తీసుకుని ఈ ర్యాంకులను ప్రకటించారు. 2030 నాటికి దేశ ఎగుమతులు రెండు ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం రవాణా రంగంలో మౌలికవసతుల కల్పనకు పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా 2018 నుంచి లీడ్స్ ర్యాంకులను ప్రకటించడం మొదలుపెట్టింది. 2021 లీడ్స్ ర్యాంకుల్లో తీరప్రాంత రాష్ట్రాల్లో తొమ్మిదో స్థానంలో ఉన్న ఏపీ ఇప్పుడు మొదటిస్థానంలో నిలిచింది.

సింగిల్ క్లిక్‌తో సమస్యలు పరిష్కారం

లీడ్స్–2022లో అత్యధిక పాయింట్లతో మొదటిస్థానం రావడంలో స్పందన కీలకపాత్ర పోషించినట్లు నివేదికలో పేర్కొన్నారు. పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి ఇండస్ట్రీస్ స్పందన పేరుతో ఏర్పాటు చేసిన సింగిల్ డెస్క్ పోర్టల్ సత్ఫలితాలను ఇస్తోంది. రవాణా మౌలికవసతుల్లో గోడౌన్లు మినహాయించి మిగిలిన అన్నీ సగటుకంటే ఎక్కువ మార్కులు పొందినట్లు ఆ నివేదికలో పేర్కొన్నారు. రాష్ట్రంలో సులభతర సరుకు రవాణా కోసం పోర్టులు, పారిశ్రామికపార్కుల వద్ద ట్రక్ పార్కింగ్ టెర్మినల్స్‌ను అభివృద్ధి చేస్తోంది. నెల్లూరు, గంగవరం, అనంతపురం, తిరుపతి, ఎన్టీఆర్ జిల్లాల్లో ఈ వసతులను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లుగా పేర్కొంది. గతంలో చేసిన సూచనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం లాజిస్టిక్ పాలసీ 2022–27ను విడుదల చేసిందని, ఇందులో భాగంగా భారీ మల్టీమోడల్ లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేస్తోందని తెలిపింది.

పరారైన మావోయిస్టుల కోసం వేట

బరంపురం: కొందమాల్–కలహండి జిల్లాల సరిహద్దు బల్లిగుడా పోలీసు స్టేషన్ పరిధిలోని సిర్ల అటవీ ప్రాంతంలో ఎదురు కాల్పులు చోటు చేసుకున్న నేపథ్యంలో భద్రతా దళాలు గురువారం కూబింగ్ ముమ్మరం చేశారు. బుధవారం కూబింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు మావోయిస్టులు ఎదురవగా, ఇరువర్గాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మహిళా మావోయిస్టు మృతిచెందిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో పలువురు గాయపడగా, తప్పించుకొని పారిపోయారు. ఈ నేపథ్యంలో పరారైన వారి కోసం స్థానిక పోలీసుల సహకారంతో వేట మొదలుపెట్టారు. అడవిలో అణువణువూ సోదా చేస్తున్నారు. ఘటనల జరిగి 24 గంటలు గడిచిన నేపథ్యంలో పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. కొందమాల్, కొలాహండి, బౌధ్, నయాగడ్(కేకేబీఎన్) డివిజన్ దళం ఇందులో ప్రత్యక్షంగా పాలుపంచుకున్నట్లు పోలీసులు, నిఘా విభాగం దర్యాప్తులో తేలింది. ఈ దళానికి కమాండర్ దుర్గా నాయకత్వం వహించినట్లు అనుమానిస్తున్నారు. అడవిలో మావోయిస్టుల స్థావరం ఏర్పరుచుకున్న ప్రదేశానికి సంబంధించి కీలకమైన మ్యాప్ కూడా పోలీసులకు చిక్కింది. అలాగే భద్రతా దళాలపై ఏ విధంగా దాడి చేయాలనే వ్యూహ రచనకు సంబంధించి కూడా పలు ఆధారాలు లభించాయి. దీని ప్రకారం ఏవిధంగా, ఎటువైపు నుంచి అక్రమణ చేయాలనే దానిపై చెట్టు గొండి(దుంగ)పై చిత్రాన్ని పోలీసులు గుర్తించారు. దీని ఆధారంగా పరిశీలిస్తే.. మావోయిస్టుల భారీ వ్యూహం నుంచి అదృష్టావశాతు భద్రతా దళాలు బయట పడినట్లు పోలీసు ఉన్నతాధికారులు అనుమానిస్తున్నారు. ఇదే పథకం అమలై ఉంటే.. ఎస్‌ఓజీ, సీఆర్‌పీఎఫ్ జవాన్ల వైపు నుంచి భారీగా ప్రాణ నష్టం జరిగి ఉండేదని చెప్పుకొచ్చారు.

అణువణువూ తనిఖీలు..

సరిహద్దులో జరిగిన ఎదురు కాల్పుల ఘటన అనంతరం కొందమాల్–కొలహండి జిల్లాల సరిహద్దులో కూబింగ్ ముమ్మరం చేశారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలైన కమనకొలా, లొండిగాం, గొచ్చపడా, బలందపూర్, దసపల్లా, రాణిపాత్తర, గస్మా, గెలరీ, శ్రీరామ్‌పూర్, దరింగబడి, సాలిమాగచ్ అటవీ ప్రాంతాల్లో స్థానిక పోలీసుల సహకారంతో సీఆర్‌పీఎఫ్, ఎస్‌ఓజీ జవాన్లు అణువణువూ జల్లెడ పడుతున్నట్లు కొందమాల్ ఎస్పీ వినీత్ అగర్‌వాల్ తెలిపారు. గంజాం, గజపతి, కొందమాల్ జిల్లాల సరిహద్దుల్లో వచ్చి పోయే వాహనాలు, ప్రయాణికుల బస్సులను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. కొందమాల్, కలహండి, బౌధ్, నయాగడ్(కేకేబీఎన్) డివిజన్ దళం మావోయిస్టులు ఎదు రుకాల్పుల్లో పాల్గొన్నట్లు కొందమాల్ పోలీసు చెబుతున్నారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్–సుకుమా జిల్లాలో జరిగిన మావోయిస్టుల కార్యకలాపాల వ్యూహాలను పోలీసులు తిప్పికొట్టిన నేపథ్యంలో కొందమాల్‌లో చొరబడినట్లు భావిస్తున్నారు.

గ్రామైక్య సంఘాల బలోపేతం

- 'సి' గ్రేడ్‌లోని సంఘాలు 'ఎ' గ్రేడ్‌కు వచ్చేలా అవగాహన
- ఇప్పటికే గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన వెలుగు సిబ్బంది



నిర్వీర్యమైన గ్రామైక్య సంఘాల బలోపేతానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వెలుగు సిబ్బంది

టెక్కలి:

గ్రామైక్య సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ఒక్కో అడుగు ముందుకు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న గ్రామైక్య సంఘాల్లో సి గ్రేడ్‌తో పాటు పూర్తిగా నిర్వీర్యమైన సంఘాలను గుర్తించి ఆయా సంఘాలను మళ్లీ బలోపేతం చేసి ప్రభుత్వం నుంచి అందజేస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికంగా పురోభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ చర్యల్లో భాగంగా ఇటీవల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ పేదరిక నిర్మూలన విభాగం నేతృత్వంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామైక్య సంఘాలకు ప్రభుత్వం చేపడుతున్న ప్రోత్సాహ కార్యక్రమాలను వివరిస్తూ తద్వారా ఆయా సంఘాలను బలోపేతం చేసే దిశగా చైతన్యవంతం చేశారు. జిల్లాలో 30 మండలాల్లో మొత్తం 49,592 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. వాటిలో 'ఎ' గ్రేడ్‌లో 27,458 సంఘాలు, 'బి' గ్రేడ్‌లో 17,931 సంఘాలు, 'సి' గ్రేడ్‌లో 3,953 గ్రామైక్య సంఘాలు ఉన్నట్లు గుర్తించారు.

కార్యక్రమాలివే..

- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత నిరుపేదలైన యానాది, చెంచు, విభిన్న ప్రతిభావంతులు, మిగిలిన అత్యంత నిరుపేద మహిళలను గుర్తించి వారిని సంఘాల్లో చేర్పించడం.
- కొన్ని రకాల కారణాలతో ఆగిపోయిన, సి గ్రేడ్‌లో ఉన్న సంఘాలను గుర్తించి ఆయా సంఘ సభ్యులకు అవగాహన కలిగించి వారిని 'ఏ' లేదా 'బీ' గ్రేడ్‌లోకి వచ్చేలా చేయడం.
- ఎన్‌పీఏలో ఉన్న సంఘాలను, సీఐఎఫ్, వీఆర్ఎఫ్ ఉన్నతి, స్త్రీ నిధి రుణాలు బకాయిలు ఉన్న సంఘాలతో సమావేశాలు నిర్వహించి సంఘంలోని సమస్యను గుర్తించి, పరిష్కార మార్గంతో బకాయిలు వసూలు చేయడంతో పాటు సంఘాన్ని బలోపేతం చెయ్యడం.
- సంఘాల పుస్తకాలను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా పరిశీలించి సంఘాల పుస్తకాలు ఆ సంఘ బుక్ కీపర్ సక్రమంగా రాసుకునే విధంగా చూడడం.
- ఇతర సంస్థలతో పాటు ఎన్‌జీఓ సంఘాలను చేర్చుకోవడం (ఆయా సంఘాల్లోని సభ్యులు ఇప్పటి వరకు గ్రామైక్య సంఘాల్లో లేకుంటే..)
- ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ఆసరా, చేయూత ద్వారా వచ్చిన లబ్ధితో సుస్థిర జీవనోపాధులను ఏర్పాటు చేసుకునేందుకు గ్రామ స్థాయిలో ప్రణాళిక రూపొందించడం.
- ప్రతి సీసీ తన క్లస్టర్ పరిధిలో ఎస్‌జీహెచ్ ఆడిట్ సీఆర్‌పీలు రెండు నుంచి మూడు బృందాలు ఉండే విధంగా చూడడం. వారు చేస్తున్న ఆడిట్‌లను పర్యవేక్షించడం.



గ్రామైక్య సంఘం బలోపేతానికి సమావేశం నిర్వహించి చర్చిస్తున్న సంఘం సభ్యులు

మంచి అవకాశం



పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గల గ్రామైక్య సంఘాల్లో ఇప్పటికే 'సి' గ్రేడ్‌లో ఉన్న సంఘాలు, నిర్వీర్యమైన సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా మళ్లీ గ్రామైక్య సంఘాలు పునర్ నియామకంతో బలోపేతం చెందుతాయి. ఇప్పటికే వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఇలాంటి అవకాశాన్ని గ్రామైక్య సంఘాలు సద్వినియోగం చేసుకోవాలి.

– జి.నారాయణరావు, వెలుగు ఏపీఎం, టెక్కలి

జల కళ



జిల్లాలో సాగునీటి వనరులు అన్నీ నిండుగా జలాలతో కళకళలాడుతున్నాయి. మండలంలోని నాగులవలస–వీఆర్ అగ్రహారం గ్రామాల మధ్యలో ఉన్న రాచిచెరువు చప్టా నిండుగా పారుతుండడంతో చిన్నారులు ఇక్కడ సందడి చేస్తున్నారు.

జి.సిగడాం

బడి ఒడికి..

- గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గిన డ్రాపౌట్స్
- ప్రత్యేకంగా దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు

శ్రీకాకుళం న్యూకాలనీ: బడి బయట పిల్లలు మళ్లీ బడి ఒడికి చేరుకున్నారు. గతంతో పోల్చి చూస్తే జిల్లాలో డ్రాపౌట్ల సంఖ్య గణనీయంగా తగ్గింది. పాఠశాల విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు, బోధన అందించాలని ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అందిస్తోంది. పేదరికం వల్ల చదువులకు దూరం కాకూడదని భావించి తల్లి ఖాతాలో నేరుగా జగనన్న అమ్మఒడి పేరిట నగదు వేస్తోంది. నాడు–నేడుతో బడులను సుందరంగా తీర్చిదిద్దింది. ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి జిల్లాలో డ్రాపౌట్ల సంఖ్య బాగా తగ్గింది. బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించినా.. వారంతా బడికి చేరువైనట్టుగా అధికారులు తమ పరిశీలనలో గుర్తించారు.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

జిల్లాలో మొత్తం 3079 పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో ప్రభుత్వ పాఠశాలలు 2657, ప్రైవేటు పాఠశాలలు 422 ఉన్నాయి. వీటిల్లో మొత్తం 2,84,465 మంది చదువుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం 2248 మంది విద్యార్థులు డ్రాపౌట్లుగా ఉన్నట్టు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. మండలాలవారీగా చూస్తే అత్యధికంగా శ్రీకాకుళంలో 367, పాతపట్నంలో 216, ఇచ్ఛాపురంలో 198, పలాసలో 156, కంచిలిలో 120, సోంపేటలో 117, టెక్కలిలో 107 మంది ఉన్నారు. అత్యల్పంగా ఎల్ఎన్‌పేట ఒకరు, సరుబుజ్జిలి ఆరుగురు, సారవకోట 9, లావేరులో 13 మంది ఉన్నారు. అయితే ఈ బాలల డేటాను మండలాల వారీగా వర్గీకరించిన అధికారులు వారి చిరునామాను బట్టి జల్లెడ పట్టారు. వాస్తవానికి ఇందులో మెజారిటీ బాలలు, వారి తల్లిదండ్రులు స్థానికంగా లేరని గుర్తించారు. గత ఏడాది జిల్లాలోని వివిధ స్కూళ్లలో అడ్మిషన్లు పొందిన ఈ విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్‌చేసి వివరాలు రాబడుతున్నారు. జిల్లా విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారులు, ఎంఈఓలు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, వలంటీర్లంతా సమన్వయంతో పనిచేసి డ్రాపౌట్లను పేరు పేరునా గుర్తించే పనిలో ఉన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఏ పాఠశాలలో ప్రవేశాలు పొందని (డ్రాపౌట్లుగా) విద్యార్థులు 2248 మంది ఉన్నట్లు గుర్తించగా.. వారిలో మెజారిటీ విద్యార్థులు వివిధ రాష్ట్రాల్లో, వేరువేరు ప్రాంతాల్లో అడ్మిషన్లు పొందినట్టు తెలుసుకున్నారు.

కోవిడ్ కాలం తర్వాత..

శ్రీకాకుళం జిల్లాకు చెంది.. వివిధ రాష్ట్రాల్లో (వలసలు/పనులు/ఉద్యోగాల నిమిత్తం) ఉంటున్న జిల్లా వాసులు కోవిడ్ సమయంలో ఏదోలా స్వస్థలాలకు చేరుకున్నారు. 2020, 2021 విద్యా సంవత్సరాల్లో ఇక్కడే బడుల్లో చేరారు. కోవిడ్ పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో వారు అంతకు పూర్వం నివశించిన ప్రాంతాలకు మళ్లీ తిరుముఖం పట్టడంతో తమ పిల్లలను కూడా తీసుకెళ్లిపోయారు. దీంతో వారంతా స్థానికంగా బడుల్లో చేరకపోవడంతో ఆ పిల్లలంతా డ్రాపౌట్ల జాబితాలోకి వచ్చేశారు. ఇతర రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు విద్యాశాఖ అధికారిక డేటాలోకి రారు. దీంతో డ్రాపౌట్ల జాబితా 2248కి చేరినట్టు విద్యాశాఖ అధికారులు గుర్తించారు. మరోమారు పక్కాగా పరిశీలించాలని కలెక్టర్ ఇటీవల ఆదేశించడంతో క్షేత్రస్థాయిలో విద్యాశాఖ, సమగ్రశిక్ష పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, వలంటీర్లు డ్రాపౌట్ల వాస్తవికత డేటాని పక్కాగా గుర్తించే పనిలో పడ్డారు.



బడికెళ్లిపోదాం.. చలో

వంద శాతం గుర్తిస్తాం..



బడులకు దూరంగా ఉన్న డ్రాపౌట్లను శతశాతం గుర్తిస్తాం. కలెక్టర్ ఆదేశాల మేరకు సమగ్రశిక్ష అధికారుల సమన్వయంతో మండలాలు, పాఠశాలల వారీగా హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సమన్వయంతో గుర్తించే పనిలో ఉన్నాం. కోవిడ్ సమయంలో వివిద ప్రాంతాల్లో ఉన్నవారు జిల్లాకు (స్వస్థలాలకు) వచ్చి ఒకటి రెండేళ్లు ఇక్కడ చదువుకుని మళ్లీ అదే ప్రాంతాలకు వెళ్లిపోయినట్టుగా గుర్తించాం.


– గార పగడాలమ్మ, డీఈఓ, శ్రీకాకుళం



తరగతి గదిలో బాలలు

4వ జాతీయ వాటర్ అవార్డుల దరఖాస్తుకు గడువు పెంపు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ



సాక్షి, అమరావతి: నాలుగో జాతీయ వాటర్ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ తెలిపారు. ఈ మేరకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు చెందిన డిపార్టుమెంట్ ఆఫ్ వాటర్ రిసోర్సెస్, రివర్ డెవలప్‌మెంట్ అండ్ గంగా రిజువనేషన్ విభాగం అండర్ సెక్రటరీ తెలియజేశారని పేర్కొన్నారు. రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ ద్వారా (www.awards. gov.in) ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని సీఎస్ స్పష్టం చేశారు. నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహనను పెంపొందించేందుకు, అందుకు విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలను మరింత ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను అందిస్తోందని సీఎస్ పేర్కొన్నారు. మొత్తం 11 కేటగిరీల్లో ఈ జాతీయ వాటర్ అవార్డులను ఇవ్వనుందని సీఎస్ తెలిపారు. ఉత్తమ రాష్ట్రం, ఉత్తమ జిల్లా, ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ అర్బన్ లోకల్ బాడీ, ఉత్తమ మీడియా, ఉత్తమ స్కూల్, ఉత్తమ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ క్యాంపస్ యూసేజ్, ఉత్తమ ఇండస్ట్రీ, ఉత్తమ ఎన్జీవో, ఉత్తమ వాటర్ యూజర్ అసోసియేషన్, ఉత్తమ ఇండస్ట్రీ ఫర్ సీఎస్సార్ యాక్టివిటీస్ కేటగిరీల్లో అవార్డులను అందించనున్నారని సీఎస్ వివరించారు. ప్రథమ బహుమతికి రూ.2లక్షలు, ద్వితీయ బహుమతికి రూ.1.50 లక్షలు, తృతీయ బహుమతికి రూ.లక్ష ప్రోత్సాహకంతోపాటు సైటేషన్‌తో కూడిన ట్రోఫీని అందించనున్నారని పేర్కొన్నారు.

విశాఖ రాజధానిని..

ఈసారి చేజార్చుకోం

సీఎం జగన్ మరో అవకాశాన్నిచ్చారు.. దీన్ని వదులుకునే ప్రసక్తేలేదు

- రాజధాని నిర్ణయంలో దూరాల ప్రస్తావన అనవసరం
- వికేంద్రీకరణ చేస్తేనే మరోసారి హైదరాబాద్‌ని వదిలేసిన పరిస్థితి తలెత్తదు
- మూడు రాజధానులు ఏర్పాటుచేస్తే ప్రజల మధ్య సంబంధాలు పెరుగుతాయి
- కుటిల బుద్ధితో చేస్తున్న పాదయాత్రను ఎలా స్వాగతిస్తాం?
- 'విశాఖ గర్జన'తో ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షని చాటిచెబుతాం
- భవిష్యత్తులో సమస్యలన్నింటిపైనా జేఏసీ పోరాటం కొనసాగిస్తుంది.. విద్యార్థి నుంచి పింఛన్ తీసుకుంటున్న వృద్ధుల వరకూ అందరిలో చైతన్యం తెస్తాం

'సాక్షి'తో నాన్ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ ప్రొఫెసర్ లజపతిరాయ్



సాక్షి, విశాఖపట్నం: అభివృద్ధిలో ఉత్తరాంధ్ర బాగా వెనుకబడిపోయింది.. 1956లో రాజధాని అవకాశం వచ్చినట్లే వచ్చి చేజారిపోయింది. ఇప్పుడు మళ్లీ ఆ పరిస్థితి తలెత్తకూడదనే అందరం ఏకతాటిపైకి వచ్చామని ఉత్తరాంధ్ర నాన్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ ప్రొ. హనుమంతు లజపతిరాయ్ వివరించారు. గత 70 ఏళ్లుగా ఎప్పుడూ రాజధాని దూరమని ఈ ప్రాంత ప్రజలు వాదన చేయని నేపథ్యంలో.. ఇప్పుడు దూరాల ప్రస్తావన అప్రస్తుతమన్నారు. మూడు రాజధానులు ఏర్పాటైతే పర్యాటకాభివృద్ధితో పాటు మూడు ప్రాంతాల ప్రజల మధ్య సంబంధాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి జరిగే అవకాశాన్ని చేజార్చేందుకు కుటిల బుద్ధితో చేస్తున్న పాదయాత్రను ఎలా స్వాగతించగలమని ఆయన ప్రశ్నించారు. ఈ నెల 15న జరిగే విశాఖ గర్జనతో రాజధాని పోరు మొదలవుతుందనీ.. భవిష్యత్తులో నాన్ పొలిటికల్ జేఏసీ అన్ని సమస్యలపైనా పోరాటం కొనసాగిస్తుందని ఆయన వెల్లడించారు. విద్యార్థి నుంచి వృద్ధుల వరకూ అందరిలో చైతన్యం తీసుకొచ్చి రాజధానిని సాధించుకుంటామని 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రొ.లజపతిరాయ్ పునరుద్ఘాటించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

తక్షణమే అమలుచేసే సౌలభ్యం విశాఖ సొంతం..

విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ఏర్పాటైతే ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర జిల్లాలు వ్యాపారరీత్యా అభివృద్ధి చెందుతాయి. విశాఖ 15 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. రైతుల వద్ద నుంచి తీసుకోవాల్సిన అవసరంలేదు. పైగా.. ప్రత్యేకంగా రాజధాని నిర్మించాల్సిన అవసరంలేదు. ఇప్పటికిప్పుడు పరిపాలన అమలుచేసే సౌలభ్యం విశాఖ సొంతం.

1956లో చేజారిపోయింది..

విశాఖను కచ్చితంగా రాజధాని చేయాల్సిందే. పదకొండు జిల్లాలతో 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తర్వాత టంగుటూరి ప్రకాశం పంతులు మొదటి సీఎంగా తొలి అసెంబ్లీ సమావేశాల్ని 1954 మేలో ఆంధ్రా యూనివర్సిటీలోని టీఎల్ఎన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమయంలో ఏ ప్రాంతాన్ని రాజధాని చెయ్యాలనే అంశంపై ఓటింగ్ జరిగింది. ఇందులో 61 మంది ఎమ్మెల్యేలు విశాఖపట్నం అని.. 58 మంది కర్నూలు అని ఓటువేశారు. 20 మంది ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. అప్పటికే కర్నూలుని రాజధానిగా చెయ్యాలని నిర్ణయించుకున్న ప్రభుత్వం.. 1956 ఏప్రిల్ 1 నుంచి విశాఖపట్నంని రాజధానిగా చేస్తామంటూ అసెంబ్లీ తీర్మానించింది. కానీ, ఇది అమల్లోకి రాకపోయినా.. అప్పటి నేతలు పోరాడలేకపోయారు. అప్పటి నుంచి అభివృద్ధి కోసం ఉత్తరాంధ్ర ఎదురుచూస్తూనే ఉంది. ఇప్పటికి సీఎం వైఎస్ జగన్ మరో అవకాశాన్ని కల్పించారు. దీన్ని వదులుకునే ప్రసక్తేలేదు.

దూర ప్రస్తావన అప్రస్తుతం?

విశాఖ రాజధాని అయితే.. భౌగోళికంగా మిగతా ప్రాంతాలకు దూరంగా ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నారు. కానీ, ఈ వాదనలో బలంలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో రాష్ట్ర సచివాలయంలో పనికోసం వచ్చే వారి శాతం 0.01 కూడా ఉండదు. గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చాక.. ప్రజలకు పరిపాలన మరింత చేరువైంది. కొన్ని రాష్ట్రాలను పరిశీలిస్తే.. ఉదా: కర్ణాటకలో బీదర్-బెంగుళూరు మధ్య 843 కి.మి, తమిళనాడులో చెన్నై-కన్యాకుమారి మధ్య 706 కి.మి., మహారాష్ట్రలో నాగ్‌పూర్-ముంబై మధ్య 843 కి.మి. దూరం ఉంది. అంతెందుకు.. ఉమ్మడి ఏపీ రాజధాని హైదరాబాద్‌కు ఇచ్ఛాపురం సుమారు 1,000 కి.మి. దూరంలో ఉంది. కానీ, దీనిని ఒక అంశంగా ఎప్పుడూ ఉత్తరాంధ్ర ప్రజలు లేవనెత్తలేదు. అందుకే దూర ప్రస్తావన అప్రస్తుతమనే చెప్పాలి.

కుటిల బుద్ధితో వస్తే ఎందుకు స్వాగతించాలి?

అమరావతితో పాటు విశాఖపట్నం, కర్నూలు కూడా రాజధానులు కావాలని కోరుకుంటున్నాం. కానీ.. కొందరు మాత్రం కేవలం అమరావతి మాత్రమే రాజధానిగా ఎదగాలని.. మిగిలిన ప్రాంతాల్లో అభివృద్ధి జరగకూడదనే కుటిలబుద్ధితో పాదయాత్రలు చేస్తున్నారు. అరసవల్లి దేవాలయ దర్శనానికి వస్తున్నామని చెబుతున్నారు. నిజంగా దర్శనానికి వస్తే మేమే ఆహ్వానిస్తాం. కానీ, ఈ ప్రాంతం అభివృద్ధి చెందకూడదనే దుర్మార్గపు ఆలోచనలతో వస్తే ఎందుకు స్వాగతించాలి. రాజకీయ పార్టీల ప్రతినిధులు ముందుగా ఇక్కడి భౌగోళిక, ఆర్థిక సామాజిక స్థితిగతులు పూర్తిగా తెలుసుకోవాలి. కేవలం విమర్శలకు పరిమితమైతే అర్థరహిత వ్యాఖ్యలే మిగులుతాయి.

నిరంతర పోరాటాల జేఏసీ ఇది..

రాజధాని కోసం చేస్తున్న పోరాటాన్ని ఉధృతం చేసేందుకు నాన్‌పొలిటికల్ జేఏసీ ఏర్పాటైంది. ఇందులో అన్ని వర్గాల వారు భాగస్వాములుగా ఉన్నారు. విశాఖలో రాజధాని ఏర్పాటయ్యేంత వరకూ పోరాటంచేస్తాం. 15న విశాఖ గర్జన ద్వారా ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షని చాటిచెబుతున్నాం. ఆ తర్వాత ప్రతి గ్రామంలోనూ విద్యార్థి నుంచి పింఛన్ తీసుకునే వృద్ధుల వరకూ.. వికేంద్రీకరణ జరిగితే సాధించే అభివృద్ధిపై అవగాహన కల్పిస్తాం. రాజధాని ఏర్పాటైన తర్వాత కూడా జేఏసీ కొనసాగుతుంది. సమస్యలు, అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తుంది.

వికేంద్రీకరణ చరిత్రాత్మకం..

చరిత్రలోకి వెళ్తే ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో మద్రాసే అభివృద్ధి చెందగా ఆంధ్ర ప్రాంతాన్ని పట్టించుకోలేదు. ఆ తర్వాత తెలంగాణాతో కూడిన భాషా ప్రయుక్త రాష్ట్రంలోనూ ఒక్క హైదరాబాద్ నగరం మాత్రమే అభివృద్ధి చెంది మిగతా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలు వెనుకబాటుకు గురయ్యాయి. ఇప్పటికే రెండు తప్పులు చేశాం. దీని పర్యవసానం ఎలా వుంటుందో మనం చూస్తున్నాం. మళ్లీ.. అమరావతిని మాత్రమే అభివృద్ధిచేస్తే.. చారిత్రక తప్పిదం అవుతుంది. ఇప్పుడైనా అభివృద్ధి వికేంద్రీకరణ దిశగా అడుగులువేయకపోతే.. భవిష్యత్తులో మరోసారి విభజన ఉద్యమం తలెత్తక తప్పదు. ఎందుకంటే అమరావతిలోనే అభివృద్ధి జరిగితే ఇప్పుడున్న ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల మధ్య అభివృద్ధిలో తారతమ్యాలు మరింత పెరిగి వేర్పాటు ధోరణులు ఏర్పడే ప్రమాదం ఉంది.

రాష్ట్ర జీడీపీ పెరుగుతుంది

గత కొన్ని దశాబ్దాలుగా అనేక రాష్ట్రాల్లో రాజధానులున్న ప్రాంతాల చుట్టుపక్కలున్న జిల్లాల తలసరి ఆదాయం, ఆయా జిల్లాల వృద్ధిరేటు పరిశీలిస్తే విద్య, ఉపాధి విషయాల్లో సామర్థ్యం, రవాణా సౌలభ్యం, పొదుపు శక్తిలో వృద్ధి ఎక్కువగా ఉంటుంది. మూడు రాజధానులవల్ల రాష్ట్రంలో అన్ని జిల్లాల సమన్వయ అభివృద్ధికి దోహదమవుతుంది. న్యాయపరమైన, శాసనసభా పరమైన, పరిపాలనాపరమైన అన్ని అవసరాలకు అన్ని ప్రాంతాల ప్రజలు అన్ని ప్రాంతాలను సందర్శించడంవల్ల డొమెస్టిక్ టూరిజం కూడా వృద్ధి చెందుతుంది. ప్రజా సంబంధాలు మెరుగుపడి పరస్పర సాంస్కృతిక వికాసానికి కారణమవుతుంది. క్రమంగా జీడీపీ కూడా పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

రేషన్ డోర్ డెలివరీ మంచి విధానం

- కేంద్ర ఆహార, పౌర సరఫరాల జాయింట్ సెక్రటరీ ప్రబోధ్‌కుమార్
- దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపీలో పౌర సరఫరాల వ్యవస్థ
- తిరుపతిలో రేషన్ షాపు, గిడ్డంగులను పరిశీలించిన కేంద్ర బృందం



రేషన్ వాహనాలను పరిశీలిస్తున్న ప్రబోధ్‌కుమార్

తిరుపతి అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లో పౌర సరఫరాలకు సంబంధించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త విధానం చాలా బాగుంది. రేషన్ డోర్ డెలివరీ చాలా మంచి విధానం. ఇలా రేషన్ సరుకులను ఇంటి వద్దకే తెచ్చి ఇవ్వడంపట్ల కార్డుదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పథకాలు ఏవైనా లబ్ధిదారులు సంతృప్తి చెందేలా ఉండాలి. అప్పుడే మనం సక్సెస్ అయినట్లు' అని రాష్ట్ర ప్రభుత్వ చర్యలను కేంద్ర ఆహార, పౌర సరఫరాల విభాగం జాయింట్ సెక్రటరీ ప్రబోధ్‌కుమార్ ప్రశంసించారు. ప్రబోధ్‌కుమార్ నేతృత్వంలోని కేంద్ర బృందం గురువారం తిరుపతిలో పర్యటించింది. ఏపీ పౌర సరఫరాల సంస్థ ఎండీ వీరపాండ్యన్, జిల్లా జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, ఇతర అధికారులతో కలిసి తిరుపతి రూరల్ పరిధిలోని చైతన్యపురం 45వ నంబర్ రేషన్ దుకాణాన్ని, రేణిగుంట సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గిడ్డంగులను పరిశీలించింది. రేషన్ వాహనాలు, ఈ పోస్ యంత్రం పనితీరును ప్రబోధ్‌కుమార్ స్వయంగా పరిశీలించారు. అనర్హులకు తావు లేకుండా అర్హులకు మాత్రమే బియ్యం పంపిణీ చేయడానికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉందని ప్రశంసించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో పౌరసరఫరాల వ్యవస్థ పనిచేస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల ద్వారా వంద శాతం ప్రయోజనం పొందుతున్నారని, ఆ మేరకు కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇస్తామని చెప్పారు.

నేటి నుంచి రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై రాకపోకలు బంద్

రాజమహేంద్రవరం సిటీ: అత్యవసర మరమ్మతుల కోసం తూర్పు గోదావరి జిల్లా గోదావరి నది రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై శుక్రవారం నుంచి వారం రోజుల పాటు రాకపోకలు నిలిపివేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.మాధవీలత గురువారం తెలిపారు. రహదారులు, రైల్వే శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మరమ్మతులను చేపడుతున్నట్లు చెప్పారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా పోలీసులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాల్లో కొవ్వూరు-రాజమహేంద్రవరం మధ్య ప్రయాణాలు కొనసాగించాలన్నారు. బైకులు, కార్లు, ఆర్టీసీ బస్సులను ధవళేశ్వరం బ్యారేజ్ మీదుగా... లారీలు, ఇతర భారీ వాహనాలను నాలుగో వంతెన మీదుగా దారి మళ్లిస్తున్నట్లు వివరించారు.

నెటాప్స్ ముసుగులో టెర్రర్ సాఫ్ట్!

▶ మొదటి పేజీ తరువాయి

విప్లవకుమార్(ఏ-20), జెమిని కమ్యూనికేషన్స్ లిమిటెడ్ డైరెక్టర్ విజయ్‌కుమార్ రామ్మూర్తి(ఏ-21)లను ఈ కేసులో సీఐడీ అధికారులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ కేసులో ఏ-1గా ఉన్న వేమూరి హరికృష్ణ ప్రసాద్, ఏ-11 తుమ్మల గోపీచంద్, ఏ-22 రామ్‌కుమార్ రామ్మూర్తి ముందస్తు బెయిల్ పొందిన విషయం తెలిసిందే. నిధుల మళ్లింపులో వేమూరి హరికృష్ణకు సహకరించిన కనుమూరి కోటేశ్వరరావును అరెస్టు చేయడం ద్వారా సీఐడీ అధికారులు ఈ కేసులో కీలక పురోగతి సాధించారు.

షెల్ కంపెనీలతో కొల్లగొట్టారు..

కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్ నెట్ ప్రాజెక్టులో టీడీపీ పెద్దలు యథేచ్ఛగా అవినీతికి పాల్పడ్డారు. రూ.333 కోట్ల విలువైన ఫైబర్ నెట్ ప్రాజెక్టు మొదటి దశ పనులను నిబంధనలకు విరుద్ధంగా లోకేశ్ సన్నిహితుడైన వేమూరి హరికృష్ణకు చెందిన టెరా సాఫ్ట్‌కు కేటాయించారు. వేమూరి హరికృష్ణ ప్రజాధనాన్ని కాజేసేందుకు కనుమూరి కోటేశ్వరరావు సహకారాన్ని తీసుకున్నాడు. వేమూరికి చెందిన కాఫీ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, ఫ్యూచర్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలలో కనుమూరి కోటేశ్వరరావు భాగస్వామిగా ఉన్నాడు. వేమూరి హరికృష్ణ, తుమ్మల గోపీచంద్, రామ్‌కుమార్ రామ్మూర్తిలతో కలసి అప్పటికప్పుడు విజయవాడ కేంద్రంగా నెటాప్స్ ఫైబర్ సొల్యూషన్స్ ఎల్ఎల్‌పీ అనే మ్యాన్‌పవర్ సప్లై కంపెనీ పేరిట ఓ షెల్ కంపెనీని సృష్టించారు. ఆ కంపెనీ ఫైబర్ నెట్ ప్రాజెక్టుకు అవసరమైన సిబ్బందిని సమకూర్చినట్లు, పర్యవేక్షించినట్లు కథ నడిపించారు. ఈ ప్రాజెక్టుతో సంబంధం ఉన్న టెరాసాఫ్ట్ కంపెనీ, ఇతర కంపెనీలకు గత సర్కారు ఏకంగా రూ.284 కోట్లు విడుదల చేసింది. ఈ వ్యవహారంలో టెరాసాఫ్ట్ లావాదేవీలను సీఐడీ అధికారులు ఇండిపెండెంట్ ఏజెన్సీ ఐబీఐ గ్రూప్ ద్వారా ఆడిటింగ్ జరపడంతో బాగోతం బట్టబయలైంది. టెరాసాఫ్ట్ కంపెనీ నిబంధనలను ఉల్లంఘించిందని, నాసిరకం పరికరాలు సరఫరా చేసి ప్రభుత్వాన్ని మోసగించిందని ఐబీఐ గ్రూప్ నిర్ధారించింది.

నెటాప్స్ - టెరాసాఫ్ట్ వయా వేమూరి

- నెటాప్స్ కంపెనీకి చెల్లించిన రూ.8.35 కోట్లను వేమూరి హరికృష్ణకు చెందిన ఫ్యూచర్ స్పేస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు మళ్లించారు.
- నెటాప్స్ కంపెనీ నుంచి రూ.1.49 కోట్లను వేమూరి హరికృష్ణ కుమార్తె వేమూరి అభిజ్ఞ ఖాతాకు మళ్లించారు. విదేశాల్లో ఉన్న ఆమె ఇక్కడ తమ కంపెనీలో పని చేస్తున్నట్లు చూపించి జీతం కింద నెలకు రూ.1.35 లక్షలు చెల్లించారు.
- నెటాప్స్ కంపెనీ వేమూరి హరికృష్ణ భార్య వేమూరి నీలిమ ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు అడ్వాన్స్‌గా రూ.39.74 లక్షలు బదిలీ చేసింది.
- నెటాప్స్ కంపెనీ 2017 జూన్ నుంచి 2020 జూన్ మధ్య ఎలాంటి సేవలు, పరికరాల సరఫరా లేకుండానే వేమూరి హరికృష్ణకు రూ.95.90 లక్షలు బదిలీ చేసింది.
- నెటాప్స్ కంపెనీ 2017 జనవరి నుంచి 2019 మార్చి మధ్యలో సేవలు, పరికరాల సరఫరా లేకుండా స్ఫూర్తి ఇన్నోవేషన్స్‌కు రూ.76 లక్షలు బదిలీ చేసింది.

రొయ్య రైతుకు బాసట



సమావేశంలో పాల్గొన్న మంత్రి అప్పలరాజు, వడ్డి రఘురాం, పూనం మాలకొండయ్య, కన్నబాబు

▶ మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం, స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, కమిషనర్ కె.కన్నబాబు పాల్గొన్నారు. రైతులు, ఫీడ్ కంపెనీలు, ప్రాసెసర్ల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

రైతులకు నష్టం కలిగించే చర్యలొద్దు

ఆక్వా రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అప్పలరాజు స్పష్టం చేశారు. ప్రభుత్వం, రైతులతో చర్చించకుండా ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచినా, కౌంట్ ధరలు తగ్గించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫీడ్ ధరలు తగ్గించాలని, కౌంట్ ధరలను పెంచాలని ఆదేశించారు. స్టేక్ హోల్డర్స్, ఎగుమతిదారులు, ప్రాసెసర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. లాజిస్టిక్స్ సమస్యలేమైనా ఉంటే చెప్పాలని సూచించారు. ముడి సరుకుల ధరలు పెరగడం వల్లే ఫీడ్ ధరలు పెంచాల్సి వచ్చిందని వారు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. సోయాబీన్, ఫిష్ ఆయిల్, ఇతర ముడిసరుకుల ధరలు గతంతో పోలిస్తే ఇప్పుడు తగ్గాయని, ఈ సమయంలో పెంచిన ధరలు ఎందుకు కొనసాగిస్తున్నారని అప్సడా వైస్ చైర్మన్ రఘురాం ప్రశ్నించారు. పెంచిన ఫీడ్ ధరలను తగ్గించాలని కమిటీ ఆదేశించింది. దీంతో నెల క్రితం టన్నుకి రూ.2,600 చొప్పున పెంచిన ఫీడ్ ధరను తగ్గించేందుకు అంగీకరించారు.

రొయ్య ధర రూ.55 వరకు పెంపునకు ప్రాసెసర్లు అంగీకారం

రొయ్యల కౌంట్ ధరలు అనూహ్యంగా తగ్గించడంపైనా సమావేశంలో చర్చించారు. రూ.270 నుంచి రూ. 280 ఉన్న 100 కౌంట్ ధరను రూ.200కు, రూ.420కు పైగా ఉన్న 30 కౌంట్ ధరను రూ.380కు తగ్గించారు. మిగిలిన కౌంట్ ధరలను కూడా రూ.30 నుంచి రూ.80 వరకు తగ్గించారు. ఈ విషయం సీఎం దృష్టికి వెళ్లడం, ఆయన ఆదేశాలతో సాధికార కమిటీ ఏర్పాటు చేయడంతో కౌంట్‌కు రూ.20 నుంచి రూ.35 వరకు పెంచారు. ఈ ధరలు ఏమాత్రం లాభసాటి కాదని రైతులు స్పష్టంచేసారు. అంతర్జాతీయంగా ధరలు నిలకడగా ఉన్నప్పుడు ఇక్కడ ఏ విధంగా తగ్గిస్తారని, తక్షణం పెంచాల్సిందేనని మంత్రి, అప్సడా వైస్ చైర్మన్‌లు ఆదేశించారు. దీంతో సీఎం జోక్యం చేసుకోడానికి ముందు ఉన్న ధరలతో పోలిస్తే కౌంట్‌కు రూ.40 నుంచి రూ.55 మేర పెంచేందుకు ప్రాసెసర్లు అంగీకరించారు. ఫీడ్ ధరల తగ్గింపు, కౌంట్ ధరల పెంపును 17వ తేదీ నుంచి అమలు చేస్తామని తెలిపారు. ఈ ధరల వివరాలను అన్ని ఆర్బీకేల్లో ప్రదర్శించాలని, ఇవే ధరలు 24 వరకు కొనసాగించాలని మంత్రి సూచించారు. ఇకపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన తర్వాతే ధరలపై నిర్ణయం తీసుకోవాలని చెప్పారు.

విద్య, వైద్యంలో ఏపీ విధానం అద్భుతం

▶ మొదటి పేజీ తరువాయి

సందర్శించానని, అవి అద్భుతంగా పనిచేస్తున్నాయని, ఇలాంటి వ్యవస్థలను బ్రిటన్‌లోనూ నెలకొల్పేలా చూస్తామన్నారు. బ్రిటిష్ మెడికల్ జర్నల్‌లో 104, 108 కాల్‌సెంటర్ల గురించి ప్రచురిస్తామన్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, ఆయన బృందం గురువారం వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి, ఏపీఈడీబీ సీఈవో డాక్టర్ నారాయణ భరత్ గుప్తాతో విడివిడిగా సమావేశమైంది. రాష్ట్రంలో విద్య వైద్య రంగాలపై చర్చించి, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని వెల్లడించింది. ఈ బృందం మంత్రి విడదల రజినితో మంగళగిరిలోని ఆమె కార్యాలయంలో భేటీ అయింది. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి రజిని వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైద్య రంగంలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. రాష్ట్రంలో అమలు చేయనున్న ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని వివరించారు. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగం బలోపేతానికి రూ.16 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, ఆరోగ్య శ్రీ సహా పలు కార్యక్రమాలతో విద్య, వైద్య రంగాల్లో సీఎం జగన్ సమూల మార్పులు తెస్తున్నారని వివరించారు. యూకేలోనూ ఫ్యామిలీ డాక్టర్ లాంటి విధానాన్నే అమలు చేస్తున్నట్లు ఓవెన్ చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్ విధానానికి సహకారం అందిస్తామని అన్నారు. ఏపీ ప్రభుత్వం క్యాన్సర్ వైద్యంలో అత్యాధునిక పద్ధతులకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని, తాము కూడా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా 17 వైద్య కళాశాలలను నిర్మిస్తుండటం ప్రశంసనీయమన్నారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ యాక్షన్ ప్లాన్‌పై వచ్చే నెల 25, 26 తేదీల్లో ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరిగే సదస్సులో తామూ భాగమవుతామని వెల్లడించారు. ఏపీలో ఆరోగ్యశ్రీ ద్వారా 85 శాతం కుటుంబాలకు పూర్తి ఉచితంగా వైద్యం అందిస్తుండటం హర్షణీయమని అన్నారు. యూకే - భారత్ విద్యార్థుల పరస్పర మార్పిడి విధానం వల్ల భారత యువతకు ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. ముఖ్యంగా వైద్య విద్యలో అత్యాధునిక విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు పట్టు లభిస్తుందన్నారు. ఏపీ నుంచి ఎక్కువ మంది విద్యార్థులకు బ్రిటన్ వీసాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జీఎస్ నవీన్‌కుమార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్, ఏపీవీవీపీ కమిషనర్, ఇన్‌చార్జి డీఎంఈ డాక్టర్ వినోద్ కుమార్, బ్రిటిష్ కమిషనరేట్ నుంచి డిప్యూటీ హెడ్ ఆఫ్ మిషన్ వరుణ్ మాలి, పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ నళిని రఘురామన్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత ప్రమాణాలతో విద్య

- గవర్నర్‌తో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ ఓవెన్

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నారని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ చెప్పారు. ఆయన రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో విజయవాడలోని రాజ్‌భవన్‌లో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థలు, శ్రీహరికోటలోని ఉపగ్రహ ప్రయోగ కేంద్రం మొదలైన వాటి గురించి గవర్నర్ ఆయనకు వివరించారు. రెండు దేశాల మధ్య సంబంధాలు, భారత్‌లో అమలవుతున్న వివిధ ప్రాజెక్టుల గురించి కూడా వారిద్దరూ చర్చించుకున్నారు.

విద్యా పథకాలకు ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పథకాలను గారెత్ విన్ ఓవెన్ బృందం ప్రశంసించింది. ఈ బృందం ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె. హేమచంద్రారెడ్డితో భేటీ అయింది. వైఎస్ జగన్ ప్రభుత్వం గత 3 సంవత్సరాల్లో చేపట్టిన కార్యక్రమాలను హేమచంద్రారెడ్డి వివరించారు. పరిశ్రమలతో విద్యా సంస్థల అనుసంధానం, విద్యార్థులకు 10 నెలల ఇంటర్న్‌షిప్, దాని వల్ల ప్రయోజనాలను చెప్పారు. రాష్ట్రం బ్లెండెడ్ మోడ్ ఆఫ్ లెర్నింగ్ దిశగా పయనిస్తోందని, ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీలతో మారుమూల ప్రాంతాలకు విజ్ఞానం వ్యాప్తి చెందుతుందని చెప్పారు. ప్రభుత్వ విద్యా కార్యక్రమాలు, ప్రయోజనాలను తెలుసుకుని బృందం సభ్యులు ఆశ్చర్యపోయారు. క్వాలిటీ అస్యూరెన్స్ సెల్, హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డ్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డ్, స్టేట్ రీసెర్చ్ బోర్డ్, రీజనల్ క్లస్టర్ గ్రూప్‌ల గురించి మొదటిసారి విన్నామన్నారు. 9 లక్షల మంది విద్యార్థులు ఇంటర్న్‌షిప్ కోసం నమోదు చేసుకోవడం, 3.5 లక్షల మంది ఇంటర్న్‌షిప్ ప్రారంభించబోతుండటంపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. గత మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన మార్పు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశోధన రంగాలపై బ్రిటన్ ఆసక్తి

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశోధన రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌తో భాగస్వామ్యంపై బ్రిటన్ ఆసక్తిని వ్యక్తం చేసింది. విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇండస్ట్రీ 4.0లో భాగస్వామ్యానికి బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ సానుకూలత వ్యక్తంచేశారు. ఏపీ ఈడీబీ సీఈవో నారాయణ భరత్ గుప్తాని కలిసి రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న పారిశ్రామిక పార్కుల్లో భాగస్వామ్యానికి గారెత్ ఆసక్తిని కనబరిచారు.

'రుషికొండ'లో ఏ నిబంధనలనూ

ఉల్లంఘించలేదు

హైకోర్టుకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం.. అంగీకరించిన ధర్మాసనం



సాక్షి, అమరావతి: విశాఖపట్నంలో రుషికొండ రిసార్ట్ పునరుద్ధరణ పనుల విషయంలో ఎలాంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడటం లేదని రాష్ట్ర ప్రభుత్వం గురువారం హైకోర్టుకు నివేదించింది. రిసార్ట్ పునరుద్ధరణ పనులు, నిర్మాణాల విషయంలో కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్) అనుమతులు, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే నడుచుకుంటున్నామని తెలిపింది. ఎంవోఈఎఫ్ అనుమతుల ప్రకారం.. 9.88 ఎకరాల్లో అభివృద్ధి పనులు చేసుకోవచ్చని.. ఇందులో 5.18 ఎకరాల్లో ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ, పర్యావరణానికి ఇబ్బంది కలగకూడదని కేవలం 2.70 ఎకరాలకే ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పరిమితం చేశామని వివరించింది. అక్కడ నిర్మిస్తున్నవన్నీ ప్రభుత్వ భవనాలే అని స్పష్టం చేసింది. మిగిలిన స్థలంలో చెట్ల పెంపకం చేపట్టామని పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఎస్.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. రుషికొండను పూర్వస్థితికి తీసుకొచ్చేలా చర్యలు ప్రారంభించామన్నారు. అయితే, ప్రభుత్వ భవన నిర్మాణాలు దృఢంగా ఉండి, భారీ వర్షాలను తట్టుకునేలా ఉండేందుకు కొండపై కొంత స్థలాన్ని చదును చేయడం తప్పనిసరి అని వివరించారు. రుషికొండ, ఆ పక్కన ఉన్న బీచ్ ఎంతో అందమైనవని, అందుకే ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రుషికొండపై చేపట్టిన రిసార్ట్ పునరుద్ధరణ, ప్రభుత్వ భవన నిర్మాణ పనులకు సంబంధించిన పూర్తి వివరాలను అఫిడవిట్ రూపంలో కోర్టు ముందుంచుతామన్నారు. ఆ అఫిడవిట్‌ను పరిశీలించాక క్షేత్ర స్థాయిలో వాస్తవాలు తెలుసుకునేందుకు కమిటీ ఏర్పాటు చేయొచ్చని, ఇందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. ఇందుకు అంగీకరించిన హైకోర్టు తదుపరి విచారణను నవంబర్ 3కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

వ్యర్థాలను వేయడం లేదు..

ఈ సందర్భంగా పిటిషనర్ జనసేన పార్టీ కార్పొరేటర్ మూర్తి యాదవ్ తరఫున న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ.. రుషికొండపై 20 ఎకరాలకుపైగా విస్తీర్ణంలో తవ్వకాలు జరిపారన్నారు. తవ్వి తీసిన మట్టిని, ఇతర వ్యర్థాలను బంగాళాఖాతంలో కలుపుతున్నారని వివరించారు. ఇలా చేయడం కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్) నిబంధనలకు విరుద్ధమన్నారు. నిరంజన్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ.. బంగాళాఖాతంలో వ్యర్థాలను వేయడం లేదని, ఆరు వేర్వేరు ప్రాంతాలను గుర్తించి అక్కడ వేస్తున్నామన్నారు. ఎక్కడా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం లేదని మరోసారి స్పష్టం చేశారు. కేఎస్ మూర్తి జోక్యం చేసుకుంటూ.. క్షేత్రస్థాయిలో వాస్తవాలను పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు విశ్రాంత హైకోర్టు జడ్జి నేతృత్వంలో కమిటీని నియమించాలని కోరారు.

అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు..

దీంతో ధర్మాసనం స్పందిస్తూ.. కొండను ఎందుకు నాశనం చేస్తున్నారని ప్రశ్నించింది. అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే అది చట్ట నిబంధనలకు లోబడి ఉండాలంది. తవ్వేసిన కొండను పునరుద్ధరించడం ఎలా సాధ్యమని ప్రశ్నించింది. ఇందుకు నిరంజన్‌రెడ్డి స్పందిస్తూ.. ఇవన్నీ కేవలం ఆరోపణలు మాత్రమేనన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు చేపట్టేందుకు అనుమతులు, అవకాశం ఉన్నా పరిమిత విస్తీర్ణంలోనే చేపడుతున్నామని, దీన్ని రికార్డ్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు. ఈ సమయంలో కేఎస్ మూర్తి క్షేత్రస్థాయిలో వాస్తవాల పరిశీలనకు కమిటీ నియమించాలని పట్టుబట్టారు. కమిటీ ఏర్పాటు చేస్తే అభ్యంతరం లేదని నిరంజన్‌రెడ్డి తెలిపారు.

పిటిషనర్లందరూ రాజకీయ ప్రత్యర్థులే...

ఎంపీ రఘురామకృష్ణరాజు తరఫు న్యాయవాది పీవీజీ ఉమేశ్ స్పందిస్తూ.. రుషికొండపై పనులను పరిశీలించేందుకు వెళుతున్న న్యాయవాదులను అధికారులు అడ్డుకుంటున్నారని తెలిపారు. నిరంజన్‌రెడ్డి స్పందిస్తూ.. పిల్‌లో విస్తృత ప్రజా ప్రయోజనాలు ఏమున్నాయో ముందు చూడాలన్నారు. పిటిషనర్లందరూ ప్రభుత్వానికి రాజకీయ ప్రత్యర్థులేనని తెలిపారు. విశాఖపట్నం జిల్లా ఎండాడ గ్రామంలోని కోస్టల్ రెగ్యులేషన్ జోన్‌లో చెట్ల నరికివేత, భూమి తవ్వకాలకు అధికారులు అనుమతులు ఇవ్వడం ఎంవోఈఎఫ్ అనుమతులకు, విశాఖపట్నం పట్టణ ప్రాంతాభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పిల్స్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

క్లుప్తంగా

నేడు ఏపీ పీజీ సెట్ ఫలితాలు

సాక్షి అమరావతి : ఏపీ పీజీ సెట్ ఫలితాలు శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి తన కార్యాలయంలో విడుదల చేస్తారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి నజీర్ అహమ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.

స్విమ్స్ పథకానికి రూ.కోటి విరాళం



డీడీని ఈవోకు అందజేస్తున్న దాతలు

తిరుమల: టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్ పథకానికి యూఎస్ఏకు చెందిన డేగా వినోద్‌కుమార్, డేగా రాధికారెడ్డి కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ మేరకు రూ.కోటి డీడీని వారు గురువారం తిరుమలలో ఈవో ధర్మారెడ్డికి అందజేశారు. దాతలకు ఈవో అభినందనలు తెలిపారు.

ఎలక్ట్రిక్ విమానాలూ వచ్చేస్తున్నాయ్!

బైక్‌లు.. కార్లు.. బస్సులే కాదు.. ఎలక్ట్రిక్ విమానాలూ వచ్చేస్తున్నాయి. విమానాల్లో వినియోగించే శిలాజ ఇంధన ధరలు రోజు రోజుకీ పెరుగుతుండటం.. ఇంధన వనరుల వినియోగం సైతం పెరుగుతుండటంతో ప్రత్యామ్నాయాలపై ప్రయోగాలు కొనసాగుతున్నాయి. ఈ తరుణంలో ఇజ్రాయెల్‌కు చెందిన ఏవియేషన్ సంస్థ 'అలైస్' పేరిట ఎలక్ట్రిక్ ఎయిర్ క్రాఫ్ట్‌ను ఆవిష్కరించింది. ప్రపంచం చూపును తన వైపునకు తిప్పేసుకుంది. 2024 నాటికి గాలిలో చక్కర్లు కొట్టేందుకు ఎలక్ట్రిక్ విమానాలు సిద్ధమవుతుండగా.. జర్మనీకి చెందిన డీహెచ్‌ఎల్ ఎక్స్‌ప్రెస్ తన వాణిజ్య కార్యకలాపాల కోసం ఎలక్ట్రికల్ విమానాలు నడిపే దిశగా అడుగులు వేస్తోంది. అమెరికాకు చెందిన కొన్ని ఎయిర్‌లైన్స్ సంస్థలు అదే బాటలో పయనిస్తున్నాయి.

(కె.జి.రాఘవేంద్రారెడ్డి,
సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం)



ప్రపంచం చూపు 'అలైస్' విమానాల వైపు

- 2024 నాటికి గగనతలంలోకి రయ్.. రయ్
- 60 నుంచి 80 శాతం ఖర్చు ఆదా
- రూ.8 వేల ఖర్చుతో 160 కిలోమీటర్ల ప్రయాణం
- వరుస ఆర్డర్లు బుక్ చేస్తున్న విమానయాన సంస్థలు

విమానాల్లో ఉపయోగించే సంప్రదాయ ఇంధనం స్థానంలో ప్రత్యామ్నాయ ఇంధనాలు వస్తాయా అనే ప్రశ్నకు ఓ సమాధానం దొరికింది. గతంలో కార్బన్ డయాక్సైడ్ నుంచి ఇంధన తయారీ ప్రయోగాలు విజయవంతమైనప్పటికీ సంప్రదాయ ఇంధనం ధరతో పోలిస్తే.. దీని భారం రెట్టింపు అయ్యింది. దీంతో ఆ ప్రయత్నాల్ని వివిధ సంస్థలు విరమించుకున్నాయి. బయో ఇంధనాలు వినియోగంపై ఆలోచనలు చేసినా.. అవన్నీ ప్రయోగాల దశ దాటలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మార్కెట్‌లో ఒక్కసారిగా ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీంతో విమానాలను సైతం విద్యుత్‌తో నడిపించేవిధంగా ప్రయోగాలు చేసిన ఇజ్రాయెల్‌కు చెందిన ఏవియేషన్ ఎయిర్‌క్రాఫ్ట్ అనే సంస్థ సత్ఫలితాలు సాధించింది. ఆ సంస్థ 'అలైస్' పేరిట తయారు చేసిన మొట్టమొదటి ఎలక్ట్రిక్ ఎయిర్‌క్రాఫ్ట్ గతేడాది పారిస్‌లో జరిగిన ఎయిర్‌షోలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది. మొట్టమొదటి కమర్షియల్ ప్యాసింజర్ ఎలక్ట్రిక్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా చరిత్ర సృష్టించింది. దీనిని పౌర విమానయాన సేవలకూ వినియోగించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు.

10 వేల అడుగుల ఎత్తులో చక్కర్లు

ఇజ్రాయెల్ సంస్థ 200 మిలియన్ డాలర్ల పెట్టుబడితో 2018 నుంచి ఏడాది పాటు శ్రమించి దీనిని తయారు చేసింది. 2021లో ఈ విమానం గాలిలో చక్కర్లు కొట్టి అందర్నీ ఆశ్చర్యపరిచింది. అమెరికాలోని గ్రాంట్ కౌంటీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో దీనికి టెస్ట్ ఫ్లైట్ చేపట్టగా.. 3,500 అడుగుల ఎత్తులో 8 నిమిషాల పాటు గగన విహారం చేసింది. సాధారణ విమానం ముందుకు వెళ్లడానికి రెండు రెక్కలకు రెండు ప్రొపెల్లర్స్ ఉంటాయి. కానీ.. అలైస్‌లో మాత్రం మూడు ప్రొపెల్లర్స్ ఉంటాయి. ఒక ప్రొపెల్లర్ విమానం వెనక భాగంలో ఉంటే, మిగతా రెంటిండినీ చెరో రెక్కకు అమర్చారు.

ప్రమాదం తర్వాత..

ప్రయోగాల సమయంలో అలైస్ నమూనాలో 2020 జనవరి 22న అగ్నిప్రమాదం సంభవించింది. పాసింజర్ ఏరియాలో ఉండే అండర్ ఫ్లోర్ బ్యాటరీ కంపార్ట్‌మెంట్‌లో మంటలు చెలరేగాయి. ప్రమాదం తర్వాత విమానం నిర్మాణంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. వింగ్స్, ఎలక్ట్రికల్ వైరింగ్ ఇంటర్ కనెక్షన్ సిస్టమ్ తయారీ కోసం జీకేఎన్ ఏరోస్పేస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడంతో అలైస్ తయారీ విజయవంతమైంది. సీమెన్స్, మాగ్నిక్స్ కంపెనీలకు చెందిన ఎలక్ట్రిక్ మోటార్లను అలైస్ విమానాల కోసం వినియోగిస్తున్నారు.

60 నుంచి 80 శాతం ఖర్చు ఆదా...

ప్రస్తుతం వినియోగిస్తున్న సంప్రదాయ ఇంధనంతో పోలిస్తే విద్యుత్ ఆధారిత విమానం వినియోగంలో ఖర్చు చాలా తక్కువ. 'సెస్నా కార్వాన్' అనే ఒక చిన్న విమానం 160 కిలోమీటర్లు ప్రయాణించేందుకు దాదాపు రూ.27 వేల ఇంధనం ఖర్చవుతోంది. కానీ.. అలైస్ ఎలక్ట్రిక్ విమానంలో 160 కిలోమీటర్ల ప్రయాణానికి కేవలం రూ.8 వేల వరకు మాత్రమే ఖర్చవుతోంది. అంటే దాదాపు 60 నుంచి 80 శాతం వరకూ ఖర్చును ఆదా చేసుకోవచ్చు.

అందరి చూపూ.. అలైస్ వైపే

విమానయాన రంగంలో విప్లవం సృష్టిస్తున్న అలైస్‌ను కొనుగోలు చేసేందుకు ప్రముఖ సంస్థలు పోటీ పడుతున్నాయి. జర్మనీకి చెందిన ప్రఖ్యాత కార్గో సంస్థ డీహెచ్‌ఎల్ తన సరకు రవాణా కోసం 12 విమానాల కోసం ఆర్డర్లు ఇచ్చింది. అదేవిధంగా అమెరికాకు చెందిన కేప్ ఎయిర్, గ్లోబర్ క్రాసింగ్ ఎయిర్‌లైన్స్ సంస్థలు సైతం పదుల సంఖ్యలో ఆర్డర్లు బుక్ చేశాయి. 2024 నాటికి పూర్తిస్థాయిలో అలైస్ ఎలక్ట్రిక్ ఎయిర్ క్రాఫ్ట్‌లు గాలిలో దూసుకుపోతాయని అంచనా వేస్తున్నారు. విమానయాన రంగంలో కర్బన ఉద్గారాల నియంత్రణకు ఎయిర్‌లైన్స్ సంస్థలు అలైస్‌ను ప్రత్యామ్నాయంగా భావిస్తున్నాయి. అయితే.. ప్రపంచవ్యాప్తంగా విమాన ప్రయాణానికి పెరుగుతున్న డిమాండ్‌ను అలైస్ అధిగమించగలదా లేదా అనే సందేహాలూ ఉత్పన్నమవుతున్నాయి.

అలైస్ ప్రత్యేకతలివీ..

రెక్కల పొడవు	19.2 మీటర్లు
ఎత్తు	3.84 మీటర్లు
టేకాఫ్ గరిష్ట బరువు	8,346 కిలోలు
కమ్యూటర్ పే లోడ్	1,100 కిలోలు
పవర్‌ప్లాంట్	700 కిలోవాట్ సామర్థ్యం గల 2 మాగ్నిక్స్ 650 ఎలక్ట్రిక్ పవర్ యూనిట్స్
వేగం	గంటకు 407 కి.మీ.
సామర్థ్యం	1,040 కి.మీ.
సీటింగ్ సామర్థ్యం	6 సీట్లతో ఎగ్జిక్యూటివ్ క్యాబిన్, 9 సీట్లతో కమ్యూటర్
టేకాఫ్ ఫీల్డ్ లెంగ్త్	840 మీటర్లు
ల్యాండింగ్ డిస్టెన్స్	620 మీటర్లు

పొడవు 17.4 మీటర్లు

ఎమ్మెల్యేలు చెవిరెడ్డి, జక్కంపూడిపై కేసు కొట్టివేత

తీర్పు వెలువరించిన అమరావతి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు

తిరుపతి రూరల్: చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజాలపై గత ప్రభుత్వ హయాంలో నమోదైన అక్రమ కేసును కొట్టివేస్తూ అమరావతిలోని ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా ఉద్యమాలు వెల్లువెత్తాయి. ఆ సందర్భంలో 2016 సెప్టెంబర్ 7న నిబంధనలకు విరుద్ధంగా రాజమండ్రిలో ర్యాలీలు, ధర్నాలు చేయడమే కాకుండా పోలీసులపై తిరగబడ్డారంటూ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జక్కంపూడి రాజా, మరో ఇద్దరిపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి కేసు విచారణ నిమిత్తం ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జక్కంపూడి రాజా కోర్టు వాయిదాలకు హాజరవుతూ వచ్చారు. అమరావతి ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టులో ఈ కేసు గురువారం విచారణకు వచ్చింది. కేసులో పేర్కొన్న ఆరోపణలు రుజువు కాకపోవడంతో కేసును కొట్టివేస్తూ కోర్టు తీర్పు వెలువరించింది.



అమరావతిలోని కోర్టు ప్రాంగణంలో ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, జక్కంపూడి రాజా

అభిషేక్ రావు కస్టడీ పొడిగింపు

- మరో రెండురోజులు అనుమతించిన సీబీఐ కోర్టు
- కొన్ని ప్రశ్నలకు అభిషేక్ జవాబులివ్వలేదన్న న్యాయవాది

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బోయినపల్లి అభిషేక్ రావు కస్టడీని సీబీఐ స్పెషల్ కోర్టు మరో రెండు రోజులు పొడిగించింది. గత సోమవారం విధించిన 3 రోజుల కస్టడీ ముగియడంతో సీబీఐ అధికారులు గురువారం అభిషేక్‌ను ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంకే నాగ్‌పాల్ ఎదుట హాజరుపరిచారు. అభిషేక్ కస్టడీని పొడిగించాలని పిటిషన్ దాఖలు చేశారు. మూడు రోజుల కస్టడీలో కొన్ని ప్రశ్నలకు అభిషేక్ సమాధానాలు ఇవ్వలేదని, ఈ కేసులో మరికొన్ని ఆధారాలు, పత్రాలు ఇంకా పరిశీలించాల్సి ఉన్నందున అభిషేక్ కస్టడీని మరో రెండు రోజులు పొడిగించాలని కోరారు. మరోవైపు అరుణ్ పిళ్లైతో అభిషేక్‌కు ఉన్న సంబంధాల కారణంగా వీరిద్దరి మధ్య నగదు లావాదేవీలు జరిగాయని సీబీఐ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అంతేగాక ఈ కేసులో విచారణకు హాజరు కావాలని అరుణ్ పిళ్లైకు ఇప్పటికే నోటీసులు ఇవ్వగా, ఆయన కుమార్తె హాస్పిటల్‌లో ఉందన్న కారణంగా హాజరుకాలేదని తెలిపారు. కాగా ఇదే కేసులో ముత్తా గౌతమ్‌ను సైతం విచారిస్తున్నట్లు వెల్లడించారు. అయితే రెండ్రోజులుగా అభిషేక్‌ను సీబీఐ అధికారులు ఏ విధంగానూ విచారించలేదని.. అందువల్ల కస్టడీ పొడిగించాల్సిన అవసరంలేదని అతని తరఫు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. సీబీఐ దర్యాప్తునకు అభిషేక్ పూర్తిగా సహకరిస్తారని చెప్పారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. సీబీఐ అభ్యర్థన మేరకు అభిషేక్ కస్టడీని మరో రెండు రోజులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ప్రేమించలేదని... రైలు కిందకు తోసి చంపేశాడు

తమిళనాడులో ప్రేమోన్మాది ఘాతుకం

సాక్షి, చెన్నై: తనను ప్రేమించలేదనే కోపంతో రైలు వస్తుండగా ప్లాట్ ఫాం మీద నుంచి ఓ యువతిని ఉన్మాది తోసి చంపేశాడు. ఈ ఘటన తమిళనాడులోని చెన్నై సెయింట్ థామస్ మౌంట్ ఎలక్ట్రిక్ రైల్వే స్టేషన్‌లో గురువారం జరిగింది. సెయింట్ థామస్ మౌంట్ స్టేషన్ తాంబరం-బీచ్ మార్గంలోని ప్లాట్ ఫాంపై ఓ యువకుడు, యువతి కొద్దిసేపు గొడవ పడడం, అప్పుడప్పుడు ఆ యువకుడు ప్రాథేయపడుతుండటాన్ని తోటి ప్రయాణికులు గుర్తించారు. స్టేషన్‌కు రైలు సమీపించే సమయంలో హఠాత్తుగా ఆ యువతిని రైలు కింది తోసి ఆ యువకుడు ఉడాయించాడు. డ్రైవర్ అప్రమత్తమయ్యేలోపు ఆమె తల భాగం, ఒక చేయి రైలు చక్రాల కింద నలిగి ఘటనా స్థలంలోనే ఆమె మృతి చెందింది. యువతి వద్ద ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా ఆదంబాక్కంకు చెందిన ఎస్.సత్య(20)గా గుర్తించారు. ఆమె తల్లి పోలీసు కానిస్టేబుల్. పరారైన ఆ యువకుడి పేరు సతీష్(32)గా గుర్తించారు. ఇతడు గతకొంత కాలంగా ప్రేమ పేరుతో సత్యను వేధిస్తున్నట్లు తెలిసింది. గతంలో ఈ వ్యవహారంపై పోలీసులకు యువతి ఫిర్యాదు చేసింది.

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Survey no 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402. and Pulished at Survey No. 125/P, Etcherla Village & Mandal, Srikakulam Dist - 532402.
Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 08942-281444, 499, 466 Fax No. 08942-281666 RNI Regn No. APTEL/2008/23798.

సాక్షి బిజినెస్

శుక్రవారం
14-10-2022

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	391	57,235
నిఫ్టీ ▽	109	17,014

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ఫ్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలిరెండు రాత్రి 11.30 ముగింపు)			
నాస్‌డాక్	10,652	▲	235
డోజోన్స్	30,053	▲	842
ఎఫ్‌టీఎస్‌ఈ 100	6,850	▲	24
డాక్స్	12,356	▲	183
షాంఘై	3,016	▽	9
నికాయ్	26,397	▽	159

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై			
బంగారం (99.9 స్వచ్ఛత)	50,869	▲	114
బంగారం (99.5 స్వచ్ఛత)	50,665	▲	113
వెండి (కిలో)	57,086	▲	18

సైయంట్ మధ్యంతర డివిడెండ్ రూ.10

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇంజనీరింగ్ సేవల కంపెనీ సైయంట్ 2022–23 ఆర్థిక సంవత్సరానికి గాను ఒక్కో షేరుకు రూ.10 మధ్యంతర డివిడెండ్ చెల్లించాలని బోర్డ్ నిర్ణయించింది. సెప్టెంబర్ త్రైమాసికం కన్సాలిడేటెడ్ ఫలితాల్లో లాభం అంతక్రితం ఏడాది ఇదే కాలంతో పోలిస్తే 34.8 శాతం తగ్గి రూ.79 కోట్లు నమోదు చేసింది. ఎబిటా 10.2 శాతం తగ్గి రూ.186 కోట్లు, ఎబిటా మార్జిన్ 532 బేసిస్ పాయింట్లు తగ్గి 13.4 శాతంగా ఉంది. టర్నోవర్ 25 శాతం ఎగసి రూ.1,396 కోట్లు సాధించింది.



పెన్నార్‌కు రూ.1,167 కోట్ల ఆర్డర్లు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇంజనీరింగ్ పరికరాల తయారీ సంస్థ పెన్నార్ గ్రూప్ సెప్టెంబర్‌లో రూ.1,167 కోట్ల ఆర్డర్లను చేజిక్కించుకుంది. వీటిలో ఎన్‌టీపీసీ రెనివేబుల్ ఎనర్జీ నుంచి కూడా ఆర్డర్ పొందామని పెన్నార్ ఇండస్ట్రీస్ కార్పొరేట్ స్ట్రాటజీ వైస్ ప్రెసిడెంట్ సునీల్ కూరం వెల్లడించారు. 'రాజస్తాన్‌లో ఎన్‌టీపీసీ 500 మెగావాట్ల ఏసీ/625 మెగావాట్ల డీసీ సోలార్ పీవీ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తోంది. డిజైన్, సరఫరా, నిర్మాణం ప్రాతిపదికన పెన్నార్ ఇండస్ట్రీస్ 12.5 నెలల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంటుంది. మూడేళ్ల పాటు కార్యకలాపాలు, నిర్వహణ బాధ్యతలు సంస్థ స్వీకరిస్తుంది' అని వివరించారు. రిలయన్స్, టీసీఐ లిమిటెడ్, థెర్మాక్స్, టాటా నుంచి సైతం పెన్నార్ గ్రూప్ కంపెనీలు ఆర్డర్లను పొందాయి.

PENNAR INDUSTRIES

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

14-10-2022	
విశాఖ	440–00
చిత్తూరు	453–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	438–00
విజయవాడ	438–00
రిటైల్ ధర (డజను)	66.00
13-10-2022 ఫామ్ ధర...	
హైదరాబాద్	417–00
వరంగల్	419–00
రిటైల్ ధర	4.75

ఎలక్ట్రిక్ వాహనాల్లోకి సోనీ

టోక్యో: ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, వినోద రంగంలో ఉన్న జపాన్ సంస్థ సోనీ.. ఎలక్ట్రిక్ వాహన విభాగంలోకి ప్రవేశిస్తోంది. ఇందుకోసం వాహన తయారీ దిగ్గజం హోండాతో చేతులు కలిపింది. సోనీ హోండా మొబిలిటీ పేరుతో ఏర్పాటైన కంపెనీ 2025 నాటికి తొలి ఎలక్ట్రిక్ కారును ఆవిష్కరించనుంది. డెలివరీలు 2026 నుంచి మొదలు కానున్నాయి. తొలుత యూఎస్ మార్కెట్లో ఇవి రంగ ప్రవేశం చేయనున్నాయి. ఆ తర్వాత జపాన్, యూరప్‌లో అడుగుపెడతాయని సోనీ హోండా మొబిలిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ యసుహిదె మిజునో వెల్లడించారు. పూర్తిగా కొత్తదనం ఉట్టిపడేలా రూపొందిస్తామన్నారు. యూఎస్‌లోని హోండా ప్లాంటులో ఈవీలను తయారు చేస్తారు. అయితే ఇది ఒక ప్రత్యేక మోడల్ అని, భారీ విక్రయాల కోసం ఉద్దేశించి తయారు చేయడం లేదని కంపెనీ అధికారులు తెలిపారు. చెరి 50 శాతం వాటాతో సంయుక్త



భాగస్వామ్య కంపెనీ స్థాపించాలని 2022 మార్చిలో సోనీ గ్రూప్ కార్పొరేషన్, హోండా అంగీకరించాయి. ఇమేజింగ్, నెట్‌వర్క్, సెన్సార్, వినోద నైపుణ్యంతో సోనీ.. వాహనాలు, మొబిలిటీ టెక్నాలజీ, అమ్మకాలలో హోండాకు ఉన్న నైపుణ్యాన్ని ఒకచోట చేర్చే ఆలోచనతో ఇరు సంస్థలు భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. రెండేళ్ల క్రితం లాస్ వెగాస్‌లో జరిగిన సీఈఎస్ గ్యాడ్జెట్ షోలో సోనీ ఎలక్ట్రిక్ కార్ కాన్సెప్ట్‌ను ప్రదర్శించింది.

స్టార్టప్‌లకు నిధుల కొరత

- సెప్టెంబర్ క్వార్టర్‌లో 2.7 బిలియన్ డాలర్లు
- రెండేళ్ల కనిష్టం: పీడబ్ల్యూసీ నివేదిక

న్యూఢిల్లీ: స్టార్టప్‌లకు నిధుల మద్దతు తగ్గింది. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ మందగమనంతో దేశంలో స్టార్టప్‌లకు నిధుల సాయం సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రెండేళ్ల కనిష్ట స్థాయి అయిన 2.7 బిలియన్ డాలర్లకు (రూ.21,870 కోట్లు) పరిమితమైంది. 205 డీల్స్ నమోదయ్యాయి. ఈ మేరకు పీడబ్ల్యూసీ ఓ నివేదికను విడుదల చేసింది. జూలై–సెప్టెంబర్ కాలంలో కేవలం రెండు స్టార్టప్‌లు యూనికార్న్ హోదా సాధించాయి. యూనికార్న్ హోదా పొందే విషయంలో అంతర్జాతీయంగా ఉన్న ధోరణే మన దగ్గరా కనిపించింది. అంతర్జాతీయంగా చూస్తే సెప్టెంబర్ క్వార్టర్‌లో 20 స్టార్టప్‌లు యూనికార్న్ హోదా పొందగా, ఇందులో 45 శాతం కంపెనీలు సాస్ విభాగం నుంచే ఉన్నాయి. ఇక డెకాకార్న్ స్థాయికి ఒక్కటీ చేరుకోలేదు.

అన్ని విభాగాల్లోనూ క్షీణత..

ఆరంభ దశ, వృద్ధి దశ, తదుపరి దశ ఇలా అన్ని విభాగాల్లోని స్టార్టప్‌లకు సెప్టెంబర్ త్రైమాసికంలో నిధుల మద్దతు తగ్గింది. ఆరంభ స్థాయి డీల్స్ విలువ సెప్టెంబర్ త్రైమాసికంలో 21 శాతంగా ఉంది. అంతకుముందు మూడు నెలల కాలంలో ఆరంభ స్థాయి డీల్స్ విలువ 12 శాతంతో పోలిస్తే రెట్టింపైంది. ముఖ్యంగా స్టార్టప్‌లకు వెంచర్ క్యాపిటల్ సంస్థలు (వీసీలు) మద్దతుగా నిలుస్తున్నాయి. వృద్ధి దశ, తదుపరి దశ స్టార్టప్‌లకు సెప్టెంబర్ త్రైమాసికంలో 79 శాతం నిధులు వెళ్లాయి. ''స్టార్టప్‌లకు నిధుల మార్కెట్లో మందగమనం ఎంత కాలం కొనసాగుతుందో తెలియదు. వ్యవస్థాపకులు, ఇన్వెస్టర్లు డీల్స్ విషయంతో జాగ్రత్త పాటిస్తున్నారు'' అని పీడబ్ల్యూసీ ఇండియా డీల్స్ పార్ట్‌నర్ అమిత్ నవకా పేర్కొన్నారు. కాగా, ఇన్వెస్టర్లు గణనీయమైన



నిధులు సమీకరించారని, ఈ నిధులు ఇండియన్ స్టార్టప్ ఎకోసిస్టమ్‌లోకి రానున్నాయని నివేదిక అంచనా వేసింది.

ఒక్కో డీల్ 4–5 డాలర్లు..

సెప్టెంబర్ క్వార్టర్‌లో ఒక్కో డీల్ టికెట్ విలువ సగటున 4–5 మిలియన్ డాలర్లు (రూ.32.5–40.5 కోట్లు)గా ఉంది. సెప్టెంబర్ క్వార్టర్‌లో 38 విలీనాలు, కొనుగోళ్ల (ఎం అండ్ ఏ) డీల్స్ నమోదయ్యాయి. ఇందులో 30 దేశీ డీల్స్ ఉన్నాయి. సాస్, ఎడ్యుటెక్ స్టార్టప్‌లలో ఎక్కువ ఎం అండ్‌ఏలు నమోదయ్యాయి. ఎడ్యుటెక్ కంపెనీ 'అప్‌గ్రాడ్' నాలుగు కంపెనీలను సొంతం చేసుకుని మొదటి స్థానంలో నిలిచింది.

ఇన్ఫీ షేర్ల బైబ్యాక్ @ రూ. 9,300 కోట్లు

- క్యూ2లో లాభం 11 శాతం అప్; రూ. 6,021 కోట్లు
- ఆదాయం 23% వృద్ధి; రూ. 36,538 కోట్లు
- గైడెన్స్ 15–16 శాతానికి పెంపు
- రూ. 16.50 మధ్యంతర డివిడెండ్

న్యూఢిల్లీ: ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ మరోసారి షేర్ల బైబ్యాక్ ప్రకటించింది. ఈసారి రూ. 9,300 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేయనుంది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో ఇన్ఫోసిస్ లాభం 11 శాతం వృద్ధి చెంది రూ. 6,021 కోట్లకు పెరిగింది. అంతక్రితం క్యూ2లో ఇది రూ. 5,421 కోట్లు. సమీక్షాకాలంలో ఆదాయం రూ. 29,602 కోట్ల నుంచి 23.4 శాతం పెరిగి రూ. 36,538 కోట్లకు చేరింది. షేర్‌హోల్డర్లకు మధ్యంతర డివిడెండ్ కింద షేరు ఒక్కింటికి రూ. 16.50 చొప్పున చెల్లించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇందుకోసం రూ. 6,940 కోట్లు వెచ్చించనుంది. అక్టోబర్ 28 రికార్డు తేదీ కాగా, నవంబర్ 10న చెల్లింపులు జరుగుతాయి.

'రెండో త్రైమాసికంలో భారీ డీల్స్‌ను దక్కించుకోగలిగాం. అన్ని విభాగాలు వృద్ధి నమోదు చేశాయి. క్లయింట్ల అవసరాలకు అనుగుణంగా వైవిధ్యమైన, సందర్భోచితమైన డిజిటల్, క్లౌడ్ సొల్యూషన్స్ అందించగలగడంలో మా సామర్థ్యా



సీఈవో సలిల్ పరేఖ్

లకు ఇది నిదర్శనం' అని ఇన్ఫీ సీఈవో సలిల్ పరేఖ్ తెలిపారు. అంతర్జాతీయంగా ఆర్థిక పరిస్థితులపై ఆందోళన నెలకొన్నప్పటికీ.. తమ సేవలకు డిమాండ్ పటిష్టంగానే ఉందని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆదాయ గైడెన్స్‌ను 15–16%కి పెంచామన్నారు. గతంలో ఇది 14–16%గా ఉండొచ్చని ఇన్ఫీ అంచనా వేసింది. మూన్‌లైటింగ్‌ను (ఉద్యోగి రెండు పోటీ కంపెనీల్లో పనిచేయడం) తాము సమర్థించబోమని ఆయన స్పష్టం చేశారు. గత 12 నెలల్లో అలా పనిచేస్తున్న పలువురు ఉద్యోగులను వదులుకున్నామని పేర్కొన్నారు. అయితే, మేనేజర్ల ఆమోదంతో, నిబంధనలకు లోబడి నిర్దిష్ట తాత్కాలిక ప్రాజెక్టులు చేసుకునేందుకు అనుమతులిచ్చేలా విధానాలు రూపొందిస్తున్నామని వివరించారు.

ఇతర విశేషాలు..

- మొత్తం ఆదాయంలో డిజిటల్ విభాగం వాటా 61.8 శాతంగా ఉంది.
- నిర్వహణ మార్జిన్లు 140 బేసిస్ పాయింట్లు పెరిగి 21.5%కి చేరాయి. అయితే, పూర్తి ఏడాదికి నిర్వహణ మార్జిన్ల గైడెన్స్‌ను 21–23% నుంచి 21–22 శాతానికి కంపెనీ కుదించింది.
- జూన్ క్వార్టర్‌లో అట్రిషన్ రేటు 28.4%గా ఉండగా తాజా త్రైమాసికంలో 27.1%కి తగ్గింది.
- సెప్టెంబర్ త్రైమాసికంలో మొత్తం 2.7 బిలియన్ డాలర్ల భారీ కాంట్రాక్టులు కుదిరాయి. గత ఏడు త్రైమాసికాల్లో ఇదే అత్యధికం.

బైబ్యాక్ రేటు రూ. 1,850..

బైబ్యాక్ కోసం షేరు ఒక్కింటికి గరిష్టంగా రూ. 1,850 చొప్పున వెచ్చించనున్నట్లు ఇన్ఫోసిస్ వెల్లడించింది. గురువారం ఇన్ఫోసిస్ షేరు ముగింపు ధర రూ. 1,419.70తో పోలిస్తే ఇది 30 శాతం అధికం. ఇన్వెస్టర్లు, షేర్‌హోల్డర్లకు కంపెనీ తన దగ్గరున్న మిగులు నిధులను బదలాయించేందుకు ప్రత్యామ్నాయ మార్గంగా షేర్ల బైబ్యాక్ ఉపయోగపడుతుంది. 1993లో లిస్టయిన తర్వాత నుంచి ఇన్ఫోసిస్ బైబ్యాక్ ప్రకటించడం ఇది నాలుగోసారి. గతేడాది కూడా ఇన్ఫీ రూ. 9,200 కోట్ల బైబ్యాక్ ప్లాన్ ప్రకటించింది. 2021 జూన్ 25న ప్రారంభమైన ప్రణాళిక సెప్టెంబర్ 14తో ముగిసింది.

బ్యాంకింగ్, ఫైనాన్స్ షేర్లలో అమ్మకాలు

- ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు భయాలు
- 391 పాయింట్లు పతనమైన సెన్సెక్స్
- నిఫ్టీకి 109 పాయింట్ల నష్టం

ముంబై: రిటైల్ ద్రవ్యోల్బణం అయిదు నెలల గరిష్టానికి ఎగబాకడంతో వడ్డీరేట్ల పెంపు భయాలు మరోసారి మార్కెట్ వర్గాలను కలవరపెట్టాయి. పారిశ్రామికోత్పత్తి ఆగస్టులో తీవ్ర పతన స్థాయికి చేరుకోవడం సైతం నిరాశపరిచింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ అనూహ్య రికవరీ, రూపాయి బలహీనతలు సెంటిమెంట్‌పై మరింత ఒత్తిడిని పెంచాయి. అలాగే ఫెడ్ రిజర్వ్ ద్రవ్య పాలసీని నిర్ణయించే అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాల వెల్లడి(గురువారం)కి ముందు అప్రమత్తత వహించారు. ధరల కట్టడికి ఆయా దేశాల కేంద్ర బ్యాంకుల మరో దఫా వడ్డీరేట్ల పెంపు అంచనాలు దేశీయ మార్కెట్లపైనా ప్రతికూల ప్రభావం చూపాయి. ఫలితంగా ఫైనాన్స్, ఆటో, రియల్టీ షేర్లలో విక్రయాలు వెల్లువెత్తడంతో గురువారం సెన్సెక్స్ 391 పాయింట్లు పతనమై 57,235 వద్ద ముగిసింది. నిఫ్టీ 109 పాయింట్లు నష్టపోయి 17,014 వద్ద నిలిచింది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా షేర్ల అమ్మకాల ఒత్తిడికి లోనవడంతో బీఎస్‌ఈ మిడ్, స్మాల్‌క్యాప్ సూచీలు అరశాతానికి పైగా క్షీణించాయి. మెటల్, ఫార్మా, మీడియా షేర్లకు స్వల్పంగా కొనుగోళ్ల మద్దతు లభించింది. విదేశీ ఇన్వెస్టర్లు రూ.1,636 కోట్ల షేర్లను అమ్మేయగా..., సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.753 కోట్ల విలువైన షేర్లను కొన్నారు. ఆసియా, యూరప్ మార్కెట్లు గరిష్టంగా 3% వరకు క్షీణించాయి. యూఎస్ ద్రవ్యోల్బణ వెల్లడి తర్వాత అమెరికా స్టాక్ ఫ్యూచర్లు రెండుశాతం నష్టంతో ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ అరశాతానికి పైగా నష్టపోవడంతో బీఎస్‌ఈలో నమోదిత కంపెనీలకు 1.76 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. దీంతో బీఎస్‌ఈ మార్కెట్ క్యాపిటలైజేషన్(విలువ) రూ.269.88 లక్షల కోట్ల దిగువకు చేరింది.



మార్కెట్లో మరిన్ని సంగతులు

- సెప్టెంబర్ త్రైమాసికంలో నికరలాభం క్షీణించడంతో ఐటీ కంపెనీ విప్రో షేరు 7% నష్టపోయి రూ 379 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో ఏడుశాతానికి పైగా పతనమై రూ.381 వద్ద ఏడాది కనిష్టాన్ని తాకింది.
- ఇదే క్యూ2 క్వార్టర్‌లో మెరుగైన ఆర్థిక ఫలితాలను వెల్లడించిన హెచ్‌సీఎల్ షేరు మూడు శాతం బలపడి రూ.982 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో నాలుగు శాతం ర్యాలీ చేసి రూ.986 వద్ద ఇంట్రాడే గరిష్టాన్ని నమోదు చేసింది.

సాక్షి స్పోర్ట్స్

హైదరాబాద్ ఎఫ్‌సీ ఘనవిజయం

ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్) ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ హైదరాబాద్ ఎఫ్‌సీ తొలి విజయాన్ని అందుకుంది. గురువారం నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సీతో జరిగిన పోరులో హైదరాబాద్ 3–0తో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జోరు ముందు నార్త్‌ఈస్ట్ జట్టు తేలిపోయింది. మ్యాచ్ ఆరంభమైన 13వ నిమిషంలోనే బార్తొలొమి ఒగ్బెచె గోల్ చేయడంతో 1–0తో హైదరాబాద్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై క్రమం తప్పకుండా దాడులకు పదునుపెట్టిన డిఫెండింగ్ చాంపియన్ రెండో అర్ధభాగంలో మరో రెండు గోల్స్ చేసింది. హాలిచరన్ నర్జరీ (69వ ని.), బొర్జ హెరెరా (73వ ని.) నాలుగు నిమిషాల వ్యవధిలో రెండు గోల్స్ చేయడంతో హైదరాబాద్ విజయం ఖాయమైంది. ముంబైతో జరిగిన తొలి మ్యాచ్‌ను 3–3తో డ్రా చేసుకున్న హైదరాబాద్ జట్టు ప్రదర్శన ఈ మ్యాచ్‌లో మరింత మెరుగైంది.



'ఎప్పటికీ ఒకటే పదవిలో ఉండిపోలేం'

సౌరవ్ గంగూలీ వ్యాఖ్య



కోల్‌కతా: బీసీసీఐ అధ్యక్ష పదవినుంచి దిగిపోవడం ఖరారైన తర్వాత భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ తొలిసారి ఈ పరిణామాలపై స్పందించాడు. బోర్డులో పదవి మాత్రమే తనకు అన్నీ కాదని, ఎన్నో ఇతర వ్యాపకాల్లోకి తాను వెళ్లగలనని అతను వ్యాఖ్యానించాడు. 'మీరు ఎప్పటికీ ఆడుతూ ఉండిపోలేరు. అదే విధంగా ఎప్పటికీ క్రికెట్ పరిపాలకుడిగానే పని చేయలేరు. నేను రెండూ చేశాను కాబట్టి నాణానికి రెండు వైపులా నాకు తెలుసు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పెద్ద పనులు నేను చేయాల్సి ఉంది. నేను క్రికెటర్లకు ప్రాతినిధ్యం వహించిన పరిపాలకుడిని. మహిళల క్రికెట్, దేశవాళీ క్రికెట్‌తో సహా చాలా పెద్ద సంఖ్యలో మ్యాచ్‌లు జరుగుతున్నాయి. భారీ మొత్తంలో సంపద ఉంది. ఇలాంటప్పుడు కొన్ని సార్లు సొంత ఆలోచనలకు అనుగుణంగా కూడా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది' అంటూ గంగూలీ స్పష్టం చేశాడు. జీవితంలో పరీక్షలు ఎదురవడం సహజమేనని కొంత వేదాంతం జోడించి గంగూలీ తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. 'నాకు తెలిసి జీవితం అనేది నమ్మకానికి సంబంధించింది. ప్రతీ ఒక్కరికి పరీక్షలు ఎదురవుతాయి. అందరికీ అభినందనలూ దక్కుతాయి. అందరికీ తిరస్కారాలు కూడా లభిస్తాయి. అదే జీవితచక్రం. అయితే మనపై మనకు ఉండే నమ్మకమే బలంగా ముందుకు నడిపిస్తుంది' అని దాదా విశ్లేషించాడు. బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ (క్యాబ్), బీసీసీఐలలో పరిపాలకుడిగా తన పదవీకాలాన్ని పూర్తిగా ఆస్వాదించానని సౌరవ్ చెప్పాడు. 'రెండు చోట్లా కలిపి ఎనిమిదేళ్లు పదవిలో ఉన్నాను. ఏదో ఒక రోజు ముగింపు ఇవ్వాల్సిందే. కోవిడ్ కష్టకాలంలో ఐపీఎల్ నిర్వహించగలగడం, ప్రసార హక్కులు భారీ మొత్తానికి అమ్ముడవడం, అండర్–19 ప్రపంచకప్ గెలవడం, మహిళల జట్టు కామన్వెల్త్ క్రీడల్లో రజతం సాధించడంతో పాటు ఆస్ట్రేలియా గడ్డపై మన జట్టు సాధించిన సిరీస్ విజయాలు నా పదవీకాలంలో ఎప్పటికీ మరచిపోలేనివి. అయితే పరిపాలకుడిగాకంటే ఆటగాడిగా ఉండటమే కష్టం. టేబుల్‌పై ఏదైనా తప్పు చేస్తే దిద్దుకోవచ్చు గానీ మైదానంలో మెక్‌గ్రాత్ బౌలింగ్‌లో టెస్టు తొలి రోజే అవుటైతే ఇక ఏమీ చేయలేం' అని గంగూలీ విశ్లేషించాడు.

ఓటమితో ముగిసిన 'సాధన'

- ప్రాక్టీస్ మ్యాచ్‌లో భారత్ పరాజయం
- 36 పరుగులతో 'వాకా' గెలుపు


పెర్త్: టి20 ప్రపంచకప్ అధికారిక వామప్ మ్యాచ్‌లకు ముందు రెండు ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడిన భారత జట్టు మిశ్రమ ఫలితాలు సాధించింది. సోమవారం వెస్టర్న్ ఆస్ట్రేలియాపై తొలి మ్యాచ్‌లో గెలిచిన భారత జట్టు గురువారం అదే జట్టుతో జరిగిన రెండో మ్యాచ్‌లో ఓటమిపాలైంది. బౌన్సీ పిచ్ ఉండే 'వాకా' మైదానంలో పెర్త్ పేస్ బౌలర్లు టీమిండియా బ్యాటర్లను ఇబ్బంది పెట్టడంలో సఫలమయ్యారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన వెస్టర్న్ ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. నిక్ హాబ్సన్ (41 బంతుల్లో 64; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు), డార్సీ షార్ట్ (38 బంతుల్లో 52; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధసెంచరీలు చేశారు. భారత బౌలర్లలో అశ్విన్ 3 వికెట్లు పడగొట్టగా, హర్షల్‌కు 2 వికెట్లు దక్కాయి. అనంతరం భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 132 పరుగులే చేయగలిగింది. కెప్టెన్‌గా బరిలోకి దిగిన కేఎల్ రాహుల్ (55 బంతుల్లో 74; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీ చేయగా, మిగతా బ్యాటర్లంతా పూర్తిగా విఫలమయ్యారు. హార్దిక్ పాండ్యా (17), దినేశ్ కార్తీక్ (10) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. అయితే టీమిండియా టాప్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్ ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేయలేదు. రోహిత్, సూర్య గత మ్యాచ్‌లో ఆడగా, కోహ్లి రెండు మ్యాచ్‌లలోనూ బ్యాటింగ్‌కు దూరంగా ఉండటం స్థానిక అభిమానులను నిరాశపర్చింది. అయితే మ్యాచ్‌లో కోహ్లి, రోహిత్ ఫీల్డింగ్‌లో మాత్రం మైదానమంతటా చురుగ్గా వ్యవహరించారు. పెర్త్‌నుంచి బ్రిస్బేన్ చేరుకునే భారత జట్టు ఈ నెల 17న ఆస్ట్రేలియాతో, 19న న్యూజిలాండ్‌తో వామప్ మ్యాచ్‌లలో తలపడుతుంది. **23న తమ తొలి పోరులో పాకిస్తాన్‌ను టీమిండియా ఎదుర్కొంటుంది.**



మ్యాచ్‌కు ముందు టీమ్ జెర్సీలు మార్చుకున్న భారత కెప్టెన్ రాహుల్, వెస్టర్న్ ఆస్ట్రేలియా కెప్టెన్ టర్నర్

భారత్ ఖాతాలో కాంస్యం


ప్రపంచ చాంపియన్‌షిప్ షూటింగ్



కైరో: అంతర్జాతీయ షూటింగ్ సమాఖ్య (ఐఎస్‌ఎస్‌ఎఫ్) ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత్ తొలి రోజే కాంస్యంతో బోణీ కొట్టింది. గురువారం ప్రారంభమైన ఈ పోటీల్లో తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్, నామ్య కపూర్, విభూతి భాటియాలతో కూడిన జట్టు మహిళల 25 మీటర్ల జూనియర్ ఈవెంట్‌లో మూడో స్థానంలో నిలిచింది. కాంస్య పతకం కోసం జరిగిన పోరులో భారత బృందం 17–1తో జర్మనీపై గెలిచింది. ముందుగా క్వాలిఫికేషన్‌లో 856 పాయింట్లతో భారత బృందం నాలుగో స్థానంలో నిలిచింది. తర్వాతి రౌండ్‌లో 437 పాయింట్ల స్కోరు చేసిన భారత త్రయం జర్మనీ తర్వాత నాలుగో స్థానంలో నిలిచింది. ఇరు జట్లు కాంస్యం కోసం తలపడగా భారత్ విజయం సాధించింది.

నేడు భారత్, మొరాకో పోరు

అండర్–17 ఫుట్‌బాల్ ప్రపంచకప్



భువనేశ్వర్: తొలి లీగ్ మ్యాచ్ చేసిన గాయం నుంచి ఇంకా తేరుకోని భారత అమ్మాయిల జట్టు రెండో మ్యాచ్‌లో మొరాకోతో తలపడేందుకు సిద్ధమైంది. అండర్–17 అమ్మాయిల 'ఫిఫా' ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీలో ఆతిథ్య హోదాతో బరిలోకి దిగిన భారత్‌ను గ్రూప్ 'ఎ'లో జరిగిన తొలి పోరులో అమెరికా 8–0తో గట్టిదెబ్బ కొట్టింది. ఈ ఫలితాన్ని మరచి మెరుగైన ప్రదర్శన కనబర్చాలనే పట్టుదలతో అమ్మాయిల జట్టు నేడు మొరాకోను ఎదుర్కొంటుంది. అయితే మొరాకో సులువైన ప్రత్యర్థి కాదు. ఆఫ్రికన్ క్వాలిఫయింగ్ టోర్నీ ద్వారా ప్రపంచకప్‌కు అర్హత సాధించింది. అక్కడ పటిష్టమైన ఘనాతో జరిగిన మ్యాచ్‌లో పెనాల్టీ షూటౌట్‌లో విజయం సాధించింది. అయితే ఈ మెగా టోర్నీ తొలిపోరులో మొరాకో 0–1తో మేటి జట్టయిన బ్రెజిల్ చేతిలో ఓడింది. ఇప్పుడు ఇరుజట్లు రెండో మ్యాచ్ ద్వారా బోణీ కొట్టాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతున్నాయి.



షఫాలీ

ఫైనల్లో భారత మహిళలు

- ఆసియా కప్ సెమీస్‌లో 74 పరుగులతో థాయ్‌లాండ్‌పై విజయం
- రేపు తుది పోరులో శ్రీలంకతో ఢీ

సిల్హెట్: ఆరు సార్లు ఆసియా కప్ చాంపియన్‌గా నిలిచిన భారత మహిళల జట్టు ఏడో టైటిల్ వేటలో తుది పోరుకు అర్హత సాధించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో జట్టు ఈ టోర్నీ ఫైనల్లోకి అడుగు పెట్టింది. గురువారం జరిగిన సెమీ ఫైనల్లో భారత్ 74 పరుగుల తేడాతో థాయ్‌లాండ్ అమ్మాయిలను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 148 పరుగులు చేయగా... ఆ తర్వాత థాయ్‌లాండ్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 74 పరుగులే చేయగలిగింది.

పేరుకు బలహీన ప్రత్యర్థే అయినా థాయ్‌లాండ్ మెరుగైన బౌలింగ్‌తో భారత్‌ను చాలా వరకు కట్టడి చేయడంలో సఫలమైంది. స్మృతి మంధాన (13) తడబడుతూనే ఆడగా...'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' షఫాలీ వర్మ (28 బంతుల్లో 42; 5 ఫోర్లు, 1 సిక్స్)కు మూడు 'లైఫ్'లు లభించాయి. ఒక సారి క్యాచ్ వదిలేసి, స్టంపింగ్ అవకాశం చేజార్చిన థాయ్ అమ్మాయిలు మరోసారి ఆమెను రనౌట్ చేయడంలో కూడా విఫలమయ్యారు. వీటిని సమర్థంగా ఉపయోగించుకున్న షఫాలీకి కొద్ది సేపు జెమీమా రోడ్రిగ్స్ (26 బంతుల్లో 27; 3 ఫోర్లు) అండగా నిలిచింది. ఆ తర్వాత హర్మన్‌ప్రీత్ కౌర్ (30 బంతుల్లో 36; 4 ఫోర్లు) కీలక పరుగులు చేయడంతో భారత్ చెప్పుకోదగ్గ స్కోరు సాధించగలిగింది. చేతిలో 7 వికెట్లు ఉన్నా భారత్ చివరి 5 ఓవర్లలో 31 పరుగులే రాబట్టింది. అయితే బౌలింగ్‌లో చూపిన స్ఫూర్తిదాయక ప్రదర్శన థాయ్‌లాండ్ బ్యాటింగ్‌లో కనిపించలేదు. లక్ష్యఛేదనకంటే వికెట్లు కాపాడుకునేందుకే జట్టు ప్రాధాన్యతనిచ్చింది. తన 4 ఓవర్లలో 7 పరుగులే ఇచ్చి థాయ్‌లాండ్ తొలి 3 వికెట్లు పడగొట్టిన దీప్తి శర్మ దెబ్బకు ఆ జట్టు కోలుకోలేకపోయింది. నటాయా బూచంతమ్ (21), కెప్టెన్ నరుమోల్ (21) మినహా ఎవరూ రెండంకెల స్కోరు చేయలేకపోయారు. 20 ఓవర్ల వరకు క్రీజ్‌లో నిలవగలిగిన థాయ్‌లాండ్.. లీగ్ దశలో భారత్‌తో చేసిన స్కోరు (37 ఆలౌట్)తో పోలిస్తే రెట్టింపు పరుగులు సాధించిన సంతృప్తితోనే ముగించింది.

పాక్‌కు షాక్...



మరో సెమీస్‌లో శ్రీలంక పరుగు తేడాతో పాకిస్తాన్‌పై అనూహ్య విజయం సాధించి ఫైనల్ చేరింది. టి20 ఫార్మాట్‌లో ఆ జట్టు ఫైనల్ చేరడం ఇదే తొలిసారి. ముందుగా శ్రీలంక 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. హర్షిత సమరవిక్రమ (41 బంతుల్లో 35; 1 ఫోర్) టాప్ స్కోరర్‌గా నిలవగా, నష్రా సంధు 3 వికెట్లు పడగొట్టింది. అనంతరం పాక్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 121 పరుగులే చేయగలిగింది. కెప్టెన్ బిస్మా మారూఫ్ (41 బంతుల్లో 42; 4 ఫోర్లు)దే అత్యధిక స్కోరు. పాక్ విజయానికి ఆఖరి బంతికి 3 పరుగులు కావాల్సి ఉండగా, సింగిల్ తీసిన నిదా దార్ రెండో పరుగు తీసే క్రమంలో రనౌటైంది. రేపు జరిగే ఫైనల్లో భారత్, శ్రీలంక తలపడతాయి.

ఐదు జట్లతో అమ్మాయిల లీగ్

వచ్చే ఏడాది నుంచి డబ్ల్యూఐపీఎల్

న్యూఢిల్లీ: భారత మహిళా క్రికెటర్లు ఎన్నేళ్ల నుంచో ఎదురుచూస్తున్న లీగ్‌కు 2023లో 'టాస్' పడనుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) అమ్మాయిల ఇండియన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఐపీఎల్)కు రంగం సిద్ధం చేసింది. వచ్చే ఏడాది మార్చిలో పురుషుల లీగ్‌కు ముందుగానే మహిళల లీగ్‌ను నిర్వహించేందుకు బోర్డు ప్రణాళికను రూపొందించింది. ఫిబ్రవరిలో దక్షిణాఫ్రికా ఆతిథ్యమిచ్చే అమ్మాయిల టి20 ప్రపంచకప్ ముగిసిన మరుసటి నెలలోనే లీగ్ తొలి సీజన్ మొదలు కానుంది. ఆరేళ్ల క్రితం 2017లో ఇంగ్లండ్ ఆతిథ్యమిచ్చిన వన్డే వరల్డ్‌కప్‌లో భారత జట్టు ఫైనల్ చేరి చివరకు రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు అమ్మాయిల ఆటకు ఆదరణ పెరిగింది. దాంతోపాటు కొందరు క్రికెట్ దిగ్గజాలు, పలువురు మహిళా క్రికెటర్లు అమ్మాయిలకు లీగ్ నిర్వహించాలనే డిమాండ్లు చేశారు. బీసీసీఐ కూడా ఈ డిమాండ్లను తీసిపారేయకుండా. 2018 నుంచి 'ఉమెన్స్ టి20 చాలెంజ్' పేరిట మూడు జట్లతో మహిళల లీగ్‌ను నిర్వహించింది. అయితే ఇది ఫ్రాంచైజీ లీగ్ కాదు. బోర్డు ఎంపిక చేసిన క్రికెటర్లతో కూడిన జట్ల మధ్య నిర్వహించే టోర్నీ. కానీ ఇప్పుడు పూర్తి స్థాయిలో డబ్ల్యూఐపీఎల్ నిర్వహించనుంది.

జోన్లా... నగరాలా...

బోర్డు వద్ద రెండు ప్రణాళికలున్నాయి. ఆరు జోన్ల నుంచి ఐదు జట్లను ఎంపిక చేయాలా... లేదంటే ఐదు ఫ్రాంచైజీలను అమ్మాలా అనేది బీసీసీఐ సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో ఖరారు చేస్తారు. నార్త్‌జోన్ (ధర్మశాల, జమ్మూకశ్మీర్), వెస్ట్ (పుణే, రాజ్‌కోట్), సెంట్రల్ (ఇండోర్, నాగ్‌పూర్, రాయ్‌పూర్), ఈస్ట్ (రాంచీ, కటక్), సౌత్ (కొచ్చి, విశాఖపట్నం), నార్త్ ఈస్ట్ (గువాహటి) జోన్ల నుంచి ఐదు జట్లను బోర్డు ఎంపిక చేస్తుంది. లేదంటే ఐదు ఫ్రాంచైజీలను (హోం గ్రౌండ్ అనేది ప్రత్యేకంగా లేకుండా) విక్రయిస్తుంది. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, కోల్‌కతా, ముంబై నగరాలు వేదికలుగా టోర్నీ నిర్వహిస్తుంది. లీగ్ దశలో మొత్తం 20 మ్యాచ్‌లు, ఒకటి ప్లేఆఫ్, మరోటి ఫైనల్ ఇలా 22 మ్యాచ్‌లతో సీజన్ ముగుస్తుంది. 'ఒక్కో జట్టులో గరిష్టంగా 18 మంది ఉంటారు. ఇందులో ఆరుగురు విదేశీ ప్లేయర్లను తీసుకోవచ్చు అయితే బరిలో ఐదుగురు మాత్రమే ఆడతారు' అని బోర్డు వర్గాలు వెల్లడించాయి. ఈ ఆరుగురు విదేశీయుల్లో ఐదుగురిని ఐసీసీ శాశ్వత సభ్యదేశాల నుంచి తీసుకోవాలి. ఒకరు మాత్రం అనుబంధ సభ్య దేశంవారై ఉండొచ్చని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. సుప్రసిద్ధ విదేశీ లీగ్‌లైన మహిళల బిగ్‌బాష్ లీగ్ (డబ్ల్యూబీబీఎల్; ఆసీస్), ది హండ్రెడ్ (ఇంగ్లండ్) టోర్నీల్లో ముగ్గురిని మించి విదేశీ క్రికెటర్లను తుది జట్టుకు ఆడించడం లేదు. కానీ మన దగ్గర నిర్వహించే అమ్మాయిల లీగ్‌లో ఐదుగురిని ఆడించాలని ప్రతిపాదించడం విశేషం.



2022 ఉమెన్స్ టి20 చాలెంజ్ టోర్నీ ట్రోఫీతో హర్మన్‌ప్రీత్ కౌర్